In Public domain. Digitization Muthulakshmi Research Academy

కేశవమిశ్రవిరచిత

తర్కభాష

(A manual of Ancient Indian Logic)

శాస్త్రరత్నాకర, యువవిపశ్చిత్, మధుబారతీ, సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత

మహాకవి ఆచార్య పెన్నా మధుసూదన్ గారి

తెలుగు వ్యాఖ్యా సహితము

సంపాదకులు

ఆచార్య కే. నీలకంఠమ్

సంచాలకులు, సంస్కృత అకాడమీ

సంస్కృత అకాడమీ

కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయము,

న్యూఢిల్లీ ద్వారా మాన్యతపొందిన ఆదర్శశోధసంస్థ

ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాదు.

2024

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Sanskrit Academy Series No.112

కేశవమిశ్ర విరచిత

తర్కభాష

(A manual of Ancient Indian Logic)

శాస్త్రరత్నాకర, యువవిపశ్చిత్, మధుభారతీ,

సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత

మహాకవి ఆచార్య పెన్నా మధుసూదన్ గారి

తెలుగు వ్యాఖ్యా సహితము

సంపాదకులు

ఆచార్య కే. నీలకంఠమ్

సంచాలకులు, సంస్కృత అకాడమీ

సంస్కృత అకాడమీ

కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయము,

న్యూఢిల్లీ ద్వారా మాన్యతపొందిన ఆదర్శశోధసంస్థ

ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాదు.

2021

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Sanskrit Academy Granthamala

Tarkabhasha

Prof. Penna Mudhusudhan

First Edition : 2021
Second Edition : 2023
Third Edition : 2024

Publisher
Director, Sanskrit Academy

Copies can be had from :
Director
Sanskrit Academy
Adarsha Shodha Sansthan
Osmania University Campus,
Hyderabad - 500 007

Phone : 8331021001

Email :
sanskritacademyhyd@gmail.com

Web :
http://sanskritacademy.net/

D.T.P. by :
Chinnam Bhagyalakshmi

Proof-Reading
Joshi Bharadwaj

Printed at :
Karshak Art Printers
Vidyanagar, Hyderabad

Tarkabhasha
ISBN :
978-93-80171-55-5

Sanskrit Academy
Year : 2024
Copies : 300
Price : Rs.300/-

In Public domain. Digitization Muthulakshmi Research Academy

FOREWORD

Tarkabhasha of Keshava Misra is a manual of Ancient Indian Logic. It is based on the old Nyaya system and takes in to consideration of all the sixteen Padaarthas of Nyayasutra of Gautama. This proves beyond the doubt that even in the age of Navyanyaya the study of old Nyaya texts were prevalent. *Tarkabhasha* with large number of commentaries composed on it, is very popular in all parts of *Bharatadesha* and it is studied everywhere by the students of Nyayashastra. Keshavamisra's style is lucid and his arrangement of topics is very scientific.

Now, we are bringing out this *Tarkabhasha* with a Telugu commentary composed by Prof. Penna Madhusudan, Dean, Faculty of Indian Philosophy and culture in Kalidasa Sanskrit University, Ramtek, Nagpur, Maharashtra. This book was published by himself in Hyderabad during the year 1999. His commentary in Telugu is marvelous with his scientific approach and applauded by the scholars of Nyaya system. His Telugu is very simple and beautiful. As this precious book is not available now, I have requested Prof. Penna to allow the Sanskrit Academy to publish it. And he, the admirer of Sanskrit Academy has accepted immediately. We, keeping the worth of the book in the mind, tried well in all aspects to get this book published. I on behalf of Sanskrit Academy, thank Prof. Penna Madhusudan for his readily acceptance.

I dearly think the help of Dr. V. Subrahmanyam, Dr. K. Varalakshmi deputy directors and Dr. Joshi Santosh Kumar, Sri K. V. Suryaprakash research assistants in the academy. I bless Mr. Joshi Bharadwaj who helped me in publishing this book.

I thank Prof. P.N. Shastry Vice-chancellor and Prof. Subrahmanya Sharma Registrar, Central Sanskrit University, New Delhi. Their encouragement in the field of Sanskrit research is

In Public domain . Digitization Muthulakshmi Research Academy
praiseworthy. And it is a pleasure to acknowledge the motivation of Prof. Gopal Reddy, Registrar Osmania University in the Research and Publications of Sanskrit Academy.

I, on behalf of Sanskrit Academy, offer my sincere thanks to Smt. Bhagyalakshmi who has done D.T.P. work in a short time and Karshak Art Printers, Vidyanagar, Hyderabad for printing this book elegantly.

We humbly welcome the suggestions if any from the scholars for further improvement of the book.

Prof. K. Neelakantham
Director

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఓం శ్రీ గురుభ్యో నమః

॥ శ్రీ శంకర భగవత్పాదాః విజయన్తే ॥

భారతీయ తత్త్వశాస్త్ర వాఙ్మయమున "సాంఖ్య, యోగ, వైశేషిక, న్యాయ, పూర్వమీమాంసా, ఉత్తరమీమాంసా (వేదాంత) అను ఆరు దర్శనములు అత్యన్త ప్రసిద్ధాలు. కపిలుడు, పతంజలి, కణాదుడు, గౌతముడు, జైమిని, బాదరాయణుడు మొదలగు దర్శనశాస్త్రవేత్తలు పైన చెప్పిన ఆఱు దర్శనములకు క్రమముగా ఆద్యులని నిరంతరం తత్త్వాన్వేషకులైన పండిత ప్రకాండులందరూ అంగీకరించిన విషయమే. త్రికాలవేత్తలు, విజ్ఞానసంపన్నులూ అయిన ఈ మహానుభావులు తమ తపశ్శక్తిచేత ప్రపంచతత్త్వాన్ని, ఆత్మతత్త్వమును కూడ తెలుసుకొని, మిథ్యాజ్ఞానసమాచ్ఛాదిమై పోతున్న లోకాన్ని సన్మార్గప్రవర్తనం వైపు మరల్చుటకు ఆయా దర్శనములకు సంబంధించిన సూత్రగ్రంథములను రచించారు. ఆ తర్వాత వచ్చిన ఋషితుల్యులైన విద్వన్మూర్ధన్యులెందరో ఆ సూత్రగ్రంథాలను కూలంకషముగా అధ్యయనం చేసి వాటికి "భాష్య, వార్తిక, వృత్తి, వ్యాఖ్యా, టీకా" అనే వివిధసంకేతములతో విస్తృతమైన వ్యాఖ్యానములను రచించి న్యాయశాస్త్రపు తత్త్వాన్ని సులభతరం చేసి లోకానికి అందించే ప్రయత్నం చేశారు. విస్తృతమైన వాఙ్మయం కలిగిన ఈ షడ్దర్శనముల మార్గములు ఏవైనా వాటన్నింటి ప్రయోజనం ఒకటే "మోక్షసాధన".

న్యాయదర్శన ప్రాశస్త్యము :

ప్రత్యక్ష-అనుమాన-ఉపమాన-శబ్దములు నాలుగింటి ప్రామాణ్యమును, షోడశపదార్థముల స్వరూపమును, దేహాత్మభేదమును, తత్త్వజ్ఞానమునందు సకలదుఃఖధ్వంసరూపమోక్షప్రాప్తియు, ఈ న్యాయదర్శన ప్రతిపాద్యవిషయములు.

లోకమునందు ఏ వస్తువుయొక్క తత్త్వమును నిర్ణయింపదలచినా ప్రత్యక్షాది ప్రమాణములు ఆవశ్యకములు. ప్రమాణములను ఆశ్రయించకుండా

In Public domain. Digitization Muthulakshmi Research Academy
పదార్థతత్త్వమును నిర్ణయించుట ఎవరికినీ సాధ్యము కానిది. అవశ్యాపేక్షితములైన ప్రమాణములు స్పష్టముగాను, సవిమర్శగాను, సమగ్రముగాను ఈ న్యాయదర్శనమునందు నిరూపింపబడినవి. ప్రమాణముల విషయమున ఇంత విపులమైన స్పష్టత ఇతర దర్శనములందు వేటియందు కూడ కనబడదు. అందువలన భారతీయవాఙ్మయమున ఏ విషయనిర్ణయమునకైనా న్యాయదర్శనప్రతిపాదితములగు ప్రమాణములనే సాధారణముగా పండితులందరూ ఆశ్రయించుట మనకు కనబడుతున్నది.

"అనన్తరం చ వక్త్రేభ్యో వేదాస్తస్య వినిఃస్సృతాః ।

మీమాంసా న్యాయవిద్యా చ ప్రమాణాష్టకసంయుతా ॥"

– (మత్స్యపురాణం 8-2)

ఇత్యాది మత్స్యపురాణోక్తముల ఆధారంగా వేదము, మీమాంసాశాస్త్రము, ప్రమాణాష్టకసంయుతమైన న్యాయవిద్య సృష్టికర్త ముఖమునుండే ఉద్భవింపబడినట్లు తెలుస్తున్నది కావున ఈ న్యాయవిద్య (దర్శనం) కూడ వేదములతోపాటు అనాదివిద్యగానే పరిగణించాలని విద్వాంసుల అభిప్రాయము.

అంతేకాక– **"తత్రోపనిషదం తాత పరిశేషం తు పార్థివ,**

మథ్నామి మనసా తాత దృష్ట్వా చాన్వీక్షికీం పరాం"

అనే మహాభారత వచనానుసారము 'ఆన్వీక్షికీ" యను పేరుగల ఈ న్యాయశాస్త్ర సహాయముతోనే వేదవ్యాసులు ఉపనిషత్తుల క్రమమును ఏర్పర్చినట్లు తెలుస్తున్నది. ఈ విధముగా విచారించినప్పుడు **"త్రివిధాచాస్య ప్రవృత్తిః, ఉద్దేశో లక్షణం పరీక్షా చేతి"** అనే న్యాయభాష్యవాక్యానుసారముగా ఈ న్యాయశాస్త్రవిచారణావిధానము 'ఉద్దేశ-లక్షణ-పరీక్షా' రూపమున త్రివిధమై శాస్త్ర పరీక్ష, జ్ఞానపరీక్ష, మఱియు సర్వవిషయముల పరీక్షలకు ఆలవాలమై

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అత్యంతప్రాచీనకాలమునుండి వాఙ్మయమున విరాజిల్లుతున్నదని విదితమౌతున్నది.

"ప్రదీపః సర్వవిద్యానాం ఉపాయః సర్వకర్మణామ్ ।

ఆశ్రయః సర్వధర్మాణాం శశ్వదాన్వీక్షికీ మతా ॥" అనే

వాత్స్యాయనుని న్యాయభాషావాక్యాలు దీనిని సమర్థిస్తున్నవి.

తర్కభాష వైశిష్ట్యము :

ఇక న్యాయశాస్త్రంలో ప్రవేశం కోరేవారి కొఱకు కేశవమిశ్రునికంటే పూర్వము తదనంతరము కూడ కొంతమంది తర్కశాస్త్ర గ్రంథాలు రచించారు. వీటిలో (1) జైన సంప్రదాయానుయాయి అయిన 11వ శతాబ్దానికి చెందిన మోక్షాకరగుప్తుని "తర్కభాష" (2) 12 వశతాబ్దానికి చెందిన వరదరాజపండితుని "తార్కికరక్షా" (3) 17వ శతాబ్దానికి చెందిన అన్నంభట్టు రచితమైన "తర్క సంగ్రహము" (4) జగదీశతర్కాలంకారుని (17వ శతాబ్దపు) "తర్కామృతమ్" (5) 17వ శతాబ్దపువాడైన లోగాక్షిభాస్కరుని "తర్కకౌముదీ" (6) 17వ శతాబ్దపు వాడే అయిన యశోవిజయపండితుని "తర్కభాషా" ఇత్యాది గ్రంథాలు వాఙ్మయంలో కనబడుతాయి కాని కేశవమిశ్రులు రచించిన "తర్కభాష" మఱియు అన్నంభట్టు రచించిన "తర్కసంగ్రహము" మాత్రమే సర్వత్రా అధ్యయన-అధ్యాపనములలో స్థానాన్ని సంపాదించుకున్నాయి. 13వ శతాబ్దానికి చెందినవాడైన కేశవమిశ్రులు వైశేషికదర్శనానికి సంబంధించిన సప్తపదార్థాలను, న్యాయదర్శనపు పదహారు పదార్థాలను కూడ తర్కభాషలో విస్తృతంగా వివరించారు. అక్కడక్కడ నవ్యన్యాయావలంబి అయిన ఉదయనాచార్యుల అభిమతములను కూడ కేశవమిశ్రులు అనుసరించారు. దీనిని శ్రద్ధాభక్తులతో అధ్యయనం చేస్తే తర్కశాస్త్రంలో చక్కని ప్రవేశం లభిస్తుందని పండితుల అభిప్రాయం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇక "తర్కభాష" గ్రంథానికి అనేక వ్యాఖ్యానాలున్నాయని పరిశోధకులు తెలుపుతున్నా సుమారు 23 వ్యాఖ్యానాలు మాత్రం లభ్యమవుతున్నాయని విమర్శకులంటున్నారు. ఈ గ్రంథానికి ఇన్ని విధాల వాఖ్యానాలు రచింపబడ్డాయంటే న్యాయదర్శనవిభాగంలో "తర్కభాష" కున్న ప్రాశస్త్యం ఎంతటిదో ఊహించవచ్చు. ఆయా గ్రంథాలను అధ్యయనం చేస్తున్నపుడు మా దృష్టికి వచ్చిన కొన్ని వ్యాఖ్యానాలు వాటి రచయితలను క్రమంగా తెలుపుటకు ప్రయత్నం చేస్తున్నాము.

(1)	ఉజ్జ్వలా	గోపినాథుడు
(2)	తత్త్వప్రబోధినీ	గణేశదీక్షితులు
(3)	తర్కకౌముదీ	దినకరభట్టు
(4)	తర్కభాషాప్రకాశః	గోవర్ధనమిశ్రులు
(5)	తర్కభాషాప్రకాశః	అఖండానందసరస్వతీ
(6)	తర్కభాషాప్రకాశికా	చిన్నంభట్టు

(ఇదే పేరుతో గౌరీకాంత పండితుడు, బలభద్రుడు, కౌండిన్య దీక్షితులు, వాగీశభట్టు మొదలగువారు వ్యాఖ్యానాలు రచించారు.)

(7)	తర్కభాషాసారమంజరీ	మాధవదేవుడు
(8)	తర్కదీపికా	కేశవభట్టు
(9)	పరిభాషాదర్పణం	భాస్కరభట్టు
(10)	యుక్తిముక్తావళీ	నాగేశభట్టు

ఇంతేకాక ఇంకా అనేక వ్యాఖ్యానాలున్నట్లు దర్శనవాఙ్మయచరిత్ర. అధ్యయనం చేస్తున్నప్పుడు తెలుస్తున్నది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

"బాలోఽపి యో న్యాయనయే ప్రవేశమల్పేన వాంఛత్సలసః శ్రుతేన"

అని స్వయముగా కేశవమిశ్రులు తర్కభాషారంభంలో తెలిపితే దానిని సులభతరం చేయడానికి కొంతమంది వ్యాఖ్యాకారులు ప్రయత్నించారు. అయితే సంస్కృతంలోనే వచ్చిన ఈ వ్యాఖ్యానాలు కేవలం బాల్యంనుండి సంస్కృతం అభ్యసించినవారికే అవగతం అవుతాయి, శాస్త్రాధ్యయనం చేసేవారు కాకుండా ఈ దర్శనశాస్త్రపు తత్త్వాన్ని తెలిసికొనుటకు ప్రయత్నించే శ్రద్ధాళువులు ప్రపంచంలో సర్వత్రా ఉన్నారు కనుక ఈ దర్శనశాస్త్రములకు కూడ వివిధ భాషలలో అనేకమంది పండితులు వ్యాఖ్యానాలు రచించారు. శాస్త్రతత్త్వాన్ని లోకానికి అందించటానికి ప్రయత్నించారు.

మధుసూదనుని వ్యాఖ్యానం :

తెలుగుభాషలో తర్కభాషకు ప్రత్యేకంగా వ్యాఖ్యానాలు రచించినట్లు కనబడుటలేదు. ఒకవేళ ఒకటి లేదా రెండు ఉన్నా ప్రాచీన తెలుగు సంప్రదాయముననుసరించి వ్రాయడం వలన ఆధునికకాలంలోని విద్యార్థులకు అవి అవగతం చేసుకోవడం క్లిష్టమే. అస్మత్ ప్రియమిత్రుడు ఆచార్య పెన్నా మధుసూదన్ ఉద్దండులైన న్యాయశాస్త్రకోవిదుల దగ్గర న్యాయశాస్త్రాన్ని చదువుకున్నాడు. లోకంలో అధ్యాపకులకు విద్యార్థులకు కూడ "తర్కభాష" అధ్యయనం క్లిష్టమవుతున్నదని గ్రహించి ఆ గ్రంథానికి సరళమైన తెలుగుభాషలో శాస్త్రప్రమాణపురస్సరమైన వ్యాఖ్యానాన్ని రచించాడు.

వాత్స్యాయనుని భాష్యం, గంగేశోపాధ్యాయుల "పదార్థతత్త్వ చింతామణి", కారికావళీ, ముక్తావళి, సర్వదర్శన సంగ్రహం, నీలకంఠ ప్రకాశికా (తర్కసంగ్రహ వ్యాఖ్య), తర్కసంగ్రహదీపిక ఇత్యాది భారతీయ విద్వాంసుల అభిప్రాయాలనే కాక "అరిస్టాటిల్, సోక్రటీస్, ప్లేటో, అలెగ్జాండర్, సలివాన్" వంటి పాశ్చాత్య విద్వాంసుల అభిమతాన్ని కూడ సందర్భానుసారంగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy
ఉదాహరిస్తూ తర్కభాషాధ్యయనం సుగమతరం చేసిన విధానం బహుధా ప్రశంసనీయం.

ఆచార్య మధుసూదనుడు 1999వ సంవత్సరంలో తానింకా కాళిదాస క్షేత్రానికి చేరకముందే తానే స్వయంగా ఈ పుస్తకాన్ని ముద్రించుకొని లోకార్పణం చేశాడు. ఏదైనా ఆకట్టుకునే సంఘటన కనబడితే 'కవి' అయినవాడు వెంటనే స్పందించి దాన్ని కవితారూపంలోనికి మలిచి సహృదయులకు ఆనందం కలిగిస్తాడు. అదే శాస్త్రజ్ఞానసంపన్నుడైతే క్లిష్టమైన శాస్త్రసంపదను సాధారణజనులకు కూడ అందించటానికి ప్రయత్నిస్తాడు. మిత్రుడు మధుసూదన్ ఈ రెండు విశేషగుణాలున్నవాడు కనుక "తర్కభాష"కు తెలుగులో అద్వితీయమైన వ్యాఖ్యను అందించాడు.

అయితే ఈ మధ్యలో ఫోను సంభాషణంలో తన 'తర్కభాష'ను సంస్కృత అకాడమీ ద్వారా ముద్రించడానికి నేను కోరినపుడు మధుసూదన్ వెంటనే అత్యన్తానందంతో అంగీకరించాడు. ఇటువంటి అవకాశం సంస్కృత అకాడమీకి ఇచ్చిన తాను ధన్యుడు. ఇంకా కొన్ని శాస్త్రగ్రంథాలకు మధుసూదన్ తెలుగులో వ్యాఖ్యానం రచించాలని మా కోరిక.

బుధజన విధేయుడు
ఆచార్య కే.నీలకంఠం
నిదేశకులు
సంస్కృత అకాడమీ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆశీస్సులు

"Mahamahopadhyaya, Vedanta Shiromani, Vedanta Visharada", "Vidvan"
Dr. P.Sriramachandrudu
M.A. Ph.D.(Skt.), M.A.(English), M.A.(Hindi)
Recipient of President's Certificate of Honour,
"Visvabharati Award" and "Sahitya Academi Award"
Professor of Sanskrit O.U. (Retd.)

న్యాయ వైశేషిక దర్శనాలు పరస్పరం చాలా దగ్గర సంబంధం ఉన్న దర్శనాలు. ప్రమాణప్రమేయాదుల విషయంలో వీటికున్న సాదృశ్యాతిశయాన్ని పురస్కరించుకొని కాలక్రమంలో వీటిని ఒకే శాస్త్రం అన్నట్లు పండితులు పరిగణించసాగారు. లక్షణాలను పరిష్కరించడంలోను, వివిధ విషయాలను నిర్దుష్టంగా నిర్వచించడంలోను, నియమబద్ధమైన పద్ధతిలో శాస్త్రీయ విషయాలను చర్చించి వాటిలోని నిగ్గు తేల్చడంలోను ఈ శాస్త్రానికున్న వైశిష్ట్యం నిరుపమానమైనది. అందుచేతనే సైద్ధాంతికంగా ఈ శాస్త్రంతో విభేదించే వ్యాకరణ-మీమాంసా-వేదాంత-అలంకారాది శాస్త్రాలు కూడా విషయ-వివేచనం దగ్గరకు వచ్చేసరికి ఈ శాస్త్రాన్నే ఆలంబనంగా గ్రహిస్తాయి. ఇతర శాస్త్రాలలో ప్రవేశం సంపాదించాలనుకొనే వాళ్ళకి ఈ శాస్త్రంతో కొంతైనా పరిచయం అవసరం. అందుచేతనే "కాణాదం పాణినీయం చ సర్వశాస్త్రోప-కారకమ్" (తర్కశాస్త్ర వ్యాకరణశాస్త్రాలు అన్ని శాస్త్రాలకు ఉపకరిస్తాయి) అనే వచనం విద్వల్లోకవిదితం.

న్యాయ (తర్క) శాస్త్రంలో ప్రవేశం కోరేవారికి ఉపకరించేటట్లు రచించిన అనేక ప్రకరణ గ్రంథాలలో 'తర్కభాష' ఒకటి. ఇది గౌతముడు చెప్పిన షోడశపదార్థిని దృష్టిలో ఉంచుకొని తత్క్రమానుసారంగా రచించిన గ్రంథం. తర్కసంగ్రహం తరువాత ఎక్కువ పఠనపాఠనాలలో ఉన్న తర్కకౌముద్యాదులలో ఇది ప్రథమగణనీయము. దీనిని శ్రద్ధాపూర్వకంగా అధ్యయనం చేసేవారికి చక్కని తర్కశాస్త్రప్రవేశం లభిస్తుందనే విషయం నిర్వివాదం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

డా॥ పెన్నా మధుసూదన్ ప్రసిద్ధులైన న్యాయశాస్త్ర విద్వాంసుల వద్ద న్యాయశాస్త్రాన్ని చక్కగా అధ్యయనం చేసినవాడు. 'క్షణాదూర్ధ్వం ఆతార్కికాః' అనే వచనానికి ఉదాహరణభూతుడు కాకుండా ఆ శాస్త్రంతో నిరంతర సంబంధం కొనసాగిస్తున్న శ్రద్ధాళువు. ఇతడు తర్కభాష అనే ప్రకరణ గ్రంథానికి తెలుగులో రచించిన ఈ వ్యాఖ్యానం కేవలానువాదమే కాక వివరణాత్మకమై విషయజిజ్ఞాసువులకు ఎంతో ఉపకారకంగా ఉంది. దీనిని పఠించి ఎందరో విద్యావంతులు న్యాయశాస్త్రంలో చక్కని పరిచయం పొందగలరని ఆశిస్తున్నాను.

ఇలాంటి గ్రంథాల విషయంలో పాఠకులు ఒక్క విషయాన్ని గమనించవలసి ఉంటుంది. ఇది మనం మామూలుగా చదివే తెలుగులోనే ఉన్నది కదా అని రెండువందల పేజీల పుస్తకాన్ని నాలుగైదు రోజులలో చదివేస్తే దీనిలోని ఒక్క అంశం కూడ వంటబట్టదు. ఇది ఏదో పురాణాద్యనువాదపఠనం వంటిది కాదు. ఏ భాషలో ఉన్నా శాస్త్రగ్రంథం శాస్త్రగ్రంథమే. అందులోని ప్రతి పంక్తినీ అర్థం చేసుకుంటూ రోజూ నాలుగైదు పేజీల చొప్పున చదువుతూ ముందుకు సాగాలి. శాస్త్రగ్రంథంలోని విషయాలు పూర్వాపర సంబంధంతో ఉంటాయి. వెనకనున్న అంశాలు బుద్ధిస్థాలు కాకపోతే రాబోయే విషయాలు అర్థం కావు. ఈ దృష్టితో ఈ గ్రంథాన్ని అధ్యయనం చేసినవారు తప్పక ఎన్నో క్రొత్త శాస్త్రీయ విషయాలను తెలుసుకున్న ఆనందాన్ని పొందగలుగుతారు.

ఇంతటి చక్కటి ప్రామాణికమైన వ్యాఖ్యను తెలుగువారికి అందజేస్తున్నందుకు డా॥ మధుసూదన్‌ను ఆశీఃపూర్వకంగా అభినందిస్తున్నాను.

నందనం
హైదరాబాద్

మహామహోపాధ్యాయ
పుల్లెల శ్రీరామచంద్రుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Professor **B.Narasimhacharyulu**
B.O.L.(Nyaya) M.A. Ph.d.(Sanskrit)
Advance Diploma in Russian
Head Department of Sanskrit, O.U.

ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా,
యస్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః

అని మనుస్మృతి వేదశాస్త్రములకు విరోధము లేని తర్కముతో ఋషిప్రోక్తమైన ధర్మోపదేశమును అనుసంధానము చేయగలవానికే ధర్మము తెలియును కాని వేరొకరికి కాదు అని తెలుపుతుంది. వేదములను చెక్కుచెదరకుండా రక్షించేందుకు ఏర్పడినవి వేదాంగాలైతే వేదప్రామాణ్యాన్ని కాపాడేందుకు న్యాయమనే శాస్త్రము మొదలైంది. మొదట మీమాంసకు కూడ ఇదే పేరుండేది. న్యాయమంటే 'తగినది, ఉచితము, పాడి' అని వాడుక. ఈ న్యాయశాస్త్రానికే హేతువిద్య, తర్కము, వాకోవాక్యము అని కూడా పేర్లున్నాయి. గౌతమమహర్షి న్యాయసూత్రాలు, కణాదుని వైశేషిక సూత్రాలు న్యాయవైశేషిక దర్శన సిద్ధాంతాలకు మూలమైన సూత్రగ్రంథాలు. దర్శన ప్రారంభదశ నుండి ఇది సమానతంత్రాలుగా భావించబడ్డాయి. షడ్దర్శనసముచ్చయాది గ్రంథకారులు 'ప్రాయః తుల్యం మతద్వయమ్' అని పేర్కొన్నారు. మొదటి నుండి ఉన్న ఈ సమన్వయము రాను రాను స్థిరపడిపోయింది. న్యాయములోని ప్రమాణాలను ఒక్క గ్రంథము గ్రహించి విస్తరిస్తే వైశేషికుల పదార్థాలను మరొకటి గ్రహించి వివరించింది. అలా మూల సిద్ధాంతాలను క్లుప్తంగా వివరించినవే ప్రకరణ గ్రంథాలు. తర్క సంగ్రహము మొదటి కోవకు చెందినది, తర్కభాష రెండవ కోవకు చెందినది. తర్క సంగ్రహములో న్యాయశాస్త్రానికి చెందిన ప్రమాణాలు, వైశేషిక శాస్త్రానికి చెందిన పదార్థచర్చ కనబడతాయి. తర్కభాషలో ప్రాచీన న్యాయానికి చెందిన పదహారు పదార్థాల మరియు వైశేషికుల సప్త పదార్థాల

In Public domain. Digitization Muthulakshmi Research Academy
చర్చ కనిపిస్తుంది. ఇలాంటి సమన్వయ గ్రంథాలకు ఉదయనాచార్యులని లక్షణావళి, లక్షణమాల అనేవి ఆదర్శగ్రంథాలు. అలాగే శివాదిత్యుని సప్తపదార్థి, వరదరాజు తార్కికరక్ష, న్యాయలీలావతి, తర్కామృతము అనేవి కూడా ఆధారాలు.

'ఈ రోడ్డు ఎక్కడకు వెళుతుంది? అంటే, ఎక్కడికీ వెళ్ళదు' అని ఒకడు కొంటెగా సమాధానమిచ్చాడట. దీనిని న్యాయపరిభాషలో వాక్ఛలము అంటారు. ఒక ఉద్దేశంతో ఒక వాక్యాన్ని ప్రయోగిస్తే అందులోని మాటలకున్న అర్థభేదం వల్ల వేరొక భావాన్ని గ్రహించడం వాక్ఛలము. ఎదుటివాడిని ఖండించడమే ప్రధాన లక్ష్యంగా సంభాషణ సాగితే అది వితండవాద మవుతుంది. జల్ప, వితండలు తత్త్వరక్షణకు అవసరమనే వాత్స్యాయనభాష్యం భావించింది 'తత్త్వాధ్యవసాయసంరక్షణార్థం జల్పవితండే బీజ ప్రరోహ సంరక్షణార్థం కంటక శాఖావరణవత్ (బీజము పెరిగి పెద్దదవడానికి ముళ్ళకంచె అవసరమైనట్లు తత్త్వజ్ఞానరక్షణకు జల్ప, వితండలు అవసరం)' (న్యాయభాష్యము 1-1)

న్యాయవైశేషికాలు మనకు ప్రమాణ పూర్వకము, హేతుబద్ధము అయిన సత్యాన్వేషణ పద్ధతిని ప్రసాదించాయి. ఈ శాస్త్రాలు మోక్షాన్నే కాదు, జ్ఞానాన్ని, బుద్ధి వైశద్యాన్ని, ఇతర శాస్త్రాధ్యయనమునకు ఉపాయాన్ని, భావస్పష్టతను, అభివ్యక్తి స్పష్టతను కలిగిస్తాయి.

మోహం రుణద్ధి విమలీకురుతే చ బుద్ధిం
సూతే చ సంస్కృతపదవ్యవహారశక్తిమ్।
శాస్త్రాంతరాభ్యసనయోగ్యతయా యునక్తి
తర్కశ్రమో న తనుతే కిమిహోపకారమ్॥

(విశ్వగుణాదర్శచంపువు 1053)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ సంస్కృత సంవత్సరములో తర్కభాషను తెలుగు వివరణతో చి।।మధుసూదన్ ముద్రించి వెలువరించడం ముదావహం. 'శాస్త్రం సునిశ్చితధియామపి చింతనీయం' కనుక న్యాయశాస్త్రమును దాని పరిభాషను ఎల్లరూ ఎల్లప్పుడూ మరిచి పోకుండుటకు ఈ గ్రంథము చాలా ఉపయోగపడుతుంది. 'తర్క్యన్తే ప్రతిపాద్యన్తే పదార్థాः ఇతి తర్కः' అని మరియొక వ్యుత్పత్తి కూడా ఈ గ్రంథములో ఇచ్చిన వ్యుత్పత్తులతో పాటు కలదు. వివరణము అవసరమైనంత విపులముగా ఉన్నది. పలుచోట్ల ఆధునిక తర్కముతో భారతీయ తర్కమునకు గల పోలికను మనము తెలుసుకోవచ్చును. అవయవావయములను, హేత్వాభాసములను చాలా వివరముగా నిరూపించాడు గ్రంథకర్త. అవసరమైన చోట్ల న్యాయసూత్రాది గ్రంథములలోని ప్రమాణవాక్యములతో ఈ వివరణమునకు ప్రామాణికత సమకూరినది. చదివిన శాస్త్రమును మరచిపోకుండా ఇతరులకు జిజ్ఞాసువులకు బోధిస్తూ, ఇలాంటి గ్రంథములను ప్రచురిస్తూ మధుసూదన్ గురు ఋణమును కొంత తీర్చుకొంటున్నాడు. ముందు ముందు ఇతడు ఇతర శాస్త్ర గ్రంథాలకు కూడా సాధికారికమైన వివరణ వ్రాయాలని, ముద్రించాలని, ఆ శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, సంస్కృత లోకము ఈ పుస్తకమును ఆదరిస్తుందని ఆకాంక్ష.

ఆచార్య బి. నరసింహాచార్యులు

1999

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Veda Vibhushana, Agamavaridhi
Dr.Kandadai Ramanujacharyulu
M.A. Ph.d.(Sanskrit)
Principal, Sri Venkateswara Vedanta Vardhini
Sanskrit College, Bowenpalli, Secunderabad

అస్మద్గురుభ్యో నమః

చిరంజీవి మధుసూదన్ తర్కభాషకు తెలుగు వివరణ అందించి నాకందించి ఇందులోని అందచందములను వివరించుటకు కోరినాడు. తర్క్యతే అత్ర అనే వ్యుత్పత్తితో తర్కభాష అనగా తర్కాన్ని వివరించునది. తర్కమనగా 'అధ్యాహారస్తర్క ఊహః' అని కోశము. తర్క్యతే ఊహ్యతే అని తర్క శబ్దమునకు ఊహించునది తర్కమని చెప్పియున్నారు. ఊహ ఇతర ప్రాణుల కంటే మానవునికున్న ప్రత్యేకత. ఒక దానిని చూచి దానికి కారణమును ఊహించుట. పొగను చూచి నిప్పు ఉన్నట్లుగా ఊహించుట తర్కము. దీనిని తర్కము చదువనివాడు కూడా చేయగలడు. శాస్త్రమెందుకు? అని ఆధునికుల సందేహము. పొగను చూసి నిప్పును చాలామంది ఊహించగలరు కాని కుండను చూసి భగవంతుడున్నాడని ఊహించజాలరు. కుండ ఒకరి ప్రయత్నముతో ఏర్పడవలసినది కావున కులాలుడు (కుమ్మరివాడు) అను కర్త ఉన్నట్లుగా, భూమి వృక్షములు కూడా ఏర్పడినవే కనుక కర్త ఉండవలయును. ఆ కర్త నరుడు కాజాలడు, అని నారాయణుని ఊహించుటయే తర్కము.

'క్షిత్యంకురాదికం సకర్తృకం కార్యత్వాత్ ఘటవత్' అనునది అనుమాన వాక్యము. నారాయణుని ఉనికిని తెలిసి, ధ్యానించి తద్వారా మోక్షమును పొందెదరు. తర్కశాస్త్రము మోక్షమును ప్రసాదించుటకే అని న్యాయబోధినీ వ్యాఖ్యానములో 'మోక్ష ప్రయోజకీ భూత పదార్థవిషయకతత్త్వజ్ఞానసంపాదనాయ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అయం గ్రంథః' అని చెప్పియున్నారు. పదార్థతత్త్వ జ్ఞానము వలన మోక్షము కలుగవలయునని ఈ గ్రంథమును రచించినట్లు గ్రంథకర్త చెప్పియున్నారు. ఇదొక్కటే కాదు, ఏ శాస్త్రమైనా ఆత్యన్తిక దుఃఖనివృత్తిని కలిగించవలయును కదా ! అది లేని నాడు శాస్త్రమున పరిశ్రమ ప్రయాసయే. అట్టి మోక్ష ప్రయోజనమునకు కావలసిన పదార్థతత్త్వమును చక్కగా తెలిపిన గ్రంథములలో తర్కభాష ఒకటి. అయితే ప్రాచీనకాలము నుండి తార్కికులను కర్కశులు అని యున్నారు, అనుచున్నారు. 'తర్కకర్కశాః' అని నానుడి. అగాధమైన బుద్ధిసంపద గలవారికే తర్కశాస్త్రాభ్యాసయోగ్యత అని పెద్దల మాట. అందరికీ అలాంటిది లభించజాలదు.

సామాన్యులకు కూడా శాస్త్రజ్ఞానమందిననాడే శాస్త్ర ప్రయోజనము సిద్ధిస్తుందని నమ్మేవారిలో మధుసూదన్ ముఖ్యుడు. తేలికైన పదాలను ఉపయోగిస్తూనే సంప్రదాయమునకు, శాస్త్రమర్యాదకు భంగము రాకుండగా తక్కువ కాకుండగా తర్కశాస్త్రమున ప్రామాణికుల వాక్యములను అవసరమున్నచోట ఆధారముగా చూపినాడు ఈ పుస్తకములో. కనుక ఈ తెలుగు వివరణ కొత్తవారికి వెన్నగా, పాతవారికి జున్నుగా అభిలాషను, రుచిని కలిగిస్తుందనడంలో అతిశయోక్తి ఎంత మాత్రమూ లేదు. తర్కము గూర్చి తెలియదలచిన వారికి దర్పణముగా, తెలిసిన వారికి సూచికగా ఈ గ్రంథము ఉపయోగించునని నా నమ్మకం.

దీనిని అందరూ చదివి శాస్త్రమర్యాదల లోతును తెలిసి ఆనందించి–పెద్దలు ఆశీస్సులతో, పిల్లలు ధన్యవాదములతో ప్రోత్సహిస్తారని ఆశిస్తూ–ఆశీస్సులతో..

హైదరాబాద్ **డా॥ కందాడై. రామానుజాచార్యులు**
1999

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉపోద్ఘాతము

ప్రదీపః సర్వవిద్యానాముపాయః సర్వకర్మణామ్,
ఆశ్రయః సర్వధర్మాణాం విద్యోద్దేశే ప్రకీర్తితా.

అన్ని విద్యలకు ప్రదీపము, అన్ని కర్మలనాచరించడానికి ఉపాయము, అన్ని ధర్మాలకు ఆశ్రయము అయిన ఈ ఆన్వీక్షికీ విద్య కొన్ని వందల సంవత్సరాల కాలం భారతీయదర్శన సామ్రాజ్యాన్ని ఏలినదన్నది నిర్వివాదాంశం. ఏ దర్శనానికి చెందిన గ్రంథమైనా సరే న్యాయపద్ధతి ననుసరించే తన సిద్ధాంతాలను ప్రతిపాదించేది. తత్త్వజ్ఞానం వలన మోక్షం కలుగుతుంది అన్న న్యాయసూత్రాన్ని (1-1-1) వ్యాఖ్యానిస్తూ వాత్స్యాయన మహర్షి తత్త్వజ్ఞానమనేది ఆయాశాస్త్రాలలో భిన్నంగా ఉండవచ్చు. అధ్యాత్మవిద్యలో మాత్రం ఆత్మ మొదలైన వాటి తత్త్వజ్ఞానమే తత్త్వజ్ఞానమని వివరించడం న్యాయవిద్య ఎంత విస్తృత ప్రయోజనం కలిగి ప్రవర్తించినదో తెలుస్తుంది. భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం మొదలైన శాస్త్రాలలో కూడా ఆయా ప్రధాన విషయాలను ప్రతిపాదించడానికి న్యాయపద్ధతి అత్యవసరమే కదా ! అందుకే తత్త్వజ్ఞానమనేది 'యథావిద్యం వేదితవ్యం' అని వాత్స్యాయన మహర్షి వివరించారు. ఏ శాస్త్రంలోనైనా సునిశితమైన బుద్ధిబలంతో యథార్థాన్ని తెలుసుకోవడమే తత్త్వజ్ఞానం. ఆలోచనలను ఆపివేయగా క్రమంగా తత్త్వజ్ఞానం కలుగుతుందని యోగదర్శనం ప్రతిపాదిస్తే, ఆలోచనలను క్రమబద్ధం చేసి పదును పెట్టగా తత్త్వజ్ఞానం కలుగుతుందని న్యాయదర్శనం ప్రతిపాదిస్తుంది.

'ఆత్మా వా౨రే ద్రష్టవ్యః శ్రోతవ్యః మన్తవ్యః నిదిధ్యాసితవ్యః' అని బృహదారణ్యకోపనిషత్తు నిర్దేశిస్తుంది. ఇది వేదవాక్యము. తానెవరో తెలుసుకోవాలని తపించే వారికి ఈ వాక్యం అమృతం లాంటిది. 'ఆత్మ' అనే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దానిని తెలుసుకోవడానికి శ్రవణ, మనన, నిధిధ్యాసనములు క్రమంగా మార్గాలని ఇందులో ప్రతిపాదించబడింది.

మామూలుగా కళ్ళతో చూడలేని 'ఆత్మ' మొదలైన పదార్థాల సాక్షాత్కారంలో మూడు సమస్యలు తలెత్తుతాయి. అవి – (1) అసంభావన (2) విపరీతభావన (3) పారోక్ష్యము. ఈ మూడిండిని దూరం చెయ్యడానికి శ్రుతి, శ్రవణ, మనన, నిదిధ్యాసన అనే మూడు ఉపాయాలను ప్రసాదించింది. (1) 'ఆత్మ' అనే పదార్థం ఉన్నదా లేదా, అన్న సందేహమున్నవానికి (అసంభావన ఉన్నవానికి) శ్రుతిలో ఆత్మ ఉన్నదని ప్రతిపాదించే వాక్యాల ద్వారా ఆత్మకు సంబంధించిన అస్పష్టజ్ఞానము కలుగుతుంది. ఇది శ్రవణం ద్వారా అసంభావన అనే దోషము తొలిగే విధానం. (2) అలా తెలిసిన ఆత్మకు సంబంధించి విభిన్నాభిప్రాయాలున్నందువల్ల నిశ్చయమేర్పడదు. నిశ్చయమేర్పడకుండా ఆత్మను గూర్చి విపరీతముగా భావించడం విపరీతభావన. దీనిని దూరం చేయగలిగేది మననము. హేతువుల ద్వారా ఆత్మతత్త్వాన్ని స్పష్టంగా తెలుసుకోవడం. (3) ఇలా తెలుసుకున్నంత మాత్రాన ఆ తత్త్వము మొత్తము తెలిసినట్లు కాదు. ఎందుకంటే ఆ తత్త్వము ఇంకా పరోక్షంగానే ఉంటుంది. ఈ పారోక్ష్యమనే దోషాన్ని తొలగించగలది నిదిధ్యాసనము యోగశాస్త్రంలో ప్రతిపాదించబడింది. ఆత్మానుభూతి దీని ద్వారా కలుగుతుంది. ఈ విధంగా– ఆత్మతత్త్వాన్ని గూర్చిన ప్రాథమిక జ్ఞానం వేదాంతం వల్ల, విశేషజ్ఞానము న్యాయ విద్య వల్ల, అనుభూతి యోగశాస్త్రం వల్ల కలుగుతాయని తెలుస్తున్నందున వేదాన్తానికి న్యాయశాస్త్రము దానికి యోగశాస్త్రము ఉపకరించేవిగా స్పష్టమవుతుంది. ఈ న్యాయవిద్యను ఉపాసనగా భావిస్తూ ఉదయనాచార్యులనే ప్రసిద్ధ న్యాయశాస్త్రజ్ఞుడు న్యాయకుసుమాంజలి అనే తన గ్రంథంలో 'న్యాయచర్చేయం ఈశస్య మననవ్యపదేశభాక్' (1-3) అని చెప్పడం గమనార్హం. ఇదే విధమైన సమన్వయము తర్కసంగ్రహదీపిక అనే వ్యాఖ్యానం చివరలో కనిపిస్తుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉన్నదానిని ఉన్నట్లుగా, లేనిదానిని లేనట్లుగా తెలుసుకోవడం తత్త్వజ్ఞానం. అలా తెలుసుకోవడానికి ఉపకరించేది న్యాయవిద్య. ఇది ప్రత్యక్షాన్ని, ఆగమాన్ని ఆశ్రయించుకొనే ప్రవర్తిస్తుంది. అలా కాకపోతే అది న్యాయాభాసము. అంటే ప్రత్యక్షానికి, ఆగమానికి విరుద్ధంగా కల్పనలు చేయడం న్యాయాభాసమే. తన పరిశీలన బుద్ధిని పదునుపెట్టుకోవడం ఎంత ముఖ్యమో ఇతరులు మాట్లాడినప్పుడు వాటిలో క్రమమెంత ఉన్నదో తెలుసుకోవడమూ అంతే ముఖ్యం. ఇతరులు ప్రతిపాదించినవి ఎంతవరకు సమంజసమో కూడా తెలియాలి. ఇతరులు సక్రమంగా మాట్లాడవచ్చు. వక్రంగానూ మాట్లాడవచ్చు. వినేవారికి నిశిత పరిశీలన లేకపోతే ఆ మాటలే క్రమంగా ఉన్నట్లనిపించవచ్చు. ఈ విధంగా అర్థాన్ని యథార్థంగా చెప్పకపోతే అపార్థమేర్పడి అనర్థాలే కలుగుతాయన్నది తెలుసుకోవాలి.

మనుషులు మాట్లాడుకునే భాషను నిశితంగా పరిశీలించి పాణిని మహర్షి దానికొక నియమాన్నేర్పరచి "అష్టాధ్యాయీ" గ్రంథం ద్వారా వ్యాకరణ సంప్రదాయాన్ని నెలకొల్పినాడు. విషయాన్ని తెలిసికొనే పద్ధతిలో తెలిపే పద్ధతిలో క్రమాన్ని నిశితంగా పరిశీలించిన గౌతమమహర్షి దానిని వివరిస్తూ "పంచాధ్యాయీ" గ్రంథం ద్వారా న్యాయసంప్రదాయాన్ని ప్రవర్తింపజేశాడు. ఈ సంప్రదాయాన్ని తెలిసిన 'గంగేశోపాధ్యాయులు' పదమూడో శతాబ్దంలో నవ్యన్యాయసంప్రదాయాన్ని విస్తరింపజేశారు. క్రీ.పూ.నాలుగవ శతాబ్దంలో మొదలైన న్యాయసూత్రసాహిత్యపరంపర క్రమంగా విస్తరించి పదిహేను, పదహారో శతాబ్దాల వరకు అన్ని దర్శనాలపై తన ప్రభావాన్ని చూపింది. న్యాయశాస్త్ర పండితుడు కాని వానిని పండితులుగా ఆకాలంలో భావించేవారు కారట.

సాంఖ్య, యోగ, న్యాయ, వైశేషిక, పూర్వమీమాంస, ఉత్తరమీమాంస- అనే ఆరు షడ్దర్శనాలు. వీటిలో వైశేషిక దర్శనం తరువాత వచ్చినదిగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

న్యాయదర్శనం భావింపబడుతుంది. ద్రవ్య, గుణ, కర్మ, సామాన్య, విశేష, సమవాయ, అభావమనే సప్తపదార్థాల సాధర్మ్యవైధర్మ్యాల తత్త్వజ్ఞానం వల్ల మోక్షమని వైశేషిక దర్శనం ప్రతిపాదించగా, ప్రమాణము మొదలైన పదహారు పదార్థాల తత్త్వజ్ఞానం ద్వారా మోక్షమని న్యాయదర్శనంలో ప్రతిపాదించబడింది. ఈ దర్శన సాహిత్యం అతివిస్తృతం, సులభగ్రాహ్యం కాదని గమనించిన పండితులు కొందరు న్యాయవైశేషికాల మౌలిక సిద్ధాంతాలను సమన్వయింప జేసి గ్రంథాలను రచించారు. వైశేషిక దర్శనం యొక్క సప్తపదార్థాలను, న్యాయ దర్శనం యొక్క షోడశపదార్థాలను విపులంగా వివరించిన గ్రంథాలలో కేశవ మిశ్రుల తర్కభాష ఒకటి. నవ్య న్యాయపద్ధతికి శ్రీకారం చుట్టిన ఉదయనాచార్యుల అభిప్రాయాలను అనుసరిస్తూ కేశవమిశ్రులు దీనిని రచించారు.

పదమూడో శతాబ్ది మధ్యభాగంలో మిథిలలో జన్మించిన కేశవమిశ్రులు తర్కభాష అనే న్యాయప్రకరణ గ్రంథాన్ని రచించినట్లుగా తెలుస్తున్నది. క్రీ.శ.1377-1409 కాలానికి చెందిన హరిహరరాయలు (విజయనగరం) ఆస్థానానికి చెందిన చెన్నుభట్లు అనే పండితుని వ్యాఖ్య తర్కభాషకు లభిస్తున్నందున కేశవమిశ్రులు అంతకు ముందువాడేనని భావించవచ్చు. క్రీ.శ.17వ శతాబ్దికి చెందిన అన్నంభట్లు అనే విద్యాంసుని 'తర్కసంగ్రహమ'నే గ్రంథం వచ్చేంతవరకు తర్కభాషయే న్యాయవైశేషిక దర్శనాల సిద్ధాంతాలను తెలుసుకోవడానికి ప్రధానమైన ఆధారంగా ఉండేది.

తర్కభాష-తర్కసంగ్రహము:- షోడశపదార్థాల ప్రతిపాదననే ప్రధానంగా స్వీకరించే కేశవమిశ్రులు ఎక్కువగా వాదాల జోలిని వెళ్ళకుండా వీలైనంత సరళంగా న్యాయసిద్ధాంతాలను ప్రతిపాదిస్తూ 'తర్కభాష' అనే గ్రంథాన్ని రచించారు. అయితే పంచభూతాలయొక్క, ఆత్మ మొదలైన పదార్థాల యొక్క లక్షణాలను మాత్రం స్పష్టంగా ఇచ్చినట్లు కనబడదు. న్యాయసూత్రగ్రంథం

In Public domain. Digitization Muthulakshmi Research Academy
ప్రకారం (1-1-13,14) 'పృథివీ అని చెప్పడం మొదట అంత యుక్తియుక్తంగా తోచదు. పృథివీత్వజాతిని కలిగింది పృథివి అని, పృథివిలో ఉండేది పృథివీత్వ జాతి అని అన్యోన్యాశ్రయం ద్వారా చూపడం కంటే పృథివిలో ఉండే విశేష గుణాన్ని చెప్పడం ద్వారా పృథివికి లక్షణం చెప్పడం ఇంకా స్పష్టంగా ఉంటుందనిపిస్తుంది. అందుకే అన్నంభట్టు తర్కసంగ్రహంలో 'గంధవతీ పృథివీ' అని లక్షణం చెప్పి గంధమనే విశేషగుణం కలది పృథివి అని నిర్దేశించడం సమంజసంగా అనిపిస్తుంది. 'తత్ర పృథివీత్వసామాన్యవతీ పృథివీ' అని కేశవమిశ్రులు పృథివికి లక్షణం చెప్పారు. 'తత్ర గంధవతీ పృథివీ' అని అన్నంభట్టు తర్కభాషలో పృథివికి లక్షణం చెప్పారు. వీటిలో ఏది ఉత్తమమైన లక్షణం అని తర్కించడం కంటే ఏ ప్రయోజనంతో వాటిని చెప్పారో తెలుసుకోవడం మంచిది. మొదటిది పృథివికి సామాన్యలక్షణమని, రెండవది తటస్థ లక్షణమని నారాయణతీర్థులు వివరించడం గమనార్హం. (న్యాయచంద్రిక 35 కారిక-పేజి 34) అంతేకాక పూర్వభాగంలో వివరించిన కొన్ని అంశాలను ఉత్తరభాగంలో మళ్ళీ చెప్పడం వలన పునరుక్తి లాగా అనిపిస్తుంది కూడా. ఉదాహరణానికి పూర్వభాగంలో అనుమాన ప్రమాణాన్ని వివరించే సందర్భంలో పంచావయవాలు, హేత్వాభాసాలు అనే అంశాలను స్పష్టంగా చెప్పి ఉత్తర భాగంలో మళ్ళీ చెప్పారు. ఇది పునరుక్తి అనిపిస్తుందేమోనన్న భావనతో గ్రంథకర్త గ్రంథాంతంలో 'ఇహ అత్యన్తముపయుక్తానాం స్వరూపభేదేన భూయోభూయః ప్రతిపాదనమ్ అనతి ప్రయోజనానామ్ అప్రతిపాదనం చ న దోషాయ' (ఈ గ్రంథంలో ఎక్కువ ఉపయోగపడే వాటిని ఎక్కువ మార్లు ప్రతిపాదించడం, ఎక్కువ ప్రయోజనము లేని వాటిని అసలే ప్రతిపాదించక-పోవడం దోషము కాదు) అని చెప్పారు. తక్కువ శ్రమతో న్యాయశాస్త్రంలోకి ప్రవేశించాలనుకొనే బాలుర కోసం వ్రాయబడిన గ్రంథం కాబట్టి పైన పేర్కొనబడినవి పెద్ద దోషాలుగా గ్రహించనవసరం లేదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తర్కభాష రచింపబడిన తరువాత ఏ మూడు నాలుగు వందల సంవత్సరాలకో వచ్చిన తర్కసంగ్రహము కూడా బాలురకోసమే వ్రాయబడిందని అన్నంభట్టు (గ్రంథకర్త) పేర్కొన్నారు. కాని, తర్కశాస్త్రంపైని గ్రంథం తర్కదూరం కాకూడదని ఆయన పూర్తి జాగరూకతతో విషయ ప్రతిపాదన, వివేచన చేశారు. అయితే కేవలం తర్కసంగ్రహ గ్రంథం సమగ్రంగా లేదని ఆయనే దానికి 'దీపిక' అనే సమగ్రమైన వాఖ్యానాన్ని రచించారు. పదహారు పదార్థాలను అందులో క్లుప్తంగా తెలిపారు.

న్యాయవైశేషికదర్శనాల సమన్వయం ప్రధానంగా కనిపించే తర్కశాస్త్ర ప్రకరణ గ్రంథాలలో సరళమై ఎక్కువ ప్రసిద్ధమైనవి ఈ రెండు గ్రంథాలే. గౌతమమహర్షి న్యాయసూత్రాలను (పంచాధ్యాయీ) ఆధారంగా చేసికొని రచింపబడిన తర్కభాష గ్రంథం ద్వారా న్యాయశాస్త్రం యొక్క ప్రధాన సిద్ధాంతాలను స్థూలంగా తెలుసుకోవచ్చు. తర్కసంగ్రహంలో పదహారు పదార్థాల పూర్తి వివేచన లభించదు. కేవలం సప్తపదార్థాల వివరణే ప్రధానంగా కనబడుతుంది. కాబట్టి గౌతమమహర్షి ప్రతిపాదించిన షోడశ పదార్థాలను సమగ్రంగా తెలిపే, తర్కభాష గ్రంథానికి విశిష్టస్థానమున్నట్టే, ఆంగ్లంలో, హిందీలో తర్కభాషకు చక్కని అనువాదాలు వచ్చినా తెలుగు మాత్రమే తెలిసిన వారికవి ఉపయోగపడడం లేదని ఈ అనువాదాన్ని చేబట్టాను. ఇది ఏ కొంతమందికి ఉపయోగపడినా నా ప్రయత్నం సఫలమని భావిస్తాను.

సాహితీ తపోమూర్తులై నిరంతరాధ్యయన యజ్ఞదీక్షులైన – మహామహోపాధ్యాయ, రాష్ట్రపతి పురస్కార గ్రహీత **శ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడు** గారు తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి ఈ గ్రంథాన్ని పరిశీలించి తమ విలువైన అభిప్రాయాన్ని, ఆశీస్సులను అందజేశారు. వారికి నా ప్రణామాలు. నా సారస్వత కృషిని అభినందిస్తూ, నా శ్రేయస్సును కోరుతూ నన్నాశీర్వదించిన **ప్రొఫెసర్.బి.నరసింహాచార్యులు** గారికి నా కృతజ్ఞతాపూర్వక

In Public domain. Digitization Muthulakshmi Research Academy
నమస్సులు. సహృదయతతో నా గ్రంథానికి అభిప్రాయాన్నందజేసిన, నన్నాశీర్వదించిన **డా॥ కందాడై రామానుజాచార్యులు** గారికి నా ప్రణతులు.

తర్కభాష ప్రాతప్రతిని చదివి ఉపయోగపడే సూచనలిచ్చి ఈ గ్రంథ సమగ్రతకు కారకులైన శ్రీఅరవిందరావు (Former DGP, Andhra Pradesh) గారికి నా కృతజ్ఞతాపూర్వక నమస్సులు.

నేను ఉపయోగపడే పరిశోధనను చేయాలని ఆకాంక్షిస్తూ, చేయగలనని ప్రోత్సహిస్తూవున్న ఆచార్య॥ పి.శశిరేఖ గారికి నా కృతజ్ఞతలు.

గాంభీర్యం, సున్నితత్వం, ప్రేమ, మూర్తీభవించిన మా పెద్దన్నయ్య డా॥పెన్నా సుప్రసన్న (Scientist, Bhabha Atomic Research Centre, Mumbai) గారు నాకు అన్ని విషయాలలో ఆదర్శము. పరోక్షంగా ఈ గ్రంథ రచనకు కారణమైన వారికి నా నమస్సులు.

నా మేలుకోరే వారందరికీ నా కృతజ్ఞతలు.

డా॥ పెన్నా మధుసూదన్

హైదరాబాద్
1999

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అస్మద్గురుభ్యో నమః

ఎందుకు అని ప్రశ్నించడం నేర్పిన **కీ.శే.వంగీపురం రామానుజాచార్యులు గారు**

ఎందుకు ప్రశ్నించాలో చూపిన **కీ.శే.మరింగంటి శ్రీ రంగాచార్యులు గారు**

ఎలా సమాధానం పొందాలో నేర్పిన **బ్రహ్మశ్రీ పాతూరి సీతారామాంజనేయులు గారు**

ఎలా సమాధానమివ్వాలో నేర్పిన **మహామహోపాధ్యాయ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు**

భాషనే నేర్పిన మా మామయ్య **శ్రీ కాశీ పాండురంగశర్మ** గారు (పొలిటికల్‌సైన్స్, రిటైర్డ్)

భావాన్ని నేర్పిన మా గురువు **శ్రీ కందాడై రామానుజాచార్యులు గారు**

అందరికీ నమస్సులు

ఊపిరినిచ్చిన తండ్రి **శ్రీ పెన్నా నరసింహశర్మ గారు**

ఊహను పెంచిన తల్లి **శ్రీమతి భారతీదేవి గారు**

ఊపిరపోసే భార్య **శ్రీమతి రాజేశ్వరి** (M.Sc (Maths))

ఊపిరిగా మారిన పుత్రికలు చిరంజీవి **శ్రీవరేణ్య**, చిరంజీవి **హాసిక**

అందరికీ కృతజ్ఞతలు

ద్వితీయ ముద్రణ

ఈ ద్వితీయముద్రణ గురుతర భారాన్ని సంస్కృత అకాడమీ ద్వారా వహించడానికి ఎంతో ఉదారతతో ముందుకు వచ్చిన మా భ్రాతృకల్పులు ప్రొ.కే.నీలకంఠం, (నిదేశకులు) గారికి విశేషంగా నా హృదయపూర్వక కృతజ్ఞతాసుమాంజలి.

నాగపూర్ — **డా॥ పెన్నా మధుసూదన్**

2021

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విషయసూచిక

విషయము	పు.సంఖ్య
ఉపోద్ఘాతము	
పదార్థనిర్దేశము	2
పదార్థాలు (వివరణ)	3
లక్షణదోషాలు (వివరణ)	5
ప్రమాణాలు, ప్రమాణ లక్షణం	8
ప్రమాలక్షణం	9
కరణలక్షణం	11
కారణలక్షణం	12
అన్యథాసిద్ధాలు (వివరణ)	13
మూడు రకాల కారణములు, సమవాయి కారణం,	18
సమవాయ సంబంధం	19
అయుతసిద్ధాలు	19
విశేషము (వివరణ)	20
ఆయుతసిద్ధాలు (వివరణ)	20
ద్రవ్య లక్షణం, అసమవాయి కారణం	25
అసమవాయి కారణం (వివరణ)	27
నిమిత్త కారణం, భావ పదార్థాలు (వివరణ)	29
ప్రమాణ సంఖ్య (వివరణ)	34

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రత్యక్ష ప్రమాణము

ప్రత్యక్ష లక్షణము, ప్రత్యక్ష శబ్ద నిర్వచనము (వివరణ) 36
ప్రత్యక్షములోని ముఖ్యాంశాలు (వివరణ) 37
సాక్షాత్ శబ్దార్థము (వివరణ) 37
ప్రత్యక్షం రెండు విధాలు 37
సవికల్పక ప్రత్యక్షము (వివరణ) 37
నిర్వికల్పక ప్రత్యక్షము (వివరణ) 38
వ్యాపారమంటే ఏమిటి? (వివరణ) 40
షడ్విధ సన్నికర్ష 43

అనుమాన ప్రమాణము

అనుమాన లక్షణము, అనుమాన నిర్వచనము (వివరణ) 52
ప్రత్యక్షము తరువాత, ఉపమానానికి ముందు
అనుమాన ప్రమాణమే ఎందుకు? (వివరణ) 53
లింగపరామర్శ, ఉపాధి 56
అనుమానం రెండు రకాలు-స్వార్థానుమానం, పరార్థానుమానం 62
న్యాయసూత్రం ప్రకారం పంచావయవాలు (వివరణ) 63
అయిదు అవయవాలే ఎందుకు? (వివరణ) 68
గౌతమ, పాశ్చత్య న్యాయాల ప్రయోజనం (వివరణ) 69
పంచావయవాలలో మొదట ప్రతిజ్ఞనే ఎందుకు?(వివరణ)69
అన్వయవ్యాప్తి, వ్యతిరేకవ్యాప్తి (వివరణ) 71
మూడురకాల హేతువు-అన్వయవ్యతిరేకి 75
కేవలవ్యతిరేకి, కేవలాన్వయి 76

In Public domain. Digitization-Muthulakshmi Research Academy
హేతువు యొక్క పంచరూపాలు 81
పక్ష - సపక్ష - విపక్షాలు 85
హేత్వాభాసాలు 86
హేత్వాభాసాలను గూర్చి విశేషము (వివరణ) 87
సద్ధేతువు - అసద్ధేతువు (వివరణ) 88
(Valid Reason-Fallacious Reason)
హేత్వాభాసాల పేర్లకు అర్థాలు 89
ఉపాధి (వివరణ) 94

ఉపమాన ప్రమాణము

ఉపమానము 99
ఉపమానం వల్ల కలిగే జ్ఞానము అనుమితి కాదు,
శాబ్దము కాదు (వివరణ) 100

శబ్ద ప్రమాణము

శబ్ద ప్రమాణము-ఆకాంక్ష-యోగ్యత-సన్నిధి 101
వాక్యమంటే ఏమిటి? పదమంటే ఏమిటి? 104
ప్రత్యభిజ్ఞ (వివరణ) 106
ఆప్తుడంటే ఎవరు? (వివరణ) 107
అర్థాపత్తి ప్రమాణము 108
అభావ ప్రమాణము 110
ప్రామాణ్యవాదము 116
ప్రామాణ్యవాద సంగ్రహము (వివరణ) 124

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రమేయాలు	**131**
1. ఆత్మ (వివరణ)	132
2. శరీరము - ఇంద్రియాలు	135
4. అర్థాలు - ద్రవ్యము (9)	140-156
1.పృథివి-జలము-తేజస్సు-వాయువు-ఆకాశము	
(ఎ) సృష్టిక్రమము-వినాశక్రమము-పరమాణువు	
6.కాలము- 7. దిక్కు - 8.ఆత్మ - 9.మనస్సు	
అర్థాలు-గుణాలు(24)	156-179
కర్మ (5)సామాన్యము-విశేషము(1)	
అర్థాలు-సమవాయము-అభావము	
5. బుద్ధి - 6. మనస్సు - 7. ప్రవృత్తి - 8. దోషము	179-185
9. ప్రేత్యభావము-10.ఫలము-11.దుఃఖము-12.అపవర్గము	
సంశయము	185
ప్రయోజనము - దృష్టాన్తము	187
సిద్ధాన్తము	188
అవయవము	189
తర్కము	191
నిర్ణయము - వాదము	193
జల్పము - వితండము - హేత్వాభాసాలు	194
ఛలము - జాతి	211-212
నిగ్రహస్థానము	213
ఉపసంహారము	215

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్రీ మాత్రే నమః

తర్కభాషా

(పూర్వభాగః)

ప్రమాణనిరూపణమ్

మూలము : బాలోఽపి యో న్యాయనయే ప్రవేశ
మల్పేన వాంఛత్యలసః శ్రుతేన ।
సంక్షిప్య యుక్త్యన్వితతర్కభాషా
ప్రకాశ్యతే తస్య కృతే మయైషా ॥

తాత్పర్యము : కఠిన పరిశ్రమ చేయలేనివాడై తక్కువ శ్రమతో న్యాయశాస్త్రంలో ప్రవేశాన్ని కోరే బాలుని కొరకు క్లుప్తంగా అన్నియుక్తులూ గల ఈ తర్కభాషను ప్రకాశింపజేయుచున్నాను.

వివరణ : 'గ్రహణధారణపటుః బాలః' అనే నిర్వచనం ప్రకారం, చెప్పిన విషయాన్ని గ్రహించి నిలుపుకోగలవాడు బాలుడని ఇక్కడ అర్థం – అంతేకాని పాలుతాగే పసివాడు అని అర్థం కాదు– అంతేకాక, **'అధీతసర్వశాస్త్రేఽపి అనధీత తర్కశాస్త్రత్వం బాలత్వమ్'** అనే వేరొక నిర్వచనం ప్రకారం శాస్త్రాలన్నీ చదివినా తర్కశాస్త్రాన్ని చదవనివాడు బాలుడని అర్థం – తర్కశాస్త్రంలోని యుక్తులను కఠినశ్రమ అవసరం లేకుండా తెలుసుకోవాలనుకొనేవారికి అర్థమయ్యేరీతిలో అవసరమైన విషయాలను సంక్షేపంగా ఈ గ్రంథంలో చెప్పానని కేశవమిశ్రులు మొదటి శ్లోకంలో చెప్పారు.

న్యాయమంటే ఒక వస్తువును ఉన్నది ఉన్నట్లుగా తెలియజేసే శాస్త్రం– **'నీయతే ప్రాప్యతే యథార్థజ్ఞానం యేన స న్యాయః'** అని న్యాయ శబ్దానికి

In Public domain. Digitization Muthulakshmi Research Academy
నిర్వచనం – ఇంకా వాత్స్యాయన భాష్యాన్ననుసరించి, ప్రత్యక్షము మొదలైన ప్రమాణాలతో పదార్థాలను పరీక్షించడం కూడా న్యాయమని అర్థం చెప్పవచ్చు. "ప్రమాణైరర్థపరీక్షణం న్యాయః" వాత్స్యాయన భాష్యం (1-1-1)

యుక్తి అనే పదానికి ఇక్కడ విశేషార్థముంది. **'స్వపక్షసాధక విపక్షబాధక ప్రమాణోపన్యాసః యుక్తిః'** (సర్వతంత్ర సిద్ధాన్త పదార్థలక్షణ సంగ్రహః పే. 168) అనే నిర్వచనాన్ననుసరించి-తన పక్షాన్ని సాధించే, పరపక్షాన్ని ఖండించే ప్రమాణాలను చెప్పడం యుక్తి. అలాంటి యుక్తులు ఈ తర్కభాషలో ఉన్నాయని కేశవమిశ్రులు సూచించారు.

తర్కభాషా అంటే న్యాయశాస్త్రంలోని యుక్తులు ప్రతిపాదించబడ్డ గ్రంథము. **'తర్కాः న్యాయశాస్త్రయుక్తయः భాష్యన్తే ప్రతిపాద్యన్తే అస్మిన్'** ((గ్రంథే) ఇతి తర్కభాషా అని సంస్కృతంలో తర్కభాషా అనే పదాన్ని వివరిస్తారు. తర్కమంటే **'అవిజ్ఞాతతత్త్వే అర్థే కారణోపపత్తితः తత్త్వజ్ఞానార్థమూహస్తర్కः'** (1-1-40) అన్న న్యాయసూత్రాన్ననుసరించి, ఒక వస్తువు తెలియనపుడు, కారణాల బలం చేత ఆ వస్తువును వాస్తవంగా తెలుసుకోవడానికి చేసే ఊహ. గౌతమ ముని చెప్పిన పదహారు పదార్థాలలో తర్కమే చెప్పబడింది. న్యాయం కాదు. న్యాయం అన్నింటినీ కలిపి చెప్పిన ఒక పద్ధతి న్యాయవిద్య. దానిలోని భాగము తర్కము.

మూలము : ప్రమాణప్రమేయ సంశయ ప్రయోజన దృష్టాంత సిద్ధాంత అవయవ తర్కనిర్ణయవాద జల్పవితండా హేత్వాభాసచలజాతినిగ్రహస్థానానాం తత్త్వ జ్ఞానాన్నిశ్రేయసాధిగమः ఇతి న్యాయస్యాదిమం సూత్రమ్ ! అస్యార్థः ప్రమాణాది షోడశపదార్థానాం తత్త్వజ్ఞానాత్ – మోక్షప్రాప్తిర్భవతీతి !

తాత్పర్యము : 'ప్రమాణము-ప్రమేయము-సంశయము-ప్రయోజనము-

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దృష్టాంతము-సిద్ధాన్తము-అవయవము-తర్కము-నిర్ణయము-వాదము-జల్పము-వితండము-హేత్వాభాసము-ఛలము-జాతి-నిగ్రహస్థానము' అనే ఈ పదహారు పదార్థాలను ఉన్నవి ఉన్నట్లుగా (యదార్థంగా) తెలుసుకోవడం వలన (తత్త్వజ్ఞానాత్) మోక్షము కలుగుతుంది, అనేది న్యాయసూత్రంలోని మొదటి సూత్రం. ప్రమాణము మొదలైన పదహారు పదార్థాల తత్త్వజ్ఞానం వలన మోక్షము కలుగుతుందని దీని అర్థము.

వివరణ : గౌతమ ముని రచించిన 'న్యాయసూత్రములు' అనే గ్రంథం పదార్థాలను (Categories) వివేచించి చూపి వాటి జ్ఞానం మోక్షాన్నెలా కలిగిస్తుందో చెబుతుంది. అందులో ఐదు అధ్యాయాలు, ఒక్కో అధ్యాయంలో రెండు పాదాల ప్రకారం పది పాదాలు, మొత్తం 515 సూత్రాలు ఉన్నాయి. అందులో మొదటిది 'ప్రమాణ' అని మొదలైన పై సూత్రం. తర్కభాషా అనే గ్రంథం కూడా ఈ పదార్థాలనే సంక్షేపంగా యుక్తులతో వివరిస్తుంది. ఈ పదార్థాలు ముందుముందు ఈ గ్రంథంలో వివరించబడ్డాయి. వాటి ప్రాథమిక జ్ఞానం ఒకేసారి కలగడానికి ఇక్కడ క్లుప్తంగా వివరిస్తున్నాము.

పదార్థాలు (Categories)

1. **ప్రమాణము** :- ఒక పదార్థమును ఉన్నది ఉన్నట్లుగా తెలియజేసే సాధనము. ఇవి న్యాయశాస్త్రం ప్రకారం నాలుగు (Means of valid knowledge)

2. **ప్రమేయము** :- ప్రమాణాల ద్వారా తెలియదగినది. ఇవి పన్నెండు రకాలు (Object of valid knowledge)

3. **సంశయము** :- ఒకే వస్తువులో విరుద్ధమైన ఎక్కువ అంశాలను గ్రహించడము, తద్వారా నిశ్చయాన్ని పొందకపోవడం. ఇది మూడు రకాలు (Doubt)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

4. **ప్రయోజనము** :- ఒక పనిలో మనిషి ప్రవర్తించడానికి మూలకారణము. (Purpose)

5. **దృష్టాన్తము** :-ఉదాహరణమన్నమాట. వాది, ప్రతివాది ఇద్దరికీ సమ్మతమైనది. నిశ్చయాన్ని కలిగించేది దృష్టాన్తము. ఇది రెండు విధాలు. (Example)

6. **సిద్ధాన్తము** :- వాదము తరువాత ప్రామాణికంగా నిశ్చయించబడింది సిద్ధాన్తమే. ఇది నాలుగు విధాలు. (Conclusion)

7. **అవయవము** :- అనుమాన వాక్యంలోని అంశాలు. ఇవి అయిదు. (Members of Syllogism)

8. **తర్కము** :- ఒక విషయం తెలియనపుడు దానిని తెలుసుకోవడానికి కారణాల బలంతో చేసే ఊహ తర్కము. (Reduction ad absurdum)

9. **నిర్ణయము** :- ప్రమాణాల వల్ల కలిగే నిశ్చయము, నిర్ణయము. (Decisive knowledge)

10. **వాదము** :- ఒక విషయాన్ని యదార్థంగా తెలుసుకోవాలని ఇద్దరు హేతుబద్ధంగా సంభాషించడం. (Discussion)

11. **జల్పము** :- ఇద్దరు సంభాషిస్తున్నప్పుడు అవతలి వ్యక్తిని జయించాలని, తమ పక్షాన్ని స్థాపించాలని, అవతలి పక్షాన్ని ఖండించాలని చేసే సంభాషణ జల్పము. (Argument)

12. **వితండము** :- స్థాపించడానికి తన పక్షం లేకుండా అవతలి పక్షాన్ని మాత్రం ఖండిస్తే వితండము. (Wrangling)

13. **హేత్వాభాసము** :- హేతువుల లాగా కనిపించినా హేతువుకు ఉండాల్సిన లక్షణాలు లేనివి. ఇవి అయిదు. (Fallacious reasons)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

14. ఛలము :- ఒకడు ఒక అభిప్రాయంతో ఒక మాటనంటే దానికి వేరే అర్థాన్ని కల్పించడం. ఇది మూడు రకాలు (Quibbling)

15. జాతి :- వాదం చివర్లో సమాధానం ఇవ్వకపోయినా, తప్పు సమాధానం ఇచ్చినా అది జాతి. సూత్రాల ప్రకారం 22 రకాలుగా ఉంటుంది. జాతి (అనేకరకాలు) (Unavailing)

16. నిగ్రహస్థానము :- వాదంలో పరాజయాన్ని పొందే అంశము నిగ్రహ స్థానం. ఇది కూడా 22 రకాలు. (Vulnerable point/Clincher)

పదార్థాలు - లక్షణ దోషాలు

ఈ పదహారు పదార్థాల తత్త్వజ్ఞానం మోక్షాన్ని కలిగిస్తుంది. తత్త్వము అంటే ఒక వస్తువు లేదా విషయం యొక్క నిజమైన స్థితి. ఈ స్థితిని తెలుసుకోవడం తత్త్వజ్ఞానం. దీని వల్ల కలిగేది మోక్షం. అంటే న్యాయశాస్త్రం ప్రకారం దుఃఖం పూర్తిగా తొలగిపోవడం. దీనినే అపవర్గమని నిఃశ్రేయమని కూడా అంటారు. పదార్థము అంటే తెలియదగేది, చెప్పదగేది, ఉనికి గలది. ఇది దీని సామాన్య లక్షణం. అంటే ఏది మనకు తెలుస్తుందో దేన్ని మనం చెప్పగలమో అది పదార్థమని భావం. గౌతముముని ప్రకారం జాతి, ఆకారము, వ్యక్తి అనే మూడు కలిసి పదార్థమనబడతాయి. "వ్యక్త్యాకృతి జాతయస్తు పదార్థః" (2-2-64 న్యా.సూ) జాతి, ఆకారము గల ఒక వ్యక్తిలోనే పదార్థశక్తి ఉందని విశ్వనాథ పంచానమల అభిప్రాయము ఇదే పదార్థము (కారికావళి ముక్తావళి .పే. 377) గోత్వమనే జాతి, గంగడోలు మొదలైనవి గల ఆకారము గల వ్యక్తి (తెలిసేది) గోవు అనే పదార్థమని దీని భావం.

మూలము :- న చ ప్రమాణాదీనాం తత్త్వజ్ఞానం సమ్యగ్జ్ఞానం తావద్భవతి యావదేషాం ఉద్దేశలక్షణపరీక్షా న క్రియన్తే। యదాహ భాష్యకారః - త్రివిధాస్య శాస్త్రస్య ప్రవృత్తిః ఉద్దేశో లక్షణం పరీక్షా

In Public domain. Digitization Muthulakshmi Research Academy
చేతి। తత్రోద్దేశస్తు నామమాత్రేణ వస్తుసంకీర్తనమ్। తచ్చాస్మిన్నేవ సూత్రే కృతమ్। లక్షణం తు – అసాధారణ ధర్మవచనమ్। యథా గోః సాస్నాది మత్త్వమ్। లక్షితస్య లక్షణముపపద్యతే న వేతి విచారః పరీక్షా। తేనైతే లక్షణపరీక్షే ప్రమాణాదీనాం తత్త్వజ్ఞానార్థం కర్తవ్యే।

తాత్పర్యము :– ప్రమాణము మొదలైన పదార్థాల ఉద్దేశ, లక్షణ, పరీక్షలు జరుగనంత వరకు వాటి తత్త్వజ్ఞానము అంటే వాస్తవమైన జ్ఞానము కలుగదు. దీన్ని గురించి న్యాయసూత్రాలకు భాష్యాన్ని రచించిన వాత్స్యాయనుడు 'ఈ శాస్త్రం మూడు విధాలుగా ప్రవర్తిస్తుంది. ఆ ప్రవృత్తి ఉద్దేశము, లక్షణము, పరీక్ష అని మూడు విధాలు' అని చెప్పారు. వీటిలో ఉద్దేశమంటే (Enumeration) ఒక వస్తువును పదార్థాన్ని విషయాన్ని దాని పేరుతో నిర్దేశించడం. ఇది 'ప్రమాణ' అని పైన చెప్పిన సూత్రంలోనే చెప్పబడింది. ఇక లక్షణమంటే (definition) ఒక పదార్థానికి ఉన్న అసాధారణ (మిగతా వేటిలో ఉండని) ధర్మాన్ని చెప్పడం – ఉదాహరణానికి "గంగడోలు గలది గోవు" అని గోవుకి లక్షణం చెప్పడం. ఇలా దేనికి లక్షణం చెప్పామో అది లక్ష్యం అనబడుతుంది. చెప్పిన లక్షణం దాంట్లో కుదిరిందా లేదా అని విచారించడం పరీక్ష. (Examination) ప్రమాణము మొదలైన పదార్థాలను సరిగ్గా తెలుసుకోవడానికి లక్షణము, పరీక్ష అనే వాటిని తప్పక చేయాలి.

వివరణ :– లక్షణమంటే ఒక పదార్థంలో మాత్రమే ఉండే ధర్మాన్ని చెప్పడం, వేడిగలది నిప్పు అని అగ్నికి లక్షణం చెప్పినపుడు వేడి అనేది వేరే ఏ పదార్థంలోనూ ఉండని ధర్మము. దానిని చెప్పడమే ఆ పదార్థానికి లక్షణం చెప్పడన్నమన్నమాట. **'వ్యావృత్తిః, వ్యవహారో వా లక్షణస్య ప్రయోజనమ్'** అనే వివరణ ప్రకారం, ఒక పదార్థాన్ని మిగతా పదార్థాల నుండి వేరుగా చూపడానికి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

లేదా వ్యవహారం కోసం లక్షణం అవసరమని తెలుస్తుంది. ఒక పదార్థానికి లక్షణం చెప్పేటప్పుడు దానిలో మాత్రమే ఉండే ధర్మాన్ని తీసుకోవాలి. అలా కాకపోతే కొన్ని దోషాలేర్పడతాయి. వీటిని లక్షణదోషాలని అంటారు. ఏ పదార్థానికైనా లక్షణం చెప్పేటప్పుడు ఇవి లేకుండా చూసుకోవాలి.

అతివ్యాప్తి :- అలక్ష్యే లక్షణసత్వం అతివ్యాప్తి-దేనికి లక్షణం చెబుతున్నామో అది లక్ష్యం. అది కానిది అలక్ష్యం. లక్ష్యంలోనేకాక అలక్ష్యంలో కూడా లక్షణం ఉండడం అతివ్యాప్తి అనే దోషం. తెల్లచీర కట్టుకున్నది మా ఆవిడ అని ఎవడైనా లక్షణం చెబితే తెల్లచీర కట్టుకున్న వాళ్ళంతా వాడి భార్యలైపోతారా? కానీ అందరికీ అది వర్తిస్తుంది. అలా వర్తిస్తే అది లక్షణదోషం. అలాగే, కొమ్ములుంటే గోవు అని అంటే, కొమ్ములున్న మేకలాంటి ఇతర జంతువులన్నీ గోవులనబడాల్సి వస్తుంది. ఈ దోషమే అతివ్యాప్తి.

అవ్యాప్తి :- లక్ష్యైక దేశావృత్తిత్వం అవ్యాప్తి - దేనికి లక్షణం చెబుతున్నామో దాంట్లోనే ఏదో ఒక చోట కుదరని లక్షణం చెబితే అది అవ్యాప్తి అనే దోషం- దోషాలు ఉన్నది కావ్యం కాదు, అని కావ్యానికి లక్షణం చెప్తే, ఎక్కడో ఒకచోట ఒక దోషం ఉన్న కావ్యం కూడా కావ్యం కాకుండాపోతుంది. అలాగే తెల్లగా ఉండేది ఆవు అని అంటే వేరే వేరే రంగులు గల ఒకే ఆవును ఆవు అనాలా వద్దా? ఇది అవ్యాప్తి అనే దోషము.

అసంభవము :- లక్ష్యమాత్రే కుత్రాపి లక్షణాసత్వం అసంభవః - దేనికి లక్షణం చెబుతున్నామో దాంట్లోనే ఎక్కడా లక్షణం కుదరకపోతే అది అసంభవము. ఆవుకు లక్షణం చెప్తూ, ఒక గిట్ట గలది ఆవు అంటే అలాంటి లక్షణం ఏ ఆవులోనూ ఉండదు కనుక అసంభవమనే దోషము.

ఈ మూడు రకాల దోషాలు లేకుండా ఒక పదార్థం యొక్క అసాధారణ ధర్మాన్ని చెప్పడం లక్షణమని అర్థం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రమాణాని

మూలము :- తత్రాపి ప్రథమముద్దిష్టస్య ప్రమాణస్య తావల్లక్షణముచ్యతే। ప్రమాకరణం ప్రమాణమ్!

తాత్పర్యము :- పైన చెప్పిన పదహారు పదార్థాలలోనూ మొదటగా ఉద్దేశింపబడిన (చెప్పబడిన) ప్రమాణమనే పదార్థానికి లక్షణం ఇప్పుడు చెప్పబడుతుంది.

ప్రమకు కరణం ప్రమాణము ।

వివరణ :- ఒక పదార్థాన్ని ఉన్నది ఉన్నట్లుగా తెలియజేసేది ప్రమాణము.

మూలము :- నను ప్రమాయాఃకరణం చేత్ ప్రమాణం తర్హి తస్య ఫలం వక్తవ్యం, కరణస్య ఫలవత్త్వనియమాత్ ।

తాత్పర్యము :- (ఆశంక) ప్రమకు కరణం ప్రమాణమైతే దాని ఫలాన్ని చెప్పాలి. కరణమన్న ప్రతిదానికి ఫలం ఉంటుందన్నది నియమం కదా ! అందుచేత ప్రమాణానికి ఫలమేంటో చెప్పాలి.

వివరణ :- తాము ఒక విషయాన్ని వివరిస్తున్నప్పుడు, ఇతరులకు వచ్చే సందేహాలను తామే సంభావించి గానీ లేదా వేరే పక్షం వారి ఆక్షేపాలను దృష్టిలో ఉంచుకొనిగానీ గ్రంథకర్తలు ఈ విధంగా వాక్యాల్ని రచిస్తారు - దీని తరువాత దీనికి తమ సమాధానమేమిటో కూడా గ్రంథకర్తలు చెబుతారు. వీటిని ఆశంక, సమాధానమని అంటారు - ఇది సంస్కృతంలోని శాస్త్ర గ్రంథాల్లో సాధారణంగా కనిపించే విషయం.

మూలము :- సత్యం, ప్రమైవ ఫలం సాధ్యమిత్యర్థః । యథా ఛిదాకరణస్య పరశోఃఛిదైవ ఫలమ్ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- నిజమే, ప్రమాణానికి ఫలం అంటే సాధ్యం (సాధింపబడేది) ప్రమ అనేదే. ఉదాహరణానికి గొడ్డలితో చెట్టును నరికేప్పుడు నరకడానికి కరణమైన గొడ్డలికి ఆ నరకడమే ఫలము.

వివరణ :- ముందు చెప్పిన ప్రశ్నకు సమాధానాన్ని ఈ వాక్యంలో ఇచ్చారు. కరణమన్న ప్రతిదానికీ ఫలము ఉండాలన్న నియమము నిజమేనని సమాధానమిచ్చి వివరించారు.

మూలము :- కా పునః-ప్రమా యస్యాః కరణం ప్రమాణమ్?

వివరణ :- దేనికైతే ప్రమాణము కరణమని చెప్పారో ఆ ప్రమ అంటే ఏమిటి?

మూలము :- ఉచ్యతే, యథార్థానుభవః ప్రమా । యథార్థ ఇతి అయథార్థానాం సంశయ విపర్యయ తర్క జ్ఞానానాం నిరాసః । అనుభవ ఇతి స్మృతేః నిరాసః। అనుభవో నామ స్మృతివ్యతిరిక్తం జ్ఞానమ్ ।

తాత్పర్యము :- యథార్థానుభవమే ప్రమ. యథార్థమని (లక్షణంలో) చెప్పడం వల్ల యథార్థము కాని సంశయము, విపర్యయము, తర్కము ప్రమ అనబడవు. అనుభవమని లక్షణం చెప్పడం వల్ల స్మృతి ప్రమ కాదని నిరాకరించబడుతుంది. అనుభవమంటే స్మృతికంటే వేరైన జ్ఞానము కదా !

వివరణ :- యథార్థమైన (ఉన్నది ఉన్నట్లుగా) అనుభవమే (తెలియడమే) ప్రమ అని అర్థం. ఇది ప్రమకు లక్షణం - ప్రమకు వ్యతిరేకమైనది భ్రమ. యథార్థమైన అనుభవమే ప్రమ అనకుండా 'అనుభవమే ప్రమ' అని లక్షణం చెబితే అతివ్యాప్తి అనే దోషం కలుగుతుంది. ఎందుకంటే సంశయము, విపర్యయము, తర్కము అనేవి కూడా అనుభవాలే. అనుభవమే ప్రమ అన్నప్పుడు అవి కూడా ప్రమ అని అనాల్సి వస్తుంది. కానీ ప్రమ వీటికంటే

In Public domain. Digitization Muthulakshmi Research Academy
వేరు అని చూపడానికి లక్షణంలో యథార్థమైన అనుభవమే ప్రమ అని స్పష్టం చేశారు. ఈ మూడు అయథార్థాలు. సంశయమనేది ముందే చెప్పబడింది. దాంట్లో ఒక వస్తువుగానీ, విషయంగానీ వాస్తవంగా తెలియదు. చీకటిలో ఒక వస్తువును చూసి ఇది తాడా? పామా? అని సందేహాన్ని పొందినపుడు, కదలిక లేనందువల్ల తాడేమోనని, వంకరగా కనిపిస్తుందున్న పామేమోనని రెండు రకాల జ్ఞానమూ ఏర్పడుతుంది. యథార్థానుభవంలో ఒకే రూపంలో జ్ఞానమేర్పడుతుంది. కాబట్టి సంశయము యథార్థము కాదు.

విపర్యయము :- అంటే లేనిదాన్ని ఉన్నదనుకోవడం. "అతస్మిన్-తద్బుద్ధిః" అనే నిర్వచనం ప్రకారం అది కాని దానిలో అది అన్న భ్రాంతి. చీకటిలో తాడును చూసి పామే అనుకోవడం. ఇది కూడా యథార్థము కాదు. చీకటిలో తాడును చూసి ఇది తాడా, పామా అని రెండు రకాలుగా అనుకోవడం సంశయమైతే, తాడును పామే అని నిశ్చయించడం విపర్యయము.

తర్కము :- తర్కమంటే ఊహా. దీంట్లో నిశ్చయము ఉండదు. ఇది కేవలం యథార్థజ్ఞానానికి ఉపయోగపడుతుంది. అంతేకాని ఇదే తత్త్వజ్ఞానము కాదు. ఈ విధంగా సంశయము, విపర్యయము, తర్కము అనేవి అయథార్థానుభవమే ప్రమ అన్న లక్షణం చెప్పారు. యథార్థమైనది ప్రమ అనకుండా యథార్థమైన - అనుభవమే ప్రమ అనడం వలన స్మృతి ప్రమకంటే వేరని తెలుస్తుంది.

స్మృతి :- అంటే "అనుభూత విషయాధిక - అనవగాహి" జ్ఞానమనే వివరణ ప్రకారం ముందు తెలిసిన దానిని - తెలిసిన దాని కంటే ఎక్కువ కాకుండా - తెలుసుకోవడం స్మృతి. ముందు ఒక వస్తువును చూసి ఆ వస్తువు లేనప్పుడు ఆ వస్తువును మళ్ళీ తెలుసుకోవడం స్మృతి - అనుభవంలో వస్తువు ప్రత్యక్షంగా ఉంటే స్మృతిలో అది పరోక్షమవుతుంది. అనుభవము, స్మృతి రెండు జ్ఞానాలే కానీ వేరు వేరు జ్ఞానాలు. ఇంద్రియాలతో ఆయా పదార్థాలకు గల సంబంధంతో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏర్పడే జ్ఞానం అనుభవం. దీనిపై ఆధారపడి ఆ పదార్థాలు లేనప్పుడు కూడా కలిగేది స్మృతి.

మూలము :- కిం పునః కరణమ్ ?

తాత్పర్యము :- కరణమంటే ఏమిటి?

వివరణ :- ప్రమాకరణం ప్రమాణం అని లక్షణం చెప్పి ప్రమ అంటే వివరించారు. మరి కరణమంటే ఏమిటి? అని ప్రశ్న.

మూలము :- సాధకతమం కరణమ్। అతిశయితం సాధకం సాధకతమమ్। ప్రకృష్టం కారణమిత్యర్థః ।

తాత్పర్యము :- సాధకాలలో శ్రేష్ఠమైనది కరణము. అతిశయితంగా ఒక దానిని సాధించేది. శ్రేష్ఠమైన కారణమే కరణమని అర్థము.

వివరణ :- ఒక వస్తువు ఏర్పడడానికి ఎన్నో కారణాలుంటాయి. వాటిలో ఏది ఆ వస్తువు ఏర్పడడానికి అతి ముఖ్యమో అది కరణమనబడుతుంది. ఉదాహరణానికి ప్రమాకరణం ప్రమాణం అన్న లక్షణాన్ని గమనిస్తే - ప్రమాణమే ప్రమ కలగడానికి అతి ముఖ్యమైనదని తెలుస్తుంది. ఎందుకంటే మిగతావన్నీ ఉన్నా ప్రమ కలగకపోవచ్చు. మిగతావి ప్రమేయము, ప్రమితి, ప్రమాత అనేవి.

ప్రమేయము	-	ప్రమాణాలచేత తెలియదగినది (Object of valid knowledge)
ప్రమితి	-	ప్రమాణాలచేత కలిగిన జ్ఞానము (Valid knowledge)
ప్రమాత	-	ఒక విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా తెలుసుకొనేవాడు (Subject of valid knowledge)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ మూడింటికీ సంబంధాన్ని కలిగించేది ప్రమాణము. ఎందుకంటే.. "ప్రమేయసిద్ధి :- ప్రమాణాద్ధి" (ప్రమాణాలచేతనే ప్రమేయాలు సిద్ధిస్తాయి) అనే నియమం ఉంది. తెలుసుకునే వ్యక్తి, తెలుసుకోబడే వస్తువు ఉన్నా ఇది వస్తువు అనేది తెలియాలంటే ఆ వ్యక్తి ఇంద్రియాలతో ఆ వస్తువుకు సంబంధమేర్పడాలి. ఈ సంబంధము ప్రత్యక్షమనబడుతుంది. ఇది ప్రత్యక్షప్రమలో కరణము - అలాగే మిగతా ప్రమాణాలు కూడా ఆయా ప్రమలను కలిగించడానికి అతి ముఖ్యము కాబట్టి కరణమనబడతాయి.

ప్రమాణము	ప్రమ
1. ప్రత్యక్షము చేత	ప్రత్యక్షము అనే జ్ఞానం కలుగుతుంది
2. అనుమానము చేత	అనుమితి అనే జ్ఞానం కలుగుతుంది
3. ఉపమానము చేత	ఉపమితి అనే జ్ఞానం కలుగుతుంది
4. శబ్దము చేత	శాబ్దము అనే జ్ఞానం కలుగుతుంది

మూలము :- నను సాధకం కారణమితి పర్యాయః-తదేవ న జ్ఞాయతే కిం తత్ కారణమితి ?

తాత్పర్యము :- కానీ, సాధకము - కారణము అనేవి పర్యాయపదాలు - కారణమనేదే తెలియదు కాబట్టి ముందు కారణమంటే ఏమిటో వివరించాలి.

మూలము :- ఉచ్యతే, యస్య కార్యాత్ పూర్వభావో నియతోఽ నన్యథాసిద్ధశ్చ తత్ కారణమ్ ।

తాత్పర్యము :- సమాధానము చెప్పబడుతుంది. కార్యము కంటే ముందు ఏది తప్పక (నియతంగా) ఉంటుందో, ఏది అన్యథా సిద్ధము కాదో అది కారణము.

వివరణ :- కార్యము కంటే తప్పక ముందు ఉండేది, వేరొకరకంగా కార్యము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సిద్ధించనిది. సాక్షాత్తు కార్యంతో సంబంధం గలది కారణము. ఇక్కడ అనన్యథా సిద్ధమనే విశేషణాన్ని సరిగా తెలుసుకోవాలి. 'న అన్యథా సిద్ధః అనన్యథా సిద్ధః' అని సమాసము, అంటే అన్యథాసిద్ధము గానిదని అర్థం.

అన్యథాసిద్ధాలు

అన్యథాసిద్ధము అంటే వేరొకరకంగా సిద్ధించేది – ఇది ఐదు రకాలు. ఈ ఐదు రకాల అన్యథా సిద్ధములలో ఏ ఒకటీ కాకుండా, కార్యానికి ముందు తప్పక ఉండేది కారణము. ఈ ఐదు రకాల అన్యథాసిద్ధాలను విశ్వనాథ పంచాననులు తమ కారికావళీ గ్రంథానికి తామే వ్రాసిన ముక్తావళి అనే వ్యాఖ్యానంలో వివరించారు.

యేన సహ పూర్వభావః కారణమాదాయ వా యస్య ।
అన్యం ప్రతి పూర్వభావే జ్ఞాతే యత్పూర్వభావ విజ్ఞానమ్ ॥ 19 ॥

జనకం ప్రతి పూర్వవృత్తితామపరిజ్ఞాయ న యస్య గృహ్యతే ।
అతిరిక్తమథాపి యద్భవేన్నియతావశ్యకపూర్వభావినః ॥ 20 ॥

ఏతే పంచాన్యథా సిద్ధాః దండత్వాదిక మాదిమమ్ ।
ఘటాదౌ దండరూపాది ద్వితీయమపి దర్శితమ్ ॥ 21 ॥

తృతీయన్తు భవేద్వ్యోమ కులాలజనకోఽపరః ।
పఞ్చమో రాసభాదిః స్యాదేతేష్వావశ్యకస్త్వసౌ ॥ 22 ॥

మొదటి అన్యథాసిద్ధము : యేన సహ పూర్వభావః అన్న వాక్యంలో వివరించబడింది. ఒక కార్యం ఏర్పడడానికి ముందు తప్పక ఉన్నది అన్న కారణంలో ఉన్న ధర్మం. ఈ ధర్మం ఆ కార్యమేర్పడడానికి అన్యథా సిద్ధమే. ఉదాహరణానికి కుండను తయారు చేసేటప్పుడు చక్రం తిప్పడానికి కర్ర అవసరము ఈ కర్ర అంటే దండంలో ఉండే ధర్మం దండత్వం. కుండ తయారు కావడంలో తప్పక ముందుండే దండంలో ఉన్న దండత్వమనే ధర్మం కుండ

In Public domain. Digitization Muthulakshmi Research Academy
కావడానికి సాక్షాత్తుగా కాక దండం ద్వారా సంబంధం గలది కాబట్టి అన్యథా సిద్ధము.

రెండవ అన్యథాసిద్ధము : కారణమాదాయ వా యస్య అన్న వాక్యంలో వివరించబడింది. సాక్షాత్తుగా కార్యంతో అన్వయవ్యతిరేకాలు లేనిది మఱియు తన కారణమైన దానితో అన్వయ వ్యతిరేకాలు గలది రెండవ అన్యథా సిద్ధము. కుండను తయారుచేయడానికి అవసరమయ్యే దండం (కర్ర)లోని రూపం (రంగు) దీనికి ఉదాహరణము. కుండకు ఒక కారణము దండము, దీనికున్న రంగు ఆ వస్తువు (కుండ) ఏర్పడడానికి ముందు ఉన్నా సాక్షాత్తుగా కాక తనకు కారణమైన దండంతో సంబంధము గలది. కాబట్టి అన్యథా సిద్ధము.

మూడవ అన్యథాసిద్ధము : అన్యం ప్రతి పూర్వభావే జ్ఞాతే యత్పూర్వభావ విజ్ఞానమ్ అన్న వాక్యంలో వివరించబడింది. వేరే పదార్థానికి ముందు విధిగా ఉండేదని తెలిసిన తరువాత వేరొక కార్యానికి ముందు ఉంటుందని తెలుసుకుంటే అది మూడవది – ఉదాహరణానికి – ఆకాశము కుండ ఏర్పడేటప్పుడు అన్యథాసిద్ధము–అదెలాగంటే – ఆకాశమనేది ప్రత్యక్షము కాదు. ఇది శబ్దానికి కారణము. శబ్దానికి ముందు ఉండేది అని తెలిసిన తరువాతనే కుండ ఏర్పడేటప్పుడు ఈ ఆకాశం ముందు ఉంటుందన్నది గ్రహింపబడుతుంది.

నాలుగవ అన్యథాసిద్ధము : జనకం ప్రతి పూర్వవృత్తితామపరిజ్ఞాయ న యస్య గృహ్యతే అన్న వాక్యంలో వివరించబడింది. ఒక కార్యానికి కారణమైన దానికి కారణమైనది ఆ కార్యానికి అన్యథాసిద్ధము. కుండ ఏర్పడేటప్పుడు దానిని తయారుచేసేవాని తండ్రి కూడా తప్పక ముందు ఉంటాడు కాబట్టి ఆ కార్యానికి కారణమా అంటే కాదు. ఎందుకంటే అది, తయారు చేసేవానికి ముందు ఉన్నవాడని తెలిసిన తరువాతనే తెలిసేది కాబట్టి, నాలుగవ అన్యథా సిద్ధము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అయిదవ అన్యథాసిద్ధము : అతిరిక్తమథాపి యద్భవేన్నియతావశ్యక పూర్వభావినః అన్న వాక్యాన్ననుసరించి, కార్యమేర్పడడానికి ముందు తప్పక ఉండాల్సిన వాని కంటే వేరేవన్నీ అన్యథాసిద్ధమే. ఉదాహరణానికి వంట చేయడానికి ముందు కరెంటు పోవడం లాంటిది లేదా కుండ తయారయ్యేటప్పుడు అనుకోకుండా వచ్చిన గాడిదలాంటి ఏదో జంతువు.

అన్ని అన్యథాసిద్ధాలలో ఈ చివరిదే ముఖ్యము. అందుకే **'ఏతేషు-ఆవశ్యకస్తు-అసౌ (పంచమః)'** అని కారికలో చెప్పారు. ఈ ఐదు కాకుండా కార్యం ఏదైనా తయారు అవుతున్నప్పుడు విధిగా ఏది ముందు ఉంటే అదే కారణము.

మూలము :- యథా తన్తువేమాదికం పటస్య। యద్యపి పటోత్పత్తౌ దైవాత్ ఆగతస్య రాసభాదేః పూర్వభావో విద్యతే తథాపి నాసౌ నియతః। తన్తురూపస్య తు నియతః పూర్వభావః అస్త్యేవ కింతు స అన్యథా సిద్ధః పటరూప జననోపక్షీణత్వాత్। పటం ప్రత్యపి కారణత్వే కల్పనాగౌరవప్రసంగాత్।

తాత్పర్యము :- పటము (వస్త్రము-బట్ట) ఏర్పడేటప్పుడు తంతు (దారము) వేమ (మగ్గము) అనేవి ఈ విధంగా కారణాలు. వస్త్రము నేయబడేటప్పుడు అనుకోకుండా వచ్చిన గాడిద (లాంటి ఏదో జంతువు) ఆ వస్త్రము నేయబడుట అనే కార్యానికి ముందు ఉన్నా ఇలా ఉండడం నియతం (తప్పని సరికాదు). ఇదే విధంగా, తన్తురూపము (దారాల కున్న రంగు) వస్త్రం నేయబడే ముందు తప్పక ఉన్నా ఇది అన్యథాసిద్ధము. ఎందుకంటే దారాల రంగు విడిగా ఉన్నప్పుడు గ్రహింపబడ్డ బట్ట నేయబడినపుడు బట్టకు రూపాన్ని కలిగించి నశిస్తుంది. పోనీ, ఈ దారాల రంగు బట్టకు కారణమంటే అది అనేక అనవసర

In Public domain. Digitization Muthulakshmi Research Academy
కల్పనలకు దారి తీస్తుంది కాబట్టి కారణమంటే కార్యం కంటే ముందు తప్పక ఉండేది, వేరే రకంగా సిద్ధించనిది కూడా.

మూలము:-

తేన అనన్యథాసిద్ధనియతపూర్వభావిత్వం కారణత్వమ్ ।
అనన్యథాసిద్ధనియతపశ్చాద్భావిత్వం కార్యత్వమ్ ॥

తాత్పర్యము :- కాబట్టి, వేరొకరకంగా కార్యం సిద్ధించకుండా కార్యం కంటే ముందు తప్పక ఉండేది కారణం. అలాగే వేరొక విధంగా సిద్ధించకుండా కారణం తరువాత తప్పక ఉండేది కార్యం.

అవతారిక :- కార్యంతో అన్వయవ్యాప్తి, వ్యతిరేకవ్యాప్తి గలది కారణము అని బౌద్ధులు, మీమాంసకులలో కొందరు లక్షణం చెబుతారు. ఇది కుదరదని ఇక్కడ వివరిస్తున్నారు.

మూలము :- యత్తు కశ్చిదాహ - 'కార్యానుకృతాన్వయవ్యతిరేకి కారణం' ఇది, తదయుక్తమ్ । నిత్యవిభూనాం కాలతో దేశతశ్చ వ్యతిరేకాసంభవేన- ఆకారణత్వప్రసంగాత్ ।

తాత్పర్యము :- 'కార్యము చేత అనుసరించబడే అన్వయవ్యాప్తిని, వ్యతిరేక వ్యాప్తిని గలది కారణ'మని వేరొకరు లక్షణం చెప్పారు కానీ అది సరైనది కాదు. ఎందుకంటే నిత్య మరియు విభుద్రవ్యాలైన వాటికి కాలం ప్రకారం గానీ, దేశం ప్రకారంగా గానీ వ్యతిరేకవ్యాప్తి కుదరదు. అందువల్ల అవి కారణం కాకుండా పోవాల్సి వస్తుంది.

వివరణ :- అన్వయము అంటే **తత్సత్వే తత్సత్త్వమన్వయః** అనే వివరణ ప్రకారం ఒకటి ఉంటే మరొకటి ఉండడం - వ్యతిరేకం అంటే **తదభావే తదభావో వ్యతిరేకః** అనే వివరణ ప్రకారం ఒకటి లేకపోతే వేరొకటి లేకపోవడం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉదాహరణానికి –

నిప్పు ఉన్న చోట వేడి ఉంటుంది – అన్వయము

వేడి ఉన్న చోట నిప్పు ఉంటుంది – వ్యతిరేకము

నిత్య, విభు ద్రవ్యాలు – నిత్యమంటే ఎప్పుడూ ఉండేవి, విభు అంటే అంతటా ఉండేవి. (సర్వమూర్తద్రవ్యసంయోగిత్వమ్ – న్యాయబోధినీ ప్రకారం – మూర్తద్రవ్యాలతో కలిసి ఉన్నవి) ఇవి నిత్య, విభు, ద్రవ్యాలు – భూమి, నీరు, నిప్పు, వాయువు అనే నాల్గింటి పరమాణువులు, ఆకాశము, కాలము, దిక్కు, ఆత్మ, మనస్సు, ఈశ్వరుని జ్ఞానము, కర్మ, ఇచ్ఛ అనేవి జాతి, భేదము, సమవాయము, అన్యోన్యాభావము, అత్యంతభావమనేవి నిత్యద్రవ్యాలు.

ఉత్పన్నమైన ప్రతి వస్తువుకూ కాలము, దిక్కు, ఈశ్వరుడు అనే మూడు సాధారణకారణాలుగా గ్రహింపబడతాయి. ఈ మూడూ ప్రతికార్యానికి ముందు తప్పక ఉంటాయి. వేరొకరకంగా కార్యం సిద్ధించదు కాబట్టి ఇవి సాధారణ కారణాలు. ఆధునిక విజ్ఞానశాస్త్రవేత్తలలో కూడా అలెగ్జాండర్, సలివాన్ మొదలైన వాళ్ళు ఇదే అభిప్రాయాన్ని ప్రకటించడం గమనార్హం.

'Time combined with space is an ultimate entity out of which everything has evolved' (Alexander- Space - Time and Deity)

(ఆకాశంలో కూడిన కాలమే పారమార్థికసత్తా గలది. దీనినుండే ప్రతిది ఉత్పన్నమైనది.)

'Both time and space are essential for the existence of matter' (The limitations of science, sullivan P-66)

(పదార్థాల ఉనికికి కాలము, దిక్కు (ఆకాశము) అనేవి ముఖ్యమైనవి)

అందుకనే శ్రీకుమార్ కిషోర్ మండల్ Time and space are pre-conditions of creation - (సృష్టికి ముందు తప్పక ఉండాల్సినవి కాలము

In Public domain. Digitization Muthulakshmi Research Academy
– ఆకాశము (దిక్కు) అని తమ గ్రంథంలో వివరించారు. (చూడండి- Comparative study of space and time in Indian thought by Dr.Kumar Kishore Mandal)

ప్రస్తుత లక్షణంలో – ప్రతి కార్యానికి సాధారణకారణాలైన కాలము, దిక్కు అనేవానికి కార్యంతో అన్వయమే కుదురుతుంది కానీ వ్యతిరేకము కాదు. పుస్తకము అనే కార్యాన్ని తీసుకొని ఈ లక్షణాన్ని పరిశీలిద్దాం.

ఎక్కడ కాలమూ, దిక్కు ఉంటాయో అక్కడ పుస్తకం ఉంటుంది. ఇది అన్వయవ్యాప్తి. ఇది సరిపోతుంది కానీ,

ఎక్కడ పుస్తకం లేదో అక్కడ కాలము, దిక్కు లేవు అన్న వ్యతిరేక వ్యాప్తి కుదరదు. ఏ పదార్థం తయారైనా ఏదో ఒక కాలంలో, దిక్కులో (ప్రదేశంలో) తయారు కావల్సిందే – కాబట్టి కార్యముచేత అనుసరించబడే అన్వయవ్యాప్తిని, వ్యతిరేకవ్యాప్తిని కూడా కలది కారణమని ఇతరులు చెప్పిన లక్షణము తప్పు, అనన్యథాసిద్ధనియతపూర్వభావి కారణమన్న లక్షణమే యుక్తమని కేశవమిశ్రులు లక్షణాన్ని స్థాపించారు.

మూలము :- తచ్చ కారణం త్రివిధమ్, సమవాయి-అసమవాయి-నిమిత్త భేదాత్ । తత్ర – యత్సమవేతం కార్యముత్పద్యతే తత్ సమవాయికారణమ్ యథా తన్తవః పటస్య సమవాయికారణమ్' తన్తుష్వేవ పటః సమవేతో జాయతే న తురీ్యదిషు ।

తాత్పర్యము :- సమవాయికారణము, అసమవాయికారణము, నిమిత్త కారణము అని కారణము మూడు విధాలుగా ఉంటుంది. వీటిలో–సమవాయి కారణమంటే కార్యంతో విడివడకుండా ఉండేది. దీనితో కలిసి మాత్రమే కార్యము ఉత్పన్నమవుతుంది. ఉదాహరణకి ఏదైనా బట్ట తయారయ్యేటప్పుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దారము దానికి సమవాయికారణము. దారముతో విడివడకుండా ఉంటూనే పటము (బట్ట) ఏర్పడుతుంది. అంతేకానీ, మగ్గము మొదలైన వాటితో కలిసి బట్ట తయారవ్వదు.

మూలము :– (ప్రశ్న) నను తన్తుసంబంధ ఇవ తుర్యాదిసంబంధోఽపి పటస్య విద్యతే । తత్కథం తన్తుష్వేవ పటః సమవేతో జాయతే న తుర్యాదిషు?

తాత్పర్యము :– దారంతో సంబంధమున్నట్లే బట్టకు మగ్గము మొదలైన వానితో కూడా సంబంధముంది కదా ! మరి మగ్గం మొదలైన వానితో కాక కేవలం దారంతో విడివడకుండా బట్ట ఎలా తయారవుతుంది?

మూలము :– (సమాధానం) సత్యమ్, ద్వివిధః సంబంధః సంయోగః సమవాయశ్చ । తత్ర అయుతసిద్ధయోః సంబంధః సమవాయః, అన్యయోస్తు సంయోగ ఏవ ।

తాత్పర్యము :– నిజమే, సంయోగసంబంధము, సమవాయసంబంధమని సంబంధము రెండు విధాలు. వీటిలో విడివడకుండా ఉండే రెండింటి మధ్య ఉండే సంబంధము సమవాయము. ఇతర ఏ రెండు పదార్థాల మధ్యనైనా ఉండే సంబంధము సంయోగమే.

మూలము :– కౌ పునరయుతసిద్ధౌ ? యయోర్మధ్యే ఏకమవినశ్యత్ అపరాశ్రితమేవ అవతిష్ఠతే తౌ – అయుతసిద్ధౌ । తదుక్తమ్ –

తావేవాయుతసిద్ధౌ ద్వౌ విజ్ఞాతవ్యౌ యయోర్ద్వయోః ।
అనశ్యదపరాశ్రితమేవావతిష్ఠతే ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యథా :- అవయవావయవినౌ, గుణగుణినౌ:, క్రియాక్రియావన్తౌ, జాతివ్యక్తీ, విశేష నిత్యద్రవ్యే చేతి। అవయవ్యాదయో హి యథాక్రమం అవయవాద్యాశ్రితా ఏవ అవతిష్ఠన్తే - అవినశ్యంతః । వినశ్యదవస్థాస్త్వనాశ్రితా ఏవాపతిష్ఠన్తే - అవయవ్యాదయః। యథా తన్తునాశే సతి పటః। యథా వా - ఆశ్రయనాశే సతి గుణః। వినశ్యత్తా తు నాశకారణసామగ్రీసాన్నిధ్యమ్ ।

అ - అయుతసిద్ధాలంటే ఏవి ?

రెండింటి మధ్య ఒకటి, నశించకుండా ఉన్న రెండవదానిని ఆశ్రయించి ఉంటే ఆ రెండూ ఆయుతసిద్ధాలు - ఇది ఇలా చెప్పబడింది.

ఏ రెండింటి మధ్య ఒకటి తాను నశించకుండా ఉంటూ నశించని వేరొకదాని నాశ్రయించుకొని ఉంటుందో - ఆ రెండూ ఆయుతసిద్ధాలని తెలుసుకోవాలి.

అవయవ-అవయవి ; గుణ-గుణి; క్రియ-క్రియావాన్; జాతి-వ్యక్తి; విశేషము-నిత్యద్రవ్యము అనేవి అయుతసిద్ధాలు - అవయవి మొదలైనవి క్రమంగా అవయవము మొదలైన వాటిలో నశించకుడా ఉంటాయి. నశించే అవస్థ గలవైనప్పుడూ అవి ఆశ్రయము లేకుండానే ఉంటాయి. ఉదాహరణానికి బట్ట దాని కారణమైన దారము అనే రెండింటిని తీసుకుంటే దారము అనే అవయవము నశించనంతవరకు వస్త్రమనే అవయవి దాని నాశ్రయించుకొని ఉంటుంది. కాబట్టి ఈ రెండూ అయుతసిద్ధాలు. (Inseparables) ఆశ్రయము నశించినపుడు గుణము నశించడం రెండవ ఉదాహరణము. దారము నశించినపుడు దాని నాశ్రయించుకొని ఉండేదైన రంగు అనే గుణము నశిస్తుంది. నశించుస్థితి అంటే నాశనానికి కారణమైన సామాగ్రితో కలిసి ఉండడం. రంగు నశించడానికి కారణమైన సామాగ్రి అంటే దారము. అది నశించడమే గుణానికి నశించుస్థితి. అలాంటి సామాగ్రితో కలిసి ఉండడం 'వినశ్యత్తా' అనబడుతుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అవయవ – దారము, గుణము – తెలుపు మొ।।

అవయవి – బట్ట, గుణి – గుణము గల వస్తువు

క్రియ నడచుట మొ।। జాతి – మనుష్యత్వము మొ।।

క్రియవాన్ – నడిచేవ్యక్తి వ్యక్తి – మనిషి మొ।।

విశేషము – భేదము

నిత్యద్రవ్యము– పరమాణువులు మొ।।

విశేషము :– 'అన్త్యాः నిత్యద్రవ్యవృత్తిः విశేషాः పరికీర్తితాः' అనే విశేషలక్షణాన్ని కారికావళిలో చూడవచ్చు. (కారికావళి, పేజి–80, కారిక–10) ఏదైనా ఒక వస్తువును తీసుకుంటే అలాంటివెన్నో సమానాకారము గల వస్తువులు ఉంటాయి కదా ! వాటన్నింటి పరస్పరభేదము వాటి అవయవభేదము వలన (difference in component parts) సిద్ధింపచేయవచ్చు. ఈ అవయవాలను ఇంకా ఇంకా విశ్లేషించి ద్వ్యణుకాల వరకు రావచ్చు. ఈ ద్వ్యణుకాలు (రెండు అణువులు గలవి) త్ర్యణుకాలై పదార్థము ఉత్పన్న మవడానికి కారణము. ద్వ్యణుకాలు పరస్పరం ఎలా భిన్నము? అంటే వాటిలోని విడి విడి పరమాణువుల వలన అని చెప్పవచ్చు. కాని పరమాణువు, పరమాణువు నుండి ఎలా భిన్నము? అన్ని ప్రశ్నిస్తే, ముందు చెప్పినట్లుగా అవయవాల్లోని భేదం వల్ల భేదముందని చెప్పలేము. ఎందుకంటే పరమాణువు నిరవయవము (without component parts-Indivisible) అని న్యాయసిద్ధాంతము. దీన్ని నిత్యమంటారు. ఇలాంటి నిత్యద్రవ్యాలలో పరస్పరభేదాన్ని చెప్పడానికి గ్రహించినదే 'విశేషమనే' పదార్థము. ఈ పదార్థాన్ని గ్రహించినందు వల్లనే వైశేషికులకు ఆ పేరు – నిత్యద్రవ్యాలు, ఈ విశేషము ఆయుతసిద్ధాలు. అంటే ఎప్పుడూ వేరుగా ఉండనివి. **పరమాణునాం పరస్పరభేదకో విశేష ఏవ, స తు స్వత ఏవ వ్యావృత్తః తేన తత్ర విశేషాన్తరాపేక్షా నాస్తీత్యర్థః** (కారికావళి

In Public domain. Digitization Muthulakshmi Research Academy
ముక్తావళి కారిక 10, పే-83) అని విశ్వనాథపంచాననులు విశేషానికి వేరొక విశేషము అవసరం లేదు అదే చివరిది అని స్పష్టం చేశారు.

వివరణ :- రెండు పదార్థాలలో ఒకటి 'అవినశ్యద్-అవస్థలో' రెండవదాన్ని ఆశ్రయించి ఉంటే ఆ రెండూ అయుతసిద్ధాలు. దీంట్లో 'అవినశ్యదవస్థలో' అన్న విశేషణం ముఖ్యమైనది. ఆ విశేషణమే లేకపోతే 'ఒకటి రెండవదాని నాశ్రయిస్తే ఆ రెండూ అయుతసిద్ధాలని' లక్షణ మేర్పడుతుంది. అపుడు నశించేటప్పుడు రెండవదాని నాశ్రయించకుండా కూడా ఉండే గుణ, క్రియ, అవయవ అనే వాటికి అయుతసిద్ధాలు కాకుండా పోవాల్సి వస్తుంది. - ఇది అవాప్తి అనే దోషము. కేవలం నిత్యద్రవ్యాలు - విశేషము అనేవి అయుత సిద్ధాలౌతాయి. ఈ దోషాన్ని తొలగించడానికి లక్షణంలో 'అవినశ్యదవస్థ'లో అన్న విశేషణాన్ని వాడారు-దీనికి ముందు 'వినశ్యదవస్థ' అంటే ఏమిటో తెలుసుకోవాలి.

కారణాన్ని నశింపజేస్తున్నప్పుడు కార్యము కూడా నశిస్తుందన్నది నియమం కదా! కారణము నశిస్తున్నప్పుడు కార్యం నశించడానికి పట్టే క్షణకాలము కార్యముయొక్క వినశ్యదవస్థ అనబడుతుంది. ఉదాహరణానికి- దారం రంగును నశింపచేయడానికి దారాన్ని నశింపజేయాలి కదా ! ఆ సమయంలో దారం నశించడానికి మధ్యనున్న క్షణకాలము రంగుయొక్క వినశ్యదవస్థ - ఆ స్థితిలో ఆ రంగు లేదా వేరే ఏ గుణమైనా నిరాశ్రయంగా ఉంటుంది - ఎందుకంటే రంగుకు ఆశ్రయమైన దారం నశించింది. తరువాతి క్షణకాలంలో రంగు కూడా నశిస్తుంది. తాను నశించడానికి ముందున్న క్షణకాలస్థితి వినశ్యదవస్థ అన్నమాట. రంగు నశించాలంటే దారము నశించాలి. ఇలా దారము నశించడం (వినశ్యత్తా) రంగు నాశనానికి కారణమైన సామాగ్రి - ఇది లేకపోవడం అవినశ్యదవస్థ. వినశ్యదవస్థలో ఆశ్రయించకుండా ఉన్న అవినశ్యదవస్థలో మాత్రం ఒకదాన్ని ఒకటి ఆశ్రయించి ఉంటే ఆ రెండూ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అయుతసిద్ధాలు – గుణము, క్రియ మొదలైనవి వినశ్యదవస్థలో ఆశ్రయం లేకుండా ఉన్నా అవినశ్యదవస్థలో వేరొక దానినాశ్రయించే ఉంటాయి. అప్పుడు లక్షణం కుదురుతుంది.

మూలము :– తన్తుపటావపి–అవయవావయవినౌ। తేన తయోఃసంబంధఃసమవాయఃఅయుతసిద్ధత్వాత్ । పటతుర్యోస్తు నసమవాయఃఅయుతసిద్ధత్వాభావాత్। న హి తురీ పటాశ్రితైవావ–వతిష్ఠతే, నాపి పటఃతుర్యాశ్రితఃఅతస్తయోస్సంబంధఃసంయోగఏవ । తదేవం తంతుసమవేతఃపటఃపటశ్చ స్వగతరూపాదేః । ఏవం మృత్పిండోఽపి ఘటస్య సమవాయికారణమ్ । ఘటశ్చ స్వగతరూపాదేః ।

తాత్పర్యము :– దారము, అవయవము, వస్త్రము అవయవి. అందుచేత ఆ రెండింటి మధ్య సంబంధము సమవాయము, రెండూ విడివడకుండా ఉంటాయి కాబట్టి. కానీ దారము–మగ్గము అయుతసిద్ధాలు కావు (విడిపోయి కూడా ఉండగలవు) కనుక వాటి మధ్య సంబంధము సమవాయము కాదు. మగ్గము వస్త్రము నాశ్రయించుకొని మాత్రమే ఉండదు. అలాగే వస్త్రము మగ్గము నాశ్రయించుకొని మాత్రమే ఉండదు. కనుక వాటి మధ్య నున్న సంబంధము సంయోగసంబంధమే. ఈ విధంగా వస్త్రము దారముతో సమవాయసంబంధము గలదని తేలింది. కనుక దారమే వస్త్రానికి సమవాయి కారణము. మగ్గము మొదలైనవి కావు–వస్త్రము తన రూపము మొదలగు వానికి సమవాయికారణము. ఈ విధంగా మట్టి, కుండకు సమవాయి కారణము. కుండ తన రూపానికి సమవాయికారణము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- నను యదైవ ఘటాదయో జాయన్తే తదైవ తద్గతరూపాదయః అపి। అతః సమానకాలీనత్వాత్ గుణగుణినోః సవ్యేతరవిషాణవత్ కార్యకారణభావో నాస్తి, పౌర్వాపర్యాభావాత్। అతః, న సమవాయికారణం ఘటాదయః స్వగతరూపాదీనామ్। కారణవిశేషత్వాత్ సమవాయికారణస్య ।

తాత్పర్యము :- (ఆశంక) - ఘటము మొదలైనవి ఉత్పన్నమైనపుడే వాని రూపము మొదలగునవి కూడా ఉత్పన్నమవుతాయి కదా ! కనుక గుణ, గుణి అనే రెండూ-కుడి ఎడమ కొమ్ముల వలె ఒకే కాలానికి చెందిన వయినందున - ఇది ముందు, ఇది వెనుక అనే భావము లేనందునే వాటికి కార్యకారణ భావము లేదు. కాబట్టి, ఘటాదులు తమ రూపము మొ।। వానికి సమవాయికారణము కావు. ఎందుకంటే సమవాయికారణమనేదీ ఒక విధమైన కారణము కదా ! (అంటే కారణమనేదే కుదరనప్పుడు సమవాయికారణమనేది అసంభవం)

మూలము :- అత్రోచ్యతే। న గుణగుణినోః సమానకాలీనం జన్మ। కిన్తు ద్రవ్యం నిర్గుణమేవ ప్రథమం ఉత్పద్యతే। పశ్చాత్ తత్సమవేతా గుణా ఉత్పద్యన్తే । సమానకాలోత్పత్తౌ గుణగుణినోః సమాన సామగ్రీకత్వాత్ భేదో న స్యాత్। కారణభేదనియతత్వాత్ కార్యభేదస్య। తస్మాత్ ప్రథమే క్షణే నిర్గుణ ఏవ ఘటః గుణేభ్యః పూర్వభావీ భవతి - ఇతి గుణానాం కారణమ్। తదా కారణభేదోఽపి అస్తి। ఘటో హి ఘటం ప్రతి న కారణమ్। ఏకస్యైవ పౌర్వాపర్యాభావాత్। న హి స ఏవ తమేవ ప్రతి పూర్వభావీ, పశ్చాద్భావీ చేతి స్వగుణాన్ ప్రతి పూర్వభావిత్వాత్ - భవతి గుణానాం కారణమ్।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- (సమాధానం) చెప్పెదము - గుణము-గుణి రెండూ ఒకే సమయంలో ఉత్పన్నమవవు-మొదట ద్రవ్యము నిర్గుణంగానే (గుణాలు లేకుండానే) జన్మిస్తుంది. తరువాత, దానితో సమవాయసంబంధం గలిగి గుణాలు ఉత్పన్నమవుతాయి. ఒకే సమయంలో జన్మించినట్లయితే, గుణము-గుణి రెంటికి సమానమైన కారణసామాగ్రి ఉండడం వల్ల భేదము ఉండక పోయేది, ఎందుకంటే భిన్నభిన్న కార్యాలకు భిన్నభిన్న కారణాలు ఉండాలన్నది నియమము-కాబట్టి, మొదటి క్షణంలో ఘటము గుణాలు లేకుండా ఉత్పన్నమై తరువాత ఉత్పన్నమయ్యే గుణాలకు పూర్వభావి (ముందుండేది) అవుతుంది కాబట్టి ఘటము దాని గుణాలకు కారణము. ఈ సమయంలో కారణభేదము కూడా ఉంది కదా ! ఘటము వేరొక ఘటానికి కారణము కాదు. ఒకే వస్తువు తనకు ముందు, తరువాత ఉండదు కదా ! (అదే వస్తువు తనకు తానే ముందు ఉండేది, తరువాత ఉండేదీ కాదు) కనుక గుణి-తన గుణాల కంటే ముందే ఉత్పన్నమైనందున గుణాలకు కారణమవుతుంది.

మూలము :- నన్వేవం సతి ప్రథమే క్షణే ఘటోఽచాక్షుషః స్యాత్। అరూపి ద్రవ్యత్వాత్ వాయువత్-తదేవ హి చాక్షుషం యన్మహత్త్వే సతి-ఉద్భూతరూపవత్। అద్రవ్యం చ స్యాత్ గుణాశ్రయత్వాభావాత్ - గుణాశ్రయో ద్రవ్యమితి హి ద్రవ్యలక్షణమ్ ।

తాత్పర్యము :- (అశంక) గుణాలకు ముందు నిర్గుణద్రవ్యము ఉత్పన్న మవుతుందంటే మొదటి క్షణంలో నిర్గుణద్రవ్యమైన ఘటము రూపము లేనిదగుటచే వాయువులాగా అచాక్షుషము (కంటికి కనబడనది) కావచ్చు. మహత్త్వము (బరువు) ఉద్భూతరూపవత్త్వము (వ్యక్తమైన రూపము) గలదే చాక్షుషము (కంటికి కనబడేది) అవుతుంది. అలా కనబడకపోతే, రూపము మొదలైన గుణాలకు ఆశ్రయం కానందువల్ల అసలు ద్రవ్యమే కాకుండా పోతుంది. గుణాలకు ఆశ్రయమైనదే ద్రవ్యమని కదా ద్రవ్యలక్షణము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- (సమాధానమ్) సత్యమ్, ప్రథమే క్షణే ఘటో యది చక్షుషా న గృహ్యతే తదా కా హానిః? (న హి సగుణోత్పత్తిపక్షేఽపి నిమేషావసరే ఘటో గృహ్యతే) తేన వ్యవస్థితమేతత్ – నిర్గుణ ఏవ ప్రథమం ఘట ఉత్పద్యతే. ద్వితీయాదిక్షణేషు చక్షుషా గృహ్యతే. న చ ప్రథమే క్షణే గుణాశ్రయత్వాభావాత్ – అద్రవ్యాపత్తిః, సమవాయికారణం ద్రవ్యమ్–ఇతి ద్రవ్యలక్షణయోగాత్। యోగ్యతయా గుణాశ్రయత్వాచ్చ। యోగ్యతా అత్ర గుణాత్యన్తాభావాభావః ।

తాత్పర్యము :- నిజమే. మొదటి క్షణంలో ఘటము (ద్రవ్యము) కంటిచేత గ్రహింపబడకపోతే నష్టమేమిటి? (గుణాలతో కలిసే ద్రవ్యము ఉత్పన్న మవుతుందనుకున్నా కూడా కనురెప్ప మూసే సమయంలో ఆ ద్రవ్యము (ఘటము) గ్రహింపబడదు కదా! కాబట్టి తేలిందేమిటంటే–ఏ ద్రవ్యమైనా మొదట గుణాలేవీ లేకుండానే ఉత్పన్నమవుతుంది. రెండవ క్షణమునుండి మొదలుకొని కంటిచేత గ్రహింపబడుతుంది. మొదటి క్షణంలో గుణాలేవీ లేవు అంటే దాని వల్ల ఆ ద్రవ్యము ద్రవ్యమే కాకుండా పోతుందని అనుకోవద్దు. 'సమవాయికారణము ద్రవ్యము' అని ద్రవ్యానికి లక్షణం కుదురుతుంది. ఎందుకంటే ఆ ద్రవ్యము మొదటి క్షణంలో గుణాలు లేనిదే అయినా యోగ్యత చేత గుణాలకు ఆశ్రయమవుతుంది. యోగ్యత అంటే గుణముల అత్యన్తా భావము లేకపోవడం.

వివరణ :- గుణాలకు ఆశ్రయమైనది ద్రవ్యము అనే లక్షణాన్ని గ్రహిస్తే, మొదటి క్షణంలో గుణాలు లేకుండానే ద్రవ్యము ఉత్పన్నమవుతుందంటే అది ద్రవ్యమే కాదు అన్నదానికి సమాధానంగా కేశవమిశ్రులు గుణాలు ఎప్పుడూ ఉండనే ఉండవని (అత్యన్తాభావము) చెప్పకుండా, తాత్కాలికంగా ఉండవని చెప్పడం సమాధానమని వివరించారు. అత్యన్తాభావమంటే భూతభవిష్యద్వర్త-

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మానమనే మూడు కాలాల్లో ఉండకపోవడం, అత్యన్తాభావాభావమంటే ఏదో ఒక కాలంలో ఉండడం. అత్యన్తాభావం లేకపోవడం.

మూలము :- అసమవాయికారణం తదుచ్యతే యత్-సమవాయికారణ ప్రత్యాసన్నమ్-అవధృతసామర్థ్యమ్ । యథా తన్తుసంయోగః పటస్య అసమవాయికారణమ్. తన్తు సంయోగస్య గుణస్య పటసమవాయి కారణేషు తన్తుషు గుణిషు సమవేతత్వేన సమవాయికారణప్రత్యాసన్నత్వాత్, అనన్యథాసిద్ధనియత-పూర్వభావిత్వేన పటం ప్రతి కారణత్వాత్ చ। ఏవం తస్తురూపం పటగతరూపస్య అసమవాయికారణమ్ ।

అసమవాయి కారణము :- సమవాయికారణముతో కలిసి ఉండి, నిశ్చయించబడిన కారణసామర్థ్యాన్ని కలిగి ఉన్నది. అసమవాయికారణ మనబడును. వస్త్రానికి దారముల కలయిక (తన్తు సంయోగ) అసమవాయి కారణము. తంతుసంయోగమనే (కలయిక) గుణము, వస్త్రానికి సమవాయి కారణమైన దారాలనే గుణిలో సమవాయసంబంధముతో ఉన్నందున తన్తు సంయోగానికి సమవాయికారణముతో కలిసి ఉండడమన్న ధర్మము ఉన్నది. ఇక కారణసామర్థ్యము ఉండడమెలా అంటే, దారాల కలయిక వస్త్ర నిర్మాణానికి ముందు వేరొకదానిచే సిద్ధించకుండా (అనన్యథా సిద్ధ నియత పూర్వభావిత్వం) నియమంగా ఉన్నది కనుక సామర్థ్యం సిద్ధించినట్లే. (ఈ రెండు కారణాల వల్ల) ఇలాగే దారముల రంగు వస్త్రరూపానికి అసమవాయికారణం.

సమవాయికారణం :- సమవాయికారణంతో కలిసి ఉంటూ నిశ్చయింపబడిన కారణసామర్థ్యాన్ని కలది కారణసామర్థ్యమంటే కార్యం కంటే విధిగా ముందు ఉండడం, వేరొక దానిచే సిద్ధించకపోవడము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉదా :- వస్త్రం=కార్యం (దారము), తంతువులు=కారణం (సమవాయికారణం) అన్నప్పుడు కేవలం దారము వస్త్రాన్ని పుట్టించదు కానీ దారాల కలయిక వస్త్రాన్ని పుట్టిస్తుంది. దారాలు కలియడమనేది వస్త్రానికి ముందు తప్పక ఉండాలి. ఇలాకాక వేరే విధంగా వస్త్రము ఉత్పన్నం కాదు. కాబట్టి తంతు సంయోగము-అసమవాయి కారణము. ఇది సాక్షాత్ ప్రత్యాసన్నమవడం. ఇలా కాక పరంపరయా కూడా కారణము వేరొక సమవాయికారణంతో ప్రత్యాసన్నమవవచ్చు. ఉదా॥ తంతువుల రంగు వస్త్రం యొక్క రంగుతో కాక పటముతో కలిసి దారాలలో ఉంది.

మూలము :- నను పటగతరూపస్య పటః సమవాయికారణమ్। అతః తస్యైవ కస్యచిత్ ధర్మస్య పటరూపం ప్రతి అసమవాయికారణత్వముచితమ్॥ సమవాయికారణ-ప్రత్యాసన్నత్వాత్। న తు తన్తురూపస్య తస్య సమవాయికారణ ప్రత్యాసన్నత్వాభావాత్ ।

తాత్పర్యము :- (ఆశంక) వస్త్రం యొక్క రూపానికి వస్త్రము కదా సమవాయి కారణము. అపుడు వస్త్రములోనే ఉండే ఏదో ఒక ధర్మము వస్త్రరూపానికి అసమవాయికారణమని చెప్పడం సరియైనది. వస్త్రం సమవాయి కారణమైనప్పుడు దానిలో ఉండే ధర్మము సమవాయికారణప్రత్యాసన్న మవుతుంది. (అంటే సమవాయికారణంతో కలిసి ఉండేది) సమవాయి కారణమైన వస్త్రంతో కలిసి ఉండని తన్తురూపాన్ని అసమవాయికారణమని చెప్పడం సరికాదు.

మూలము :- మైవమ్, తత్సమవాయికారణ సమవాయికారణ-ప్రత్యాసన్నస్యాపి పరంపరయా సమవాయికారణప్రత్యాసన్నత్వాత్।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- (సమాధానం) తన్తురూపానికి సమవాయి కారణ ప్రత్యాసన్నత్వం (సమవాయి కారణంతో కలిసి ఉండడం) లేదనడం సరికాదు. ఎందుకంటే ఒకదాని సమవాయికారణానికి సమవాయికారణమైన దానితో కలిసి ఉన్నది కూడా పరంపరగా సమవాయికారణప్రత్యాసన్నమవుతుంది.

ప్రస్తుతోదాహరణంలో తంతురూపము, వస్త్రానికి సమవాయి కారణమైన తంతువులతో సమవాయసంబంధము కలిగి ఉన్నది. ఆ వస్త్రము వస్త్రరూపంతో సమవాయసంబంధాన్ని కలిగి ఉన్నది. కాబట్టి పటరూపానికి సమవాయికారణమైన పటానికి (వస్త్రానికి) సమవాయికారణమైన తంతువులతో సమవాయసంబంధము గల తంతురూపము పరంపరగా వస్త్రరూపానికి అసమవాయికారణమవుతుంది. ఇది కారణైకార్థప్రత్యాసత్తితో సమవాయి కారణములో నున్నదానికి ఉదాహరణము. (ముక్తావళి 1-18)

నిమిత్త కారణము

మూలము :- నిమిత్తకారణం తదుచ్యతే యత్ - న సమవాయికారణం, నాపి-అసమవాయికారణం, అథ చ కారణమ్। యథా వేమాదికం పటస్య ।

తాత్పర్యము :- నిమిత్తకారణమంటే సమవాయికారణముగానీ అసమవాయి కారణముగానీ కాకుండా కూడా కారణమైనది. ఉదాహరణకి వస్త్రానికి మగ్గము మొ।।నవి. మగ్గము వస్త్రానికి సమవాయి కారణముగానీ అసమవాయి కారణముగానీ కాదు. కానీ కారణమే. కాబట్టి ఈ మూడవకారణాన్ని నిమిత్త కారణమంటారు.

మూలము:-తదేతత్ భావానామేవ త్రివిధం కారణమ్ । అభావస్య తు నిమిత్త కారణమాత్రమ్ । తస్య క్వచిదపి-అసమవాయాత్। సమవాయస్య భావద్వయ ధర్మత్వాత్ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- ఈ మూడు రకాలుగానున్న కారణము భావపదార్థాలకు మాత్రమే వర్తిస్తుంది. అభావానికి నిమిత్తకారణమొకటే వీలవుతుంది. అభావము ఎక్కడా సమవాయసంబంధము గలది కాదు కాబట్టి, సమవాయ సంబంధము రెండు భావపదార్థాల మధ్యనే ఉండే ధర్మము గలది. (భావ పదార్థాలు = ద్రవ్య, గుణ, కర్మ, సామాన్య, విశేష, సమవాయ అనే ఆరు)

భావపదార్థాలు : అంటే ఉనికి గలవి. ద్రవ్యము (Substance), గుణము (Quality), కర్మ (Action), సామాన్యము (Generality), విశేషము (Peculiarity) సమవాయము (Inherence) అనేవి భావపదార్థాలు. వీనిలో మొదటి మూడు వేరే వానిచే పుట్టేవి కాబట్టి జన్యాలనబడతాయి. ఇవికాక వేరొక పదార్థంగా 'అభావాన్ని' కూడా కొందరు అంగీకరిస్తారు. అభావము అంటే లేనిది. కనుక దానిని భావపదార్థాలలో లెక్కించము.

కణాదమహర్షి ప్రవచించిన వైశేషిక సూత్రాలలో అభావమనే పదార్థం, పదార్థాలు ఎన్నో చెప్పే మొదటి సూత్రంలో (1-1-4) కనబడక పోయినా ఇతర సూత్రాల్లో కనబడుతుంది. కణాదమహర్షి సూత్రం. **'ధర్మవిశేష ప్రసూతాత్ ద్రవ్య-గుణ-కర్మ-సామాన్య-విశేష-సమవాయానాం పదార్థానాం సాధర్మ్యవైధర్మ్యాభ్యాం తత్త్వజ్ఞానాత్ - నిఃశ్రేయసాధిగమః'** అనే సూత్రంలో ఆరు పదార్థాలనే పేర్కొనడం వల్ల కణాదమహర్షి ఆరుపదార్థాలనే అంగీకరించాడని, అభావాన్ని పదార్థంగా అంగీకరించలేదని అంటారు. ఉదయనాచార్యులనే గొప్ప నైయాయికుడు (13వ శతాబ్ది క్రీ.శ) అభావాన్ని ఏడవపదార్థంగా చేర్చాడని కొందరంటారు. ఈ పదార్థాల గురించి ఇదే గ్రంథంలో (తర్కభాషలో) ప్రమేయవిభాగంలో వివరంగా చెప్పబడింది. కాబట్టి ఇక్కడ వివరించడం లేదు.

అభావానికి నిమిత్తకారణమొక్కటే వీలవుతుంది. ఎందుకంటే సమవాయి, అసమవాయి కారణాలు రెండూ భావపదార్థాలు. విడివడకుండా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉండే రెండు పదార్థాల మధ్య (రంగు, రుచి, వాసన అనేవి కూడా పదార్థాలే) ఉండేది సమవాయసంబంధం. దాని నాశ్రయించుకొని ఉండేవి సమవాయి, అసమవాయి కారణాలు. ఏ పదార్థంతో కూడా అభావము సమవాయ సంబంధంతో ఉండదు కాబట్టి అభావము ఏ కార్యానికీ సమవాయికారణం కాదు. అలాంటప్పుడు అసమవాయికారణంగానీ కాదు. ఒక పదార్థంతో విడివడకుండా ఉండేవి (ముందు రెండూ), సమవాయి, అసమవాయి అనేవి. అలా ఉండనిది అభావము. కాబట్టి అభావము నిమిత్తమే. మూడూ కారణాలైనా, నిమిత్తాన్నే కారణమని వ్యవహరిస్తాం. ఎందుకంటే వాస్తవకరణం, వ్యవహారానికి ఉపయోగపడే కరణమని కరణాన్ని రెండు విధాలుగా అర్థం చేసుకుంటే సమవాయి, అసమవాయి కారణాలు వాస్తవంగా కారణాలైనా, వ్యవహారానికి ఉపయోగపడనివి కాబట్టి కరణాలనబడవు.

సాతిశయం కారణం కరణం (వాస్తవ కరణము)

వ్యాపారవత్ – అసాధారణం కారణం కరణమ్ (వ్యవహారోపయోగి కరణము) ఉన్న అన్ని కారణాలలో ఎక్కువగా ఉపయోగపడేది. సాతిశయం. అలాంటి కారణాన్నే 'కరణ' మంటారు. ఇది వాస్తవకరణం.

అలాకాక, వ్యాపారము ద్వారా (వ్యాపారమంటే తజ్జన్యత్వే సతి తజ్జన్యజనకత్వం–ఒక దాని నుండి తాను ఏర్పడి దాని నుండి ఏర్పడే వేరొక దానిని కలిగించడం వ్యాపారం) ఒక దానిని ఏర్పరచేది కూడా కరణమే. ఇది వ్యవహారానికి ఉపయోగపడే కరణమని కొందరు వివరిస్తారు.

మూలము :– తదేతస్య త్రివిధస్య మధ్యే యదేవ కథమపి సాతిశయం తదేవ కరణమ్। తేన వ్యవస్థితమేతత్ – లక్షణం – ప్రమాకరణం ప్రమాణం – ఇతి।

తాత్పర్యము :– ఈ విధంగా మూడు రకాలుగానున్న కారణంలో ఏది ఏదో

In Public domain. Digitization Muthulakshmi Research Academy
విధంగా ఎక్కువ సమర్థత గలదో అది కరణ మనబడుతుంది. దీనితో 'ప్రమకు కరణమైనది ప్రమాణమనే – లక్షణం వ్యవస్థితమైనది.

కథమపి సాతిశయం అనేదాన్ని వివరిస్తూ చెన్నుభట్ట ఇలా వ్యాఖ్యానించారు. ప్రమాత, ప్రమేయము రెండూ ఉన్నప్పటికీ ఏది లేకపోతే ప్రమ (యథార్థ జ్ఞానము) కలుగదో అది అతిశయము. దీని తర్వాతే ప్రమ కలుగుతుంది. కనుక ప్రమోత్పాదకసామర్థ్యము గలదని భావము. ప్రమను కలిగించే సమర్థత గలదన్నమాట. (ఉన్న అన్ని కారణాలలో ఎక్కువగా ఉపయోగపడేది సాతిశయం. అలాంటి కారణాన్నే 'కరణ' మంటారు. ఇది వాస్తవకారణం).

మూలము :– యత్తు – అనధిగతార్థగన్తృ ప్రమాణమితి లక్షణం – తన్న । ఏకస్మిన్నేవ ఘటే, ఘటోఽయం, ఘటోఽయమితి ధారావాహికజ్ఞానానాం గృహీతగ్రాహిణాం అప్రామాణ్యప్రసంగాత్। న చ – అన్యాన్యక్షణవిశిష్ట విషయీకరణాత్ – అనధిగతార్థ గన్తృతా। ప్రత్యక్షేణ సూక్ష్మకాల భేదానాకలనాత్। భేదగ్రహే హి క్రియాది సంయోగాన్తానాం చతుర్ణాం యౌగపద్యాభిమానో న స్యాత్ ।

తాత్పర్యము :– అనధిగత – అర్థ – గన్తృ ప్రమాణమన్న లక్షణం సరైనది కాదు. (తెలియని దానిని తెలియజెప్పునది ప్రమాణమని దీని అర్థము. భాట్ట మీమాంసకులకు, క్షణికవిజ్ఞానవాదులనే బౌద్ధులకు సమ్మతమైన లక్షణమిది. ప్రపంచంలో ప్రతీదీ క్షణకాలమే ఉంటుంది. ఒక క్షణంలో వస్తుజ్ఞానము కలిగి మరొక క్షణంలో నశిస్తుంది. ఈ క్రమంలోనే ప్రతీది తరువాత క్షణంలో తెలియనిదే కాబట్టి లక్షణము సరైనదని వారి భావము. దీనికి కేశవమిశ్రులీ విధంగా సమాధానం చెప్తున్నారు) ఈ లక్షణాన్ని గ్రహిస్తే 'ఘట' మనే ఒకే పదార్థంలో ధారావాహిక జ్ఞానం=(ఇది ఘటము–ఇది ఘటము అని ప్రవాహ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రూపంగా గ్రహించిన దానినే గ్రహించే జ్ఞానమేర్పడేప్పుడు) అదీ ప్రమాణము కాకపోవలసివస్తుంది. తెలియనిదానిని తెలియజెప్పేది ప్రమాణమంటే ఘటము, ఘటము అని ప్రవాహంగా మాటిమాటికీ ఒకే వస్తువును తెలుసుకొనేటప్పుడు ఆ జ్ఞానం యథార్థజ్ఞానం కాకుండాపోతుంది. కాబట్టి ఈ లక్షణం తప్పు.

వేరే వేరే క్షణాలకు చెందిన దానిని తెలుసుకుంటున్నందువలన అనధిగతార్థ గన్తృత (తెలియనిదాన్ని తెలుసుకోవడం) సరిపోతుందనడం కూడా తప్పే. అంతటి సూక్ష్మమైన కాలభేదాన్ని ప్రత్యక్షంగా గ్రహించలేము కదా ! భేదాన్ని గ్రహించగలమంటే క్రియ మొదలుకొని సంయోగము వరకు నాలుగు దశలు ఒకే మారు జరుగుతన్నాయన్న భావన కలుగకపోవచ్చు.

క్రియ మొదలుగా సంయోగము వరకు నాలుగుదశలంటే–క్రియ, క్రియవలన విభాగము, విభాగము నుండి పూర్వసంయోగనాశనము, దాని వలన ఉత్తరసంయోగోత్పత్తి అనేవి. పదితామరాకులను ఒకేసారి సూదితో గ్రుచ్చినప్పుడు–మొదటి క్రియ (సూదితో గుచ్చడం), సూదిమొన మొదటి ఆకునుండి విడిపోవడం, రెండవ ఆకును చేరుకోవడం, రెండవాకుతో సూదిమొన సంబంధాన్ని పొందడం – ఈ నాలుగు దశలు అతి సూక్ష్మమైన కాలవ్యవధిలో జరిగిపోతాయి. దానిని గ్రహించగలిగితే ఇలాంటి జ్ఞానం కలుగకూడదు కదా !

మూలము:–నను ప్రమాయాः కరణాని బహూని సన్తి. ప్రమాతృ ప్రమేయాదీని– తాన్యపి కిం కారణాని – ఉత – నేతి ।

తాత్పర్యము :– (ఆశంక) ప్రమ (యథార్థ జ్ఞానము)కు కారణాలు చాలా ఉన్నాయి. ప్రమాత, (యథార్థజ్ఞానం పొందేవాడు) ప్రమేయము (దేని యథార్థ జ్ఞానం కలుగుతుందో ఆ పదార్థము) మొదలైనవి. ఇవన్నీ కారణాలవుతాయా కావా ?

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- ఉచ్యతే। సత్యపి ప్రమాతరి ప్రమేయే చ ప్రమానుత్పత్తౌ ఇంద్రియ సంయోగాదౌ సతి - అవిలంబేన ప్రమోత్పత్తేః । అతః ఇంద్రియసంయోగాదిరేవ కరణమ్। ప్రమయాః సాధకత్వావిశేషేఽపి అనేనైవోత్కర్షేణ - అన్య ప్రమాత్రాధిభ్యోఽతిశయితత్వాత్ అతిశయితం సాధకం సాధకతమం, తదేవ కరణమిత్యుక్తమ్)

తాత్పర్యము :- (సమాధానము) చెప్పబడుతుంది - ప్రమాత, ప్రమేయము ఉన్నప్పటికీ ప్రమ కలుగదు. ఇంద్రియములతో సంయోగము మొ।।నవి ఉన్నప్పుడు వెంటనే ప్రమ కలుగుతుంది. కాబట్టి ఇంద్రియసంయోగము మొదలైనవే కరణము. (యథార్థజ్ఞానాన్ని కలిగించు. సాధకమవడంలో విశేషములేనప్పటికీ ఈ ఇంద్రియార్థసంయోగము ప్రమాత మొదలైన వాని కంటే ముఖ్యమైనందున సాధకతమమనబడును. అదే కరణమనబడుతుంది.

ఇంద్రియ సంయోగాదులు కరణము : ప్రమాత (తెలుసుకోనేవాడు Subject) ప్రమేయం (యథార్థంగా తెలిసేది Object) అనే రెండూ ఉన్నా రెండింటి మధ్య ఇంద్రియార్థసన్నికర్ష అనేది లేకపోతే ఆ ప్రమాతకు ఆ ప్రమేయజ్ఞానం కలుగదు. చూపు ఉన్న వ్యక్తైనా సరే చూస్తే గానీ ఇది ఫలానా వస్తువని గ్రహించలేడు కదా ! చూడడమంటే 'కన్ను' అనే ఇంద్రియానికి ఆయా వస్తువుతో సంబంధం (సన్నికర్ష) ఏర్పడడం - కాబట్టి, అన్నింటి కంటే ఎక్కువగా ఉపకరించేదైన ఇంద్రియసంయోగము మొ।।వి యథార్థజ్ఞానం కలగడానికి కరణము.

మూలము: -తాని ప్రమాణాని చత్వారి। తథా చ న్యాయసూత్రం- ప్రత్యక్షానుమానోపమానశబ్దాః ప్రమాణాని ఇతి ॥(న్యా-సూ-1-13)

తాత్పర్యము :- ఆ ప్రమాణాలు నాలుగు - ఈ విషయంలో న్యాయసూత్రము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(1-1-3) 'ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము-ప్రమాణాలు' అని చెబుతుంది.

యదార్థజ్ఞానాన్ని కలిగించే కరణాలు ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన శబ్దములనేవి నాలుగు ప్రమాణాలు.

ప్రమాణం :- ప్రమను కలిగించే సాధకతమం ప్రమాణం. అంటే దేని వల్లనే ఒక వస్తువు ఆ వస్తువుగానే తెలుస్తుందో అది ప్రమాణం. గౌతమమహర్షి న్యాయసూత్రంలో 'ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము' అనే నాలుగు ప్రమాణాలని నిర్దేశించారు. దేనిని ప్రమాణంగా గ్రహించాలనే విషయంలో దర్శనాలలో మతభేదం కనిపిస్తుంది. కొందరు ఒకటే ప్రమాణమని అంటే కొందరు ఆరు ప్రమాణాలని భావిస్తారు. ప్రత్యక్షాన్ని మాత్రం అందరూ ప్రమాణంగా అంగీకరించాల్సిందే. చార్వాకులు లేదా లోకాయతులు ప్రత్యక్షాన్ని మాత్రమే ప్రమాణంగా భావిస్తారు.

దర్శనం		అంగీకరించే ప్రమాణాలు
1. చార్వాకం	-	ప్రత్యక్షం
2. బౌద్ధం, వైశేషికము	-	ప్రత్యక్షం, అనుమానం
3. సాంఖ్యయోగములు	-	ప్రత్యక్షం, అనుమానం, శబ్దం
4. న్యాయము	-	ప్రత్యక్షం, అనుమానం, శబ్దం, ఉపమానం
5. పూర్వమీమాంస (ప్రాభాకరులు)	-	ప్రత్యక్షం, అనుమానం, శబ్దం,ఉపమానం, అర్థాపత్తి
6. ఉత్తరమీమాంస (వేదాంతులు భాట్టమీమాంసకులు)	-	ప్రత్యక్షం, అనుమానం, శబ్దం,ఉపమానం, అర్థాపత్తి, అనుపలబ్ధి

ఇవేకాక, చేష్ట, ఐతిహ్యము మొదలైనవి కూడా ప్రమాణాలని ఆలంకారికులు మొదలగువారు కొందరు భావిస్తారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రత్యక్షమ్

మూలము :- కింపునః ప్రత్యక్షమ్? సాక్షాత్కారి ప్రమాకరణం ప్రత్యక్షమ్। సాక్షాత్కారిణీ చ ప్రమా సైవోచ్యతే యా - ఇంద్రియజా సా ద్విధా - సవికల్పక-నిర్వికల్పక - భేదాత్ - తస్యాః కరణం త్రివిధమ్। కదాచిదింద్రియం, కదాచిత్- ఇంద్రియార్థ సన్నికర్షః కదాచిత్ జ్ఞానమ్ ॥

తాత్పర్యము :- ప్రత్యక్షమంటే ఏమిటి ?

సాక్షాత్తు యథార్థజ్ఞానాన్ని కలిగించే శ్రేష్ఠమైన సాధనము ప్రత్యక్షము- ఇది సవికల్పకము-నిర్వికల్పకమని రెండు రకాలు. అలాంటి ప్రమకు కారణము కూడా మూడు విధాలు. ఒకప్పుడు ఇంద్రియము ద్వారానే యథార్థజ్ఞానము కలుగుతుంది. ఒకప్పుడు ఇంద్రియానికి ఆయా అర్థము (విషయము)తో సన్నికర్ష (సంబంధం) కలుగగా ఏర్పడుతుంది. ఒకప్పుడు జ్ఞానముద్వారా కూడా కలుగుతుంది.

వివరణ :- (ప్రత్యక్షమ్) (అక్షస్యాక్షస్య ప్రతివిషయం వృత్తిః ప్రత్యక్షమ్ న్యా.భా.1-1-3) ప్రతిగతమక్షం ప్రత్యక్షమితి ప్రాదిసమాసః । అక్ష్ణోః ప్రతి ప్రత్యక్షమ్ అనే నిర్వచనాన్ననుసరించి ఇంద్రియాలద్వారా ఒక వస్తువును ఉన్నది ఉన్నట్లుగా తెలుసుకోవడం ప్రత్యక్షము. అక్ష శబ్దానికి ఇంద్రియమని కూడా సామాన్యార్థముంది - **'అథాక్షమింద్రియే'** అని అమరము-**'ఇంద్రియార్థ సన్నికర్షోత్పనం జ్ఞానమవ్యపదేశ్యం. అవ్యభిచారి-వ్యవసాయాత్మకం, ప్రత్యక్షమ్'** అని గౌతమన్యాయసూత్రం ప్రత్యక్షాన్ని నిర్వచిస్తుంది. అంటే ఇంద్రియాలకు ఆయా వస్తువులతో సంబంధం వలన కలిగే జ్ఞానం ప్రత్యక్షమన్నమాట. అయితే, ఈ జ్ఞానం 'అవ్యభిచారి' అయి ఉండాలి. అంటే తరువాత ఖండింపబడలేని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జ్ఞానమై ఉండాలి.. అంతేగాక, వ్యవసాయాత్మకమై ఉండాలి. అంటే పొందిన జ్ఞానం నిశ్చయింపబడి ఉండాలి. లేకపోతే అది భ్రాంతి అవుతుంది. అవ్యపదేశ్యం అంటే ఇది ఫలానా అనే చెప్పడానికి వీలులేని జ్ఞానం. ఇది నిర్వికల్పప్రత్యక్షాన్ని సూచిస్తుంది అని ప్రాచీన నైయాయికుల అభిప్రాయం. అదే విధంగా–శబ్దజ్ఞానానికి ప్రత్యక్షానికి మధ్య ఉన్న భేదం కూడా ఈ విశేషణం ద్వారా తెలుస్తుంది అని న్యాయభాష్యం వివరిస్తుంది.(1–1–4)

ప్రత్యక్షములోని అంశాలు :

1. **ఇంద్రియార్థసన్నికర్ష** :– ప్రత్యక్ష జ్ఞానం ఇంద్రియాలకు ఆయా పదార్థాలతో సంబంధమున్నప్పుడే కలుగుతుంది.
2. **అవ్యపదేశ్యత్వం** :– ప్రత్యక్ష జ్ఞానం కలిగేటప్పుడు ఫలానా అని చెప్పలేము. తరువాతే చెప్పగలము.
3. **అవ్యభిచరితత్వం** :– ఇంద్రియార్థసన్నికర్ష వలన ఎండమావిని నీటిగా భ్రమిస్తే అది ప్రత్యక్షం కాదు.
4. **వ్యవసాయత్మకం** :– సంశయము, తర్కము మొదలైనవి కాకుండా నిశ్చయమే ప్రత్యక్షము. ఈ నిశ్చయాన్ని సూచించే 'వ్యవసాయ' మనే పదం సూత్రంలో ఉన్నందువల్ల నిర్వికల్పకప్రత్యక్షం లాగా సవికల్పకమనే ప్రత్యక్ష భేదమున్నదని వాచస్పతిమిశ్రులు వివరించారు.

'సాక్షాత్'–'అక్షేణ ఇంద్రియేణ సహితః సాక్షః తస్మాత్ సాక్షాత్' అని వివరించవచ్చు. అంటే ఇంద్రియముతో సంబంధము గలది అని అర్థం. ఇలా ఇంద్రియాలతో సంబంధము ఉన్నప్పుడు కలిగే జ్ఞానమే సాక్షాత్కారి ప్రమ అనబడుతుంది. అనుమాన, ఉపమాన, శబ్దములనే మిగిలిన ప్రమాణాల ద్వారా కలిగే జ్ఞానం సాక్షాత్కారి ప్రమ కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సవికల్పక ప్రత్యక్షము : వికల్పేన సహితం సవికల్పం – తదేవ – సవికల్పకం-
వికల్ప్యతే విశిష్యతే వస్తు యేన స వికల్పః అర్థాత్ విశేషణం. వికల్పముతో కూడి ఉన్నది సవికల్పం–అదే సవికల్పకం. వికల్పమంటే వస్తువును విశేషించి చెప్పేది అంటే విశేషణమే. కాబట్టి సవికల్పకమంటే సవిశేషమనవచ్చు. దీన్నే **'నామజాత్యాది యోజనాసహితం'** అని కూడా అంటారు. అంటే, పేరు, జాతి, మొదలైనవానిని (గుణ క్రియ) కూడా గ్రహించే ప్రత్యక్షం. ఉదాహరణానికి, గోవు అనే పదార్థాన్ని చూసి ఇది గోవు, గోత్వమనే జాతి గలది, తెల్లది (గుణము) కూర్చున్నది (క్రియ) అనే విశేషణాలను గ్రహిస్తే ఆ ప్రత్యక్షం సవికల్పకప్రత్యక్షం. సాధారణంగా మన వ్యవహారాలన్నింటికీ కారణం ఈ ప్రత్యక్షమే. కాబట్టే దీనిని **'అఖిలలోక యాత్రామూలమ్'** అని (అన్ని లోక వ్యవహారాలకు మూలమని) అంటారు. ఏ వస్తువునైనా మనం దాని ధర్మాలేవీ లేకుండా గ్రహించలేము. ముందో, వెనకో మొత్తానికి దానిలోని ధర్మాలనన్నింటినీ గ్రహిస్తాము. ఇది సవికల్పకమనబడుతుంది.

నిర్వికల్పకప్రత్యక్షము : వికల్పేభ్యో నిర్ముక్తం నిర్వికల్పం అనే వివరణను అనుసరించి ఏ విశేషణాలూ లేకుండా వస్తుజ్ఞానాన్ని పొందడం నిర్వికల్పకం అంటే నిర్విశేషజ్ఞానం–చిన్నపిల్లలు, గుడ్డి (చెవిటి?) వాళ్ళు ఒక వస్తువును తాకి చూసినప్పుడు ఇదేదో వస్తువనే జ్ఞానం తప్ప అది ఇదీ అని తెలియక పోవడం నిర్విశేషజ్ఞానంలాంటిదే. న్యాయసూత్ర, భాష్యాలననుసరించి ఇదే ప్రత్యక్షమని అంటారు. నిర్వికల్పకప్రత్యక్షమనేది ఉన్నదనడానికి సవికల్పక ప్రత్యక్షమే ఆధారము. అనుమానప్రమాణంచేత దీనిని తెలుసుకోవచ్చు.

ఉదాహరణానికి గోవు అనే జ్ఞానం కలిగేటప్పుడు గోత్వమనే జాతి కలిగినదిగానే గోవు గ్రహించబడుతుంది. **గోత్వ విశిష్టః గౌ** అనే రూపంలో ఉన్న ఈ జ్ఞానంలో గోత్వమనేది విశేషణము. గోవు విశేష్యము. విశిష్టజ్ఞానం సవికల్పక జ్ఞానమైతే, అంతకుముందు కలిగేది తప్పక నిర్వికల్పకమవ్వాలి. ఈ నిర్వికల్పక జ్ఞానంలో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గోవు, దానిలోని గోత్వమనే జాతి, రెండింటి మధ్య (జాతి–వ్యక్తి మధ్య) ఉండే సమవాయమనే సంబంధము మూడు ఒకేసారి గ్రహింపబడతాయి. తరువాతనే గోవు విశేష్యమని గోత్వమనే జాతి విశేషణమని తెలిపే సవికల్పక జ్ఞానమేర్పడు–తుందని పండితులు వివరిస్తారు.

ఈ నిర్వికల్పకప్రత్యక్షము వస్తుస్వరూపాన్నే గ్రహిస్తుంది తప్ప యథార్థంగా ఉన్నది ఉన్నట్లుగా తెలియజేయదు కదా ! కాబట్టి ఇది యథార్థానుభవమా? అయథార్థానుభవమా? అనే శంక కలుగవచ్చు. యథార్థ అనే పదానికి ఉన్నది ఉన్నట్లుగా అని గ్రహించక ఉన్నదానిని వేరొక విధంగా గ్రహించకపోవడం 'ప్రమ' అని అర్థం చేసుకుంటే నిర్వికల్పకప్రత్యక్షము యథార్థానుభవమే అవుతుంది. సంశయ, విపర్యయ మొదలైన వానిలో అన్యథా (వేరొక విధంగా) గ్రహణము (గ్రహించడం) ఉంది. నిర్వికల్పకప్రత్యక్షంలో లేదు. కాబట్టి ఇది యథార్థానుభవమే. కానీ, నవ్యనైయ్యాయికులు దీనిని ప్రమ అని గానీ భ్రమ అని గానీ చెప్పక విలక్షణమైనదంటారు. (కారికావళీ–135, 136)

మూలము :– కదా పునరింద్రియం కరణమ్?

తాత్పర్యము :– ఇంద్రియము కరణమెప్పుడవుతుంది?

మూలము :– యదా నిర్వికల్పకరూపప్రమా ఫలం తదా–ఇంద్రియం కరణమ్ ।

తాత్పర్యము :– నిర్వికల్పక రూపమున నున్న యథార్థజ్ఞానము ఫలమైనప్పుడు ఇంద్రియము కరణము.

మూలము: –తథాహి–ఆత్మా మనసా సంయుజ్యతే. మన ఇంద్రియేణ, ఇంద్రియం అర్థేన, ఇంద్రియాణాం వస్తుప్రాప్యకారిత్వాత్ । తతః అర్థసన్నికృష్టేన ఇంద్రియేణ నిర్వికల్పకం నామజాత్యాదియోజనాహీనం

In Public domain. Digitization Muthulakshmi Research Academy
కించిదిదమితి జ్ఞానం జాయతే । తస్య జ్ఞానస్య-ఇంద్రియం కరణం
ఛిదాయా ఇవ పరశుః । ఇంద్రియార్థ సన్నికర్షః - అవాంతర
వ్యాపారః, ఛిదాకరణస్య పరశోరివ దారుసంయోగః । నిర్వికల్పకం
జ్ఞానం ఫలం పరశోరివ ఛిదా॥

తాత్పర్యము :- అదెలాగంటే-ముందు ఆత్మ మనస్సుతో కలుస్తుంది (సంయోగసంబంధాన్ని పొందుతుంది), దానిచే ప్రేరితమైన మనస్సు ఇంద్రియముతో, ఆ ఇంద్రియము అర్థముతో కలుస్తుంది. ఇంద్రియములకు వస్తువులను (అర్థములను) చేరు ధర్మమున్నది. తరువాత ఆ అర్థముతో సన్నికర్ష (సంబంధాన్ని)ను పొందిన ఇంద్రియము ద్వారా పేరు, జాతి లాంటి ఆలోచనలు (జ్ఞానము) లేని ఇది ఏదో వస్తువు అను రీతిలో జ్ఞానమేర్పడును. ఈ జ్ఞానానికి ఇంద్రియము కరణము, ఇంద్రియార్థసన్నికర్ష వ్యాపారము, నిర్వికల్పకజ్ఞానమే ఫలము. చెట్టును నరుకునపుడు-నరుకుటలో గొడ్డలి కరణము, ఆ గొడ్డలి చెట్టుతో సంయోగాన్ని పొందడం అవాంతరవ్యాపారం, గొడ్డలిచే నరకబడడం ఫలం.

వ్యాపారము : తజ్జన్యత్వే సతి తజ్జన్య జనకత్వం :- ఒకదాని నుండి తాను ఏర్పడి దాని నుండి ఏర్పడే వేరే దానిని కలిగించడం. అవాంతరవ్యాపారమంటే మధ్యలో జరిగే క్రియ. కంటితో పుస్తకాన్ని చూసి ఇది పుస్తకమని తెలుసు-కున్నప్పుడు కంటికి, ఆ పుస్తకానికి మధ్య ఉన్న సంబంధమే ఇంద్రియార్థ సన్నికర్ష. దీనిచేత అవాంతరవ్యాపారము అయిన నిర్వికల్పకప్రమ కలుగుతుంది. అంటే మొదటి క్షణంలో ఇదేదో వస్తువన్న జ్ఞానం ఏ విశేషణాలూ లేనిది కలుగుతుంది. ఇంద్రియార్థసన్నికర్షచే పుట్టిన ఈ నిర్వికల్పకజ్ఞానం తరువాత ఇది పుస్తకము అనే జ్ఞానాన్ని కలిగిస్తుంది. ఈ చివరి జ్ఞానమే సవికల్పకము. ఈ ఉదాహరణలో ఇంద్రియార్థసన్నికర్ష నుండి పుట్టిన నిర్వికల్పకజ్ఞానము దాని నుండి ఏర్పడే సవికల్పక జ్ఞానానికి కారణము కాబట్టి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

'అవాంతరవ్యాపార' మనబడుతుంది. ఇది పుస్తకము అని తెలిపిన తరువాత ఆ పుస్తకాన్ని వదిలివేయాలనో (హానము) తీసుకోవాలనో (ఉపాదానము) బుద్ధి కలుగుతుంది. **(యదా సన్నికర్షస్తదా జ్ఞానం ప్రమితిః, యదా జ్ఞానం తదా హానోపాదానబుద్ధయః ఫలమ్-న్యా.భా.1-1-3)**

ఇందియార్థ సన్నికర్ష-నిర్వికల్పకప్రమ-సవికల్పకప్రమ-

(అవాంతర వ్యాపారము)

దూరంగా ఒక ప్రదేశము నుండి పొగ రావడాన్ని చూసి అక్కడ నిప్పు ఉందని నిశ్చయించుకోవడం అనుమితి. ఇది కలిగేటప్పుడు ముందు ఎక్కడో ఒకచోట పొగ, నిప్పుతో కలిసి విధిగా ఉండడాన్ని చూసి ఉండాలి కదా! ఇలా విధిగా కలిసి ఉండడమే వ్యాప్తి. దీన్ని తెలుసుకోవడం వ్యాప్తి జ్ఞానం. ఇలా వేరేచోట (వంటిల్లు లాంటి చోట) పొగ, నిప్పు కలిసి ఉండడాన్ని చూసి నిశ్చయించుకున్నవాడే ఎక్కడ పొగను చూసినా నిప్పును కూడా తెలుసుకుంటాడు. ఇలా నిప్పును సాధించే స్థలంలో కూడా పొగ నిప్పుతో కలిసి ఉందని, ముందు కలిగిన జ్ఞానంతో తెలుసుకోవడం పరామర్శ. దీనివల్లనే ఈ ప్రదేశంలో కూడా నిప్పు ఉందనే అనుమితి ఏర్పడుతుంది. ఇక్కడ పరామర్శ వ్యాపారము. ఎందుకంటే ఇది వ్యాప్తిజ్ఞానం వలన కలిగి అనుమితిని కలిగిస్తుంది.

వ్యాప్తిజ్ఞానం - పరామర్శ - అనుమితి

(వ్యాపారము)

మూలము :- కదా పునః - ఇంద్రియార్థసన్నికర్షః కరణమ్?

తాత్పర్యము :- ఇంద్రియార్థసన్నికర్ష ఎప్పుడు కరణమవుతుంది?

మూలము :- యదా నిర్వికల్పకజ్ఞానానన్తరం సవికల్పకం నామజాత్యాది యోజనాత్మకం డిత్థోఽయం, బ్రాహ్మణోఽయం, శ్యామోఽయమితి విశేషణ విశేష్యావగాహి జ్ఞానముత్పద్యతే తదా - ఇంద్రయార్థసన్నికర్షః కరణమ్ । నిర్వికల్పకమేవ అవాంతరవ్యాపారః । సవికల్పకం జ్ఞానం ఫలమ్॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- పేరు జాతి మొదలగు జ్ఞానం లేనిదైన నిర్వికల్పకజ్ఞానము తరువాత ఇతడు డిత్థుడనువాడు, ఇతడు బ్రాహ్మణుడు, ఇతడు నల్లవాడు అని ఈ విధంగా పేరు జాతి మొదలగు వానితో కూడిన జ్ఞానమేర్పడినపుడు ఇంద్రియార్థ సన్నికర్ష కరణము - నిర్వికల్పక ప్రత్యక్షమే అవాంతరవ్యాపారము. సవికల్పకజ్ఞానము ఫలము.

మూలము :- కదా పునః జ్ఞానం కరణమ్.

తాత్పర్యము :- ఇక జ్ఞానమెప్పుడు ప్రమకు కారణమవుతుంది?

మూలము :- యదా-ఉక్త సవికల్పక జ్ఞానానన్తరం హాన-ఉపాదన-ఉపేక్షా బుద్ధయః జాయన్తే తదా నిర్వికల్పకం జ్ఞానం కరణమ్ । సవికల్పకజ్ఞానం అవాంతరవ్యాపారః । - హానాది బుద్ధయః ఫలమ్ ।

తాత్పర్యము :- ముందు చెప్పబడిన సవికల్పకజ్ఞానము తరువాత ఆయా పదార్థాన్ని వదిలివేయాలనో-గ్రహించాలనో-ఉపేక్షించాలనో ఆలోచన కలుగునపుడు నిర్వికల్పకజ్ఞానమే కరణము. సవికల్పకజ్ఞానము అవాంతర వ్యాపారము, హానము (వదిలివేయుట) మొదలగు ఆలోచనమే ఫలము.



In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- అత్ర కశ్చిదాహ-సవికల్పకాదీనామపి ఇంద్రియమేవ కరణమ్, యావన్తి తు - ఆన్తరాలికాని సన్నికర్షాదీని తాని సర్వాణి - అవాన్తరవ్యాపార ఏవ-ఇతి ।

తాత్పర్యము :- ఈ విషయంలో వేరొకరు 'సవికల్పకప్రమ మొదలైన వానికి కూడా ఇంద్రియమే కరణము. మధ్యలో నున్న సన్నికర్ష మొదలైనవన్నీ కేవలము అవాన్తరవ్యాపారము' అని అంటున్నారు.

మూలము :- ఇంద్రియార్థయోస్తు యఃసన్నికర్షఃసాక్షాత్కారిప్రమాహేతుఃసఃషడ్విధ ఏవ। తద్యథా-సంయోగఃసంయుక్తసమవాయఃసంయుక్తసమవేత సమవాయఃసమవాయఃసమవేతసమవాయఃవిశేషణవిశేష్యభావశ్చ-ఇతి।

తాత్పర్యము :- ఇంద్రియములకు ఆయా అర్థములతో యథార్థానుభవాన్ని కలుగజేసే సన్నికర్ష (కలయిక) ఆరు విధాలు. అవి-సంయోగము, సంయుక్త సమవాయము, సంయుక్తసమవేతసమవాయము, సమవాయము, సమవేత సమవాయము. విశేషణవిశేష్యభావము అనునవి.

మూలము:- యదా చక్షుషా ఘటవిషయం జ్ఞానం జన్యతే తదా చక్షురింద్రియం, ఘటఃఅర్థఃఅనయోఃసన్నికర్షఃసంయోగ ఏవ అయుతసిద్ధి-అభావాత్ । ఏవం మనసా-అంతరేణేంద్రియేణ యత్-ఆత్మవిషయం జ్ఞానం జన్యతే, 'అహం' ఇతి, తదా మనఃఇంద్రియం, ఆత్మా-అర్థఃఅనయోఃసన్నికర్షఃసంయోగఃఏవ ।

తాత్పర్యము :- కంటితో ఘటమనే జ్ఞానం కలిగింపబడినపుడు కన్ను ఇంద్రియము, ఘటము అర్థము. ఈ రెండింటి మధ్య సంబంధము సంయోగమే

In Public domain. Digitization Muthulakshmi Research Academy
ఎందుకంటే ఈ రెండూ అయుతసిద్ధాలు (ఎప్పుడూ కలిసి ఉండేవి) కావు. ఇలాగే అంతరింద్రియమైన మనస్సుతో 'ఆత్మ' అనే జ్ఞానం 'నేను' అనే రూపంలో కలిగినపుడు మనస్సు ఇంద్రియము, ఆత్మ అర్థము. ఈ రెండింటి మధ్య సంబంధము సంయోగమే.

మూలము :- యదా చక్షురాదినా ఘటగతరూపాదికం గృహ్యతే 'ఘటే శ్యామం రూపం అస్తి' ఇతి, తదా చక్షురింద్రియం, ఘటరూపమర్థః। అనయోః సన్నికర్షః సంయుక్తసమవాయ ఏవ। చక్షుస్సంయుక్తే ఘటే రూపస్య సమవాయాత్ । ఏవం మనసా-ఆత్మసమవేతే సుఖాదౌ గృహ్యమాణే అయమేవ సన్నికర్షః। ఘటపరిమాణాదిగ్రహే చతుష్టయసన్నికర్షోఽపి అధికం కారణమిష్యతే । సత్యపి సంయుక్తసమవాయే తదభావే దూరే పరిమాణాద్యగ్రహాత్ । చతుష్టయసన్నికర్షో యథా - ఇంద్రియావయవైః - అర్థావయవానాం, ఇంద్రియావయవైః - అర్థావయవినః, ఇంద్రియావయవినా-అర్థావయవానాం, ఇంద్రియావయవినా - అర్థావయవినః-సన్నికర్ష ఇతి ।

తాత్పర్యము :- కన్ను మొదలగువానిచే ఘటానికి నల్లని రంగున్నది అనే రకంగా ఘటానికి చెందిన రూపము మొదలగునవి గ్రహింపబడునపుడు కన్ను ఇంద్రియము, ఘటరూపము అర్థము. ఈ రెండింటికి మధ్య సంబంధము సంయుక్తసమవాయమే ఎందుకంటే కంటితో సంయోగసంబంధము గల ఘటములో సమవాయసంబంధమును కలిగి ఉన్నది ఘటరూపము. ఈ విధంగానే, ఆత్మతో సంయోగము పొంది ఉన్న మనస్సు ద్వారా సుఖము మొదలగు వానిని గ్రహించేటప్పుడు ఇదే 'సంయుక్త సమవేతము' సంబంధము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కానీ, ఘటము యొక్క పరిమాణము, భారము మొదలగువానిని గ్రహించేటప్పుడు నాలుగు విధాలుగానున్న సన్నికర్ష అధికంగా కారణముగా అవసరమగును. సంయుక్తసమవాయసంబంధమున్నప్పటికీ (కంటితో ఘటాన్ని చూస్తున్నప్పుడు) నాలుగు విధాల సన్నికర్ష లేనప్పుడు దూరం నుండి పరిమాణము మొదలైన వానిని గ్రహించలేము కదా !

నాలుగు విధాల సన్నికర్ష :-

1. ఇంద్రియావయవాలతో – అర్థ – అవయవాలకు
2. ఇంద్రియ అవయవాలతో – అర్థ అవయవికి
3. ఇంద్రియ – అవయవితో – అర్థ – అవయవాలకు
4. ఇంద్రియ అవయవితో – అర్థ – అవయవికి

మూలము :- యదా పునః చక్షుషా ఘటరూపసమవేతం రూపత్వాది సామాన్యం గృహ్యతే, తదా చక్షురింద్రియం, రూపత్వాది సామాన్యమర్థః, అనయోః సన్నికర్షః సంయుక్తసమవేతసమవాయ ఏవ । యతః – చక్షుస్సంయుక్తే ఘటే రూపం సమవేతం, తత్ర రూపత్వస్య సమవాయాత్ ।

తాత్పర్యము :- కంటితో ఘటము యొక్క రూపంలో సమవాయసంబంధంతో నున్న రూపత్వము మొదలగు జాతి గ్రహించబడునపుడు కన్ను ఇంద్రియము, రూపత్వము మొదలగు జాతి అర్థము. రెండింటి సంబంధము – సంయుక్త సమవేతసమవాయమే – ఎందుకంటే కంటితో సంయోగసంబంధముగల ఘటంతో సమవాయసంబంధముతో ఉన్నది రూపం. దానిలో సమవాయ సంబంధముతో నున్నది రూపత్వము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- కదా పునః సమవాయః సన్నికర్షః

తాత్పర్యము :- సమవాయము ఎప్పుడు సన్నికర్ష అవుతుంది?

మూలము :- యదా శ్రోత్రేంద్రియేణ శబ్దో గృహ్యతే, తదా శ్రోత్రమింద్రియమ్। శబ్దోఽర్థః, అనయోస్సన్నికర్షః సమవాయ ఏవ। శ్రోత్రస్య - ఆకాశాత్మకత్వాత్। శబ్దస్య చ - ఆకాశగుణత్వాత్, గుణగుణినోశ్చ సమవాయాత్ ।

తాత్పర్యము :- చెవితో శబ్దమును గ్రహించునపుడు చెవి ఇంద్రియము, శబ్దము అర్థము - రెండింటి మధ్యనున్న సన్నికర్ష సమవాయమే. ఎందుకంటే శ్రోత్ర మనగా ఆకాశరూపము. శబ్దం ఆకాశము యొక్క గుణము. గుణానికి గుణికి (గుణము కలదానికి) మధ్యనున్నది సమవాయసంబంధమే కదా !

మూలము :- యదా పునశ్శబ్దసమవేతం శబ్దత్వసామాన్యం శ్రోత్రేంద్రియేణ గృహ్యతే తదా శ్రోత్రమింద్రియమ్, శబ్దత్వ సామాన్యమర్థః, అనయోస్సన్నికర్షః సమవేతసమవాయః ఏవ। శ్రోత్రసమవేతే శబ్దే శబ్దత్వస్య సమవాయాత్ ।

తాత్పర్యము :- శబ్దములోనున్న శబ్దత్వమనే జాతి చెవితో గ్రహింపబడినపుడు శ్రోత్రము (చెవి) ఇంద్రియము, శబ్దత్వజాతి అర్థము. చెవితో సమవాయ సంబంధమున్న శబ్దములో సమవాయసంబంధముతో నున్న శబ్దత్వాన్ని గ్రహిస్తూ వున్నందున చెవికి - శబ్దత్వ జాతికి మధ్య 'సమవేతసమవాయ' మనేది సంబంధము.

మూలము:- కదా పునః-విశేషణవిశేష్యభావః ఇంద్రియార్థసన్నికర్షో భవతి?

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- విశేషణవిశేష్యభావము ఇంద్రియమునకు అర్థమునకు మధ్య సంబంధమెప్పుడవుతుంది?

మూలము :- యదా చక్షుషా సంయుక్తే భూతలే ఘటాద్యభావో గృహ్యతే 'ఇహ భూతలే ఘటో నాస్తి' ఇతి, తదా చక్షుస్సంయుక్తస్య భూతలస్య ఘటాభావో విశేషణం, భూతలం విశేష్యం, అనయోః - విశేషణవిశేష్యభావః ఏవ సంబంధః । యదా పునః - మనస్సంయుక్తే ఆత్మని సుఖాద్యభావో గృహ్యతే 'అహం సుఖాదిరహిత' ఇతి, తదా మనః సంయుక్తస్యాత్మనః సుఖాద్యభావో విశేషణమ్ - యదా చ శ్రోత్రసమవేతే గకారే ఘుత్వాభావో గృహ్యతే తదా శ్రోత్రసమవేతస్య గకారస్య ఘుత్వాభావో విశేషణమ్। తదేవం సంక్షేపతః పంచవిధసంబంధ - అన్యతమసంబద్ధవిశేషణవిశేష్య భావలక్షణేన- ఇంద్రియార్థసన్నికర్షేణ-అభావః ఇంద్రియేణ గృహ్యతే। ఏవం సమవాయోఽపి । చక్షుస్సంబద్ధస్య తన్తోః - విశేష్యభూతః పటసమవాయః గృహ్యతే 'ఇహ తన్తుషు పటసమవాయః' ఇతి ।

తాత్పర్యము :- కంటితో సంయోగ సంబంధమున్న భూతలముపై ఘటము మొదలగునవి లేవు (అభావము) అని గ్రహించబడునపుడు కంటితో సంయోగ సంబంధమున్న భూతలమునకు ఘటము లేకుండడం విశేషణం, భూతలము విశేష్యము. రెండింటికీ విశేషణవిశేష్యభావమే సంబంధము.

మనస్సుతో సంయోగ సంబంధమున్న ఆత్మలో 'నేను సుఖాదులు లేనివాణ్ణి అని సుఖాదులు లేకుండుట గ్రహింపబడునపుడు మనస్సుతో సంయోగ సంబంధమున్న ఆత్మకు సుఖాదులు లేకుండడం విశేషణము' - చెవితో

In Public domain. Digitization Muthulakshmi Research Academy
సమవాయసంబంధమున్న శబ్దమగు 'గకారము' లో 'ఇది ఘకారము కాద
అని ఘకార - అభావము గ్రహింపబడునపుడు చెవిత
సమవాయసంబంధమున్న గకారానికి, ఘకార అభావము విశేషణము.

ఈవిధంగా, అయిదు రకాల సంబంధాలలో ఏదో ఒక దానిత
సంబంధమున్న విశేషణవిశేష్యభావరూపమున నున్న ఇంద్రియార్థసన్నికర్
ద్వారా ఇంద్రియముచే ఆ భావము గ్రహించబడుతుంది - అలాగే
సమవాయము కూడా కంటితో సంబంధమున్న దారాలకు విశేష్యమైన పట
(వస్త్ర) సమవాయము. 'ఈ దారాలలో వస్త్రము సమవాయముతో నున్నద'ని
గ్రహింపబడును.

మూలము :- తదేవం షోఢా సన్నికర్షో వర్ణితః । సంగ్రహశ్చ-
అక్షజా ప్రమితిర్ద్వేధా సవికల్పక - అవికల్పకా ।
కరణం త్రివిధం తస్యాః సన్నికర్షశ్చ షడ్విధః ॥
ఘట, తన్నీల, నీలత్వ, శబ్ద, శబ్దత్వజాతయః ।
అభావసమవాయౌ చ గ్రాహ్యాః సంబంధషట్కతః॥

తాత్పర్యము :- ఈ విధంగా సన్నికర్ష (ఆరు రకాలుగా) వర్ణింపబడినది.
ఇది క్లుప్తంగా :- 'ఇంద్రియముల ద్వారా కలుగు యథార్థానుభవము
(ప్రత్యక్షము) సవికల్పక - నిర్వికల్పక ప్రత్యక్షమని రెండు విధాలు. అట్టి
ప్రత్యక్షానికి కరణం మూడు విధాలు. సన్నికర్ష ఆరువిధాలు. ఈ ఆరు విధాల
సంబంధాలచే వరుసగా ఘటము, నీలవర్ణము, నీలత్వజాతి, శబ్దము,
శబ్దత్వజాతి మరియు అభావసమవాయాలు (రెండూ) గ్రహింపబడవలెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy



సన్నికర్ష

సన్నికర్ష	ఇంద్రియము	అర్థము-(గ్రహింపబడేది)
1. సంయోగము	కన్ను	ఘటము
2. సంయుక్తసమవేతము	కన్ను	ఘట నీలవర్ణము
3. సంయుక్తసమవేత సమవాయము	కన్ను	నీలత్వజాతి
4. సమవాయము	చెవి	శబ్దము
5. సమవేతసమవాయము	చెవి	శబ్దత్వజాతి
6. విశేషణవిశేష్యభావము	కన్ను/చెవి	అభావము/సమవాయము

మూలము :- నను నిర్వికల్పకం పరమార్థతః స్వలక్షణవిషయత్వాత్ భవతు ప్రత్యక్షమ్ । సవికల్పకం తు శబ్దలింగవత్ - అనుగతాకారావగాహిత్వాత్ సామాన్యవిషయం కథం ప్రత్యక్షమ్? అక్షజస్యైవ ప్రత్యక్షత్వాత్ । అర్థస్య చ పరమార్థతః సత ఏవ తజ్జనకత్వాత్ । స్వలక్షణం తు పరమార్థతః సత్ న తు సామాన్యమ్। తస్య ప్రమాణనిరస్తవిధిభావస్య అన్యవ్యావృత్త్యాత్మనః-తుచ్ఛత్వాత్

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- (అశంక) ఏ భేదాలూ లేక తానుగా మాత్రమే ఉన్న నిర్వికల్పకము ప్రత్యక్షమవచ్చు గాక! కానీ సవిల్పకము, శబ్దము, హేతువులవల్ల (ఒకే ఆకారము గల అనుగతమైన) దానినే తెలుపుటచే జాతిని విషయంగా కలిగి ఉండి ప్రత్యక్షమెలా అవుతుంది? ప్రత్యక్షమంటే ఇంద్రియముల ద్వారా కలిగేదే. పరమార్థంగా సత్ (ఉనికి గలది) అయిన అర్థమే అట్లాంటి ప్రత్యక్షాన్ని కలుగజేస్తుంది. స్వలక్షణమే (అర్థమే) వాస్తవానికి ఉనికి గలది. సామాన్యము (జాతి) కాదు. ఎందుకంటే సామాన్యము యొక్క (భావరూపత) విధి భావము ఇతర ప్రమాణములచే ఖండించబడినది. అంతేగాక సామాన్యము అభావ రూపము గలది కాబట్టి తుచ్ఛమైనది.

మూలము :- మైవమ్, సామాన్యస్యాపి వస్తుభూతత్వాత్ ।

తదేవం వ్యాఖ్యాతం ప్రత్యక్షమ్

తాత్పర్యము :- (సమాధానము) అది సరికాదు, సామాన్యము కూడా వస్తుభూతమే (భావపదార్థమే) అభావపదార్థము కాదు.

సవికల్పకాన్ని ఖండిస్తూ విజ్ఞానవాది బౌద్ధుడు సామాన్యాన్ని అంగీకరించక అది అభావపదార్థమని అట్లాంటిది ప్రత్యక్షాన్ని కలిగించదని అంటాడు. నిర్వికల్పక ప్రత్యక్షము స్వలక్షణవిషయము (ఉన్నదున్నట్లుగా తనకు తాను విషయము) అగుటచే ప్రత్యక్షమవుతుందని వారంటారు. స్వలక్షణమంటే 'తస్య విషయః స్వలక్షణమ'ని ధర్మకీర్తి న్యాయబిందులో నిర్వచించడం ఇక్కడ ప్రస్తుతము.

సామాన్యమనేది లేదన్న బౌద్ధసిద్ధాంతాన్ని అంగీకరించక కేశవమిశ్రులు ఒక్కముక్కలో సామాన్యము కూడా మిగతా భావపదార్థాలలాగా ఇంద్రియముల చేత గ్రహింపబడేదని వివరిస్తారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ :- ప్రత్యక్షము సవికల్పము, నిర్వికల్పము (Determinate and Indeterminate) అని రెండు రకాలుగా ఉంటుంది అని న్యాయశాస్త్రమతము. బౌద్ధులు దీనిని అంగీకరించదు. వారి అభిప్రాయాన్ననుసరించి నిర్వికల్పక మొక్కటే ప్రత్యక్షము. అదే ప్రమాణము.

సవికల్పకప్రత్యక్షము నామ, జాతియోజనతో కలుగుతుందంటే ఆ ప్రత్యక్షానికి నామజాతి యోజనము కారణమని గ్రహించాల్సి వస్తుంది. జాతిని కూడా కారణంగా గ్రహించలేము, ఎందుకంటే జాతి అనేది లేనేలేదు అని బౌద్ధులవాదము.

ఒక పదార్థము ఉత్పన్నము కాకముందు జాతి అనేది లేదు. ఆ పదార్థము ఉత్పన్నమైన తరువాత ఎక్కడినుండి వస్తుందో తెలియదు. ఆ పదార్థము నశించిన తరువాత ఎక్కడికి వెళుతుందో తెలియదు. నిత్యము కాబట్టి నశిస్తుందని చెప్పలేము. ఈ దోషాలన్నిటి కారణంగా జాతి అనేది నిజంగా ఉన్న పదార్థము కాదు అని బౌద్ధులంటారు.

మరి ఒకే విధమైన అనేక పదార్థాలను చూసి అన్నింటిలో ఒకే ధర్మాన్ని గ్రహించడమెలా కుదురుతుంది? అనే ప్రశ్నకు సమాధానంగా బౌద్ధులు 'అపోహ' లేదా 'అతద్‌వ్యావృత్తి'ని అంగీకరిస్తారు. అంటే ఏ పదార్థమైనా ఉత్పన్నంకాగానే తనను ఇతర పదార్థాలనుండి వేరే చేసే ధర్మాన్ని కలిగి ఉంటుంది. ఇది అతద్‌వ్యావృత్తిరూపంలో ఉంటుంది. అంటే తానుకాని పదార్థమునుండి తనను వేరుగా చేస్తుంది. ఇలా జాతికి బదులు అపోహయే ఏకాకారజ్ఞానాన్ని కలుగజేస్తుందని బౌద్ధులంటారు.

అయితే జాతి అనేది భావపదార్థము కాదని బౌద్ధులు భావించడం వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. దీనికి సమాధానంగా కేశవమిశ్రులు 'జాతి' అనేది భావపదార్థమని ఒక్కమాటలో చెప్పి ముగించారు.

ప్రత్యక్షప్రమాణము వ్యాఖ్యానింపబడింది

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనుమానమ్

(అనుమాన ప్రమాణము)

మూలము :- లింగపరామర్శః అనుమానమ్ । యేన హి - అనుమీయతే తత్-అనుమానమ్ । లింగపరామర్శేన - అనుమీయతే అతః లింగపరామర్శః అనుమానమ్ । తచ్చ - ధూమాదిజ్ఞానమ్, అనుమితిం ప్రతి కరణత్వాత్ । అగ్న్యాదిజ్ఞానం - అనుమితిః । తత్కరణం ధూమాదిజ్ఞానమ్ ।

తాత్పర్యము :- లింగ (హేతు) పరామర్శయే అనుమానము. దేనిచే అనుమానింపబడుతుందో అది అనుమానము. లింగపరామర్శచేత అనుమానింపబడుతుంది. కనుక లింగపరామర్శ అనుమానము. పర్వతంపై ధూమాన్ని (పొగను) చూసి వహ్ని (అగ్ని) ఉందన్న జ్ఞానాన్ని పొందడం అనుమానం. ఇక్కడ ధూమము మొ॥ వాని జ్ఞానం లింగపరామర్శ (అనుమానం) ఎందుకంటే, ఇదే అనుమితి (అనుమానం ద్వారా కలిగే జ్ఞానం) కరణము. అగ్ని మొ॥ వాని జ్ఞానము అనుమితి అనబడుతుంది. దాని కరణం ధూమము మొ॥ వాని జ్ఞానము.

వివరణ :- తర్కశాస్త్రంలో అనుమానమనే ప్రమాణానికి చాలా ప్రాధాన్యముంది. **'ప్రత్యక్షేణ విదితమప్యర్థం అనుమానేన బుభుత్సన్తే తర్కరసికాః'** (ప్రత్యక్ష ప్రమాణం ద్వారా తెలిసిన దాన్నైనా అనుమానప్రమాణం ద్వారా తెలుసు-కోవాలనుకుంటారు తర్కరసికులు) అన్న వాక్యం దీన్నే బలపరుస్తుంది. న్యాయ సూత్రములను వ్యాఖ్యానించిన వాత్స్యాయనుడు 1-1-3 సూత్రంలో అనుమాన అనే పదాన్ని వివరిస్తూ **'మితేన లింగేన అర్థస్య అను పశ్చాత్/మానం'** - అనుమానమని వివరించారు. 'ముందే తెలిసిన హేతువుచే ఒక పదార్థాన్ని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(న్యా.భా. 1-1-3) తరువాత నిశ్చయించుకోవడం అనుమానం' అని దీనర్థం -ప్రత్యక్షప్రమాణం తరువాత వెంటనే అనుమానప్రమాణాన్ని వివరించడం లోని ఔచిత్యాన్ని గంగేశోపాధ్యాయులు 'పదార్థతత్త్వ చింతామణి' గ్రంథంలో వివరిస్తూ 'ఉపజీవ్య-ఉపజీవకసంబంధము ఈ రెండు ప్రమాణాలకూ ఉన్నందువల్ల ప్రత్యక్షం తరువాత అనుమానం చెప్పబడిందన్నారు. అనుమానము ఉపజీవకము, ప్రత్యక్షము ఉపజీవ్యము. **'ప్రత్యక్షోపజీవకత్వాత్ ప్రత్యక్షానన్తరం బహువాదిసమ్మతత్వాత్ ఉపమానాత్ ప్రాక్ అనుమానం నిరూప్యతే'** అని మణి గ్రంథము - ప్రత్యక్షముపైన ఆధారపడుతుంది. కాబట్టి ప్రత్యక్షం తరువాత, ఉపమానం కంటే ఎక్కువమందికి సమ్మతమైనది కాబట్టి ఉపమానం కంటే ముందు అనుమానాన్ని వివరిస్తున్నామని దీని అర్థం.

అనుమాన ప్రమాణము : అను **'పశ్చాత్ మీయతే ఇతి అనుమానమ్'** అనే నిర్వచనం ప్రకారం ప్రత్యక్షజ్ఞానాన్నాశ్రయించి కలిగే జ్ఞానం అనుమితి అనబడుతుంది. దీనిని కలిగించేది అనుమానప్రమాణము. (ప్రత్యక్షాగమాశ్రితం -అనుమానం, న్యాయవిద్యా న్యాయశాస్త్రం. యత్ పునరనుమానం ప్రత్యక్షాగమ విరుద్ధం స న్యాయాభాసః. వా) దీనిలో ముఖ్యంగా తెలియాల్సిన కొన్ని పారిభాషిక పదాలు ఇవి - హేతు, సాధ్య, పక్ష, సపక్ష, విపక్ష, దృష్టాంత మొదలైనవి. ఒక ప్రదేశము నుండి పొగరావడాన్ని దూరం నుండి చూసి ఒక వ్యక్తి వేరే వ్యక్తితో అక్కడ నిప్పు ఉన్నదని చెప్తాడు. పొగను చూడడం వల్ల నిప్పు ఉందని తెలియడం అనుమితి. ఇది ఈ క్రమంలో ఉంటుంది.

'ఆ గదిలో నిప్పు ఉంది' అని మాత్రమే అన్నప్పుడు ఈ వాక్యం **ప్రతిజ్ఞ** అనబడుతుంది. **'సాధ్యనిర్దేశః ప్రతిజ్ఞా'** అనే లక్షణాన్ననుసరించి సాధ్యాన్ని నిర్దేశించడం, చెప్పడం ప్రతిజ్ఞ (స్టేట్‌మెంట్). నిప్పు ఉందనేది (సాధ్యం) అంటే సాధించాల్సింది. అందుకని నిప్పు ఉందని ఎందుకనుకుంటున్నాడో చెప్పాలి. అదే హేతువు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

'పొగ ఉంది కాబట్టి' అని చెప్పడం **'హేతువును'** చెప్పడం, అప్రత్యక్షమైన దాన్ని చెప్పేది లింగం. అంటే సాధ్యాన్ని సాధించగలిగే హేతువు. ఇక్కడ పొగ ఉందని చెప్పడం ద్వారా గదిలో నిప్పు ఉందని నిరూపించవచ్చు. ఇంతమాత్రాన ఒక్కోసారి సాధ్యం నిరూపించబడినపుడు హేతువు, సాధ్యము ఏ సంబంధాన్ని గలవో చెప్పాలి. హేతువు, సాధ్యముల మధ్య ఉండాల్సిన సంబంధము వ్యాప్తి.

ఎక్కడ పొగ ఉంటుందో అక్కడ నిప్పు ఉంటుంది అనేది **వ్యాప్తి**. దీనితో హేతువు ఉన్న చోటల్లా సాధ్యముంటుందని తెలుస్తుంది. అలాగని, 'ఎక్కుడ నిప్పు ఉంటుందో అక్కడ పొగ ఉంటుందని' చెప్పలేం. ఎందుకంటే బాగా కాల్చిన రాగి తీగ మొదలైన వాటిలో నిప్పు ఉంది (కావాలంటే తాకి చూడవచ్చు) కానీ పొగలేదు. కాబట్టి హేతువు ఉన్న ప్రతిచోటా సాధ్యముంటుందనే చెప్పాలి.

'ఉదాహరణం వంటిల్లు' అని ఉదాహరణను చూపడం **దృష్టాంతము**. దీని వలన హేతు, సాధ్యాలకు మధ్య నున్న వ్యాప్తి విషయంలో ఏ మాత్రం సందేహమున్నా తొలగిపోతుంది. ఎందుకంటే వంటిల్లు మొ॥న ప్రదేశాలలో పొగను చూసిన ప్రతిసారీ నిప్పును కూడా చూస్తాం కదా! కాబట్టి సందేహం ఉండదు. ఎక్కడ నిప్పులేదో అక్కడ పొగలేదు అని చెప్పి 'నీటిమడుగు'ను ఉదాహరణగా చూపవచ్చు. అప్పుడు ముందు చూపించిన 'వంటిల్లు' అనేది సపక్షము, 'నీటిమడుగు' విపక్షము అవుతుంది.

'వంటింట్లో నిప్పుతో వ్యాప్తి గల పొగ ఎలా ఉందో ఈ గదిలో కూడా నిప్పుతో వ్యాప్తిగల పొగ ఉన్నది' అని తెలియడం **ఉపనయము**.

దీని వలన 'ఈ గదిలో నిప్పు ఉన్నది' అని చివరగా తెలియడం **'నిగమనము'** ఇది ప్రతిజ్ఞా వాక్యాన్ని మళ్ళీ చెప్పడము అయినప్పటికీ మొదట చెప్పినపుడు సాధ్యం విషయంలో నిశ్చయంలేదు. నిగమనంలో సాధ్యం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సాధించబడింది. **'పంచావయవోపపన్నం వాక్యం న్యాయః'** అనే లక్షణాన్నునుసరించి ప్రతిజ్ఞ, హేతు, ఉదాహరణ, ఉపనయ, నిగమనాలనే ఐదూ ఉన్న వాక్యాన్ని న్యాయవాక్యం అంటారు. ఎందుకంటే దీనివల్లనే అనుమితి జ్ఞానం పూర్తవుతుంది.

ఆ గదిలో నిప్పు ఉంది.	(ప్రతిజ్ఞ) Proposition
పొగ ఉంది కాబట్టి	(హేతువు) Middle Term
ఎక్కడ పొగ ఉందో అక్కడ నిప్పు ఉంటుంది	(అన్వయదృష్టాంతము)
ఉదాహరణం వంటిల్లు	Positive Example
ఎక్కడ నిప్పులేదో అక్కడ పొగలేదు	(వ్యతిరేక దృష్టాంతము)
ఉదాహరణం నీటిమడుగు	Negative Example
అలాంటి (నిప్పుతో కలిసి ఉండే) పొగ ఇక్కడ ఉంది	(ఉపనయము) Application
కాబట్టి ఈ గదిలో నిప్పు ఉంది	(నిగమనము) Conclusion

వీటిలో–దేనిని సాధించదలిచామో అది సాధ్యం (Major Term), సాధనాన్ని ఎక్కడ సాధించదలిచామో అది పక్షం, (Minor Term) అలాంటి ఉదాహరణే సపక్షము, వ్యతిరేకంగా ఇచ్చిన ఉదాహరణలో పక్షం విపక్షం, సాధ్యాన్ని సాధించడానికి చెప్పే హేతువు హేతువు లేదా లింగము (Middle Term) వ్యాప్తి గల హేతువును పక్షంలో సాధిస్తే ఉపనయము, దానితో సాధ్యాన్ని సాధిస్తే నిగమనము. పర్వతంపై నిప్పు పొగ వ్యాప్తి గలవని గ్రహిస్తే ఆ వ్యాప్తి అంతర్వ్యాప్తి అని, వేరే ప్రదేశాలలో అంటే వంటిల్లు లాంటి చోట గ్రహించే వ్యాప్తి బహిర్ వ్యాప్తి అని కొందరు జైనతార్కికులు భావిస్తారు (History of Medieval Indian Logic P.18).

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- కిం పునఃలింగం? కశ్చ తస్య పరామర్శఃʔ

తాత్పర్యము :- లింగపరామర్శ అనుమానమని లక్షణం చెప్పారు కదా ! వీటిలో లింగమంటే ఏమిటి? పరామర్శ అంటే ఏమిటి?

మూలము :- ఉచ్యతే । వ్యాప్తిబలేన-అర్థగమకం లింగమ్ । యథా ధూమఃఅగ్నేః లింగమ్ తథాహి-యత్ర ధూమఃతత్ర-అగ్నిఃఇతి సాహచర్యనియమో వ్యాప్తిఃతస్యాం గృహీతాయామేవ ధూమఃఅగ్నిం గమయతి । అతఃవ్యాప్తి బలేన- అగ్న్యనుమాపకత్వాత్ ధూమఃఅగ్నేఃలింగమ్ । తస్య తృతీయం జ్ఞానం పరామర్శఃʔ

తాత్పర్యము :- 'లింగపరామర్శ వివరించబడుతుంది-లింగమంటే వ్యాప్తి (అంటే విధిగా కలిసి ఉండడం) బలంతో పదార్థాన్ని తెలియజేసేది. ధూమము అగ్నికి లింగము (గుర్తు). అదెలాగంటే-ఎక్కడ ధూమముంటుందో అక్కడ అగ్ని ఉంటుంది అన్నది సాహచర్యనియమము. (నియతసాహచర్యము-నియతంగా కలిసి ఉండడం) అదే వ్యాప్తి. ఈ వ్యాప్తి గ్రహింపబడినపుడే ధూమము అగ్నిని తెలియజేస్తుంది. కనుక వ్యాప్తి బలముతో అగ్ని యొక్క (అనుమితి) జ్ఞానాన్ని కలిగిస్తున్న ధూమము అగ్నికి లింగము. లింగము యొక్క మూడవజ్ఞానమే పరామర్శ.

వివరణ :- **'లీనం అప్రత్యక్షం అర్థం గమయతి ఇతి లింగం'** అనే నిర్వచనంతో ప్రత్యక్షంగా లేనిదాన్ని తెలియజేసేది లింగమని అర్థం.

మూలము :- తథాహిప్రథమం తావత్-మహానసాదౌ భూయో భూయో ధూమం పశ్యన్ వహ్నిం పశ్యతి । తేన భూయోదర్శనేన ధూమాగ్నోఃస్వాభావికం సంబంధం-అవధారయతి యత్ర ధూమఃతత్ర-అగ్నిఃఇతి ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- లింగము యొక్క మూడవ జ్ఞానం పరామర్శ అనేదెలాగంటే వ్యక్తి-మొదట వంటిల్లు మొ।।న స్థలాలలో అనేకమార్లు ధూమాన్ని చూస్తూ అగ్నిని చూస్తాడు. ఈ విధంగా మాటిమాటికీ చూడడం వల్ల ధూమానికి-అగ్నికి స్వాభావిక సంబంధము (వ్యాప్తి) ఎక్కడ ధూమముంటే అక్కడ అగ్ని ఉంటుందన్నది, నిశ్చయించుకుంటాడు.

మూలము :- యద్యపి యత్ర యత్ర మైత్రీతనయత్వం తత్ర తత్ర శ్యామత్వం- ఇతి భూయోదర్శనం సమానమ్ । తథాపి మైత్రీతనయత్వ శ్యామత్వయోః న స్వాభావికః-సంబంధః, కిన్తు-ఔపాధికః ఏవ। శాకాద్యన్నపరిణామస్య-ఉపాధేః విద్యమానత్వాత్। తథాహి - శ్యామత్వే మైత్రీ తనయత్వం న ప్రయోజకమ్ । కిన్తు శాకాద్యన్న పరిణతిభేదః-ఏవ-ప్రయోజకః । ప్రయోజకశ్చ-ఉపాధిః-ఇత్యుచ్యతే । న చ ధూమాగ్నోయిః సంబంధే కశ్చిత్ - ఉపాధిరస్తి। అస్తి చేత్ - యోగ్యో వా - అయోగ్యో వా। అయోగ్యస్య శంకితుమశక్యత్వాత్। యోగ్యస్య - అనుపలభ్యమానత్వాత్। యత్ర ఉపాధిరస్తి తత్ర - ఉపలభ్యతే। యథా - అగ్నేః ధూమసంబంధే ఆర్ద్రేంధనసంయోగః హింసాత్వస్య - అధర్మసాధనత్వేన సంబంధే నిషిద్ధత్వమ్ - మైత్రీతనయత్వస్య శ్యామత్వేన సంబంధే శాకాద్యన్న-పరిణతిభేదః-ఉపాధిః ।

తాత్పర్యము :- ఎక్కడెక్కడ మైత్రీ తనయుడున్నాడో (మైత్రి అనే వ్యక్తి కొడుకు) అక్కడక్కడ నలుపుదనం అని భూయోదర్శనం (అనేక పర్యాయములు చూడడం) ఉన్నప్పటికీ ఆ రెండింటి మధ్య స్వాభావిక సంబంధము లేదు. ఔపాధిక సంబంధమే ఉన్నది. శాకము (కూర) మొదలగువాని పరిణామమనే ఉపాధి ఉన్నందువల్ల ఈ సంబంధము ఔపాధికసంబంధము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అదెలాగంటే-నల్లగా ఉండడం అనే దానికి మైత్రి అనే స్త్రీకి కుమారుడు కావడం కారణం కాదు. కూర మొదలైన ఆహారం యొక్క పరిణామ భేదమే ప్రయోజకము. ఈ ప్రయోజకాన్నే ఉపాధి (condition) అంటారు. కానీ, ధూమానికి అగ్నికి మధ్య ఉన్న సంబంధంలో ఏ ఉపాధీ లేదు. ఉంటే, ఆ ఉపాధి యోగ్యమా, అయోగ్యమా (అన్నది వివేచిస్తే) అయోగ్యమైన ఉపాధిని శంకించడం కుదరదు. యోగ్యమైన ఉపాధి లభించడం లేదు. ఉపాధి అంటూ ఉంటే తప్పక తెలుస్తుంది. ఉదాహరణానికి-అగ్నికి ధూమముతో సంబంధమున్న చోట తడికట్టె (ఆర్ద్రేంధనము)తో కలిసి ఉండడమనే ఉపాధి తెలుస్తుంది. అగ్ని ఉన్నచోట ధూమము ఉండాలి అని వ్యాప్తిని చెప్పేచోట 'తడి కట్టెలతో అగ్ని కలిసి ఉంటే' అన్న ఉపాధి లభిస్తుంది. అలాగే హింస నిషిద్ధమా?కాదా? అన్న ప్రశ్న ఉదయించినపుడు (అధర్మమునకు సాధనమైతే-హింస నిషిద్ధమని చెబితే 'అధర్మమునకు సాధనమైతే' అనడం ఉపాధి). ఎక్కడెక్కడ హింస నిషేధింపబడిందో అక్కడక్కడ అది అధర్మాన్ని కలుగుజేస్తుంది' అన్నచోట నిషేధింపబడడం ఉపాధి. మైత్రి అనే స్త్రీ కుమారుడు నల్లగా ఉండడమనే సంబంధంలో కూర మొ॥ ఆహారపదార్థాల పరిణామభేదము ఉపాధిగా తెలియాలి.

మూలము :- న చ-ఇహ ధూమస్య-అగ్ని సాహచర్యే కశ్చిత్ - ఉపాధిః-అస్తి । యది-అభవిష్యత్ తర్హి తదద్రక్ష్యత్ । దర్శనాభావాత్-నాస్తీతి తర్క సహకారిణా- అనుపలంభ సనాథేన ప్రత్యక్షేణ-ఏవ-ఉపాధ్యభావః-అవధార్యతే । తథాచ-ఉపాధ్యభావగ్రహణజనితసంస్కార సహకృతేన సాహచర్యగ్రాహిణా ప్రత్యక్షేణ- ఏవ ధూమాగ్న్యోః-వ్యాప్తిః-అవధార్యతే । తేన ధూమాగ్న్యోః-స్వాభావిక ఏవ సంబంధః న తు-ఔపాధికః । స్వాభావికశ్చ సంబంధో వ్యాప్తిరుచ్యతే ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- కానీ, ధూమానికి అగ్నితో కలిసి ఉండడమనే సంబంధంలో ఉపాధి ఏదీ లేదు. ఉన్నట్లయితే తెలియబడి ఉండేది. (తెలిసేది) కనబడడం లేదు కాబట్టి లేదు అనే తర్కమునకు సహకరించు-అభావంతో కూడిన ప్రత్యక్షముతో ఉపాధి లేకపోవడం నిశ్చయింపబడుతుంది. ఈ విధంగా ఉపాధి లేకపోవడాన్ని గ్రహించడం చేత కలిగిన సంస్కారముతో కూడి సాహచర్యాన్ని (కలిసి ఉండడాన్ని) గ్రహించే ప్రత్యక్షముతో మాత్రమే ధూమానికి-అగ్నికి మధ్య ఉన్న వ్యాప్తి నిశ్చయింపబడుతుంది. దానిచే ధూమాగ్నుల మధ్య-నున్నది స్వాభావిక సంబంధమే, ఔపాధికము కాదు. ఈ స్వాభావికసంబంధమే వ్యాప్తి అనబడుతుంది. ఇక్కడ వ్యాప్తిని గ్రహించడం ప్రత్యక్షం ద్వారానే అని చెప్పి ఆ ప్రత్యక్షం కూడా ఉపాధి ఏదీ లేదు అన్న సంస్కారంతో కూడి ఉన్నదని చెప్పుచున్నారు.

మూలము :- తదనేన న్యాయేన ధూమాగ్న్యోః వ్యాప్తౌ గృహ్యమాణాయాం మహానసే యత్-ధూమజ్ఞానం తత్ ప్రథమమ్। పర్వతాదౌ పక్షే యత్-ధూమ జ్ఞానం తత్ ద్వితీయమ్ । తతః పూర్వగృహీతాం వ్యాప్తిం స్మృత్వా తత్ర పర్వతే పునః ధూమం పరామృశతి 'అస్తి-అత్ర పర్వతే-అగ్నినా వ్యాప్తో ధూమః' ఇది, తదిదం ధూమజ్ఞానం తృతీయమ్ ।

తాత్పర్యము :- ఈ రీతిగా ధూమానికి, అగ్నికి వ్యాప్తి గ్రహింపబడుతున్నప్పుడు మహానసం (వంటిల్లు)లో కలిగే ధూమజ్ఞానం మొదటిది. తరువాత పర్వతము మొదలైన వాటిపై చూపినపుడు (పక్షముపై) ధూమాన్ని చూచినపుడు కలిగే ధూమజ్ఞానం రెండవది. అపుడు ముందు గ్రహించిన (వంటింట్లో) వ్యాప్తిని స్మరించి పర్వతముపై మరల ధూమాన్ని, చూచినపుడు అగ్నితో వ్యాప్తి గల ధూమము ఈ పర్వతముపై నున్నదని' పరామర్శ ఏర్పడును. ఈ ధూమ జ్ఞానము మూడవది. ఇదే లింగపరామర్శ.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- తచ్చ-అవశ్యం-అభ్యుపేతవ్యమ్ । అన్యథా, యత్ర ధూమః-తత్ర అగ్నిః-ఇత్యేవ స్యాత్ । ఇహ తు కథం-అగ్నినా భవితవ్యమ్? తస్మాత్-ఇహాపి ధూమః-అస్తీతి జ్ఞానం-అన్వేషితవ్యమ్ । అయమేవ లింగపరామర్శః అనుమితిం ప్రతి కరణత్వాచ్చ-అనుమానమ్। తస్మాత్ 'అస్త్యత్ర పర్వతే-అగ్నిః ఇతి-అనుమితిః-ఉత్పద్యతే ।

తాత్పర్యము :- ఈ లింగపరామర్శ తప్పక అంగీకరింపబడాలి. లేకపోతే, 'ధూమము ఉన్నచోట అగ్ని ఉండును' అన్న జ్ఞానం వరకే కలగాల్సివస్తుంది. దీనితో పర్వతంపై అగ్ని ఉన్నదన్నది ఎలా నిర్ధారింపబడుతుంది? కనుక పర్వతంపై కూడా ధూమమున్నదన్న జ్ఞానమును అంగీకరించాలి. ఈ లింగపరామర్శ అనుమానమనబడుతుంది. అనుమతిని గూర్చి కరణమైనందున లింగపరామర్శ అనుమానము. ఈ లింగపరామర్శ ద్వారా పర్వతముపై అగ్ని ఉన్నదన్న, అనుమితి కలుగుతుంది.

మూలము :- నను ప్రథమం మహానసే యత్-ధూమజ్ఞానం తత్-కథం న- అగ్న్యనుమాపకమ్?

తాత్పర్యము :- వంటింట్లో మొదట కలిగిన ధూమజ్ఞానము అగ్ని యొక్క అనుమితిని ఎందుకు కలిగించదు?

మూలము :- సత్యమ్, వ్యాప్తేరగృహీతత్వాత్ । గృహీతాయామేవ వ్యాప్తౌ- అనుమిత్యుదయాత్ । అథ వ్యాప్తినిశ్చయోత్తరం మహానసే-ఏవ-అగ్ని రనుమీయతామ్? మైవమ్। అగ్నేః దృష్టత్వేన సందేహాభావాత్ । సందిగ్ధశ్చ- అర్థః-అనుమీయతే । యథోక్తం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భాష్యకృతా "నానుపలబ్ధే న నిర్ణీతేఽర్థే న్యాయః ప్రవర్తతే, అపితు సందిగ్ధేఽర్థే"। (వాత్స్యాయన భాష్యం 1-1-1)

తాత్పర్యము :- నిజమే కాని, అక్కడ వ్యాప్తి గ్రహించబడనందుచేత మహానసంలో కలిగిన ధూమజ్ఞానము వలన అగ్ని యొక్క అనుమితి కలుగదు. వ్యాప్తి గ్రహింపబడునపుడే అనుమతి కలుగుతుంది.

వ్యాప్తినిశ్చయము తరువాత మహానసంలో అగ్ని యొక్క అనుమితి కలుగవచ్చు కదా కలుగదు. అగ్ని అక్కడ చూడబడింది కాబట్టి దాని విషయంలో సందేహము లేదు. సందేహింపబడినదే అనుమానింపబడును. అంటే అనుమానపద్ధతి ద్వారా తెలియబడుతుంది. ఇదే విషయాన్ని భాష్యకారుడగు వాత్స్యాయనుడీ విధంగా చెప్పారు. పూర్తిగా లభించని లేదా నిర్ణయింపబడిన దాని విషయంలో న్యాయము ప్రవర్తించదు. సందేహింపబడిన దాని విషయంలో మాత్రమే న్యాయము ప్రవర్తిస్తుంది. (1-1-1)

మూలము :- అథ పర్వతగతమాత్రస్య పుంసో యత్-ధూమజ్ఞానం, తత్ కథం న-అగ్నిమనుమాపయతి? అస్తి చాత్ర-అగ్నిసందేహః। సాధనబాధక ప్రమాణాభావేన సంశయస్య న్యాయప్రాప్తత్వాత్ ।

తాత్పర్యము :- మరి, పర్వతము వద్దకు వెళ్ళిన పురుషుడికి కలిగిన ధూమజ్ఞానం వలన అగ్ని అనుమితి ఎందుకు కలగదు? ఇక్కడ అగ్నివిషయంలో సందేహమున్నది కదా ! సాధించే లేదా బాధించే (ఒకదాన్ని ఖండించే) ప్రమాణాలు లేనప్పుడు సంశయమేర్పడడం న్యాయమే కదా!

మూలము :- సత్యమ్। అగృహీతవ్యాప్తేరివ గృహీతవిస్మృతవ్యాప్తేరపి పుంసః- అనుమానానుదయేన వ్యాప్తిస్మృతేః-అపి-అనుమితిహేతుత్వాత్ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- నిజమే। గ్రహింపబడని వ్యాప్తి ద్వారా ఎట్లా అనుమానము కలుగదో అలాగే గ్రహించి విస్మరించిన వ్యాప్తి ద్వారా కూడా పురుషునికి అనుమానము కలుగదు. కనుక వ్యాప్తిని స్మరించడం కూడా అనుమితికి హేతువు.

మూలము :- ధూమదర్శనాచ్చ వ్యాప్తిం స్మరతి । "యోయో ధూమవాన్ ససః అగ్నిమాన్ యథా మహానసః" ఇతి । తేన ధూమదర్శనే జాతే వ్యాప్తి స్మృతౌ భూతాయాం యత్-ధూమజ్ఞానం -తత్-తృతీయం 'ధూమవాంశ్చ-అయం' ఇతి । తదేవ-అగ్ని మనుమాపయతి । న-అన్యత్ । తదేవ లింగపరామర్శః । తేన వ్యవస్థితమేతత్ లక్షణం లింగపరామర్శః అనుమానమితి ।

తాత్పర్యము :- ధూమమును చూచి 'ధూమమున్నదెల్లా అగ్ని కలది, మహానసము లాగా' అను వ్యాప్తిని స్మరిస్తాడు. దీనిచే, ధూమదర్శనమై, వ్యాప్తి స్మరింపబడినపుడు కలిగిన మూడవ ధూమజ్ఞానం। ఈ పర్వతము ధూమము కలది' అనే రూపంలో ఉన్నది. ఇదే అగ్నియొక్క అనుమితిని కలుగజేస్తుంది. వేరేది కాదు. ఇదే లింగపరామర్శ. దీనిచే 'లింగపరామర్శయే అనుమానమన్న లక్షణం పూర్తిగా స్థాపించబడినది.

మూలము :- తచ్చ-అనుమానం ద్వివిధమ్ । స్వార్థం పరార్థం చేతి। స్వార్థం స్వప్రతిపత్తిహేతుః। తథాహి స్వయమేవ మహానసాదౌ విశిష్టేన ప్రత్యక్షేణ ధూమాగ్నోః-వ్యాప్తిం గృహీత్వా పర్వతసమీపం గతః, తద్గతే చాగ్నౌ సందిహానః పర్వతవర్తినీం-అవిచ్ఛిన్నమూలాం అభ్రంలిహాం ధూమలేఖాం పశ్యన్, ధూమ దర్శనాత్-చ-ఉద్బుద్ధసంస్కారో వ్యాప్తిం స్మరతి' "యత్ర ధూమః-తత్ర-అగ్నిః-

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతి' తతః-అత్రాపి ధూమః అస్తీతి ప్రతిపద్యతే । తస్మాత్-అత్రాపి-అగ్నిరస్తి- ఇతి" స్వయమేవ ప్రతిపద్యతే । తత్-స్వార్థానుమానమ్ ।

తాత్పర్యము :- లింగపరామర్శగా చెప్పబడిన అనుమానం స్వార్థానుమానం. పరార్థానుమానమని రెండు రకాలు. తనకు అనుమితిని కలిగింపజేసేది స్వార్థానుమానం-అదెలాగంటే-స్వయంగా మహానసము మొదలైన వాటిలో ప్రత్యక్షంగా ధూమానికి-అగ్నికి వ్యాప్తిని గ్రహించి పర్వతం దగ్గరకు వెళ్ళినవాడు అగ్ని విషయంలో సందేహపడుతూ, తర్వాత పర్వతముపై అకాశాన్నంటుతూ ఎడదెగక కనబడుచున్న ధూమలేఖ (పొగ)ను చూచి దానిచేత సంస్కారము ఉద్బుద్ధము కాగా 'ధూమమున్నచోట అగ్ని ఉంటుంది' అన్న వ్యాప్తిని స్మరిస్తాడు. తరువాత ఇక్కడ (పర్వతముపై) కూడా ధూమమున్నదని తెలుసుకొంటాడు. కనుక, పర్వతముపై కూడా అగ్ని ఉన్నదని స్వయంగా తెలుసుకుంటాడు. ఇది స్వార్థానుమానము.

మూలము :- యత్తు కశ్చిత్ స్వయం ధూమాదగ్నిమనుమాయ పరం బోధయితుం పంచావయవం-అనుమానవాక్యం ప్రయుంక్తే తత్-పరార్థానుమానమ్ । తద్యథా పర్వతః అగ్నిమాన్ । ధూమవత్త్వాత్ । యోయో ధూమవాన్ స స అగ్నిమాన్ యథా మహానసః । తథా చ-అయం । తస్మాత్ తథా । అనేన వాక్యేన ప్రతిజ్ఞాదిమతా ప్రతిపాదితాత్ పంచరూపోపపన్నాత్ లింగాత్ పరోఽపి-అగ్నిం ప్రతిపద్యతే తేన-ఏతత్ పరార్థానుమానమ్।

తాత్పర్యము :- స్వయముగా ధూమముద్వారా అగ్నిని అనుమానముచే తెలిసికొని వేరొకనికి తెలియజేయుటకు అయిదు అవయవాలు గల అనుమాన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వాక్యాన్ని ఎవరైనా ప్రయోగించునపుడు అది పరార్థానుమానము. అదెలాగంటే- ఈ పర్వతము అగ్ని కలది ; ధూమము కలది కనుక ; ఏదేది ధూమము గలదో అదంతా అగ్ని గలది, వంటిల్లు వలె ; అట్లాంటిదే ఈ పర్వతము ; కనుక పర్వతము అగ్ని కలది ; ప్రతిజ్ఞ మొదలైనవి గల ఈ వాక్యము ద్వారా ప్రతిపాదింపబడిన ఐదు రూపములు గల హేతువుచే వేరొకడు కూడా అగ్నిని తెలుసుకుంటాడు కాబట్టి ఇది పరార్థానుమానము. మూలగ్రంథమైన న్యాయ సూత్రంలో వీటినే ఇలా సూత్రాకరించారు.

1. 'సాధ్యనిర్దేశః ప్రతిజ్ఞా' (proposition-stating the Major term) సాధించదలచిన దానిని చెప్పుట.

పర్వతో వహ్నిమాన్ (పర్వతము నిప్పు గలది) ప్రతిజ్ఞా వాక్యము. వ్యాప్తి మొదలైనవాని బలం వల్ల ఇది నిరూపించబడకపోతే పర్వతము నిప్పు లేనిదని నిరూపించబడుతుంది. కాబట్టి పర్వతము (పక్షము–Minor term) నిప్పు (సాధ్యము–Major term) రెండూ ముఖ్యము. దేనిని ఎక్కడ సాధిస్తున్నామన్నది ఇక్కడ ప్రధానము. ఉదాహరణానికి 'శబ్దము నిత్యము' అనే ప్రతిజ్ఞా వాక్యలో శబ్దము నిత్యమని సాధించాల్సి ఉంది. కాబట్టి శబ్దము పక్షము, నిత్యత్వమనేది సాధ్యము. ఈ రెండు సంబంధము గలవి. సాధ్యము ప్రకారము, పక్షము విశేష్యము అనే జ్ఞానాన్ని కలిగించే శబ్దము ప్రతిజ్ఞ అని కూడా లక్షణాన్ని చెబుతారు అప్పుడు–

సాధ్యతావచ్ఛేదకావచ్ఛిన్న సాధ్యప్రకారక పక్షతావచ్ఛేదకావచ్ఛిన్నపక్ష విశేష్యక బోధజనకః శబ్దః ప్రతిజ్ఞా (నీలకంఠప్రకాశికా–తర్క సంగ్రహవ్యాఖ్య)

అని నవ్యనైయ్యాయిక భాషలో లక్షణం సిద్ధిస్తుంది. ఈ లక్షణంలో సాధ్యతా వచ్ఛేదకమంటే సాధ్యంలో ఉండే ధర్మము. ఉదాహరణానికి అగ్ని సాధ్యమైతే దానిలోని అగ్నిత్వము సాధ్యతావచ్ఛేదకధర్మము. దీనిచేత నియమితమైనది అగ్ని కాబట్టి సాధ్యతావచ్ఛేదకావచ్ఛిన్నమంటే అగ్నియే. అలాంటి సాధ్యము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రకారముగా గల జ్ఞానము. అలాగే పక్షము పర్వతమైతే దానిలోని పర్వతత్వము పక్షతావచ్ఛేదకము. దానిచేత అవచ్ఛిన్నమంటే పర్వతమే. అలాంటి పక్షము విశేష్యముగా గల జ్ఞానము. సాధ్యతావచ్ఛేదకావచ్ఛిన్న సాధ్యప్రకారక పక్షతా-వచ్ఛేదకావచ్ఛిన్న పక్షవిశేష్యక జ్ఞానము. దీనిని కలిగించే శబ్దము ప్రతిజ్ఞ అని పై లక్షణాన్ని గ్రహించాలి.

2. ఉదాహరణ **సాధర్మ్యాత్ తథా వైధర్మ్యాత్ సాధ్యసాధనం హేతుః** అని రెండు సూత్రాలలో చెప్పారు. ఉదాహరణంతో సమానధర్మం గలగడంచే సాధ్యాన్ని సాధించేది హేతువు. ఇదే ఉదాహరణంతో వేరే ధర్మం గలగడంచే కూడా సాధ్యాన్ని సాధిస్తుంది.

పర్వతః వహ్నిమాన్ - ధూమవత్త్వాత్ (పొగకలదియగుటచే) అన్న ఉదాహరణంలో వేరొక ప్రదేశంలో చూసిన పొగ అనేది ఇక్కడ (పర్వతంలో) కూడా గ్రహింపబడింది. అన్వయ (Positive) పూర్వకంగా గ్రహింపబడింది కాబట్టి అన్వయహేతు అని దీనినంటారు. వ్యతిరేకంగా (Negative) గ్రహింపబడేది వ్యతిరేకి హేతు-

శబ్దము అనిత్యము (ప్రతిజ్ఞ)

ఉత్పత్తి ధర్మము గలది కనుక (హేతు)

ఈ హేతువాక్యంలో ఉత్పత్తిధర్మము లేనిది నిత్యము, ఆత్మ మొ॥నవి వ్యతిరేకంగా తెలుస్తూ ఉన్నందువల్ల వ్యతిరేకి హేతువు. పంచమీ విభక్తితో అంతమై, లింగాన్ని ప్రతిపాదించే వాక్యము హేతువని కూడా హేతులక్షణం చెబుతారు.

'పర్వతో వహ్నిమాన్ ధూమవత్త్వాత్' అనే ఉదాహరణలో ధూమవత్త్వాత్ అనేది పంచమీ విభక్తితో అంతమవుతుంది. ధూమమనే లింగాన్ని ప్రతిపాదిస్తుంది కాబట్టి హేతువాక్యంగా గ్రహించబడుతుంది.

పంచమ్యన్తం లింగప్రతిపాదకం హేతుః (తర్కసంగ్రహము)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పంచమ్యన్తత్వే సతి లింగప్రతిపాదికత్వే సతి వాక్యత్వం లక్షణం
(నృసింహ ప్రకాశికా తర్కసంగ్రహ వ్యాఖ్య)

3. **'సాధ్యసాధర్మ్యాత్ తద్ధర్మభావీ దృష్టాన్త ఉదాహరణమ్'** అను న్యాయ సూత్రం (1-1-36) ప్రకారం సాధ్యముతో సామ్యము ఉండడం వల్ల దాని ధర్మమును గలిగే దృష్టాన్తమే ఉదాహరణమని దీని అర్థం. సాధ్యం కూడా ధర్మివిశిష్టో ధర్మః (ధర్మిచే విశిష్టమైన ధర్మము) ధర్మవిశిష్టో ధర్మీ (ధర్మముతో విశిష్టమైన ధర్మి) అని రెండు రకాలుగా ఉంటుందని భాష్యంలో వివరించారు. దీని ప్రకారం ధర్మవిశిష్టమైన ధర్మి సూత్రంలో ధర్మభావీ అని చెప్పబడింది.

సాధ్యేన = సాధ్యముతో = శబ్దముతో (ఉదాహరణము)

సాధర్మ్యం = సమానధర్మం = కృత్రిమమగుట, గలుగుట

'శబ్దము కృత్రిమము వంటపాత్రవలె' అని ఎవరైనా వంటపాత్రను ఉదాహరణంగా చూపించారంటే కృత్రిమత్వమనే ధర్మము సాధ్యమైన శబ్దముతో, ఉదాహరణమైన వంటపాత్రలో ఉంది కదా ! ఇది సమానధర్మము. ఈ అనిత్యత్వమనే ధర్మమునే గలది తద్ధర్మభావీ. అదే ఉదాహరణమని అర్థము. (సాధ్య ధర్మవాన్=తద్ధర్మభావీ అంటే క్లుప్తంగా సాధ్యంలో ఉండే ధర్మాన్నే గలది ఉదాహరణమని చెప్పవచ్చు)

వ్యాప్తిని ప్రతిపాదించేదే ఉదాహరణ వాక్యం కదా ! పర్వతముపై నిప్పు ఉంది. పొగ ఉన్నందువలన-అని-మహానసాన్ని (వంటిల్లు) ఉదాహరణ చూపినపుడు ఎక్కడెక్కడ పొగ ఉందో అక్కడ నిప్పు ఉన్నదన్న వ్యాప్తి తెలుస్తుంది. ఇలాంటి సంబంధం మహానసంలో చూసాము. అలాంటి నియత సాహచర్యము (విధిగా కలిసి ఉండే ధర్మము) గల రెంటిలో ఏ ఒక్కటి ఉన్నా రెండవది తెలియాలి. ప్రస్తుతోదాహరణంలో మాత్రం పొగ ఉన్న ప్రతిచోటా అగ్నిని తెలుసుకోవచ్చు. అగ్ని ఉన్న ప్రతిచోటా పొగను మాత్రం తెలియలేము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మహానసాన్ని గుర్తు తెచ్చుకుంటే ఆ సమానధర్మంచే మహానసం ఉదాహరణ మవుతుంది. అందుకే... వ్యాప్తి ప్రతిపాదకం ఉదాహరణం (తర్కసంగ్రహం దీపికా) అని లక్షణం చెప్పారు.

నాల్గవది ఉపనయము :

4. ఉదాహరణాపేక్షస్తథేత్యుపసంహారో న తథేతి వా సాధ్యస్యోపనయః (న్యా.సూ. 1-1-38) అని న్యాయసూత్రం. (ఉదాహరణాన్ని ఆశ్రయించి అదే విధంగా అని గానీ అలాకాదు అని గానీ సాధ్యాన్ని ఉపసంహరించుకోవడం ఉపనయము)

ఎక్కడెక్కడ పొగ ఉంటే అక్కడ నిప్పు ఉంటుంది. వంటింట్లో లాగా అనే వ్యాప్తినీ, ఉదాహరణాన్నీ చూపినపుడు నిప్పుతో అలాంటి వ్యాప్తిగల పొగ ఈ పర్వతంపై ఉన్నదని తెలియడం ఉపనయంలో ఉన్నది. ఇది తథా అనే దానికి వివరణ. ఇక 'న తథా' అనే దాన్ని ఇలా తెలుసుకోవచ్చు.

'ఎక్కడ నిప్పు లేదో అక్కడ పొగ లేదు. నీటి కొలను వలె' అని ఉదాహరణాన్ని చెప్పినపుడు నీటికొలనులో నిప్పు లేదు కనుక పొగ లేదు కానీ ఇక్కడ (పర్వతంపై) పొగ ఉంది కాబట్టి పర్వతము అగ్ని లేనిది కాదు అని 'న తథా' అని వ్యతిరేకంగా తెలియడం కనిపిస్తుంది.

ఈ విధంగా వ్యాప్తిగల ఉదాహరణబలంతో సాధ్యాన్ని ఉపసంహరించడం ఉపనయం కాబట్టి నవ్యనైయాయికులు వ్యాప్తివిశిష్ట లింగప్రతిపాదకం వచనం ఉపనయః (వ్యాప్తి గల లింగాన్ని (హేతువును) చెప్పడం ఉపనయం) అని లక్షణాన్ని చెప్పారు.

మహానసమెలా ధూమాగ్నుల వ్యాప్తి గలదో పర్వతం కూడా అలాంటిదే అన్న భావాన్ని 'తథా చ అయం' (అలాంటిదే ఇది) అనే ఉపనయ వాక్యం తెలియజేస్తుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చివరి నిగమనము :

5. హేత్వపదేశాత్ ప్రతిజ్ఞాయాః పునర్వచనం నిగమనమ్ (న్యా.సూ. 1-1-39) అను న్యాయసూత్రాన్ననుసరించి హేతువునుద్దేశించి (ముందు చెప్పిన) ప్రతిజ్ఞావాక్యాన్ని మళ్ళీ చెప్పడం నిగమనం అని అర్థం. ఒకరకంగా నిగమనంలో ముందున్న ప్రతిజ్ఞ, హేతు, ఉదాహరణ, ఉపనయ అనే నాలుగూ సంబంధం గలవిగా చెప్పబడతాయి. కాబట్టి నిగమనమని అన్వర్థ సంజ్ఞ దీనికి.

'నిగమ్యన్తే అనేనేతి ప్రతిజ్ఞాహేతూదాహరణోపనయాః ఏకత్ర నిగమ్యన్తే సంబధ్యన్తే ఇతి నిగమనమ్' అని వాత్స్యాయనభాష్యంలో వివరించబడడాన్ని గమనించవచ్చు.

'కనుక పర్వతము నిప్పు గలది' అని ముగించడం ఉదాహరణగా తీసుకుంటే కనుక అనే పదం హేతు, ఉదాహరణ, ఉపనయాలను కలిపేదిగా, తెలియజేసేదిగా కనిపిస్తుంది. పర్వతము నిప్పుగలది అనేది ఎలాగూ ప్రతిజ్ఞా వాక్యమే. ఈ రెండూ కలిసినది నిగమనమవుతుందని భావము.

ఐదు అవయవాలెందుకు ?

ప్రతిజ్ఞా, హేతు, ఉదాహరణ, ఉపనయ, నిగమనాలనే ఐదూ అవయవాలని పిలవబడతాయి. ఈ శాస్త్రంలో ఇవే క్రమంగా ప్రతిజ్ఞా, ఉపదేశ, నిదర్శనము, అనుసంధానము, ప్రత్యామ్నాయమనబడును (వైశేషిక). కొందరు దార్శనికులకు ఉపనయనిగమనాలు అవసరం లేదనిపించింది కూడా. పాశ్చాత్యతర్కశాస్త్రంలో ముఖ్యంగా అరిస్టాటిల్ తర్కంలో మూడే అవయవాలు కనిపిస్తాయి (Tripartite Syllogism) అంటారు. దీన్ని, గౌతముని అనుమాన ప్రయోగంలోనైనా, అరిస్టాటిల్ అనుమానప్రయోగంలోనైనా అనుమితి (Valid inference) కలగడానికి అవసరమయ్యే అంశాలు సమానమే. కానీ వాటిని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆయా భాగాలలో వర్గీకరణ చేయడంలోనే భేదము కనిపిస్తుంది. అరిస్టాటిల్ తర్కము, కేవలం మౌలికనిర్మాణాన్ని (mere skeleton) చూపించి, దానికి తగిన అంశాలనన్నింటినీ విద్యార్థులకు (శ్రోతలకు) వదిలివేయగా, గౌతముని న్యాయము విద్యార్థిని చెయ్యిపట్టుకొని తీసుకువెళుతుంది. ఒకటి విశ్లేషణాత్మకతర్కమైతే, మరొకటి వివరణాత్మకతర్కము (Tarkasamgraha, Ed. Athalye & Bodas, Pune)

గౌతమ, పాశ్చత్య న్యాయాలు ప్రయోజనం :

అరిస్టాటిల్ కంటే ముందు సోఫిస్ట్ తార్కికులలో ప్రముఖంగా కనబడి సోక్రటీస్ పరీక్షా (analysis) పద్ధతిలో, ప్లేటో వాదపద్ధతిలో విశేషంగా కనబడే ఈ గౌతముని న్యాయము సమాధానాల ద్వారా ప్రశ్నలను తెలుసుకొనే క్రమంలో కూర్చబడింది. దీని వల్ల విషయాన్ని తెలుసుకోవడం త్వరగా, సులభంగా జరుగుతుంది. అలా తెలుసుకున్నది స్థిరంగా ఉంటుంది కూడా, అలా కాకుండా బలవంతంగా నేర్చుకున్నది స్థిరంగా ఉండదు.

మొదట ప్రతిజ్ఞనే ఎందుకు?

అరిస్టాటిల్ తర్కంలో మొదట వ్యాప్తి వాక్యం (Major Premise)తో వాదం మొదలవుతుంది. గౌతమముని న్యాయంలో మాత్రం ప్రతిజ్ఞ (Proposition) మొదలవుతుంది. ఆకాంక్ష (Expectancy) అనేది వాదానికి ప్రాణము. వాదము మొదలవకముందు, వాది గానీ ప్రతివాదిగానీ (Argumentor & Opponent) మాట్లాడనప్పుడు ఈ ఆకాంక్ష కుదరదు. కాబట్టి గౌతమ న్యాయంలో మొదట ప్రతిజ్ఞ కనిపిస్తుంది. దీనిపై ఆకాంక్ష కలిగినందువల్ల ఇతర ముఖ్యాంశాలు క్రమంగా చూపబడతాయి. దీనిని వివరిస్తూ పదార్థతత్త్వ చిన్తామణి కర్త, నవ్యన్యాయప్రతిపాదకులైన గంగేశోపాధ్యాయులు.

"కథాయాం-ఆకాంక్షాక్రమేణ-అభిధానమితి ప్రథమం సాధ్యాభిధానం వినా కుతః ఇత్యాకారకహేత్వాద్యాకాంక్షాఽ భావాత్ ప్రాథమ్యేన ప్రతిజ్ఞాప్రయోగః"

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అని తన మణిగ్రంథంలో, ప్రతిజ్ఞయే ఎందుకు మొదట ప్రయోగిస్తారో వివరించారు.

(కథ (వాదన)లో ఆకాంక్షాక్రమముగానే చెప్పడం కుదురుతుంది. కానీ మొదట దేనిని సాధించాలో చెప్పకపోతే 'ఎందువల్ల' ఇట్లాంటి హేతువు మొదలైన వాటి ఆకాంక్ష కుదరదు కాబట్టి మొదటి ప్రతిజ్ఞనే ప్రయోగిస్తారు) ముందే వ్యాప్తిని విన్న తరువాత ఆకాంక్ష ఏర్పడడమెలా కుదురుతుంది? వ్యాప్తి అనేది రెండు పదార్థాల మధ్య సాధారణంగా ఉండే నియతసాహచర్యం (విధిగా కలిసి ఉండడ మనే ధర్మము). వ్యాప్తివల్ల ఆకాంక్ష కలుగదు, దానినుండి వాదమే ఏర్పడదు. కాబట్టే గౌతమన్యాయంలో మొదట ప్రతిజ్ఞను ప్రయోగిస్తారు. పాశ్చాత్యగణితశాస్త్రవేత్తలలో యూక్లిడ్‌రేఖాశాస్త్రానికి గౌతముని న్యాయ ప్రక్రియకు చాలా దగ్గరి పోలిక ఉన్నది. మొదట ప్రతిజ్ఞ, హేతు, ఉదాహరణలు క్రమంగా కనిపిస్తాయి.

త్రికోణం యొక్క కోణాలన్నీ రెండు సరికోణాలకు సమానము (ప్రతిజ్ఞ) అనే ప్రయోగంలో త్రికోణమనే పక్షంలో రెండు సరికోణాలతో సమానమన్నది సాధింపబడుతుందని గ్రహించాలి.

ముందే వ్యాప్తిని చెప్పి తరువాత హేతువు, తరువాత ప్రతిజ్ఞను చెప్పినట్లైతే అది మూడు అంశాలతోనే విషయాన్ని చెబుతుంది.

పొగ ఉన్నదల్లా నిప్పు గలది

ఈ పర్వతము పొగ గలది

ఈ పర్వతము నిప్పు గలది

అని క్లుప్తంగా చెప్పడం సాధారణాన్వయ Universal affirmative గా 'బార్బరా' చెప్పిన దానితో సరిపోతుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

B అనేదంతా A అనేది

C అనేదంతా B అనేది

కాబట్టి C అనేదంతా A అనేది

నైయాయికులు ఐదు అవయవాలూ అవసరమని భావిస్తే మీమాంసకులు, వేదాంతులు, బౌద్ధులు మొ॥వారు మూడు అవయవాలే అవసరమని భావిస్తారు. ఈ వ్యాప్తి క్రమంలో అతి ముఖ్యమైనవి అన్వయ వ్యాప్తి, వ్యతిరేకవ్యాప్తి.

హేతు, సాధ్యాల (Middle and Major Term) వ్యాప్తి అన్వయవ్యాప్తి. వాని అభావాలవ్యాప్తి వ్యతిరేకవ్యాప్తి.

1. వహ్ని+ధూమ

వ్యాపక వ్యాప్య

వ్యాపకము



అన్యయవాప్తి

Positive

Con committance

B ఉన్న ప్రతిచోటా A ఉంటుంది కానీ A ఉన్న ప్రతిచోటా B ఉండకపోవచ్చు- B తక్కువ స్థలాన్ని ఆక్రమించింది కాబట్టి వ్యాప్యము. ఎక్కువ ప్రదేశాన్నాక్రమించిన A వ్యాపకము.

2. వహ్ని 'అభావము'- వ్యాప్యము

ధూమ 'అభావము'-వ్యాపకము

వ్యతిరేక వ్యాప్తి

Negative

Con committance

వ్యాపకము



In Public domain. Digitization Muthulakshmi Research Academy

B ఉన్నచోటల్లా A ఉంటుంది. అంటే ఈ ఉదాహరణంలో కారణము లేనిచోట కార్యము ఉండదని చూపబడింది. ముందు ఉదాహరణలో చూపిన హేతు-సాధ్యాల అభావము వ్యతిరేకంగా గ్రహింపబడుతుంది.



AC మరియు BD ల మధ్యనున్నది ద్రవ్యత్వము (Substanceness) అనే సాధారణధర్మము. AEFG లచే చూపించబడిన వహ్ని (Fire) అనే దానికంటే ఇది పెద్దది ఎక్కువ ద్రవ్యాలకు (వాటికి) వర్తించేది. ద్రవ్యత్వమనేది వహ్నికి ధూమానికి (Smoke) సమానము.

AF లో AI ఉన్నందువలన AF వ్యాపకము, AI వ్యాప్యము.

AI ఉన్న ప్రతిచోట AF ఉంటుంది. (పొగ ఉన్న చోట నిప్పు ఉండును) పొగ ఉన్న ప్రదేశాలన్నీ AI లో వర్తిస్తాయి. అవి మహానస (వంటిల్లు) యజ్ఞశాల మొ॥నవి. AHIJ చతురస్రాన్ని వీటి EFG ని గ్రహిస్తే 'నిప్పు మాత్రమే ఉండి పొగలేని ప్రదేశాలు' అంతర్భవిస్తాయి. ఉదా॥ బాగా కాల్చిన ఇనుపకడ్డీ, దీనిలో నిప్పు ఉంటుంది కానీ పొగ ఉండదు. EIG ఉపాధిగా గ్రహించవచ్చు. BID ఉన్న చోట BFD ఉంటుంది అనకుండా BFD ఉన్నచోట BID ఉంటుందంటే అది వ్యతిరేకవ్యాప్తి.

మూలము :- అత్ర పర్వతే అగ్నిమత్వం సాధ్యమ్ । ధూమవత్త్వం హేతుః । స చ-అన్వయవ్యతిరేకీ, అన్వయేన వ్యతిరేకేణ చ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యాప్తిమత్త్వాత్ । తథాహి-యత్ర ధూమవత్వం, తత్ర అగ్నిమత్వం యథా మహానసే-ఇతి-అన్వయవ్యాప్తిః మహానసే ధూమాగ్నోఃఅన్వయసద్భావదర్శనాత్ ।

ఏవం యత్ర-అగ్నిః-నాస్తి. తత్ర ధూమోఽపి నాస్తి యథా మహాహ్రదే ఇతి వ్యతిరేకవ్యాప్తిః । మహాహ్రదే ధూమాగ్నోఃవ్యతిరేకసద్భావదర్శనాత్ ।

తాత్పర్యము :- ఈ న్యాయప్రయోగంలో అగ్నిని కలిగి ఉండడమనేది సాధ్యం (సాధించాలనుకున్నది) ధూమాన్ని కలిగి ఉండడమనేది హేతువు (సాధించేది)। ఈ హేతువు అన్వయముగా వ్యతిరేకముగా వ్యాప్తిని కలిగినందున అన్వయ వ్యతిరేకి యనబడుతుంది. అదెలాగంటే-

ఎక్కడ ధూమమును కలిగియుండుట ఉన్నదో అక్కడ

అగ్నిని కలిగియుండుట ఉన్నది. మహానసంలో వలె -

అనేది అన్వయవ్యాప్తి. మహానసంలో ధూమము, అగ్ని రెంటికీ అన్వయము నుండినట్లు తెలుస్తున్నది కనుక. అలాగే ఎక్కడ అగ్ని లేదో అక్కడ ధూమము కూడా లేదు నీటిమడుగు వలె అన్నది వ్యతిరేకవ్యాప్తి. పెద్దనీటిమడుగులో ధూమము, అగ్ని వ్యతిరేకవ్యాప్తిని కలిగినట్లు కనిపిస్తుంది కనుక -

మూలము :- వ్యతిరేకవ్యాప్తేః-అయం క్రమః । అన్వయవ్యాప్తౌ యత్-వ్యాప్యం తదభావోఽత్ర వ్యాపకః । యచ్చ వ్యాపకం తదభావః-అత్ర వ్యాప్య ఇతి । తదుక్తమ్-

వ్యాప్యవ్యాపకభావో హి భావయోర్యాదృగిష్యతే ।

తయోరభావయోస్తస్మాద్విపరీతః ప్రతీయతే ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అన్వయే సాధనం వ్యాప్యం సాధ్యం వ్యాపకమిష్యతే ।
సాధ్యాభావోఽన్యథా వ్యాప్యో వ్యాపకస్సాధనాత్యయః ॥
వ్యాప్యస్య వచనం పూర్వం వ్యాపకస్య తతః పరమ్ ।
ఏవం స్ఫుటీకృతా వ్యాప్తిః స్ఫుటీభవతి తత్త్వతః ॥

(కుమారిల శ్లోకవార్తిక 121-122-123)

తాత్పర్యము :- వ్యతిరేకవ్యాప్తి-వ్యతిరేకవ్యాప్తి క్రమమిది-అన్వయవ్యాప్తిలో ఏది వ్యాప్యమో దాని అభావము వ్యతిరేకవ్యాప్తిలో వ్యాపకము. అన్వయవ్యాప్తిలో వ్యాపకమైన దాని అభావము వ్యతిరేకవ్యాప్తిలో వ్యాప్యము. ఇదే విషయము కుమారిలభట్టు శ్లోకవార్తికంలో ఇలా చెప్పబడింది.

'రెండు భావపదార్థముల మధ్య ఎలాంటి వ్యాప్యవ్యాపకభావము ఉంటుందో, వాని అభావములకు ఈ వ్యాప్యవ్యాపకభావమునకంటే విపరీతముగా ఉంటుంది.

'అన్వయవ్యాప్తిలో హేతువు వ్యాప్యం, సాధ్యం వ్యాపకము
వ్యతిరేకవ్యాప్తిలో సాధ్యాభావము వ్యాప్యము, హేత్వభావము వ్యాపకము.'

'వ్యాప్యము ముందు చెప్పబడుతుంది. తరువాతనే వ్యాపకము.'

ఈ రీతిగా స్పష్టము చేయబడిన వ్యాప్తి, వాస్తవంగా తెలుస్తుంది.

న్యూనదేశవృత్తిత్వం - వ్యాప్యత్వం అంటే తక్కువ ప్రదేశానికి చెంది ఉండడం. ధూమము వ్యాప్యమగునపుడు ఈ లక్షణము సమంజసమవుతుంది. **'యత్ర యత్ర ధూమస్తత్ర తత్రాగ్నిః'** అని వ్యాప్తిని చెప్పునపుడు ఎక్కడెక్కడ అగ్ని ఉంటుందో అక్కడక్కడ ధూమము ఉంటుంది అనేది అన్వయవ్యాప్తిలో అగ్ని ఉన్నచోటల్లా ధూమము ఉంటుంది. అగ్ని లేనిచోట ఉండదు. **'యత్ర యత్ర అగ్న్యభావః తత్ర తత్ర ధూమాభావః'** ఎక్కడెక్కడ అగ్ని లేదో అక్కడ ధూమము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

లేదు అని వ్యతిరేకవ్యాప్తిని చెప్పలేము. ఇనుపగుండును కాల్చినపుడు అగ్ని ఉంటుంది కాని ధూమము లేదు కదా !

అధికదేశవృత్తిత్వం - వ్యాప్యత్వం అంటే వ్యాప్యం కంటే ఎక్కువ ప్రదేశాలలో ఉండుట వ్యాపకత్వం - ఎక్కువ ప్రదేశాలలో నుండే అగ్ని వ్యాపకము-

మూలము :- తదేవం ధూమవత్త్వహేతౌ-అన్వయేన వ్యతిరేకేణ చ వ్యాప్తిరస్తి । యత్తు వాక్యే కేవలాన్వయవ్యాప్తిరేవ ప్రదర్శ్యతే- తదేకేనాపి చరితార్థత్వాత్ । తత్రాపి-అన్వయస్య- అవక్రత్వాత్ ప్రదర్శనమ్। ఋజుమార్గేణ సిద్ధ్యతోఽర్థస్య వక్రేణ సాధనాయోగాత్। స తు వ్యతిరేకవ్యాప్తేః అభావాత్ । తదేవం ధూమవత్వం- అన్వయవ్యతిరేకీ హేతుః। ఏవం-అన్యేఽపి- అనిత్యత్వాదౌ సాధ్యే కృతకత్వాదయో హేతవః-అన్వయవ్యతిరేకిణః ద్రష్టవ్యాః ।

(యథా శబ్దః-అనిత్యః కృతకత్వాత్-యత్ర కృతకత్వం
తత్ర-అనిత్యత్వం యథా ఘటే, యత్ర అనిత్యత్వాభావః
తత్ర కృతకత్వాభావః యథా గగనే.)

తాత్పర్యము :- ఈ విధంగా 'ధూమవత్వాత్' అనే హేతువు అన్వయముచే, వ్యతిరేకముచే వ్యాప్తి గలది. కానీ, ఏ వ్యాప్తి అయినా ప్రయోజనమును నెరవేర్చుతుంది కాబట్టి ఉదాహరణ వాక్యములో కేవలము అన్వయవ్యాప్తి చూపబడుతుంది. అన్యయవ్యాప్తి సూటిగా ఉంటుంది కాబట్టి దానినే చూపడం జరుగుతుంది. సూటిగానున్న మార్గములో సిద్ధించే దానికి వక్రమార్గముచే సిద్ధింపజేయడం తగదు కదా ! అందుకే అన్వయవ్యాప్తిని చూపడం. అంతే కానీ వ్యతిరేకవ్యాప్తి లేకకాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

'ధూమవత్త్వం' అనేది ఈ విధంగా అన్వయవ్యతిరేకి హేతువు. ఇలాగే ఇతర హేతువుల-అనిత్యత్వము సాధ్యమైనప్పుడు కృతకత్వము మొదలగు హేతువులు అన్వయవ్యతిరేకములని గ్రహించవలెను.

(ఉదా॥ శబ్దము అనిత్యమని సాధించేటప్పుడు 'కృత్రిమత్వం' హేతువు. ఇప్పుడు దీని న్యాయప్రయోగము ఇలా చూపించబడును.)

శబ్దము అనిత్యము – సాధ్యము (ప్రతిజ్ఞా)

కృత్రిమం కాబట్టి (కృతకత్వాత్) – హేతువు

ఎక్కడ కృత్రిమత్వముంటుందో – (ఏది కృత్రిమమో అది అనిత్యము)

అక్కడ అనిత్యత్వముంటుంది – వ్యాప్తి

ఘటములో వలె – ఉదాహరణము (అన్వయవ్యాప్తికి)

ఎక్కడ అనిత్యత్వము ఉండదో

అక్కడ కృత్రిమత్వము ఉండదు – వ్యాప్తి

ఆకాశములో వలె – ఉదాహరణము (వ్యతిరేక వ్యాప్తికి)

(ఏది నిత్యమో అది కృత్రిమము కాదు)

మూలము :- కశ్చిద్ధేతుః కేవలవ్యతిరేకీ। తద్యథా-సాత్మకత్వే సాధ్యే ప్రాణాదిమత్త్వం హేతుః । యథా-జీవచ్ఛరీరం సాత్మకమ్ । ప్రాణాదిమత్త్వాత్।

యత్సాత్మకం న భవతి తత్ ప్రాణాదిమత్ -న భవతి యథా ఘటః ।

న చేదం జీవచ్ఛరీరం తథా । తస్మాత్ -న-తథా-ఇతి ।

అత్ర హి జీవచ్ఛరీరస్య సాత్మకత్వం సాధ్యమ్ । ప్రాణాదిమత్వం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హేతుః । స చ కేవలవ్యతిరేకీ, అన్వయ వ్యాప్తేః-అసంభవాత్ । తథాహి-యత్ ప్రాణాదిమత్ తత్-సాత్మకం, యథా-అముక ఇతి దృష్టాన్తో నాస్తి జీవచ్ఛరీరం సర్వం పక్ష ఏవ ।

తాత్పర్యము :- ఒక్కొక్క హేతువు కేవలవ్యతిరేకిగానే ఉంటుంది. జీవచ్ఛరీరంలో (జీవించుచున్న వానిలో) ఆత్మ ఉన్నదని సాధించేటప్పుడు-ప్రాణము మొ।।నవి కలిగి ఉండడం హేతువు-న్యాయప్రయోగమిలా ఉంటుంది.

జీవచ్ఛరీరం ఆత్మ గలది - సాధ్యం (ప్రతిజ్ఞా)

ప్రాణము మొ।।నవి గలది కాబట్టి - హేతువు

ఆత్మ కలిగి ఉండనిది ప్రాణములు కలిగి ఉండదు - వ్యతిరేకవ్యాప్తి

ఘటము వలె - ఉదాహరణము

ఈ జీవచ్ఛరీరము అలా కాదు - ఉపనయము

కనుక ఆత్మ లేనిది కాదు - నిగమనము

ఈ ఉదాహరణంలో జీవచ్ఛరీరంలో సాత్మకత్వము సాధించబడుతుంది. (సాధ్యము) ప్రాణము మొదలగునవి కలిగి ఉండడం హేతువు. ఈ హేతువునకు అన్వయవ్యాప్తి కుదరదు కనుక కేవలవ్యతిరేకి హేతువు.

ఏది ప్రాణములు గలదో అది ఆత్మ గలది.

'ఘలానా' అనే-ఉదాహరణము లేదు. జీవచ్ఛరీరమైనదంతా పక్షమే అవుతుంది.

ఈ విధంగా కొన్ని హేతువులు కేవలము వ్యతిరేకవ్యాప్తి గలిగి ఉంటాయి. కనుక వీటిని 'కేవలవ్యతిరేకి' హేతువంటారు.

మూలము :- లక్షణమపి కేవలవ్యతిరేకీ హేతుః । యథా పృథివీలక్షణం గంధవత్త్వం । వివాదపదం పృథివీ - ఇతి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యవహర్తవ్యమ్ । గంధవత్త్వాత్ । యత్ – న పృథివీ ఇతి వ్యవహ్రియతే తత్ – న గంధవత్, యథా ఆపః ।

తాత్పర్యము :– లక్షణము కూడా కేవలవ్యతిరేకి హేతువనబడుతుంది. అన్వయ వ్యాప్తి కుదరదు.

'పృథివి'కి లక్షణం గంధము కలిగి ఉండుట. 'తత్ర గంధవతీ పృథివీ' అని లక్షణము. దీనిని ప్రతిపాదించే న్యాయప్రయోగమీవిధంగా ఉంటుంది.

'వివాదానికి స్థానమైనది' (దేని విషయంలో సందేహమున్నదో అది) పృథివీ అనబడాలి – ప్రతిజ్ఞ

(వాసన) గంధము గలది కాబట్టి – హేతువు

ఏది పృథివీ అని వ్యవహరింపబడదో అది గంధము గలది కాదు (వ్యతిరేక వ్యాప్తి)

నీటి వలె–ఉదాహరణము

ఈ ఉదాహరణంలో ఏది గంధము గలదో అది పృథివీ అని అన్వయవ్యాప్తి చెప్పలేము. ఎందుకంటే ఉదాహరణము లభించదు. ఉదాహరణగా చెప్పాల్సిన పృథివి ప్రతిజ్ఞలో చెప్పబడింది కదా ! కనుక లక్షణాలన్నీ కేవలవ్యతిరేకి హేతువులని గ్రహించాలి.

మూలము :– ప్రమాలక్షణం వా । యథా ప్రమాకరణత్వమ్ । తథాహి– ప్రత్యక్షాధికం ప్రమాణమితి వ్యవహర్తవ్యం ప్రమాకరణత్వాత్ । యత్ ప్రమాణమితి న వ్యవహ్రియతే తత్ న ప్రమాకరణమ్ । యథా ప్రత్యక్షాభాసమ్– ఇత్యాది । న పునరత్ర యత్ ప్రమాకరణమ్–తత్ ప్రమాణమితి వ్యవహర్తవ్యమ్, యథా–అముకః–ఇతి–అన్వయదృష్టాంతః అస్తి। ప్రమాణమాత్రస్య

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వక్షీకృతత్వాత్। అత్ర వ్యవహారః సాధ్యః, న తు ప్రమాణత్వం, తస్య ప్రమాకరణత్వాత్ హేతోరభేదేన సాధ్యాభేదదోష ప్రసంగాత్। తదేవం కేవలవ్యతిరేకిణో దర్శితాః ।

తాత్పర్యము :- ప్రమాకరణం ప్రమాణమనే ప్రమాలక్షణం కూడా కేవల వ్యతిరేకి హేతువు-అదెలాగంటే

ప్రత్యక్షము మొదలైనవి ప్రమాణమనబడాలి (ప్రతిజ్ఞ)

ప్రమను కలిగిస్తాయి కనుక (హేతువు)

ఏది ప్రమాణమనబడదో అది ప్రమను కలిగించదు. (వ్యాప్తి)

ప్రత్యక్షాభాసమువలె (ఉదాహరణము) అనునవి.

ఇక్కడ 'ప్రమను కలిగించేది ప్రమాణము' అనబడాలి.

ఉదాహరణము ఫలానాది అని చెప్పునపుడు అన్వయదృష్టాంతమును చూపలేము. అన్వయదృష్టాంతముగా చెప్పాల్సిన ప్రమాణమనేది పక్షముగా చేయబడింది. ఈ ఉదాహరణంలో 'ప్రమాణమని వ్యవహరింపబడాలి' అనడంలో వ్యవహారమే సాధ్యమైనట్లుగా తెలియాలి. ప్రమాణత్వము కాదు. ప్రమాణత్వమే సాధ్యంగా గ్రహిస్తే, అదే హేతువుగా చెప్పబడింది కనుక హేతువుతో భేదం ఉండనందున సాధ్యాభేదమనే దోషము రావచ్చు. ఈ విధంగా కేవలవ్యతిరేకి హేతువులు చెప్పబడినాయి.

మూలము :- కశ్చిదన్యో హేతుః కేవలాన్వయీ । యథా

విశేషః అభిధేయః - (ప్రతిజ్ఞా)

ప్రమేయత్వాత్ - (హేతుః)

యత్ ప్రమేయం తత్ అభిధేయం - (అన్వయవ్యాప్తిః)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యథా ఘటః – (ఉదాహరణమ్)

తథా చాయమ్ – (ఉపనయః)

తస్మాత్ తథా – (నిగమనమ్) ఇతి ।

అత్ర విశేషస్య – అభిదేయత్వం సాధ్యమ్ । ప్రమేయత్వం హేతుః। స చ కేవలాన్వయీ–ఏవ । యత్–అభిధేయం న భవతి తత్ ప్రమేయం న భవతి–యథా–అముకః–ఇతి వ్యతిరేక దృష్టాన్తాభావాత్ । సర్వత్ర హి ప్రామాణిక ఏవార్థో దృష్టాన్తః । స చ సర్వోఽపి ప్రమేయశ్చ–అభిధేయశ్చ–ఇతి ।

తాత్పర్యము :– కొన్ని హేతువులు కేవలము అన్వయవ్యాప్తి గలవి కాబట్టి కేవలాన్వయిహేతువులనబడతాయి ఉదా ॥

విశేషము చెప్పబడదగినది (ప్రతిజ్ఞ)

యథార్థంగా తెలియదగినది కనుక (హేతువు)

ఏది తెలియదగినదో అది చెప్పబడదగినది (వ్యాప్తి) అన్వయవ్యాప్తి

ఘటము వలె (ఉదాహరణము)

అలా తెలియదగినది విశేషము (ఉపనయము)

కనుక చెప్పబడదగినది (నిగమనము)

ఇక్కడ విశేషము చెప్పబడదగినదన్నది సాధించాలి. తెలియబడదగినదన్నది హేతువు. ఈ హేతువు కేవలాన్వయి హేతువే. ఎందుకంటే,

'ఏది చెప్పబడదగదో అది తెలియదగదు –

ఉదాహరణానికి 'ఫలానా' అని చెప్పడం కుదరదు. ఉదాహరణంగా వ్యతిరేక వ్యాప్తిలో ఏదీ లేదు. అందరికీ తెలిసినదానినే దృష్టాంతముగా గ్రహించాలని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కదా నియమము. అది తెలియదగినదీ (ప్రమేయము) చెప్పదగినదీ (అభిధేయము) అవుతుంది. ఏది తెలుసో దాన్నే చెప్పగలం. తెలియని దాన్ని చెప్పలేమన్నమాట.

మూలము :- ఏతేషాం చాన్వయవ్యతిరేకి-కేవలాన్వయి-కేవల వ్యతిరేకి హేతూనాం త్రయాణాం మధ్యే యో హేతుః- అన్వయవ్యతిరేకీ-సః పంచరూపోపపన్న ఏవ స్వసాధ్యం సాధయితుం క్షమతే । స తు-ఏకేనాపి రూపేణ హీనః। తాని పంచరూపాణి పక్షధర్మత్వం, సపక్షే సత్త్వం, విపక్షాత్ వ్యావృత్తిః. అబాధిత విషయత్త్వం, అసత్ప్రతిపక్షత్వం చేతి । ఏతాని రూపాణి ధూమత్వాదౌ అన్వయ వ్యతిరేకిణి హేతౌ విద్యన్తే ।

తాత్పర్యము :- అన్వయవ్యతిరేకి, కేవలాన్వయి, కేవలవ్యతిరేకి అను హేతువులలో అన్వయవ్యతిరేకి హేతువు ఐదు రూపములతో కూడినదై తను సాధించవలసిన (సాధ్యము)ను సాధించగలదు. ఏ ఒక్క రూపము లేకున్నా సాధ్యమును సాధించలేదు. ఆ ఐదు రూపములివి -

1. పక్షధర్మత్వం - పక్షములో ఉండుట
2. సపక్షసత్త్వం - సపక్షములలో ఉండు ధర్మము
3. విపక్షాద్ వ్యావృత్తిః - విపక్షములలో లేకుండుట (విపక్షాసత్త్వం)
4. అబాధితవిషయత్వం - బాధింపబడిన విషయము లేకుండుట
5. అసత్ప్రతిపక్షత్వం - ప్రతిపక్షము లేకుండుట.

ఈ ఐదు రూపాలు 'ధూమత్వ' మొదలైన హేతువులలో ఉంటాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- తథాహి

ధూమవత్వం పక్షస్య పర్వతస్య ధర్మః । పర్వతే విద్యమానత్వాత్ ।
ఏవం సపక్షే సత్త్వం, సపక్షే మహానసే విద్యతే ఇత్యర్థః ।
విపక్షాత్ మహాహ్రదాత్ వ్యావృత్తిః = తత్ర నాస్తీత్యర్థః ।

ఏవమబాధితవిషయం ధూమవత్వం । తథాహి ధూమవత్త్వస్య హేతోః -విషయః సాధ్యో ధర్మః అగ్నిమత్త్వమ్ । తచ్చ కేనాపి ప్రమాణేన న బాధితమ్। న ఖండితమిత్యర్థః । ఏవం-అసన్ ప్రతిపక్షః యస్య-ఇతి-అసత్ప్రతిపక్షః- హేతుః ధూమవత్వమ్। తథాహి సాధ్యవిపరీతసాధకం హేత్వన్తరం ప్రతిపక్షః ఇత్యుచ్యతే । స చ ధూమపత్వే హేతౌ నాస్త్యేవ, అనుపలంభాత్। తదేవం పంచరూపాణి ధూమవత్వే విద్యన్తే । తేన-ఏతద్ధర్మవత్వం -అగ్నిమత్త్వస్య సాధకమ్ ।

తాత్పర్యము :- పర్వతో వహ్నిమాన్, ధూమవత్త్వాత్ (పర్వతము అగ్నిగలది, ధూమము గలది కనుక) అనే ఉదాహరణంలో పక్షము పర్వతము, సాధ్యము అగ్ని, హేతువు ధూమవత్వము.

యథా మహానసః (వంటిల్లు వలె) అనునది ఉదాహరణము అనగా సపక్షము. దీనికి వ్యతిరేకము (నీటికొలను) విపక్షము.

1. పక్షధర్మత్వం - ధూమవత్వం పక్షమైన పర్వతముపై ఉన్నది కాబట్టి దాని ధర్మము. ధూమవత్వమనే హేతువుకు పక్షధర్మముంది.
2. సపక్షసత్త్వం - ముందు చూపిన ఉదాహరణంలో సపక్షము మహాసనము (వంటిల్లు) దీనిలో కూడా హేతువైన ధూమము ఉంది

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కనుక ధూమవత్త్వమనే హేతువుకు సపక్షసత్త్వరూపముంది.

3. విపక్షాసత్త్వం – విపక్షమంటే ముందు చెప్పిన ఉదాహరణంలో మహాహ్రదము (పెద్ద నీటిమడుగు). దీనిలో ధూమము లేదు కనుక ధూమవత్త్వమనే హేతువుకు విపక్షాసత్త్వముంది.

4. అబాధితవిషయత్వం–ధూమవత్త్వమనే హేతువుకు విషయము, సాధ్యమైన అగ్నిమత్త్వమే. అది ఏ ప్రమాణముచేత బాధింపబడలేదు అనగా ఖండింపబడలేదు. కనుక ధూమవత్త్వమనే హేతువు అబాధిత విషయరూపము గలది.

5. అసత్ప్రతి పక్షత్వము–అసన్ ప్రతిపక్షః యస్య సః అసత్ప్రతిపక్షః హేతుః ధూమమత్త్వమ్। అనగా ప్రతిపక్షము లేని హేతువు అసత్ప్రతిపక్షము, ధూమవత్త్వమనేది. ప్రతిపక్షమనగా సాధ్యముకంటే వేరైన దాన్ని సాధించే హేతువు. ఈ ధూమవత్త్వమనే హేతువుకు అలాంటి వేరొక హేతువు లేనందున ధూమవత్త్వము అసత్ప్రతిపక్షము. అలాంటి హేతువనేది కనబడడంలేదు.

ఈ విధంగా ఈ ఐదు హేతువులు ధూమవత్త్వమనే హేతువులో ఉంటాయి. కాబట్టి ఈ ధర్మములు గల హేతువే 'అగ్ని గలదను' సాధ్యాన్ని సాధిస్తుంది.

మూలము :– ఆగ్నేః పక్షధర్మత్వం హేతోః పక్షధర్మతాబలాత్ సిద్ధ్యతి। తథాహి అనుమానస్య ద్వే–అంగే–వ్యాప్తిః, పక్షధర్మతా చ। తత్ర వ్యాప్త్యా సాధ్య సామాన్యస్య సిద్ధిః। పక్షధర్మతాబలాత్ సాధ్యస్య పక్షసంబంధిత్వం విశేషః సిద్ధ్యతి। పర్వతధర్మేణ ధూమవత్త్వేన వహ్నిరపి పర్వతసంబద్ధ ఏవ– అనుమీయతే అన్యథా సాధ్యసామాన్యస్య వ్యాప్తిగ్రహాదేవ సిద్ధేః కృతమనుమానేన।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- అగ్ని (సాధ్యము) పక్షములో ఉండడమనేది, హేతువు పక్షములో నుండడమనే దాని బలమువల్లనే సిద్ధిస్తుంది. ఈ విధంగా అనుమానానికి రెండు అంగాలు వ్యాప్తి, పక్షధర్మత అనేవి. వీనిలో వ్యాప్తిద్వారా సాధ్యమనేది సిద్ధిస్తుంది. పక్షములో ఉండడమనే ధర్మము యొక్క బలము వలన సాధ్యమునకు పక్షముతో సంబంధము ఉండడమనే విశేషము సిద్ధిస్తుంది. 'పర్వతము ధూమము గలది' అనే దానిచేత అగ్ని కూడా పర్వతముతో సంబంధము గలదిగా అనుమానింపబడుతుంది. లేకపోతే సామాన్యంగా సాధ్యమనేది వ్యాప్తి జ్ఞానముతోటే సిద్ధిస్తే అనుమానము అవసరం లేకుండా పోతుంది.

పర్వతముపై అగ్ని ఉన్నదనేది సిద్ధించాలంటే ధూమము పర్వతముపై ఉన్నదన్నది సిద్ధించాలి. ఎక్కడ ధూమముంటే అక్కడ అగ్ని ఉండునన్న వ్యాప్తి, ఆ ధూమము పర్వతముపై నున్న దన్న పక్షధర్మత-ఈ రెండూ అనుమానానికి అంగాలు. అగ్ని పర్వతముపై ఉన్నదనేది వ్యాప్తి ద్వారా (ఎక్కడ ధూమముంటే అక్కడ అగ్ని ఉండును) సిద్ధిస్తుంది.

మూలము :- యస్తు-అన్యః-అన్వయవ్యతిరేకీ హేతుః స సర్వః పంచరూపోపపన్నః ఏవ సద్ధేతుః । అన్యథా హేత్వాభాసః-అహేతురితి యావత్ । కేవలాన్వయీ చతూరూపోపపన్న ఏవ స్వసాధ్యం సాధయతి । తస్య హి విపక్షాత్-వ్యావృత్తిర్నాస్తి విపక్షాభావాత్ । కేవలవ్యతిరేకీ చ చతూరూప ఏవ । తస్య సపక్షే సత్త్వం నాస్తి । సపక్షాభావాత్ ।

తాత్పర్యము :- మూడురకాల హేతువులలో అన్వయవ్యతిరేకి అనే హేతువు ఐదు రూపాలతో కూడుకున్నదై సద్ధేతువౌతుంది. లేకపోతే హేత్వాభాసమవుతుంది. అనగా అహేతువు-(హేతువుకానిది) అవుతుంది.

కేవలాన్వయి హేతువు నాలుగు రూపములు గలదే సాధ్యమును సిద్ధింపజేస్తుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దానికి విపక్షము ఉండదు గనక 'విపక్షాత్ వ్యావృత్తి' అనే రూపము ఉండదు. కేవలవ్యతిరేకి హేతువు కూడా నాలుగు రూపములు గలదే సాధ్యాన్ని సాధిస్తుంది. దానికి సపక్షము ఉండదు కాబట్టి 'సపక్షసత్త్వమ'నే రూపము ఉండదు.

మూలము :- కే పునః పక్ష-సపక్ష-విపక్షాః

తాత్పర్యము :- వీనిలో పక్షము-సపక్షము-విపక్షము అనేవి ఏవి?

మూలము :- ఉచ్యన్తే ।

1. సందిగ్ధ సాధ్యధర్మాధర్మీ పక్షః । యథా ధూమానుమానే పర్వతః।

2. నిశ్చితసాధ్యధర్మాధర్మీ సపక్షః । యథా తత్రైవ మహానసః ।

3. నిశ్చితసాధ్యాభావవాన్ ధర్మీ విపక్షః । యథా తత్రైవ మహాహ్రదః।

తాత్పర్యము :- పక్షము మొదలైనవి చెప్పబడుతున్నాయి.

1. ఎక్కడ సాధ్యము సందేహింపబడుతుందో ఆ ధర్మము గలది **పక్షము** (1) ధూమమును చూచి అగ్నిని పర్వతముపై అనుమానిస్తే పర్వతము **పక్షము.**

2. ఎక్కడ సాధ్యము నిశ్చయింపబడిందో ఆ ధర్మము గలది **సపక్షము** (2) ముందు ఉదాహరణములో-ఉదాహరణముగా చూపబడిన మహానసము **సపక్షము.**

3. ఎక్కడ సాధ్యము ఉండదన్నది నిశ్చయింపబడినదో ఆ ధర్మము గలది **విపక్షము** (3) పై ఉదాహరణములో అగ్ని ఉండదని నిశ్చయింపబడిన నీటికొలను లాంటివి విపక్షము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- తదేవం అన్వయవ్యతిరేకి-కేవలాన్వయి - కేవలవ్యతిరేకిణః-త్రయః అపి దర్శితాః। అతః-అన్యే హేత్వాభాసాః। తే చ-అసిద్ధ విరుద్ధ, అనైకాన్తిక, ప్రకరణసమ, కాలాత్యయాపదిష్టభేదాత్ పంచైవ।

తాత్పర్యము :- ఈ విధంగా అన్వయవ్యతిరేకి, కేవలాన్వయి, కేవలవ్యతిరేకి అనే మూడు హేతువులూ వివరింపబడ్డాయి. వీటికంటే ఇతర హేతువులన్నీ హేత్వాభాసాలు. అంటే దుష్టహేతువులని అర్థము. హేత్వాభాసాలు (1) అసిద్ధము (2) విరుద్ధము (3) అనైకాంతికము (4) ప్రకరణసమము (5) కాలాత్యయాపదిష్టము - అనే భేదాలతో ఐదురకాలుగా మాత్రమే ఉంటాయి.

వివరణ:- ఐదు అవయవాలలో రెండవది హేతువు. ఇది న్యాయంలో చాలా ముఖ్యమైనది. హేతువు లేకుండా ఏది చెప్పినా ప్రమాణం కాలేదు. అలాగని ఏ హేతువును చెప్పినా విషయము స్పష్టమై నిగమనము కలుగదు. ఉదాహరణానికి ఒకడు ఒక మందిరం బయట చెప్పులను చూసి ప్రతి మందిరం వద్దా అలా ఉంటాయని తెలుసుకొని ఇంటి ముందు చెప్పులను చూసి 'ఇది దేవాలయం, ఎందుకంటే చెప్పులున్నాయి కదా!' అని హేతువును చెప్తే అది సరైన హేతువు కాజాలదు. సాధ్యాన్ని మాత్రమే సాధించగల హేతువునే గ్రహించాలి. అందుకే హేతువుకు ఐదు అంశాలు ముఖ్యమన్నారు.

1. పక్షసత్త్వం-పక్షంలో ఉండడం-మనం ఏది సాధించాలని అనుకున్నామో అది సాధ్యం. ఈ సాధ్యము ఉండేది పక్షము. ఆ పక్షంలో హేతువు కూడ తప్పక ఉండాలి.
2. సపక్షసత్త్వం-ఉదాహరణంలో అంటే సపక్షంలో కూడా ఉండాలి.
3. విపక్షాసత్త్వం-వ్యతిరేకోదాహరణంలో ఉండకూడదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

4. అబాధితత్వం–హేతువు, తరువాత ఖండించబడరాదు.
5. అసత్ప్రతిపక్షితత్వం–తాను సాధించే దానికంటే వేరే దానిని సాధించేది ప్రతిపక్షి (విరోధి). అది ఉండకూడదు.

పర్వతముపై నిప్పు ఉన్నది–పొగ ఉన్నది కాబట్టి అనే ఉదాహరణంలో హేతువుగా చూపిన 'పొగ ఉన్నది కాబట్టి' అనే వాక్యంలో ఈ అంశాలన్నీ ఉన్నాయి. పొగ పర్వతముపై ఉన్నది, ఉదాహరణంగా తీసుకుంటే వంటింట్లో, యజ్ఞశాలలో ఉంది, విపక్షమైన నీటికొలనులో లేదు, తరువాత ఖండించబడదు, విరోధి లేదు కూడా ఈ అంశాలు కలిగి ఉన్న హేతువునే 'సద్ధేతువు' అని, న్యాయప్రయోగంలో విజయానికి దోహదపడేది అని అంటారు.

ముందు చెప్పిన అంశాలలో ఒక్కొక్క అంశము లేకపోతే ఒక్కొక్క దోషము. ఈ దోషాన్నే ఆభాస అంటారు. హేతువు యొక్క దోషము కాబట్టి హేత్వాభాసము. ఇవి న్యాయశాస్త్రాన్ననుసరించి ఐదు. కాని బౌద్ధులు అసిద్ధ, విరుద్ధ, అనిశ్చిత అనే మూడే హేత్తాభాసాలని భావిస్తారు. జైనులకు కూడా ఈ మూడు సమ్మతము–అందుకే కేశవమిశ్రులు మూలంలో 'పంచైవ' అని 'ఏవ' శబ్దంతో ఐదే హేత్వాభాసాలని స్పష్టంచేశారు.

హేత్వాభాసాలు : హేతువులా కనిపించేవి, కాని సాధ్యాన్ని సాధించగల సామర్థ్యము లేనివి (హేతువత్ ఆభాసన్తే ఇతి హేత్వాభాసాः అని దీని లక్షణము) – ఇది గాక ఇంకా స్పష్టమైన లక్షణాన్ని కూడా చెబుతారు.

'అనుమితి ప్రతిబంధక యదార్థజ్ఞాన విషయత్వం' అని తర్కసంగ్రహ దీపికలో–

'అనుమితికారణీభూతాభావప్రతియోగియథార్థజ్ఞానవిషయత్వం హేత్వాభాసత్వం' అని మణిగ్రంథంలోని లక్షణం. అనుమితి (Inferential knowledge) ని కలిగించే అభావము యొక్క యథార్థజ్ఞానంలో విషయమయ్యేది హేత్వాభాసము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉదాహరణానికి 'నీటికొలనులో అగ్ని ఉంది' అనే అనుమితికి కారణమైనది. 'నీటికొలనులో అగ్నిలేదు' అన్న నిశ్చయము లేకపోవడం. (అభావము) దీనికి ప్రతియోగియైన యథార్థజ్ఞానమంటే నీటికొలనులో వహ్నిలేదనే జ్ఞానమే.

అలాగే 'పర్వతముపై పొగ ఉంది' అనే అనుమితికి కారణము పొగలేనిచోట కూడా నిప్పు ఉంటుందన్న వ్యభిచార (Inconsistency) నిశ్చయము లేకపోవడం (అభావము) దీనికి ప్రతియోగి 'ధూమము లేనిచోట కూడా నిప్పు ఉంటుందన్న జ్ఞానము. దీనిలో విషయమైనది 'వహ్ని' అనే హేతువు. ఇది హేత్వాభాసము-ఒకరకంగా 'సద్ధేతువుకు కావలసిన అంశాలలో ఏ ఒక్కటి లేకపోయినా హేత్వాభాసమే' (**యస్య హేతోర్యావన్తి రూపాణి గమకతయా ఔపయికాని తదన్యతరరూపహీనః**) అని శంకరమిశ్రులు వైశేషిక సూత్రోపస్కారములో చెప్పినది అత్యంతస్పష్టంగా ఉన్నదని చెప్పవచ్చు.

సద్ధేతువుకు ఉండే అంశాలు (characteristics of valid reason)	**అవి లేకపోతే హేత్వాభాసం (logical fallacies)**
1. పక్ష ధర్మతా	అసిద్ధ (ఆశ్రయాసిద్ధ, స్వరూపాసిద్ధ)
2. సపక్షసత్త్వం	అనైకాన్తిక (సవ్యభిచారి, అనుపసంహారి)
3. విపక్షాసత్త్వం	అసిద్ధ (వ్యాప్యత్వాసిద్ధ) విరుద్ధ (అనైకాన్తిక) (సాధారణ)
4. అబాధితత్త్వం	బాధిత
5. అసత్ప్రతిపక్షతత్వం	సత్ప్రతిపక్ష-ప్రకరణసమ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హేత్వాభాసాలు వాటి పేర్లకు అర్థాలు :-

1. అనైకాన్తిక :- ఏకస్మిన్నంతే విద్యత ఇతి ఐకాన్తికః విపర్యయాత్ అనైకాన్తికః (న్యా.భా. 1.2.5) అనే వివరణనుసరించి ఒకే అధికరణంలో అంటే సాధ్యంలో గానీ సాధ్యాభావంలోగానీ లేనిది అనైకాన్తికము. దీనికే సవ్యభిచారమని కూడా పేరు. వ్యభిచారమంటే ఒక దగ్గర ఉండకపోవడం (ఏకత్ర అవ్యవస్థా వ్యభిచారః) దీనితో ఉండేది సవ్యభిచారము. ఇది సాధారణ, అసాధారణ అని రెండు రకాలుగా ఉన్నట్లు తర్కభాషలో వివరించబడింది. కానీ, ఉదయనాచార్యుల న్యాయపరిశుద్ధి ప్రకారం 'అనుపసంహారి' అనే భేదం కూడా చాలాకాలం నుండి ఉన్నట్లు తెలుస్తుండి. విపక్షాసత్త్వం అనే హేతుధర్మం లేకుంటే సాధారణ వ్యభిచారము, సపక్షసత్త్వమనే హేతుధర్మం లేకపోతే అసాధారణ సవ్యభిచారము. ఈ రెండు హేతుధర్మాలు లేకపోతే అనుపసంహారి అనే మూడవ భేదము.

ఉదా : **సర్వం అనిత్యం** (అంతా అనిత్యమే)

ప్రమేయత్వాత్ (యథార్థంగా తెలిసేది కాబట్టి)

అనే ప్రయోగంలో 'సర్వం' అనేది పక్షమూ ఐనది కాబట్టి సపక్ష, విపక్షాలు లేవు కాబట్టి-ప్రమేయత్వమనే హేతువు అనుపసంహారి. కేశవమిశ్రుని ప్రకారం అనుపసంహారిని ముందు చెప్పిన సాధారణ, అసాధారణాలలో అంతర్భవింప-జేయవచ్చునని భావించినట్లు తెలుస్తున్నది.

2. విరుద్ధః- సిద్ధాంతమభ్యుపేత్య తద్విరోధీ విరుద్ధః (1-2-6) అని న్యాయసూత్రం-ఆశ్రయించిన సిద్ధాంతాన్నే దెబ్బతీసే హేతుదోషము. **'తం విరుణద్ధీతి తద్విరోధీ-అభ్యుపేత్య సిద్ధాన్తం వ్యాహన్తి'** అని వివరణ. ఆలస్యమెందుకైనది అని అధ్యాపకుడు అడిగితే తొందరగా బయలుదేరాను కనుక అని విద్యార్థి బదులిస్తే అది విరుద్ధహేత్వాభాసము.

3. ప్రకరణసమ :- యస్మాత్ ప్రకరణచిన్తా నిర్ణయార్థమనుపదిష్టః ప్రకరణసమః (1-2-7) అని న్యాయసూత్రము. ప్రకరణమంటే నిర్ణయింపబడనివి,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తెలియగోరినవి అయిన పక్షప్రతిపక్షాలు. **విమర్శాధిష్ఠానౌ అనిర్ణీతౌ పక్షప్రతిపక్షౌ ప్రకరణమ్**–ఆ ప్రకరణం యొక్క చిన్త అంటే జిజ్ఞాస. నిర్ణయించేంతవరకు చేసే సమీక్ష. **విమర్శాత్ ప్రభృతి ప్రాఙ్నిర్ణయాత్ సమీక్షణం చిన్తా.** ఈ హేతువు రెండు పక్షాలనీ ప్రవర్తింపజేసి ఏ ఒక్కదాన్ని నిర్ణయించడానికి సమర్థము కాదని భాష్యము. (**అయం హేతురుభౌ పక్షౌ ప్రవర్తయన్నన్య తరస్య నిర్ణయాయ న ప్రకల్పతే** (న్యా.భా. 1-2-7) అని న్యాయభాష్యం వివరిస్తుంది.

4. అసిద్ధః–సాధ్యావిశిష్టః సాధ్యత్వాత్ సాధ్యసమః 1-2-8 అని న్యాయసూత్రం –దీనికే సాధ్యసమము, అసిద్ధమని పేర్లు–సాధ్యసమము అంటే **యథా సాధ్యే అనిశ్చితః తథా పక్షే–ప్యనిశ్చితః హేతుః సాధ్యసమః** అనే వివరణ నుండి సాధ్యంలోవలెనే పక్షంలో కూడా నిశ్చయింపబడని హేతువు సాధ్యసమము–దీనికి భాష్యంలో **'ఛాయా ద్రవ్యం గతిమత్త్వాత్'** అనేది ఉదాహరణ ఇచ్చారు–(నీడ ద్రవ్యమే, గమనము ఉన్నందున అని దీని అర్థం).

ఈ హేతువులోనే ఆశ్రయాసిద్ధి, స్వరూపాసిద్ధి అనే దోషాలు చెప్పబడినాయని వార్తికకారుల వివరణ.

(1) ఆశ్రయాసిద్ధి – వేరొక ప్రదేశంలో కనిపిస్తుంది కాబట్టి నీడ, గమనము గలది అని ఎవరైనా వేరొక ప్రదేశంలో కనబడడమనే హేతువుతో నీడ గమనము గలిగిన్నదన్న దాన్ని సాధించగోరితే ఆ హేతువు ఆశ్రయాసిద్ధము–ముందు నీడ ద్రవ్యమని సిద్ధిస్తే గమనము గలగడం సిద్ధిస్తుంది. అదే సిద్ధించలేదు కాబట్టి ఆశ్రయాసిద్ధి.

(2) స్వరూపాసిద్ధి – నీడ ద్రవ్యము, గమనము గలది కాబట్టి అని అంటే ద్రవ్యమని ఎట్లా సాధిస్తున్నామో (ఎలా సాధ్యమో) గమనము కూడా సాధ్యమే. ఇది స్వరూపాసిద్ధి.

(3) అన్యథాసిద్ధి – నీడ వేరేచోట కనిపించడం గమనం వల్లనే కాక వేరొక రకంగా సిద్ధిస్తుంది. కాబట్టే ఆ హేతువు గమనాన్నే సాధించలేదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ మూడింటిలో –

పక్షము నిశ్చయింపబడకపోతే **ఆశ్రయాసిద్ధి** అనే దోషము

లింగము నిశ్చయింపబడకపోతే **స్వరూపాసిద్ధి** అనే దోషము

వ్యాప్తి నిశ్చయింపబడకపోతే **వ్యాప్యత్వాసిద్ధి** అనే దోషము

అనిశ్చయమంటే సందేహము గానీ అభావనిశ్చయము గానీ కావచ్చు. పక్షము విషయములో సందేహమున్నా, పక్షమే లేదన్న నిశ్చయమున్నా ఆశ్రయాసిద్ధి. ఇలాగే మిగిలినవి.

5. కాలాత్యయాపదిష్టః – కాలాతీతము లేదా బాధితమని దీనికి పేరు–ఏ కాలంలో హేతువును ప్రదర్శిస్తారో అది కాలాన్ని దాటి ఉండడం. శబ్దము నిత్యము, సంయోగముచేత తెలిసేది కాబట్టి అని హేతువును చెప్పినపుడు ఏ సమయములో చెబుతారో ఆ సమయంలో సంయోగము లేదు కాబట్టి కాలాతీతమని భాష్య, వార్తికాలలో స్పష్టము. ఇక నవీనులు సందేహముతో కూడిన కాలాన్ని దాటేది కాబట్టి కాలాతీతమని చెబుతారు. అంతేగాక అనుమానము బలము లేనిదై వేరే ప్రమాణము బలమైనదైనా ఆ హేతువు బాధితము.

మూలము :– (1) తత్ర అసిద్ధః–త్రివిధః, ఆశ్రయాసిద్ధః, స్వరూపాసిద్ధః, వ్యాప్యత్వాసిద్ధః–ఇతి ।

(అ) ఆశ్రయాసిద్ధః : యథా–గగనారవిందం సురభి, అరవిందత్వాత్ సరోజారవిందవత్ । (అత్ర) గగనారవిందం–ఆశ్రయః । సతు నాస్త్యేవ ।

(ఆ) స్వరూపాసిద్ధః: యథా–శబ్దః–అనిత్యః, చాక్షుషత్వాత్, ఘటవత్। అత్ర చాక్షుషత్వం హేతుః । స చ శబ్దే నాస్త్యేవ, తస్య శ్రావణత్వాత్।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(ఇ)వ్యాప్యత్వాసిద్ధః తు ద్వివిధః। ఏకః వ్యాప్తిగ్రాహకప్రమాణాభావాత్, అపరః ఉపాధిసద్భావాత్। తత్ర ప్రథమో యథా–యత్ సత్ తత్ క్షణికం, యథా జలధరః, సన్–చ శబ్దాదిః। న చ సత్వక్షణికత్వయోః వ్యాప్తి గ్రాహకం ప్రమాణమస్తి । సోపాధికతయాత్వస్య వ్యాప్యత్వాసిద్ధౌ–ఉచ్యమానాయాం క్షణికత్వం–అభ్యుపగతం స్యాత్, ద్వితీయో యథా–క్రత్వన్తర్వర్తినీ హింసా అధర్మ సాధనం, హింసాత్వాత్। క్రతుబాహ్యహింసావత్। అత్ర–అధర్మ సాధనత్వే హింసాత్వం న ప్రయోజకమ్। కిన్తు–నిషిద్ధత్వమేవ ప్రయోజకమ్, ఉపాధిరితి యావత్। తథాహి–సాధ్య వ్యాపకత్వే సతి సాధనావ్యాపక ఉపాధిరితి–ఉపాధిలక్షణమ్। తచ్చ– అస్తి నిషిద్ధత్వే। నిషిద్ధత్వం హి సాధ్యస్య వ్యాపకమ్। యతః–యత్ర యత్ర– అధర్మ సాధనత్వం తత్ర తత్ర నిషిద్ధత్వం–ఇతి । ఏవం సాధనం హింసాత్వం న వ్యాప్నోతి నిషిద్ధత్వమ్। న హి యత్ర యత్ర హింసాత్వం తత్ర తత్ర నిషిద్ధత్వం, యజ్ఞీయహింసాయాం నిషిద్ధత్వాభావాత్। తదేవం నిషిద్ధత్వస్య – ఉపాధేః సద్భావాత్ । అన్యప్రయుక్తవ్యాప్యుపజీవి హింసాత్వం వ్యాప్యత్వాసిద్ధమేవ ।

తాత్పర్యము :– ఈ హేత్వాభాసాలలో అసిద్ధమనేది మూడు విధాలు (1) ఆశ్రయాసిద్ధము (2) స్వరూపాసిద్ధము (3) వ్యాప్యత్వాసిద్ధము అని.

(1) ఆశ్రయాసిద్ధము:–పక్షము సిద్ధించనపుడు ఆశ్రయాసిద్ధము. ఉదా॥ గగనారవిందము (ఆకాశపుష్పము) సుగంధము గలది. అరవిందము కాబట్టి. సరోజారవిందమువలె. ఈ ఉదాహరణంలో గగనారవిందము ఆశ్రయము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ గగనారవిందమే లేనిది కాబట్టి పక్షమైన గగనారవిందమనేది లేదు కాబట్టి ఆశ్రయాసిద్ధము. ఆకాశంలో అరవిందమనేది సుగంధము కలదా లేదా అన్న ప్రశ్నే ఉదయించదు. ఆకాశంలో అరవిందము ఉండదు కాబట్టి.

(2) స్వరూపాసిద్ధము:-హేతువు సిద్ధించనపుడు స్వరూపాసిద్ధము. ఉదా॥ శబ్దము అనిత్యము. కంటికి కనిపించేది (చాక్షుషము) కాబట్టి ఘటము లాగా. ఈ ఉదాహరణంలో శబ్దము ఘటంలాగా కనిపించేది కాబట్టి అనిత్యము అని సాధించబోగా, హేతువుగా వాడబడిన చాక్షుషత్వమనేది యుక్తం కాదు. శబ్దము వినబడేదే కాని కనబడేది కాదు కదా ! ఈ హేతువు స్వరూపాసిద్ధమనే హేత్వాభాసము.

(3) వ్యాప్యత్వాసిద్ధము :- వ్యాప్తి సిద్ధించనపుడు వ్యాప్తత్వాసిద్ధము. ఇది రెండు రకాలు-(1) వ్యాప్తిని గ్రహించే ప్రమాణాలు లేకపోవడం వలన ఏర్పడే వ్యాప్యత్వాసిద్ధము (2) ఉపాధి (ప్రయోజకము) ఉండడం వలన ఏర్పడే వ్యాప్తత్వాసిద్ధము. అదెలాగంటే.

1. ఏది ఉనికి గలదో అది క్షణికము. మేఘము లాగా. శబ్దము మొదలైనవి ఉనికి గలదే కనుక క్షణికము.

ఈ ఉదాహరణంలో శబ్దము అనిత్యమని సాధించదలిచారు. కాని ఉనికి గలిగి ఉండడం, క్షణికమవడమనే రెండింటి మధ్య వ్యాప్తిని గ్రహించే ప్రమాణాలు లేవు. వ్యాప్తి ఉండవచ్చేమోనన్న సందేహముంటే, సందిగ్ధవ్యాప్తి అనేది వ్యాప్తి లేకపోవడంతో సమానము. సత్త్వమును సోపాధికహేతువని సాధించడానికి ఏదైనా ఉపాధిని గ్రహించవచ్చు కదా ! సత్త్వమనే దానికి ఉత్పత్తిమత్త్వాన్ని ఉపాధిగా గ్రహించవచ్చు. ఏది ఉత్పన్నమై ఉనికి గలదో అది క్షణికమని అపుడు వ్యాప్తిని చెప్పవచ్చు కదా ! అని సందేహించవచ్చు. దానికి సమాధానంగా కేశవమిశ్రులు సోపాధికహేతువుగా వ్యాప్యత్వాసిద్ధమనే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ హేతువును గ్రహిస్తే, సాధ్యమైన 'క్షణికత్వము' అంగీకరింపబడాల్సి వస్తుంది అని వివరించారు.

2. రెండవ వ్యాప్యత్వాసిద్ధమనే హేత్వాభాసము ఉపాధి ఉండడం వల్ల సిద్ధిస్తుంది. అదెలాగంటే–

క్రతువులోని హింస అధర్మాన్ని కలిగిస్తుంది. (ప్రతిజ్ఞ)

హింస కాబట్టి (హేతువు)

క్రతువు బయట చేయబడే హింసవలెనే (ఉదాహరణము)

ఈ ఉదాహరణంలో అధర్మాన్ని కలిగించడంలో హింస ప్రయోజకం కాదు. నిషిద్ధత్వం (నిషేధింపబడడం) ప్రయోజకం. అంటే ఉపాధి అన్నమాట. ప్రతిచోటా హింస అధర్మాన్ని కలుగజేయదు. నిషేధింపబడిన హింస అధర్మాన్ని కలుగజేస్తుంది అని 'నిషిద్ధత్వ' మనే దానిని ఉపాధిగా గ్రహిస్తాం కనుక 'హింస కాబట్టి' అనే హేతువు సోపాధికహేత్వాభాసము.

ఉపాధి :– 'సాధ్యవ్యాపకత్వే సతి సాధనావ్యాపకః ఉపాధిః' అని దీని లక్షణము అంటే సాధ్యము ఉన్న చోట తప్పక ఉంటూ, హేతువు ఉన్నచోట తప్పక ఉండనిదన్నమాట.

ఉదాహరణము: క్రతువులోని హింస అధర్మాన్ని కలిగిస్తుంది, హింస కనుక, అనే దానిలో 'నిషేధించబడిన'దైతే హింస అధర్మాన్ని కలుగజేస్తుంది అని ఉపాధిని చూసాము. ఈ 'నిషేధింపబడి ఉండడమ'నే ఉపాధి, సాధ్యము ఉన్నచోటల్లా ఉండేది. హింస 'అధర్మాన్ని సాధిస్తుంది' అనే దానిని సాధించాలి కదా ! అదే సాధ్యం. కేవలం హింస అధర్మాన్ని కలిగించదు. కాని క్రతువులోని నిషిద్ధహింస అధర్మాన్ని కలుగజేస్తుంది' అన్న ఉపాధితో–హేతువు సాధ్యము ఉన్నచోట ఉన్నట్లే–ఎక్కడ ఎక్కడ అధర్మాన్ని కలిగించేది ఉంటుందో అక్కడ నిషేధింపబడి ఉంటుంది అన్నది సరైనదే. అంటే ఏది అధర్మాన్ని కలిగిస్తుందో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అది నిషేధింపబడి ఉంటుంది అన్నది సక్రమమే. ఇది **సాధ్యవ్యాపకత్వం**- కాని 'ఎక్కడెక్కడ హింస ఉంటుందో అక్కడ నిషేధింపబడి ఉండడం' ఉంటుందన్నది లేదు. ఎందుకంటే క్రతువులోని హింస నిషేధింపబడలేదు కనుక ఆ హింస అధర్మాన్ని సాధించదు. ఈ విధంగా హేతువుకు **'సాధన-అవ్యాపకత్వం'** ఉంది. ఈ రెండూ కలది ఉపాధి. అలాంటి ఉపాధి గల హేతువు సోపాధిక వ్యాప్యత్వాసిద్ధమనే హేత్వాభాసము.

ప్రస్తుతోదాహరణంలో నిషిద్ధత్వమనే ఉపాధి ఉన్నందువల్ల, వేరొకదానికై ప్రయోగించిన వ్యాప్తిని ఆశ్రయించిన 'హింసాత్వం' అనే హేతువు వ్యాప్యత్వాసిద్ధము.

వివరణ :- వాస్తవానికి ఉపాధి అంటే - తన చేరువలోనున్న దానికి తాత్కాలికంగా తన ధర్మాలను సంక్రమింపజేసేది. స్ఫటికం దగ్గర ఎర్రని పుష్పాన్ని ఉంచినట్లయితే ఆ ఎర్రని పుష్పము తాను స్ఫటికం దగ్గర ఉన్నంత కాలం, తన ధర్మమైన ఎరుపుదనాన్ని స్ఫటికానికి సంక్రమింపజేసినట్లు కనిపిస్తుంది. కాబట్టి ఎర్రని పుష్పమే ఉపాధి. ఉప=సమీపవర్తిని, ఆధత్తే=సంక్రామయతి కనుక ఉపాధి అని దీనిని వివరించవచ్చు.

2. సాధ్యవిపర్యయవ్యాప్తో హేతుః-విరుద్ధః। స యథా-శబ్దో నిత్యః కృతకత్వాత్-గగనవత్ ।

కృతకత్వం హి సాధ్యనిత్యత్వవిపరీత-అనిత్యత్వేన వ్యాప్తమ్। యత్ కృతకం తత్-అనిత్యమేవ । న నిత్యమ్-ఇతి-అతః విరుద్ధం కృతకత్వమ్ ।

విరుద్ధహేత్వాభాసము: సాధ్యము కంటే వేరైన దానితో ఎప్పుడూ కలిసి ఉండే హేతువు విరుద్ధము. ఉదాహరణము-

శబ్దము నిత్యము, కృత్రిమం కనుక - ఆకాశం వలె.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ ఉదాహరణంలో ఒకడు 'ఆకాశం కృత్రిమం కాబట్టి నిత్యము, అలాగే శబ్దము కూడా' అని శబ్దము నిత్యమనే దానిని సాధించాలనుకున్నాడు. కాని తను ప్రయోగించిన హేతువు 'కృతకత్వము' అనేది నిత్యమనే సాధ్యాన్ని సాధించదు. దానికి విపరీతమైన (భిన్నమైన) అనిత్యత్వమును సాధిస్తుంది. ఎందుకంటే అది అనిత్యత్వముతో కలిసి ఉంటుంది. ఏది కృత్రిమమో అది అనిత్యమే కాని నిత్యం కాదు కదా ! కాబట్టి ఇలాంటి హేతువు విరుద్ధము.

3. సవ్యభిచారః అనైకాంతికః । సః ద్వివిధః-సాధారణః అసాధారణశ్చేతి । తత్ర పక్షసపక్షవిపక్షవృత్తిః సాధారణః । యథా నిత్యః శబ్దః ప్రమేయత్వాత్ । అత్ర ప్రమేయత్వం హేతుః-నిత్యానిత్యవృత్తిః । యస్సపక్షాత్ విపక్షాచ్చ వ్యావృత్తః పక్షే ఏవ వర్తతే సః-అసాధారణః । యథా భూః-నిత్యా గంధవత్త్వాత్ । గంధవత్త్వం హి సపక్షాత్-నిత్యాత్, విపక్షాత్-అనిత్యత్వాచ్చ వ్యావృత్తం భూమాత్రవృత్తి ।

అనైకాంతిక హేత్వాభాసము (సవ్యభిచారమని దీనికే పేరు) : ఒకే చోటికి నియతమై ఉండకపోవడం, ఈ ధర్మాన్ని కలిగిన హేతువు సవ్యభిచార లేదా అనైకాన్తిక హేత్వాభాసమనబడును - ఇది సాధారణము, అసాధారణము అని రెండు విధాలు.

1) సాధారణమంటే పక్షంలో, సపక్షంలో, విపక్షంలో ఉండే హేతువు. ఉదా ॥ శబ్దము నిత్యము, ప్రమేయము (యథార్థంగా తెలియదగినది) కాబట్టి-

ఈ ఉదాహరణంలో యథార్థంగా తెలియదగినది కాబట్టి శబ్దము నిత్యము అని సాధించడం కుదరదు. ఎందుకంటే 'యథార్థంగా తెలియదగినదిగా ఉండడమనేది నిత్యమైనా, అనిత్యమైనా సమానమే. ఈ రెండింటిలో ఉండేది కాబట్టి ప్రమేయత్వమనే హేతువు సాధారణ-అనైకాంతిక హేతువు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

2) సపక్షములో, విపక్షంలో కూడా ఉండనిది అసాధారణ. అనైకాంతిక హేతువు అంటే పక్షములో మాత్రమే ఉండేది. ఉదా॥ భూమి నిత్యము, గంధము గలది కనుక అనే వాక్యంలో గంధము గలిగి ఉండడం ద్వారా భూమి నిత్యమని సాధించదలిచారు. కానీ గంధము గలది భూమి తప్ప వేరొకటి ఏదీ లేదు– అంటే భూమి అనే పక్షంలో తప్ప, గంధం గలిగి ఉండడమనేది ఏ ఇతర ఉదాహరణంలోనూ (సపక్షం) అనిత్యమైన విపక్షంలోనూ ఉండదు. కనుక అసాధారణ–అనైకాంతిక హేత్వాభాసము.

సవ్యభిచార హేత్వాభాసములో హేతువు ఒకచోట గాక ఇతరచోట్లలో అన్నింటికీ వర్తించడం (వ్యభిచారం) వలన వ్యాప్తికి ప్రతిబంధక మేర్పడుతుంది. దీనిలో చూపిన వ్యాప్తి అప్రామాణికమని తెలిసిపోతుంది.

4) ప్రకరణసమస్తు స ఏవ యస్య సాధ్యవిపరీతసాధకం హేత్వన్తరం విద్యతే । యథా

శబ్దః అనిత్యః, నిత్యధర్మరహితత్వాత్
శబ్దః నిత్యః, అనిత్యధర్మరహితత్వాత్ – ఇతి
అయమేవ సత్ప్రతిపక్ష ఇతిచోచ్యతే ।

ప్రకరణ సమహేత్వాభాసము : తాను సాధించే దానికి (సాధ్యానికి) వ్యతిరేకమును సాధించే వేరొక హేతువు గల హేతువు ప్రకరణసమము.

ఉదా॥ శబ్దము అనిత్యము నిత్యము అను ధర్మము లేనందువల్ల అను అనుమాన ప్రయోగములో హేతువు బలమైనది కాదు. ఎందుకంటే ఈ హేతువుచేత శబ్దము అనిత్యమని సాధించినట్లే వేరే హేతువుచేత శబ్దము నిత్యమని సాధించవచ్చు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉదా ॥ శబ్దము నిత్యము.

అనిత్యమనే ధర్మము లేనందువల్ల.

ప్రకరణసమమే సత్ప్రతిపక్షమనబడుతుంది.

5. కాలాత్యయాపదిష్టః – పక్షే ప్రమాణాంతరావధృతసాధ్యాభావః-హేతుః– బాధితవిషయః కాలాత్యయాపదిష్టః ఇతి చోచ్యతే । యథా–అగ్నిః అనుష్ణః – కృతకత్వాత్–జలవత్–అత్ర కృతకత్వస్య హేతోః–సాధ్యం–అణుష్ణత్వమ్ । తదభావః ప్రత్యక్షేణ–ఏవ-అవధారితః । స్పార్శనప్రత్యక్షేణైవ–ఉష్ణత్వోపలంభాత్ ।

ఇతి వ్యాఖ్యాతమనుమానమ్

కాలాత్యయాపదిష్టము–తాను సాధించుదాని (సాధ్యాన్ని) అభావము పక్షములో వేరొక ప్రమాణముచే నిశ్చయింపబడినపుడు ఆ హేతువు బాధితమని కాలాత్యయాపదిష్టమనీ అనబడుతుంది.

ఉదా॥అగ్ని ఉష్ణము లేనిది కృత్రిమము కనుక (కార్యము గనుక) జలము వలె ఈ ఉదాహరణంలో కృత్రిమము గనుక అనే హేతువు చేత సాధించదలిచింది అగ్ని వేడిగా ఉండదనే విషయాన్ని. కాని, వేడిగా ఉంటుందన్నది ప్రత్యక్షంగా నిశ్చయించబడేప్పుడు హేతువు (అనుమాన ప్రయోగము) అనవసరము. తాకి చూడడం చేత అగ్ని వేడిగా ఉంటుందని తెలుస్తుంది కదా !

ఈ విధంగా వేరొక ప్రమాణం వలన దేని అభావము సిద్ధించవచ్చో అలాంటి సాధ్యాన్ని సాధించడానికి చెప్పే హేతువు బాధితము.

కాలాత్యయాపదిష్టము అనగా తగిన కాలము గడిచిన తరువాత చెప్పబడిన హేతువు.

అనుమానము వ్యాఖ్యానింపబడింది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉపమానమ్

మూలము :- అతిదేశవాక్యార్థస్మరణసహకృతం గోసాదృశ్యవిశిష్టపిండ జ్ఞానం-ఉపమానమ్ । యథా-గవయం- అజాతన్నపి నాగరికో 'యథా గౌస్తథా గవయ' ఇతి వాక్యం కుతశ్చిత్-ఆరణ్యకాత్ పురుషాత్-శ్రుత్వా వనం గతో వాక్యార్థం స్మరన్ యదా గోసాదృశ్యవిశిష్టం పిండం పశ్యతి, తదా తద్వాక్యార్థ స్మరణసహకృతం గోసాదృశ్యవిశిష్టపిండజ్ఞానం-ఉపమానమ్ । ఉపమితి కరణత్వాత్। గోసాదృశ్యవిశిష్టపిండజ్ఞానానంతరం 'అసౌ గవయశబ్దవాచ్యః పిండ' ఇతి సంజ్ఞాసంజ్ఞిసంబంధ ప్రతీతిః=ఉపమితిః । సైవ ఫలమ్। ఇదన్తు ప్రత్యక్షానుమాన-అసాధ్య ప్రమాసాధకత్వాత్ ప్రమాణాన్తర ముపమానమస్తి । వ్యాఖ్యాతముపమానమ్.

ఉపమాన ప్రమాణము

తాత్పర్యము :- వాక్యము యొక్క అర్థాన్ని స్మరించుటలో కూడినది, గోవుతో పోలికగల ఒకానొక వస్తువు ఇది అన్న రూపంలోనున్న జ్ఞానము ఉపమానము. ఉదా।। గవయముంటుంది అని ఏదో ఒక 'ఆరణ్యక (అరణ్యములో ఉండే) పురుషుని నుండి విని తాను వనానికి వెళ్ళి గోవువలె గవయముంటుందన్న వాక్యం యొక్క అర్థాన్ని స్మరిస్తూ గోవువలె పోలిక గల జంతువుని చూచినపుడు అతనికి ఆ వాక్యార్థ స్మరణతో కూడి, గోవుతో పోలికలు గల జంతువిది యన్న జ్ఞానం కలుగుతుంది. ఇది ఉపమానము. ఉపమితిని కలుగజేసేది కాబట్టి. ఇలా తెలుసుకున్న తరువాత ఇది గవయ' మని అనదగిన జంతువ'ని సంజ్ఞా-సంజ్ఞి సంబంధ (పేరు మరియు ఆ పేరు గల దాని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మధ్యలోని సంబంధము) జ్ఞానము కలుగుతుంది. ఇది ఉపమితి. ఈ ఉపమితే ఉపమానం యొక్క ఫలము.

ప్రత్యక్షముచే, అనుమానముచే సాధ్యము కాని యథార్థానుభవాన్ని కలుగజేసేది కాబట్టి ఉపమానము వేరొక ప్రమాణంగా అంగీకరించాలి.

ఉపమానము : ఉప సమీపం మీయతే ఇతి ఉపమానమ్-సాదృశ్య ప్రధానమైనది- ప్రత్యక్షంగా గానీ అనుమానం ద్వారా గానీ తెలియని దానిని యథార్థంగా తెలియజేస్తుంది. కాబట్టి ఉపమానాన్ని కూడా ప్రమాణమన్నారు. దీని ద్వారా కలిగే జ్ఞానము ఉపమితి. గోవులాగా ఉండేది గవయమని ఎవరో ఆటవికుడు చెబితే విని నాగరికుడెవరైనా అడవిలోకి వెళ్ళినపుడు గోవులాగా ఉండే జంతువును చూసి 'ఇది గయవమన్నమాట' అని నిశ్చయించుకుంటే ఆ నిశ్చయము ఉపమితి. దీనిని కలిగించేది ఉపమానము. ఇందులో సంజ్ఞ (పదము) సంజ్ఞి (పదముచే తెలిసే పదార్థము) రెంటిమధ్య సంబంధము అనే మూడూ ముఖ్యము. గోవులాంటి జంతువు ప్రత్యక్షంగానే ఉన్నప్పటికీ అది గవయమనే జ్ఞానం కలగడానికి ప్రత్యక్షప్రమాణం కరణం కాదు. ఆటవికుడు చెప్పిన వాక్యాన్ని స్మరించి, పోలికను గుర్తుంచుకొని గవయమని తెలుసుకోవడం అనుమానం ద్వారా కూడా కాదు. ఎందుకంటే లింగపరామర్శ అనుమానమన్న లక్షణాన్ననుసరిస్తే, ఇక్కడ వ్యాప్తిబలంతో సాధ్యాన్ని సాధించగలలింగమే లేదు. మాటిమాటికీ రెండు కలిసి ఉండడాన్ని చూసిన వానికి వ్యాప్తిజ్ఞానం కలుగుతుంది కానీ మొదటిసారి చూసేవానికి కాదు- పోనీ **'యత్ర యత్ర గోసాదృశ్యం తత్ర గవయశబ్దవాచ్యత్వం'** (ఎక్కడ గోవుతో పోలిక ఉంటుందో అది గవయమనాలి) అంటే దానికి దృష్టాన్తము ఉండదు. గవయమనేదే పక్షమైనది కాబట్టి. ఇక్కడ గోసాదృశ్యమనే హేతువు కేవలవ్యతిరేకి అవుతుంది. అనుమానానికి కావలసిన అన్వయవ్యతిరేకి కాదు -

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అయం పిండఃగవయశబ్ద వాచ్యః (ఈ జంతువును గవయము అనాలి) **గోసాదృశ్యాత్** (గోవుతో పోలిక ఉన్నందున)

యత్ర యత్ర గోసాదృశ్యం తత్ర తత్ర గయవశబ్దవాచ్యత్వం (గోవుతో పోలిక ఉన్నదల్లా గవయమనబడాలి) యథా-?(అన్వయంలో హేతువు లేదు)

యత్ర యత్ర గోసాదృశ్యాభావఃతత్ర గవయపదవాచ్యత్వాభావఃః (గోవుతో పోలిక లేనిది గవయవమనబడరాదు) యథా కుక్కురే. (వ్యతిరేకంలో హేతువు ఉన్నది) ఉదా॥ కుక్క-

ఉపమానంవలన కలిగే జ్ఞానమైన ఉపమితి వ్యాప్త్యాదిజ్ఞానం లేకుండానే కలుగుతుంది. కాబట్టి అనుమితి కాదని, పదజ్ఞానంవల్ల కలుగదు కాబట్టి శాబ్దమూ కాదని ముక్తావళి వ్యాఖ్యానమైన దినకరిలో వివరించబడడం గమనార్హం-(కారికావళి (ముక్తావళి) దినకరి పేజి.355)

ఉపమానము వ్యాఖ్యానించబడింది

శబ్దఃః

మూలము :- ఆప్తవాక్యం శబ్దఃః । ఆప్తస్తు యథార్థభూతస్యార్థస్య-ఉపదేష్టా। వాక్యన్తు ఆకాంక్షా-యోగ్యతా-సన్నిధిమతాం పదానాం సమూహఃః । అత ఏవ 'గౌరశ్వఃః పురుషో హస్తీ' తి పదాని న వాక్యం, పరస్పరాకాంక్షా విరహాత్ । 'అగ్నినా సించేది' తి న వాక్యం యోగ్యతా విరహాత్ । న హి అగ్నిసేకయోఃః పరస్పరాన్వయ యోగ్యతా-అస్తి-తథాహి-అగ్నినేతి తృతీయయా సేకరూపకార్యం ప్రతి కరణత్వం-అగ్నేః ప్రతిపాదితమ్ । న చాగ్నిఃః సేకే కరణీభవితుం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యోగ్యః । కార్యకారణ భావలక్షణ సంబంధే-అగ్ని సేకయోః-అయోగ్యత్వాత్-అగ్నినా సించేదితి న వాక్యమ్ । ఏవం-ఏకైకశః ప్రహరే ప్రహరే-అసహోచ్చరితాని 'గాం, ఆనయ' ఇత్యాది పదాని న వాక్యమ్ । సత్యామపి పరస్పరాకాంక్షాయాం సత్యామపి పరస్పరాన్వయయోగ్యతాయాం పరస్పరసన్నిహితాని పదాని తాన్యేవ వాక్యమ్ । యథా 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' ఇత్యాది । యథా చ 'నదీతీరే పంచ ఫలాని సన్తి' ఇతి । యథా చ తాన్యేవ 'గామానయ' ఇత్యాది పదాని-అవిలంబితోచ్చరితాని ।

శబ్ద ప్రమాణము

తాత్పర్యము :- ఆప్తవాక్యము శబ్దము. ఆప్తుడంటే యథార్థమైన విషయాన్ని చెప్పేవాడు. వాక్యమంటే ఆకాంక్ష, యోగ్యత, సన్నిధి గల పదముల సమూహము. కనుక-'గోవు, అశ్వము, పురుషుడు, హస్తి' అని అంటే ఆ పదాలు వాక్యం కావు. పరస్పర ఆకాంక్ష వానికి లేదు కదా ! అలాగే 'అగ్నితో తడపవలెను' అన్నది వాక్యం కాదు. యోగ్యత లేనందువలన-అగ్నికి, తడపడానికి పరస్పరము అన్వయము గల యోగ్యత లేదు- అదెలాగంటే- 'అగ్నినా, అన్న పదంలోని తృతీయావిభక్తిచేత సేక (తడపడం)' అనే కార్యానికి అగ్ని కరణమని ప్రతిపాదింపబడింది. (తృతీయావిభక్తి కర్తృకర్మార్థంలో కరణార్థంలోనూ వస్తుందని కర్తృకరణయోః తృతీయా అనే వ్యాకరణసూత్రం ద్వారా తెలుస్తుంది) కానీ, తడపడంలో అగ్ని కరణం కావడానికి వీలులేదు. అగ్ని, తడపడం అనే రెండూ కార్యము, కారణము అను సంబంధము గలిగి ఉండడానికి యోగ్యములు కావు. కనుక 'అగ్నిచే తడపవలెను' అన్నది వాక్యం కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అలాగే, ఒకటొకటిగా గంటగంటకు విడివిడిగా ఉచ్చరింపబడిన 'గోవును' 'తీసుకొనిరా!' అన్న పదాలు వాక్యం కావు. పరస్పరాకాంక్ష ఉన్నప్పటికీ, పరస్పర యోగ్యత ఉన్నప్పటికీ పరస్పర సాన్నిధ్యము (ఒకదానితో ఒకటి కలిసి ఉండడం) లేదు.

ఆకాంక్ష, యోగ్యత, సన్నిధి గల పదాలే **వాక్యము**. 'జ్యోతిష్టోమముతో యజించాలి, అన్నది వాక్యము', అలాగే నదీతీరంలో ఐదు ఫలాలున్నాయి అన్నది వాక్యము. అలాగే కలిపి ఒక్కమారుగా వ్యవధానం లేకుండా గోవును తీసుకురా అని పలికినపుడు అన్నది వాక్యము.

నను-అత్రాపి న పదాని సాకాంక్షాణి కిన్తు-అర్థాః । ఫలాదీనాం- ఆధేయానాం తీరాది-ఆధార-ఆకాంక్షితత్వాత్ । న చ విచార్యమాణేఽర్థాః అపి సాకాంక్షాః । ఆకాంక్షాయాః ఇచ్ఛాత్మకత్వేన చేతనధర్మత్వాత్ ।

(ఆశంక) కానీ, ఈ వాక్యాల్లో కూడా పదాలు ఆకాంక్ష గలవి కావు. అర్థాలే ఆకాంక్ష గలవి. ఫలము మొదలైన ఆధేయాలకు తీరము మొదలైన వానితో ఆకాంక్ష ఉన్నది కదా ! ఆలోచిస్తే, అర్థాలు కూడా ఆకాంక్షగలవి కావు. ఆకాంక్ష అనేది కోరిక అనే రూపంలో ఉంటుంది కాబట్టి చైతన్యము యొక్క ధర్మమే కదా !

సత్యమ్, అర్థాః-తావత్ స్వపదశ్రోతరి- అన్యోన్యాకాంక్షా-జనకత్వేన సాకాంక్షా ఇత్యుచ్యన్తే । తద్ద్వారేణ తత్ప్రతిపాదకాని పదాన్యపి సాకాంక్షాణి ఇతి-ఉపచర్యన్తే। యద్వా-పదాన్యేవ-అర్థాన్ ప్రతిపాద్య-అర్థాన్తర విషయ- ఆకాంక్షా జనకాని-ఇతి-ఉపచారాత్ సాకాంక్షాణి । ఏవం-అర్థాః సాకాంక్షాః పరస్పరాన్వయయోగ్యాః ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తద్ద్వారేణ పదాన్యపి పరస్పరాన్వయయోగ్యాని ఇత్యుచ్యతే ।

నిజమే। తమను ఉచ్చరించే పదాలను వినే వానిలో అన్యోన్యాకాంక్షను కలిగించడంవల్ల అర్థాలు సాకాంక్షాలు అనబడతాయి. ఈ అర్థాలద్వారా, ఈ అర్థాలను ప్రతిపాదించే పదాలు కూడా సాకాంక్షాలు అని లక్షణం ద్వారా చెప్పబడతాయి. వేరొకవిధంగా చూస్తే, పదాలే ఆయా అర్థాలను ప్రతిపాదించి వేరొక అర్థానికి చెందిన ఆకాంక్షను కలిగింపజేసేవి అనే ఉపచారము (లక్షణ) వల్ల ఆకాంక్షగలవి. ఈ విధంగా, అర్థాలు ఆకాంక్షగలవి, పరస్పరము అన్వయించు యోగ్యత గలవి. వీటి ద్వారా పదాలు కూడా పరస్పరము అన్వయించు యోగ్యత గలవి అని అనబడతాయి.

సన్నిహితత్వం తు పదానాం-ఏకేనైవ పుంసా-అవిలంబేన-ఉచ్చరితత్వమ్। తచ్చ సాక్షాదేవ పదేషు సంభవతి, న-అర్థద్వారా। తేన- అయమర్థః సంపన్నః । అర్థప్రతిపాదనద్వారా శ్రోతుః పదాన్తరవిషయాం- అర్థాన్తరవిషయాం వా-ఆకాంక్షాం జనయతాం ప్రతీయమానపరస్పరాన్వయయోగ్య-అర్థప్రతిపాదకానాం సన్నిహితానాం పదానాం సమూహో వాక్యమ్ ।

సన్నిహితంగా ఉండడమంటే ఒకే వ్యక్తిచే వ్యవధిలేకుండా పదాలు ఉచ్చరింపబడడం. అది సాక్షాత్తు పదాలలో సంభవిస్తుంది. అర్థాల ద్వారా కాదు. కాబట్టి చివరకు తేలిందేమంటే అర్థాన్ని ప్రతిపాదించడం ద్వారా వినేవానికి వేరొక పదానికి చెందిన లేదా వేరొక అర్థానికి చెందిన ఆకాంక్షను కలిగించేవి, స్పష్టమైన పరస్పర అన్వయమునకు తగిన అర్థాన్ని ప్రతిపాదించేవి, సన్నిహితమైనవి అయిన పదాల సమూహమే వాక్యము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పదం చ వర్ణసమూహః । సమూహశ్చ-అత్ర-ఏకజ్ఞానవిషయీభావః-ఏవం చ వర్ణానాం క్రమవతాం-ఆశు తరవినాశిత్వేన-ఏకదా-అనేక వర్ణానుభవ-అసంభవాత్ పూర్వపూర్వవర్ణాన్-అనుభూయ-అన్త్యవర్ణశ్రవణకాలే పూర్వ పూర్వానుభవజనిత సంస్కారసహకృతేన-అన్త్యవర్ణసంబంధేన పద వ్యుత్పాదన సమయాగ్రహానుగ్రహీతేన శ్రోత్రేణ-ఏకదైవ సదసదనేక వర్ణావగాహినీ పదప్రతీతిః-జన్యతే । సహకారిదార్ఢ్యాత్, ప్రత్యభిజ్ఞావత్ । ప్రత్యభిజ్ఞాప్రత్యక్షో హి-అతీతాపి-పూర్వావస్థా స్ఫురత్యేవ। తతః పూర్వపూర్వ పదానుభవజనితసంస్కారసహకృతేన - అన్త్యపదవిషయేణ శ్రోత్రేణ- ఇంద్రియేణ పదార్థప్రత్యయాను- గృహీతేన -అనేక పదావగాహినీ వాక్యప్రతీతిః క్రియతే ।

ఇక-పదమంటే వర్ణముల సమూహము-సమూహమంటే ఇక్కడ ఒకే జ్ఞానంలో విషయవమడం. పదము ఉచ్చరింపబడినపుడు అందులోని వర్ణాలు క్రమమును కలిగి ఉచ్చరింపబడి, వేరొక వర్ణము ఉచ్చరింపబడునపుడావర్ణము త్వరగా నశించు ధర్మము గలదిగా ఉంటుంది. ఒకేసారి అనేక వర్ణములు అనుభవింపబడడం సంభవించదు. అందుకనే, ముందున్న వర్ణములు అనుభవింపబడి చివరివర్ణమును వినేటప్పుడు ముందు కలిగిన అనుభవం వలన ఏర్పడిన సంస్కారముతో కూడి చివరివర్ణము యొక్క సంబంధంతో పదముల వ్యుత్పత్తిసమయంలో గల జ్ఞానంతో తగిన చెవి ద్వారా ఒకేసారి అన్నిరకాల వర్ణాలను తెలిసే పదజ్ఞానము కలుగుతుంది.

ఈ పదముల జ్ఞానము, సహకరించే వాని బలము వలన ప్రత్యభిజ్ఞలో జ్ఞానము కలుగునట్లు కలుగుతుంది. ప్రత్యభిజ్ఞా ప్రత్యక్షంలో గడిచినదైననూ పూర్వావస్థ స్ఫురిస్తుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తరువాత, ముందున్న పదముల అనుభవం వల్ల కలిగిన సంస్కారముతో కూడి, చివరిపదమును విషయముగా గల శ్రోత్రేంద్రియము పదార్థ జ్ఞానముతో కూడి అనేకపదములను కలుపుకొనిన వాక్యజ్ఞానము కలుగుతుంది.

వివరణ :- ఈ సిద్ధాంతం ప్రకారం, ఉచ్చారణ సమయంలో ప్రతివర్ణము శ్రోత మనస్సులో తన సంస్కారాన్ని కలిగిస్తుంది. తరువాత నశిస్తుంది. ఇలా అన్ని వర్ణాలూ ఉచ్చరింపబడి, తమ సంస్కారాన్ని కలిగించి, నశించినాక చివరివర్ణము ఉచ్చరింపబడిన తరువాత, దాని సంస్కారముతో కలుపుకొని మనస్సు అన్నివర్ణముల సంస్కారాన్ని స్మరించుకుంటుంది. దీనితో శ్రోత తాను విన్నదాని జ్ఞానాన్ని పొందుతాడు. ఈ జ్ఞానం అతని మనస్సులో పూర్వమునుండే ఉంటుంది.

ప్రత్యభిజ్ఞలో-తాను పూర్వమే తెలుసుకొనిన వ్యక్తిని తాత్కాలికంగా మరిచినవాడు అతనిని స్మరింపజేసే కారకాలు ఉన్నప్పుడు ఆ వ్యక్తి ఫలానా అని తెలుసుకుంటాడు. ఇలా తెలిసిన దానిని మరిచి మళ్ళీ కారక సహాయంతో తెలుసుకోవడం ప్రత్యభిజ్ఞ- 'సోఽయం దేవదత్తః' (అతడే ఈ దేవదత్తుడు) అనే ఉదాహరణంలో పూర్వమెప్పుడో తెలిసినవ్యక్తి, ప్రస్తుతము తెలిసిన వ్యక్తి ఒకడే అని తెలుసుకోవడం జరిగింది. ఇదే ప్రత్యభిజ్ఞ. పరస్పరము అన్వయించని వర్ణాలసమూహము ఒకే జ్ఞానాన్ని కలిగించలేదు. కనుక, కేవలము వర్ణాల సమూహము పదం కాదు. ఒకే జ్ఞానంలో విషయమయ్యే వర్ణముల సమూహము పదమనబడును. ఇదే భావాన్ని 'సమూహశ్చ-ఏక జ్ఞాన విషయీభావః' అనే వాక్యం తెలుపుతుంది.

ప్రత్యభిజ్ఞా :- మాధవాచార్యులు సర్వదర్శనసంగ్రహంలో ప్రత్యభిజ్ఞను వివరిస్తూ **ప్రతిసంధానేన అభిముఖీభూతే వస్తుని జ్ఞానం ప్రత్యభిజ్ఞా** (సర్వదర్శన సంగ్రహం, ఆనందాశ్రమ సిరీస్ పూజి.75) అని స్పష్టం చేశారు. క్లుప్తంగా ప్రత్యభిజ్ఞ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అంటే గుర్తుపట్టడం. భూతకాలిక అనుభవానికి, వర్తమానానుభవానికి మధ్య స్మృతిద్వారా సమన్వయమే. ప్రత్యభిజ్ఞ-'సోఽయం దేవదత్తః- వాడే ఈ దేవదత్తుడు' అని ఒక వ్యక్తిని గుర్తుపట్టినపుడు ఆ జ్ఞానం ప్రత్యభిజ్ఞ-గతంలో చూసిన, తెలిసినవ్యక్తిని చాలాకాలం తర్వాత చూసి గుర్తుపట్టినపుడు ' ఆ వ్యక్తే ఇతను' అని గతానుభవానికి, ప్రస్తుతానుభవానికి మధ్య గుర్తు చేసుకోవడమనే ప్రక్రియద్వారా సంధానమేర్పడుతుంది. మనస్సు ఈ అనుభవాలన్నింటినీ కూర్చుకొని సమన్వయించగలదు-పదాలు ఉచ్చరింప బడినపుడు, వాక్యం ఉచ్చరింపబడ్డప్పుడు అన్నింటినీ కూర్చుకొని పదం యొక్క అర్థాన్ని, వాక్యం యొక్క అర్థాన్ని తెలుసుకోగలదు.

మూలము :- తదిదం వాక్యమాప్తపురుషేణ ప్రయుక్తం సత్ శబ్దనామకం ప్రమాణమ్ । ఫలంత్వస్య వాక్యార్థజ్ఞానమ్ । తచ్చ-ఏతత్-శబ్ద లక్షణం ప్రమాణం లోకే వేదే చ సమానమ్ । లోకే తు-అయం విశేషః యః కశ్చిదేవాప్తో భవతి న సర్వః । అతః కించిదేవ లౌకికం వాక్యం ప్రమాణం యత్-ఆప్తవక్తృకమ్। వేదే తు పరమాప్తశ్రీమహేశ్వరేణ కృతం సర్వమేవ వాక్యం ప్రమాణమ్। సర్వస్యైవ-ఆప్తవాక్యత్వాత్ ।

తాత్పర్యము :- ఈ వాక్యము ఆప్తుడైన పురుషునిచే ప్రయోగింపబడినదై శబ్దమనుపేరుగల ప్రమాణమగును. దీని ఫలము వాక్యార్థజ్ఞానము. శబ్దమనే ప్రమాణం లోకవ్యవహారములోనైనా, వేదములోనైనా సమానమే. వ్యవహారములోనైతే ఎవరో ఒకరు తప్ప అందరూ ఆప్తులు కారు. కాబట్టి, ఆ ఆప్తుడు చెప్పిన ఏదో ఒక లౌకికమైన వాక్యమే ప్రమాణమవుతుంది. కానీ వేదంలో పరమాప్తుడైన శ్రీపరమేశ్వరునిచే సృజింపబడిన వాక్యములన్నీ ప్రమాణమవుతాయి. ఆ వాక్యాలన్నీ ఆప్తుని వాక్యాలైనందున ప్రమాణము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆప్తుడు :- **'ఆప్తాః ఖలు సాక్షాత్కృతధర్మాణః'** అని న్యాయభాష్యం (2-1-69) సత్యాన్ని సాక్షాత్కరించుకున్నవారు లేదా యథార్థాన్ని పొందేవారు ఆప్తులు. వారే యథార్థ వక్తలు. నిజాన్ని చెప్పేవారే ఆప్తులన్నమాట. అందరిపట్ల దయ గలిగి, నిజాన్ని చెప్పాలనుకునేవారు ఆప్తులు. ఏది విడిచిపెట్టాలో ఎలా విడిచిపెట్టాలో, దేనిని ఎలా గ్రహించాలో దయతో చెప్పేవారు అన్న భావము న్యాయభాష్యంలో చూడవచ్చు. (న్యా.భా. 2-1-69)

మూలము :- వర్ణితాని చత్వారి ప్రమాణాని। ఏతేభ్యః-అన్యత్-న-ప్రమాణమ్। ప్రమాణస్య సతః-అత్రైవ- అంతర్భావాత్।

తాత్పర్యము :- ఈ విధంగా నాలుగు ప్రమాణాలు వర్ణింపబడ్డాయి. ఈ నాలిగింటికంటే వేరైనది ప్రమాణము కాదు. ఇతరశాస్త్రాల్లో చెప్పబడిన ఇతరప్రమాణాలు ఈ నాలుగు ప్రమాణాలలోనే అంతర్భవిస్తాయి. కాబట్టి ఇవి తప్ప వేరేది ప్రమాణం కాదు.

అర్థాపత్తిః

మూలము :- నను-అర్థాపత్తిః పృథక్ ప్రమాణమస్తి। అనుపపద్యమానార్థ దర్శనాత్ తదుపపాదకీభూతార్థాంతరకల్పనం-అర్థాపత్తిః। తథాహి "పీనో దేవదత్తో దివా న భుంక్తే" ఇది దృష్టే శ్రుతే వా రాత్రిభోజనం కల్ప్యతే। దివా-అభుంజానస్య పీనత్వం రాత్రిభోజనమన్తరేణ నోపపద్యత ఇతి। అతః పీనత్వ-అన్యథానుపపత్తి ప్రసూతా-అర్థాపత్తిరేవ రాత్రిభోజనే ప్రమాణమ్। తచ్చ ప్రత్యక్షాధిభ్యో భిన్నమ్। రాత్రిభోజనస్య ప్రత్యక్షాద్యవిషయత్వాత్।

తాత్పర్యము :- (ఆశంక) అర్థాపత్తి అనే వేరొక ప్రమాణమున్నది కదా! (వాస్తవముతో) సరిపోని విషయాన్ని చూచి, దానిని ప్రతిపాదించే వేరొక

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అర్థాన్ని కల్పించడం-అర్థాపత్తి. ఉదాహరణానికి 'లావుగా నున్న దేవదత్తుడు పగలు భుజించడు' అనే వాక్యమును విన్నా, అతనిని చూచినా రాత్రి భుజిస్తాడనేది కల్పించబడుతుంది. పగలు భుజించనివాడు లావుగానే ఉండడమనేది రాత్రి భుజించడం వలన తప్ప కుదరదు. కనుక లావుగా ఉండడం వేరొక విధంగా కుదరదను దాని నుండి కలిగే అర్థాపత్తియే రాత్రి భోజనంలో ప్రమాణం। ఇది ప్రత్యక్షము మొ॥వాని కంటే వేరు. రాత్రి భోజనము ప్రత్యక్షము మొదలైన వానికి విషయము (తెలియబడేది) కాదు కదా !

మూలము :- నైతత్ । రాత్రిభోజనస్య-అనుమానవిషయత్వాత్ । తథాహి- అయం దేవదత్తో రాత్రౌ భుంక్తే, దివా-అభుంజానత్వే సతి పీనత్వాత్ । యస్తు రాత్రౌ న భుంక్తే నాసౌ దివా-అంభుజానత్వే సతి పీనః, యథా దివారాత్రౌ- అభుంజానః-న-పీనః । న చాయం తథా । తస్మాన్న తథా । ఇతి కేవల వ్యతిరేకానుమానేనైవ రాత్రిభోజనస్య ప్రతీయమానత్వాత్ కిమర్థం-అర్థాపత్తిః కల్పనీయా।

తాత్పర్యము :- (సమాధానము) రాత్రి భోజనమును తెలుసుకోవడానికి అర్థాపత్తి ప్రమాణమవసరం లేదు. రాత్రి భోజనము అనుమానము ద్వారా తెలుస్తుంది కనుక 'ఈ దేవదత్తుడు రాత్రి భుజిస్తాడు. పగలు భుజించకపోయినప్పటికీ లావుగానే ఉన్నందువల్ల - రాత్రి భుజించనివాడు పగలు కూడా భుజించకుండానే లావుగా ఉండలేడు - పగలూ రాత్రీ భుజించని వాడు లావుగా లేనట్లు. దేవదత్తుడు అలా లేడు. కనుక దేవదత్తుడు రాత్రి భుజించనివాడు కాడు' అనే రీతిగానున్న కేవల వ్యతిరేక అనుమానం ద్వారా రాత్రి భోజనము తెలియబడుతున్నందువల్ల అర్థాపత్తి నెందుకు కల్పించడము?

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అభావ ప్రమాణమ్

మూలము :- నను-అభావాఖ్యమపి పృథక్ ప్రమాణమస్తి। తచ్చ-అభావగ్రహణాయ-అంగీకార్యమ్। తథాహి। ఘటాద్యనుపలబ్ధ్యా ఘటాద్యభావః - నిశ్చీయతే । అనుపలబ్ధిశ్చ-ఉపలబ్ధేరభావః-ఇతి-అభావప్రమాణేన ఘటాద్య భావః-గృహ్యతే ।

తాత్పర్యము :- (ఆశంక) ప్రమాణము వీటన్నింటికంటే వేరుగానున్నది. అభావాన్ని గ్రహించేందుకు అభావప్రమాణమును అంగీకరించాలి. అదెలా అంటే- ఘటము మొ॥న పదార్థాలు లభించినందుచేత ఆ పదార్థాల అభావము నిశ్చయింపబడుతుంది. అనుపలబ్ధి అంటే ఉపలబ్ధి అభావము (లభించక పోవడము) ఈ విధంగా ఆభావమనే ప్రమాణముచే ఘటము మొదలైన వాని అభావము గ్రహించబడుతుంది.

మూలము :- నైతత్-యది-అత్ర ఘటః-అభవిష్యత్, తర్హి భూతలం-ఇవ- అద్రక్ష్యత్-ఇత్యాది తర్కసహకారిణా అనుపలంభసనాథేన ప్రత్యక్షేణ-ఏవ- అభావగ్రహణాత్ ।

తాత్పర్యము :- (సమాధానము) అభావమనే ప్రమాణాన్ని అంగీకరించాలన్నది అయుక్తము, ఇక్కడ ఘటము ఉన్నట్లయితే భూతములాగానే కనిపించి ఉండేది' అన్న తర్కమునకు సహకరించునది, అనుపలబ్ధి (లభించకపోవుట)తో కూడినది అయిన ప్రత్యక్షముతోనే అభావమును గ్రహించేటప్పుడు అభావమనే ప్రమాణాన్ని స్వీకరించడం వ్యర్థం.

మూలము :- నను-ఇంద్రియాణి సంబద్ధార్థగ్రాహకాణి । తథాహి-ఇంద్రియాణి వస్తుప్రాప్యప్రకాశకారీణి జ్ఞానకారణత్వాత్,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆలోకవత్ । యద్వా-చక్షుఃశ్రోత్రే వస్తుప్రాప్యప్రకాశకారిణీ బహిరింద్రియత్వాత్ త్వగాదివత్ । త్వగాదీనాన్తు- ప్రాప్య ప్రకాశకారిత్వం ఉభయవాదిసిద్ధమేవ। న చ-ఇంద్రియాభావయోః సంబంధః-ఆస్తి। సంయోగసమవాయౌ హి సంబంధౌ। న చ తౌ తయోః స్తః। ద్రవ్యయోరేవ సంయోగ ఇతి నియమాత్। అభావస్య చ ద్రవ్యత్వాభావాత్। అయుతసిద్ధత్వాభావాత్-న సమవాయోఽపి।

తాత్పర్యము :- (ఆశంక) ఇంద్రియాలు తమతో సంబంధమున్న విషయాలనే గ్రహింపజేసేవి కదా ! అదెలా అంటే-

ఇంద్రియాలు వస్తువును చేరి ప్రకాశింపజేస్తాయి, జ్ఞానమును కలిగించేవి కాబట్టి వెలుతురువలె,

లేదా -

కన్ను, చెవి వస్తువును చేరి ప్రకాశింపజేస్తాయి బహిరింద్రియాలు కాబట్టి చర్మము మొ।।వాని వలె. చర్మమును ఇంద్రియము మొ।।నవి వస్తువుతో సంబంధము గలిగినప్పుడే దాని జ్ఞానాన్ని కలుగజేస్తాయన్నది రెండు పక్షములకూ సమ్మతమే. ఇంద్రియానికి, అభావానికి మధ్య సంబంధమే లేదు. సంబంధములంటే సంయోగము కానీ, సమవాయము కానీ రెండే. ఇంద్రియానికి, అభావానికి మధ్య ఈ రెండు సంబంధాలూ లేవు. సంయోగ సంబంధము రెండు ద్రవ్యములమధ్యనే ఉంటుందన్నది నియమము. ఇక్కడ అభావము ద్రవ్యము కాదు. ఇక సమవాయసంబంధముంటుందా అంటే అది అయుతసిద్ధముల (విడిపోయి ఉండనివి) మధ్య ఉండేది. ఇంద్రియము అభావము అయుతసిద్ధములు కావు, కాబట్టి వాటి మధ్య సమవాయము కూడా సంబంధము కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- విశేషణవిశేష్యభావశ్చ సంబంధ ఏవ న భవతి। భిన్నోభయాశ్రితైకత్వాభావాత్। సంబంధో హి సంబంధిభ్యాం భిన్నో భవతి తదాశ్రితశ్చ, ఏకశ్చ। యథా భేరీదణ్డయోః- సంయోగః। స హి భేరీదండాభ్యాం భిన్నః, తదుభయాశ్రితశ్చ, ఏకశ్చ। న చ విశేషణవిశేష్యభావస్తథా । తథా హి- దండపురుషయోః విశేషణవిశేష్యభావో న తాభ్యాం భిద్యతే । న హి దండ్య విశేషణత్వం-అర్థాంతరం, నాపి పురుషస్య విశేష్యత్వమ్। అపితు స్వరూపమేవ। అభావస్యాపి విశేషణత్వాత్ విశేష్యత్వాచ్చ। న చాభావే కస్యచిత్పదార్థస్య ద్రవ్యాద్యన్యతమత్వస్య సంభవః। తస్మాద్భావస్య స్వోపరక్తబుద్ధి జనకత్వం యత్-స్వరూపం-తదేవ విశేషణత్వం, న తు తత్-అర్థాన్తరమ్।

తాత్పర్యము :- విశేషణవిశేష్య భావము (విశేషమునకు విశేష్యమునకు మధ్య నున్న సంబంధము) సంబంధమే కాదు. తనకంటే భిన్నము కాదు, రెంటినీ ఆశ్రయించి ఉండనిదీ కాదు, ఒకటే కాదు. సంబంధమనేది ఆ సంబంధము గలిగిన రెండు పదార్థాల కంటే భిన్నము, వాటి నాశ్రయించునది, ఏకముగా ఉంటుంది. ఉదాహరణానికి భేరి, కర్ర వీని సంయోగమును పరిశీలిస్తే రెండింటి సంయోగము (1) భేరి, దండము అనే రెండింటి కంటే భిన్నము (2) ఆ రెండింటిని ఆశ్రయించుకొని ఉన్నది (3) తాను ఒక్కటే.

విశేషణమునకు విశేష్యమునకు మధ్య నున్న సంబంధమిలాంటిది కాదు. అదెలా అంటే-(దండీ పురుషః=దండము గల పురుషుడు అనే ఉదాహరణంలో దండము విశేషణము, పురుషుడు విశేష్యము వీటిని పరిశీలిస్తే ఇలా తెలుస్తుంది)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

1) దండానికి, పురుషునికి మధ్యనున్న సంబంధము విశేషణవిశేష్యభావ మంటే అది వాటికంటే భిన్నము కాదు.

2) దండానికి వేరొక అర్థము విశేషణత్వము కాదు. అలాగే పురుషునికి విశేష్యమగుట వేరొక అర్థం కాదు. స్వరూపమే.

అభావము విశేషణము, విశేష్యము కూడా అవుతుంది. అభావములో ద్రవ్యము మొదలైన వాటిలో ఒకటైన పదార్థమేది సంభవించదు. కాబట్టి, భావపదార్థానికి స్వరూపంగా గల ధర్మమేదీ ఉందో 'తనతో సంబంధము గల పదార్థానికి చెందిన జ్ఞానాన్ని కలుగజేయడమనేది-అదే విశేషణత వేరొక అర్థం కాదు.

మూలము :- ఏవం వ్యాపకత్వకారణత్వాదయః-అపి-ఊహ్యాః । స్వప్రతిబద్ధ బుద్ధిజనకత్వస్వరూపమేవ వ్యాపకత్వం-అగ్న్యాదీనామ్। కారణత్వమపి కార్యానుకృత-అన్వయవ్యతిరేకి స్వరూపమేవ తంత్వాదీనామ్, న త్వర్థాన్తరమ్ । అభావస్యాపి వ్యాపకత్వాత్ కారణత్వాచ్చ । న హ్యభావే సామాన్యాదిసంభవః ।

తాత్పర్యము :- ఇలాగే వ్యాపకత్వ, కారణత్వ మొ॥న భావాలు ఊహింపబడాలి (వ్యాప్యవ్యాపకభావము, కార్యకారణభావము మొ॥నవని అర్థము) అగ్ని వ్యాపకము, ధూమము వ్యాప్యము (అనుమాన ప్రకరణంలో చూడండి) అన్న చోట అగ్ని వ్యాపకము అంటే - తనతో నిరంతరము కూడి ఉండే దాని జ్ఞానాన్ని కలుగజేయడమనే స్వరూపమే. అలాగే 'కారణత్వం' అంటే దారము మొ॥ వానికి కార్యముతో సంబంధము గలిగి అన్వయవ్యాప్తిని, వ్యతిరేక వ్యాప్తిని కలిగి ఉండు స్వరూపమే. వేరొక అర్థము కాదు. అభావము కూడా వ్యాపకము కావచ్చు. కారణమూ కావచ్చు. కానీ అభావములో జాతి (సామాన్యము) మొదలైనవి ఉండవు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- తదేవం విశేషణవిశేష్యభావః-న విశేషణ-విశేష్యస్వరూపాభ్యాం భిన్నః। నాపి-ఉభయాశ్రితః। విశేషణే విశేషణ భావమాత్రస్య సత్త్వాత్, విశేష్యభావస్య-అభావత్ విశేష్యే చ విశేష్యభావమాత్రస్య సత్త్వాత్, విశేషణభావస్య- అభావాత్ । నాపి-ఏకః । విశేషణం చ విశేష్యం చ తయోః-భావః ఇతి ద్వంద్వాత్పరం శ్రూయామాణో భావశబ్దః ప్రత్యేకం-అభిసంబధ్యతే-తథా చ విశేషణభావో విశేష్యభావశ్చేతి ద్వౌ-ఏతౌ । ఏకశ్చ హి సంబంధః । తస్మాత్ విశేషణవిశేష్యభావో న సంబంధః । ఏవం వ్యాప్యవ్యాపకభావాదయోఽపి । సంబంధశబ్దప్రయోగస్తు-ఉభయనిరూపణీయత్వసాధర్మ్యేణ-ఉపచారాత్ । తథా చ - అసంబద్ధస్య-అభావస్య-ఇంద్రియేణ గ్రహణం న సంభవతి।

తాత్పర్యము :- ఈ విధంగా-విశేషణవిశేష్యభావమనేది విశేషణ స్వరూపము కంటే విశేష్యస్వరూపము కంటే వేరు కాదు. విశేషణవిశేష్యముల రెండింటిలో ఆశ్రయించి ఉండినది కాదు. విశేషణములో విశేషణభావము మాత్రమే ఉంటుంది, విశేష్య భావము ఉండదు. అలాగే విశేష్యములో విశేష్యభావము మాత్రమే ఉంటుంది. విశేషణభావము ఉండదు. ఇక విశేష విశేష్యభావము ఒకటా? అంటే కాదు. విశేషణం మరియు విశేష్యము అని రెండింటి భావము అను ద్వంద్వసమాసము చివరలో వినిపించు భావమనే పదము ప్రత్యేకముగా రెండింటితో సంబంధము గలది. అపుడు విశేషణభావము, విశేష్యభావము అనే రెండు అని అర్థమేర్పడును. సంబంధము ఒకటే కదా కావలసినది. కనుక విశేషణవిశేష్యభావము సంబంధము కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇలాగే వ్యాప్యవ్యాప్యకభావము మొదలైన సంబంధాలు కూడా సంబంధాలే కావు. వ్యాప్య వ్యాపకము మొదలైన రెంటిచే నిరూపింపబడుట అనే సమానధర్మము ఉండడం చేత సంబంధమనే శబ్దము అప్రధానంగా వాడబడింది. ఇంద్రియములు తమతో సంబంధమున్న వాటిని గ్రహించునన్న నియమము ఉండుట వలన-అవి తమతో సంబంధములేని అభావాన్ని గ్రహించడం కుదరదు-కనుక గ్రహించే వేరే ప్రమాణాన్ని ఊహించాలి.

మూలము :- సత్యమ్, భావావచ్ఛిన్నత్వాత్-వ్యాప్తేః-భావం ప్రకాశయత్- ఇంద్రియం ప్రాప్తమేవ ప్రకాశయతి । న తు-అభావమపి । అభావం ప్రకాశయత్ -ఇంద్రియం విశేషణ-విశేష్యభావముఖేన-ఏవ-ఇతి సిద్ధాంతః । అసంబద్ధాభావగ్రహే -అతిప్రసంగదోషస్తు విశేషణతయా-ఏవ-నిరస్తః । సమశ్చ పరమతే।

తాత్పర్యము :- అది నిజమే । వ్యాప్తి భావపదార్థాలకు పరిమితమైనందున భావపదార్థాన్ని ప్రకాశింపజేసే ఇంద్రియము సంబంధము గలదాన్నే ప్రకాశింప జేస్తుంది. అభావాన్ని కూడా ప్రకాశింపజేయదు. అభావాన్ని ప్రకాశింపచేసే ఇంద్రియం మాత్రం విశేషణ విశేష్య భావము ద్వారానే అనేది (న్యాయ) సిద్ధాంతము-సంబంధము లేని అభావమును ఇంద్రియాలు గ్రహిస్తాయంటే అతి ప్రసంగమనే దోషము రావచ్చని మీరన్నది ఇంతకుముందు విశేషణత అనే సంబంధంతోనే ఖండింపబడింది. అయినా ఈ దోషము ఇతర మతాలలో కూడా సమానమే కదా !

మూలము:- యత్రోభయోః సమో దోషః పరిహారోఽపి వా సమః।

నైకః పర్యనుయోక్తవ్యస్తాదృగర్థవిచారణే ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- రెండు పక్షాలలో దోషము గాని, దాని పరిహారము గాని సమానమైనప్పుడు అలాంటి అర్థాన్ని గూర్చి విచారించేటప్పుడు ఏదో ఒక పక్షాన్ని మాత్రమే నిందించరాదు. ఏ ఇంద్రియము అభావాన్ని గ్రహిస్తుందంటే అది అసంబద్ధ అభావాన్ని గ్రహించడమే అవుతుంది. ఏ సంబంధమూ లేకుండా ఇంద్రియము అభావాన్ని గ్రహిస్తుందంటే ఏ వస్తువును గ్రహించడానికైనా ఏ సంబంధమూ అవసరం లేదు. అపుడు అతిప్రసంగమనే దోషము వస్తుంది. ఇది పూర్వపక్షము. ఇంద్రియము అభావాన్ని గ్రహించేటప్పుడు సంబంధమేదీ లేదంటే కదా అతిప్రసంగదోషము. కాని న్యాయమతంలో విశేషణవిశేష్య భావసంబంధాన్ని ఒప్పుకోవడం వల్ల ఈ దోషం రాదు అని నైయాయికుల సమాధానం. అయినా కూడా అసంబంద్ధార్థ గ్రహణమనే దోషమలాగే ఉంటుందని పూర్వపక్షం వాళ్ళంటే ఈ దోషము వాళ్ళ సిద్ధాంతములోనూ ఉంటుంది. అదెలాగంటే-వాళ్ళు చెప్పినట్లుగా అభావాన్ని ప్రమాణంగా గ్రహించినా- ఆ ప్రమాణంతో అభావాన్ని గ్రహించేటప్పుడు ఏ సంబంధాన్ని చెప్పాలి? సంయోగసంబంధము కానీ, సమవాయసంబంధము కానీ కుదరదు. ఏ సంబంధము లేకుండానే అభావప్రమాణంతో అభావమును గ్రహిస్తామంటే అదే 'అసంబద్ధార్థ గ్రహణమనే' దోషము కదా ! మీరు దీనికి ఏ సమాధానము చెప్తారో దానినే ఇక్కడ కూడా సమాధానంగా గ్రహించాలి అని కేశవమిశ్రులు ముగించారు.

ప్రామాణ్యవాదః - ప్రామాణ్యవాదము

మూలము :- ఇదమిదానీం నిరూప్యతే । జలాదిజ్ఞానే తస్య ప్రామాణ్యమవధార్య కశ్చిత్-జలాదౌ ప్రవర్తతే। కశ్చిత్తు సందేహాదేవ ప్రవృత్తః ప్రవృత్త్యుత్తరకాలే జలాది ప్రతిలంభే సతి ప్రామాణ్యమవధారయతి-ఇతి వస్తుగతిః ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- ఇది ఇప్పుడు నిరూపించబడుతుంది. (ప్రమాణాలను వివరించిన తరువాత ఇప్పుడు వాటి ప్రామాణ్యము వివరింపబడుతుంది). నీరు మొ।।న వాటి జ్ఞానము కలిగిన తరువాత దాని ప్రామాణ్యమును నిశ్చయించుకొని ఎవడైనా నీరు మొ।।న వాటిలో ప్రవర్తిస్తాడు. మరొకడు సందేహముతోనే ముందు ప్రవర్తించి తరువాత నీరు మొ।।నవి దొరకగా ప్రామాణ్యాన్ని నిశ్చయించుకుంటాడు అనేది సామాన్యంగా జరిగేది.

మూలము :- అత్రకశ్చిదాహ-ప్రాగేవ ప్రవృత్తేః ప్రామాణ్యమవధార్య పురుషః ప్రవర్తతే స్వత ఏవ ప్రామాణ్యావధారణాత్ । అస్యార్థః- యేనైవ యత్-జ్ఞానం గృహ్యతే తేనైవ తద్గతం ప్రామాణ్యమపి । నతు జ్ఞానగ్రాహకాత్-అన్యత్- జ్ఞానధర్మస్య ప్రామాణ్యస్య గ్రాహకమ్ । తేన జ్ఞానగ్రాహకాతిరిక్తానపేక్షత్వమేవ స్వతస్త్వం ప్రామాణ్యస్య । జ్ఞానం చ ప్రవృత్తేః పూర్వమేవ గృహీతమ్ । కథమన్యథా ప్రామాణ్య-అప్రామాణ్య సందేహః స్యాత్ ।అనధిగతే ధర్మిణి సందేహానుదయాత్। తస్మాత్-ప్రవృత్తేః పూర్వమేవ జ్ఞాతతాన్యథానుపపత్తిప్రసూతయా అర్థాపత్త్యా జ్ఞానే గృహీతే జ్ఞానగతం ప్రామాణ్యమపి అర్థాపత్త్యైవ గృహ్యతే । తతః పురుషః ప్రవర్తతే । న తు ప్రథమం జ్ఞానమాత్రం గృహ్యతే । తతః ప్రవృత్త్యుత్తరకాలే ఫలదర్శనేన జ్ఞానస్య ప్రామాణ్యం-అవధార్యతే -ఇతి ।

తాత్పర్యము:-ఈ విషయంలో ఒకరు ఇలా అంటున్నారు (భాట్టమీమాంసకులు) - ప్రవర్తించే కంటే ముందే ప్రామాణ్యాన్ని నిశ్చయించుకొని తరువాతనే పురుషుడు (వ్యక్తి) ప్రవర్తిస్తాడు. ఎందుకంటే ఈ ప్రామాణ్యమును నిశ్చయించు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కోవడం తనంతట తానుగా జరుగుతుంది (స్వతః). వీని భావమిది దేనిచేత ఒక వస్తువు యొక్క జ్ఞానము గ్రహింపబడునో దానిచేతనే ఆ వస్తువుయొక్క ప్రామాణ్యము కూడా గ్రహింపబడుతుంది. జ్ఞానమునకు ధర్మమైన ప్రామాణ్యాన్ని గ్రహింపజేసేది జ్ఞానమును గ్రహింపజేసే దానికంటే వేరు కాదు. ఇందువలన, జ్ఞానమును గ్రహింపజేసే వానికంటే వేరైన దానిని ఆపేక్షించకపోవడమే ప్రామాణ్యము తనకు తానుగా (స్వతః) జరుగుట అనేది. జ్ఞానమైతే ప్రవర్తించే కంటే ముందే గ్రహింపబడింది. లేకపోతే ప్రామాణ్యమా-అప్రామాణ్యమా అన్న సందేహమెలా కలుగుతుంది? ధర్మముగలది (ధర్మి) తెలియనపుడు సందేహము కలుగదు కదా ! కనుక ప్రవర్తించేకంటే ముందే జ్ఞాతతా (తెలియబడుట) అనేది వేరే దానిచే తెలియబడనందువలన దాని నాశ్రయించిన అర్థాపత్తిచేత జ్ఞానము గ్రహింపబడగా, అర్థాపత్తిచేతనే జ్ఞానంలోని ప్రామాణ్యము కూడా గ్రహింపబడును. తరువాత పురుషుడు ప్రవర్తిస్తాడు. అంతేకానీ, ముందు జ్ఞానము కేవలముగా గ్రహింపబడి, తరువాత దాని ఫలితాన్ని చూసి జ్ఞానముయొక్క ప్రామాణ్యం నిశ్చయింపబడుతుందన్నది సరైన భావము కాదు.

మూలము :- అత్రోచ్యతే-జ్ఞాతతాన్యథానుపపత్తిప్రసూతయా-అర్థాపత్త్యా జ్ఞానం గృహ్యతే-ఇతి యదుక్తం, తదేవ వయం న మృష్యామహే । తయా ప్రామాణ్యగ్రహస్తు దూరత ఏవ । తథాహి-ఇదం కిల పరస్య-అభిమతమ్ । ఘటాదివిషయే జ్ఞానే జాతే మయా జ్ఞాతోఽయం ఘటః ఇతి ఘటస్య జ్ఞాతతా ప్రతి సంధీయతే । తేన జ్ఞానే జాతే మయా నామ కశ్చిద్ధర్మో జాత ఇత్యనుమీయతే। స చ జ్ఞానాత్-పూర్వం-అజాతత్వాత్, జ్ఞానే జాతే చ జాతత్వాత్ అన్వయ వ్యతిరేకాభ్యాం జ్ఞానేన జన్యతే-ఇతి-అవధార్యతే । ఏవం చ జ్ఞానజన్యః-అసౌ- జ్ఞాతతా నామ ధర్మో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జ్ఞానమన్తరేణ నోపపద్యతే । కారణాభావే కార్యానుదయాత్। తేన అర్థాపత్త్యా స్వకరణం జ్ఞానం జ్ఞాతతయా ఆక్షిప్యత ఇతి ।

న చైతద్యుక్తమ్ । జ్ఞానవిషయతాతిరిక్తాయా జ్ఞాతతాయాः అభావాత్।

తాత్పర్యము :- (సమాధానము) జ్ఞాతత అనేది వేరే దానిచే కుదరనందువల్ల కలిగిన అర్థాపత్తిచే జ్ఞానం గ్రహింపబడుననన్నదే మేము ఒప్పుకోము. ఇక అర్థాపత్తి ప్రామాణ్యమును గ్రహించడమనేది దూరమే ! ఇతరులు ప్రామాణ్యాన్ని గూర్చి అభిప్రాయపడింది ఇదే కదా ! (మీమాంసకుల అభిప్రాయము) ఘటము మొదలైన వాని జ్ఞానము కలిగినపుడు. ఈ ఘటము నాచే తెలియబడినది' అని ఘటముయొక్క తెలియబడినది అను భావము కూడా కలుగుతుంది. దానిచేత, జ్ఞానము కలిగినపుడు జ్ఞాతత అనే ధర్మమొకటి కలిగినదని అనుమానింపబడుతుంది. ఈ ధర్మము జ్ఞానముకంటే ముందు పుట్టనందున, జ్ఞానము కలిగిన తరువాత కలిగినందున అన్వయవ్యతిరేకాల చేత జ్ఞానముతో పుట్టునని నిశ్చయింపబడుతుంది. ఈ విధంగా జ్ఞానముచేత కలిగే ఈ 'జ్ఞాతత' అనే ధర్మము జ్ఞానము లేకుండా కుదరదు. కారణము లేనప్పుడు కార్యము కలుగదు కదా ! కనుక, అర్థాపత్తిచేత, తనకు కారణమైన జ్ఞానాన్ని జ్ఞాన కారణమైన జ్ఞాతత ఆక్షేపిస్తుంది. (జ్ఞాతత తనకు కారణమైన జ్ఞానాన్ని అర్థాపత్తి ద్వారా ఆక్షేపిస్తుంది) ఇది మీమాంసకుల మతము. **నచైతత్-యుక్తమ్। జ్ఞాన విషయతాతిరిక్తాయాः జ్ఞాతతాయా అభావాత్** అని నైయ్యాయికులు దీనిని ఖండించుచున్నారు-జ్ఞానంలో విషయమగుట అనే దానికంటే విడిగా జ్ఞాతత అనేదే లేదు కాబట్టి ఈ సిద్ధాంతము తప్పు అని దీని అర్థము.

మూలము :- నను జ్ఞానజనితజ్ఞాతతాధారత్వమేవ హి ఘటాదేः జ్ఞానవిషయత్వమ్ । తథాహి న తావత్-తాదాత్మ్యేన విషయతా ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విషయవిషయిణోః- ఘటతజ్జ్ఞానయోః-తాదాత్మ్యానభ్యుపగమాత్, తదుత్పత్త్యా తు విషయత్వే ఇంద్రియాదేరపి విషయత్వాపత్తిః ఇంద్రియాదేరపి తస్య జ్ఞానస్య-ఉత్పత్తేః। తేన-ఇదమనుమీయతే- జ్ఞానేన ఘటే కించిత్ జనితం, యేన ఘటః-ఏవ తస్య జ్ఞానస్య విషయః-న-అన్యః, ఇత్యతో విషయత్వాన్యథానుపపత్త్యా- అర్థాపత్త్యైవ జ్ఞాతతా సిద్ధిః। న తు ప్రత్యక్షమాత్రేణ।

తాత్పర్యము :- (ఆశంక) ఘటము మొ।।నవి జ్ఞానంలో విషయం కావడం (తెలియబడడం) అంటే జ్ఞానమునుండి ఏర్పడిన జ్ఞాతత (తెలియబడినదను స్థితికి)కు ఆధారమవ్వడమే. తాదాత్మ్యమనే సంబంధంచేత జ్ఞానంలో విషయమవడం (విషయతా) కుదురుతుందా అంటే కుదరదు. ఎందుకంటే ఘటము అనే విషయానికి, ఘటజ్ఞానమనే విషయికి మధ్య తాదాత్మ్యమనే సంబంధము అంగీకృతము కాదు. జ్ఞానాన్ని కలిగించడం వలన జ్ఞాతత అనేది విషయమవుతుందంటే జ్ఞానాన్ని కలిగించే ఇంద్రియము మొదలైనవి కూడా విషయము కావలసివస్తుంది. ఇంద్రియములు మొ।।వాని నుండి కూడా జ్ఞానము ఉత్పన్నమవుతుంది. దీనిచే ఈ విధంగా అనుమానింపబడుతుంది. (జ్ఞానములో ఘటము తప్ప వేరొకటి విషయము కాని విధంగా ఆ జ్ఞానము చేత ఘటంలో ఒకానొక ధర్మమేర్పడును) అందుచేత విషయత్వమనేది వేరొక విధంగా కుదరనందువలన అర్థాపత్తిద్వారానే జ్ఞాతత అనేది సిద్ధిస్తుంది. ప్రత్యక్షం వల్లనే కాదు. (అని మీమాంసకుల భావము)

మూలము :- (సమాధానమ్) మైవమ్। స్వభావాదేవ విషయవిషయితోపపత్తేః। అర్థజ్ఞానయోః ఏతాదృశః ఏవ స్వాభావికో విశేషః యేన-అనయోః-విషయవిషయిభావః। ఇతరథా-

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అతీతానాగతయోః-విషయత్వం న స్యాత్। జ్ఞానేన తత్ర జ్ఞాతతా జననాసంభవాత్ । అనతిధర్మిణి ధర్మజననాయోగాత్ । కించ జ్ఞాతతాయా అపి స్వజ్ఞానవిషయత్వాత్ తత్రాపి జ్ఞాతతాన్తర ప్రసంగః। తథా చానవస్థా । అథ జ్ఞాతతాన్తరమన్తరేణాపి స్వభావాదేవ విషయత్వం జ్ఞాతతాయాః। ఏవం చేత్తర్హి ఘటాదావపి కిం జ్ఞాతతయా-ఇతి । అస్తు వా జ్ఞాతతా । తథాపి తన్మాత్రేణ జ్ఞానం గమ్యతే । జ్ఞాతతా విశేషేణమాత్రేణ జ్ఞానావ్యభిచారిణా జ్ఞాన ప్రామాణ్యమితి కుత ఏవ జ్ఞానగ్రాహకగ్రాహ్యతా ప్రామాణ్యస్య । అథ కేనచిత్-జ్ఞాతతావిశేషేణ ప్రమాణ జ్ఞానావ్యభిచారిణా జ్ఞానప్రామాణ్యే సహైవ గృహ్యేతే । ఏవం చేదప్రామాణ్యేఽపి శక్యమిదం వక్తుం కేనచిత్ జ్ఞాతతా విశేషేణ-అప్రమాణజ్ఞానా-వ్యభిచారిణా జ్ఞానాప్రామాణ్యే సహైవ గృహ్యేత ఇత్యప్రామాణ్యమపి పరత ఏవ గృహ్యతామ్ । జ్ఞానగ్రాహకాత్ అన్వత ఇత్యర్థః।

తాత్పర్యము :- (న్యాయమతము) అర్థాపత్తి ద్వారా జ్ఞాతత సిద్ధించుననన్నది తప్పు. జ్ఞానము యొక్క స్వభావము చేతనే విషయము, విషయితా సిద్ధించును. పదార్థానికి జ్ఞానానికి ఇలాంటి స్వాభావికమైన విశేషము, దానిచేతనే విషయము, విషయి అనేది సిద్ధిస్తాయి. వేరొకరకంగా గడిచిన దానికి, రాబోయే దానికి విషయత సిద్ధించదు. జ్ఞానముచే జ్ఞాతత కలగడం అక్కడ సిద్ధించదు, ధర్మి లేకుండా ధర్మము ఏర్పడడం కుదరదు. జ్ఞాతత కూడా తన జ్ఞానములో విషయమవుతుంది. కాబట్టి ఆ జ్ఞాతతకు వేరొక జ్ఞాతతను గ్రహించవలసి వచ్చును. అలాగయితే అనవస్థ కలుగుతుంది. (అనవస్థ అంటే అంతము లేకపోవడం అప్రామాణిక-అనంత-కల్పనాధారావిశ్రాన్త్యభావః) వేరొక జ్ఞాతత

In Public domain. Digitization Muthulakshmi Research Academy

లేకుండానే జ్ఞాతత స్వభావముతోనే విషయమవుతుందంటే ఘటము మొ॥ వాటిలో మొదటి జ్ఞాతతను గ్రహించడమెందుకు? అది ఒకవేళ జ్ఞాతత ఉన్నదని అంగీకరించినా, దానిచేత జ్ఞానమే తప్ప దాని ప్రామాణ్యము తెలియదు. ప్రామాణ్యముల జ్ఞానముతో కూడి ఉండే జ్ఞాతత అనే విశేషముతో జ్ఞానము యొక్క ప్రామాణ్యము తెలియబడగా, జ్ఞానమును కలిగించే వానిచేతనే ప్రామాణ్యము కూడా గ్రహింపబడునని అనడమెందుకు?

ప్రమాణముల జ్ఞానంతో ఎల్లప్పుడూ ఉండే జ్ఞాతత అనే ఒకానొక విశేషంతో జ్ఞానము, దాని ప్రామాణ్యము కలిసి గ్రహింపబడతాయంటే- ప్రమాణములు కాని వాని జ్ఞానంతో కలిసి ఉండే జ్ఞాతత అనే విశేషంతో జ్ఞానము దాని అప్రామాణ్యము ఒకేసారి గ్రహింపబడతాయని చెప్పవచ్చు. కనుక ప్రామాణ్యము లాగానే అప్రామాణ్యము కూడా స్వతః గ్రహింపబడుగాక! ఒకవేళ అప్రామాణ్యము పరతః (జ్ఞానగ్రాహకాతిరిక్తాపేక్షత్వం-జ్ఞానమును కలిగించే వానికంటే వేరైన వానినపేక్షించడం) అంటే ప్రామాణ్యము కూడా పరతః గ్రహింపబడుగాక ! పరతః అంటే జ్ఞానమును కలిగించే వాని కంటే ఇతరములని అర్థము.

మూలము :- జ్ఞానం హి మానసప్రత్యక్షేణైవ గృహ్యతే, ప్రామాణ్యం పునరనుమానేన। తథాహి। జలజ్ఞానానన్తరం జలార్థినః ప్రవృత్తిః ద్వేధా ఫలవతీ, అఫలాచేతి । తత్ర యా ఫలవతీ ప్రవృత్తిః-సా- సమర్థా - తయా తద్-జ్ఞానస్య యాథార్థ్య లక్షణం ప్రామాణ్యమనుమీయతే। ప్రయోగశ్చ -

వివాదాధ్యాసితం జలజ్ఞానం ప్రమాణమ్ ।
సమర్థప్రవృత్తిజనకత్వాత్ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యన్న ప్రమాణం తన్న సమర్థాం ప్రవృత్తిం జనయతి
యథా ప్రమాణాభాసః –
ఇతి కేవలవ్యతిరేకీ ।

అత్ర చ ఫలవత్ప్రవృత్తిజనకం యత్–జలజ్ఞానం పక్షః। ప్రామాణ్యం సాధ్యమ్। యథార్థత్వం–ఇత్యర్థః। నతు ప్రమాకరణత్వం। స్మృత్యాం వ్యభిచారాపత్తేః। హేతుస్తు సమర్థప్రవృత్తిజనకత్వమ్, ఫలవత్ప్రవృత్తిజనకత్వమితి యావత్। అనేన చ కేవలవ్యతిరేక్యనుమానేన - అభ్యాసదశాపన్నస్య జ్ఞానస్య ప్రామాణ్యే– అవబోధితే తద్దృష్టాన్తేన జలప్రవృత్తేః పూర్వమపి తజ్జాతీయత్వేన లింగేన–అన్వయ–వ్యతిరేక్యనుమానేన–అన్యస్య జ్ఞానస్య–అనభ్యాసదశాపన్నస్య ప్రామాణ్యమనుమీయతే । తస్మాత్ పరతః ఏవ ప్రామాణ్యం న జ్ఞానగ్రాహకేణైవ గృహ్యతే ఇతి ।

తాత్పర్యము :– జ్ఞానము మానసికప్రత్యక్షము ద్వారా గ్రహింపబడుతుంది. ప్రామాణ్యమయితే అనుమానం ద్వారా గ్రహింపబడుతుంది. అదెలా అంటే– జలమని తెలిసిన తరువాత జలము కోరువాడు ప్రవర్తించుట రెండు విధాలు– సఫలము, అఫలమని–ఫలము కలుగుట, కలుగకుండుట. ఫలవంతమైన ప్రవృత్తి సమర్థమైనది. ఆ ప్రవృత్తిచేతనే ఆ జ్ఞానము యదార్థమను ప్రామాణ్యము అనుమానింపబడుతుంది. న్యాయప్రయోగము ఇట్లుండును.

వివాదమును పొందిన (దేని విషయంలో వాదిస్తున్నామో ఆ) జలము యొక్క జ్ఞానము ప్రమాణము. సమర్థమైన ప్రవృత్తిని కలిగిస్తుంది కనుక.
ప్రమాణము కానిది సమర్థమైన ప్రవృత్తిని కలిగించదు. ప్రమాణాభాసము వలె.
ఇది కేవలవ్యతిరేకి హేతువు–ఇందులో (ప్రయోగంలో) సఫలమైన ప్రవృత్తిని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కలిగించే జలజ్ఞానము పక్షము. అది ప్రమాణమా అనునది సాధ్యము. ప్రామాణ్యమంటే యథార్థానుభవమగుట అని భావము. యథార్థజ్ఞానాన్ని కలిగించుట కాదు. యథార్థానుభవాన్ని కలిగించేది అంటే స్మృతి కూడా ప్రామాణ్యమవుతుంది. హేతువు అంటే సమర్థమైన ప్రవృత్తిని కలిగిస్తుంది అనే వాక్యము అంటే సఫలమైన ప్రవృత్తిని కలుగజేసేది. ఈ కేవలవ్యతిరేకి-అనుమానముచే సఫలప్రవృత్తిని కలుగజేసేది. ఈ కేవలవ్యతిరేకి-అనుమానముచే సఫలప్రవృత్తిగల జ్ఞానము ప్రమాణమని తెలియగా ఈ ఉదాహరణముచే జలముపట్ల ప్రవర్తించుటకు ముందు కూడా ముందు చెప్పిన హేతువువంటి హేతువుచే-అన్వయవ్యతిరేకి-అనుమానము ద్వారా వేరొక జ్ఞానము విఫలమైన ప్రవృత్తిని కలుగజేసే జ్ఞానము ప్రమాణమని అనుమానింపబడును. కనుక జ్ఞానము ప్రమాణమని పరతః (జ్ఞానమును కలిగించే వాటికంటే వేరైనవాని ద్వారా) తెలియును. జ్ఞానమును కలిగించేవాని వలన కాదు.

చత్వార్యేవ ప్రమాణాని యుక్తిలేశోక్తిపూర్వకమ్ ।
కేశవో బాలబోధాయ యథాశాస్త్రమవర్ణయత్ ॥

ఇతి ప్రమాణపదార్థః సమాప్తః

సమాప్తః పూర్వభాగః

యుక్తిలేశములను చెప్పుట ద్వారా కేశవమిశ్రుడు బాలురకు జ్ఞానము కలుగుటకై నాలుగు ప్రమాణములు మాత్రమేనని శాస్త్రానుసారము వర్ణించినాడు.

ప్రామాణ్యవాదము :- ప్రమాణాల ద్వారా కలిగే జ్ఞానం ప్రమాణమా? కాదా? అని, అది స్వతః తెలిసేదా లేక వేరే అంశాలపై ఆధారపడుతుందా అన్న చర్చను ముఖ్యంగా మీమాంసకులు, నైయాయికులు, వైశేషికులు, వేదాన్తులు కొనసాగించారు. సాంఖ్యసాహిత్యంలో దీనికి సంబంధించిన చర్చ ఏదీ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

లభించదు. అయినా సర్వదర్శనసంగ్రహమనే గ్రంథంలో మాధవాచార్యులు సాంఖ్యులు ప్రామాణ్యము. అప్రామాణ్యము స్వతః సిద్ధిస్తాయని భావిస్తారని వివరించారు. **ప్రమాణత్వాప్రమాణత్వే స్వతః సాంఖ్యాః సమాశ్రితాః** (సర్వద.సం. జైమినిదర్శనం).

దర్శనము	స్వతః	పరతః
1. న్యాయము	.....	ప్రామాణ్యము,అప్రామాణ్యము
2. సాంఖ్యము	ప్రామాణ్యము	
	అప్రామాణ్యము	.....
3. మీమాంస	ప్రామాణ్యము	అప్రామాణ్యము
4. బౌద్ధులలో ఒక తెగ	అప్రామాణ్యము	ప్రామాణ్యము
5. బౌద్ధులలో మరియొకరు (శాంతరక్షిత మొ॥)	అభ్యాసదశలో స్వతః	అనభ్యాసదశలో రెండూ పరతః
6. జైనము	జ్ఞప్తిలో రెండూ స్వతః	ఉత్పత్తిలో రెండూ పరతః

ఈ విధంగా ప్రధానంగా ఆరు విధాలుగా ప్రామాణ్యం గూర్చిన ఆలోచనలు కనిపిస్తున్నా అతి ముఖ్యమైనవి మీమాంస, న్యాయదర్శనాలలోని సిద్ధాంతాలే.

1. మీమాంసకుల మతము :- 'జ్ఞానాన్ని గ్రహించే సామాగ్రి కంటే వేరేదాన్ని ఆపేక్షించకపోవడం స్వతః' అనే దానికి అర్థం (జ్ఞాన గ్రాహకాతిరిక్తానపేక్షత్వం స్వతస్త్వమ్) అంటే-జ్ఞానము, దాని ప్రామాణ్యము రెండూ ఒకే దానిచేత కలిగితే అది స్వతః ప్రమాణము-మీమాంసకులననుసరించి జ్ఞానము, దాని ప్రామాణ్యము ఒకే దానిచేత కలుగుతాయి కాబట్టి స్వతః ప్రమాణమని సిద్ధాంతము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఒక వస్తువును చూసినపుడు 'ఇది ఫలానా వస్తువ'ని జ్ఞానం కలుగుతుంది. తద్వారా ఆ వస్తువులో 'జ్ఞాతత' (తెలిసి ఉండడమనే ధర్మం) అనేది కలుగుతుంది. ఈ జ్ఞాతత జ్ఞానం కంటే ముందు లేదు, తరువాత కలిగింది కాబట్టి 'జ్ఞాతత'కు కరణం 'జ్ఞానం' 'నాకీ వస్తువు తెలిసింది' అన్న జ్ఞానంలో ఈ జ్ఞాతత ఉంది. తన కరణమైన జ్ఞానం లేకుండా ఈ జ్ఞాతత కలుగదు. కాబట్టి జ్ఞాతత కలిగినప్పుడు–అన్యథానుపపత్తి అంటే వేరొక రకంగా ఏర్పడదనే అర్థాపత్తి చేత జ్ఞానం చేత జ్ఞాతత కలగడానికి జ్ఞానం కరణమని గ్రహింపబడుతుంది. ఈ అర్థాపత్తి చేత జ్ఞాతతను తెలుసుకొన్నట్లుగా దానికి కారణమైన జ్ఞానంలోని ప్రామాణ్యం కూడా గ్రహింపబడుతుంది. ఈ విధంగా, జ్ఞానాన్ని దాని ప్రామాణ్యాన్ని అర్థాపత్తి అనే ఒకే సామాగ్రిచేత గ్రహించడం వల్ల సామాగ్రి ఒకటే కాబట్టి స్వతః ప్రమాణమని తాత్పర్యము.

2. నైయాయికులచే మీమాంసా మతఖండనము :– నైయాయికుల మతంలో జ్ఞాతత అనే పదార్థం లేనేలేదు. దీనిని నిరూపిస్తే గానీ మీమాంసకుల సిద్ధాంతము స్థాపించబడదు. అందువల్ల మీమాంసకులు **'జ్ఞాతాన్యథానుపపత్తి ప్రసూతా అర్థాపత్తి'** (జ్ఞాతత వేరే దాని ద్వారా కుదరదు అనే దాని నుండి ఏర్పడే అర్థాపత్తి) బదులుగా **'విషయత్వాన్యథానుపపత్తిప్రసూతా అర్థాపత్తి'** అని గ్రహించి జ్ఞాతతను సిద్ధింపజేస్తారు. (విషయత్వము వేరేవిధంగా కుదరక పోవడమనే దాని నుండి ఏర్పడే అర్థాపత్తి). ఇది పుస్తకము అని తెలిసినపుడు ఆ జ్ఞానాన్ని పుస్తకజ్ఞానమంటాము. దేని జ్ఞానమో అది విషయము. ఇక్కడ పుస్తకానికి చెందిన జ్ఞానం కాబట్టి పుస్తకము విషయమనబడుతుంది. వేరొకటి కాదు. ఈ విధంగా విషయము నియమింపబడడం జ్ఞాతత అనే ధర్మంపై ఆధారపడి ఉందని మీమాంసకుల అభిప్రాయము–జ్ఞాతత బదులుగా తదుత్పత్తి అనే దానిని గ్రహిస్తే కుదరదు. ఎందుకంటే 'ఇది పుస్తకము' అనే జ్ఞానం పుస్తకం ద్వారా కలిగింది కాబట్టి పుస్తకమే దానిలో విషయము. వేరేది కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ విధంగా కారణమవడాన్ని విషయనియామకంగా గ్రహిస్తే 'ఇది పుస్తకము' అని తెలియడానికి వెలుతురు, కన్ను లాంటివీ కారణమే కాబట్టి పుస్తకజ్ఞానంలో ఇవీ విషయమైపోతాయి. కాబట్టి తదుత్పత్తి అనేది విషయనియామకము కాదు– అలాకాక బౌద్ధులు చెప్పేట్లుగా 'తదాకారత (అదే రూపాన్ని కలిగి ఉండడం) అనేది విషయాన్ని నియమించిందంటే కూడా అయుక్తమే – ఎందుకంటే జ్ఞానము, దానిలోని విషయము రెండూ వేరు వేరు రూపాలు అనే ఆశ్రయాలను గలవి. పుస్తకమనే విషయము బయట ఉండేది, దాని జ్ఞానము మనస్సులో కలుగుతుంది. ఈ విధంగా తదుత్పత్తి పక్షము, తాదాత్మ్యపక్షము (తదాకారతా పక్షము) కుదరనందువల్ల–'విషయనియామకంగా' జ్ఞాతతనే గ్రహించాలని దీని విషయంలో 'విషయత్వాన్యథానుపపత్తి ప్రసూతా అర్థాపత్తి' ప్రమాణమని మీమాంసకులు భావిస్తే నైయాయికులిలా ఖండిస్తారు.

పుస్తకము, దాని జ్ఞానము అనే రెండింటి మధ్య ఉన్న విషయవిషయీభావము జ్ఞాతతపై ఆధారపడదనీ ఆ భావము స్వాభావికమనీ వీరి అభిప్రాయము– జ్ఞాతతపై ఆధారపడి విషయవిషయిభావము కలుగుతుందంటే రెండు దోషాలు–

(1) జ్ఞానం నుండి కలిగే జ్ఞాతతకు ఆధారమైనదే విషయమంటే భూత, భవిష్యత్ కాలాలలో ఏర్పడే జ్ఞానంలో విషయమే ఉండదు. ఎందుకంటే, వర్తమానంలో ఒక వస్తువును తెలుసుకునేప్పుడే ఆ జ్ఞానంలో వస్తువు విషయమై, వస్తువులో జ్ఞాతత అనేది ఉంటుందని చెప్పవచ్చు. కానీ భూత, భవిష్కాలాలకు చెందిన వస్తువుల జ్ఞానాన్ని పొందేటప్పుడు వస్తువులే లేనందువల్ల జ్ఞాతతకు ఆశ్రయము లేకుండా పోతుంది. కాబట్టి విషయవిషయిభావము జ్ఞాతతపై ఆధారపడదు. అది స్వాభావికసంబంధమని న్యాయమతము.

(2) విషయవిషయిభావము జ్ఞాతతపై ఆధారపడుతుందంటే కలిగే రెండవ దోషము అనవస్థ–'అప్రామాణికానన్తకలాధారావిశ్రాన్త్యభావః' అనే లక్షణం ప్రకారం ప్రామాణికం కాని కల్పనలను ఎడదెగకుండా చెయ్యడం అనవస్థ.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రస్తుతంలో, విషయి విషయభావం జ్ఞాతతపై ఆధారపడుతుందన్నప్పుడు, ఆ జ్ఞాతత కూడా మనకు తెలుస్తుంది కాబట్టి మనజ్ఞానంలో విషయమవుతుంది. ఏది విషయమవుతుందో దాంట్లో జ్ఞాతత అనే ధర్మము ఉండాలని అంటే జ్ఞాతతలో మరో జ్ఞాతతని ఒప్పుకోవాలి. రెండవ జ్ఞాతత కూడా తెలిసినపుడు అది జ్ఞానంలో విషయమై అందులో మళ్ళీ వేరే జ్ఞాతత అనే ధర్మం, అది తెలిసినపుడు మళ్ళీ ఒక జ్ఞాతత అనే ధర్మం–ఇలా అంతం లేకుండా ఒప్పుకోవాల్సి వస్తుంది. ఇదే అనవస్థ–

ఈ రెండు దోషాలవల్ల జ్ఞాతత అనేది లేదని ఖండింపబడితే 'ఛిన్నే మూలే నైవ పత్రం న శాఖా (మూలమే నరకబడితే ఆకులూ లేవు కొమ్మలూ లేవు) అన్న న్యాయాన్నునుసరించి జ్ఞాతత వల్ల కలిగే అర్థాపత్తి వల్ల–జ్ఞానము, దాని ప్రామాణ్యము ఈ రెండింటినీ గ్రహిస్తామన్నది కూడా ఖండింపబడుతుంది నిలువలేదు.

పరతః ప్రామాణ్యము :– జ్ఞానగ్రాహకాతిరిక్తాపేక్షత్వం పరతస్త్వమనే లక్షణం ప్రకారం జ్ఞానాన్ని గ్రహింపజేసే దానికంటే వేరే దాన్ని ఆపేక్షించడం పరతస్త్వము అని అర్థం అంటే జ్ఞానాన్ని, దాని ప్రామాణ్యాన్ని వేరే వేరే వానిచేత గ్రహించబడవని భావము.

నైయాయికుల మతాన్నునుసరించి జ్ఞానాన్ని గ్రహించేది 'అనువ్యవసాయ' మనేది. ప్రామాణ్య, అప్రామాణ్యాలను గ్రహించేది ప్రవృత్తి సాఫల్యము లేదా వైఫల్యము. **ప్రమాణతోఽర్థ ప్రతిపత్తౌ ప్రవృత్తి సామర్థ్యాత్–అర్థవత్ ప్రమాణమ్** (న్యా.భా 1–1–1) అని ఉపోద్ఘాతంలో న్యాయభాష్యకారుడు చెప్పడం దీనికి మూలంగా చెప్పవచ్చు. నైయాయికుల పరిభాషలో జ్ఞానం వ్యవసాయాత్మకమనీ, దానిని గ్రహించడమే అనువ్యవసాయమనీ చెప్పబడతాయి అంటే,

పుస్తకాన్ని చూసి 'ఇది పుస్తకం' అని తెలియడం వ్యవసాయజ్ఞానం–'పుస్తకాన్ని నేను తెలుసుకొంటున్నాను' అని జ్ఞానమేర్పడితే అది అనువ్యవసాయము–

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అంటే ముందు కలిగిన జ్ఞానాన్నే విషయంగా గల జ్ఞానమని అర్థము– ఈ అనువ్యవసాయం చేత దాని విషయమైన పూర్వజ్ఞానం గ్రహింపబడుతుంది. ఈ పూర్వజ్ఞానం ప్రమాణమా, అప్రమాణమా అనేది ప్రవృత్తి సాఫల్య, వైఫల్యాలపై ఆధారపడి గ్రహింపబడుతుంది.

చీకట్లో క్రింద ఏదో మెరుస్తూ ఉండడాన్ని కొంతదూరం నుండి చూస్తాడు ఒకడు. ఈ మాత్రం జ్ఞానం వల్ల 'అది బంగారమ'నుకొని దగ్గరకు వెళ్ళడానికి ప్రవర్తిస్తాడు. బంగారాన్ని పొందితే తన ప్రవృత్తి సఫలమనుకుంటాడు, ఏదో మెరిసే మామూలు వస్తువైతే తన ప్రవృత్తి విఫలమని తెలుసుకుంటాడు. ఈ విధంగా జ్ఞానం ప్రమాణమనేది ప్రవృత్తిసాఫల్య మీదా, అప్రమాణమనేది ప్రవృత్తివైఫల్యం మీద ఆధారపడతాయి. ఈ విధంగా జ్ఞానం తర్వాత ప్రవృత్తి, ఆ తర్వాత ప్రామాణ్యము లేదా అప్రామాణ్యము అనేది నిశ్చయింపబడితే అది 'అభ్యాసదశా' అనబడుతుంది. ఇది కలుగడానికి ప్రవృత్తిసాఫల్య, వైఫల్యాలే మూలము.

ఇలాకాక, జ్ఞానం తర్వాత వెంటనే ప్రామాణ్యము లేదా అప్రామాణ్యము నిశ్చయింపబడితే అది 'అనభాస్యదశ' అనబడుతుంది. ఇందులో ప్రవృత్తి తరువాత కలుగుతుంది. ప్రవృత్తి అందులోనూ సమర్థప్రవృత్తి లేదు కదా ! అంటే సమర్థమైన ప్రవృత్తిని కలిగించే జ్ఞానంలాంటి జ్ఞానం కాబట్టి ప్రామాణ్యాన్ని గ్రహించవచ్చు.

మీమాంసకుల జ్ఞాతత అనేది వస్తువులో గ్రహింపబడే ధర్మమైతే నైయాయికులు చెప్పే, అనువ్యవసాయము ఆత్మలో ఉండేదిగా గ్రహింపబడే ధర్మము. జ్ఞానము అను వ్యవసాయమనే ధర్మంచేత, ప్రామాణ్య, అప్రామాణ్యాలు ప్రవృత్తి సాఫల్య వైఫల్యాలచేత గ్రహింపబడతాయి కాబట్టి వేరే వేరే సామాగ్రీ ఉన్నందువల్ల నైయాయికుల మతం పరతః ప్రామాణ్యమనబడుతుంది.

మీమాంసకులు చెప్పే జ్ఞాతతనే తీసుకుంటే, అది యథార్థజ్ఞానం వల్ల ఎలా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కలుగుతుందో అయథార్థజ్ఞానం వల్ల కూడా అలాగే కలగాలి. అప్పుడు యథార్థజ్ఞానం వల్ల కలిగే జ్ఞాతతచేత జ్ఞానము, దాని ప్రామాణ్యము ఎలా గ్రహింపబడతాయో, అయథార్థజ్ఞానం వల్ల కలిగే జ్ఞాతత చేత కూడా జ్ఞానము, దాని అప్రామాణ్యము రెండూ గ్రహింపబడతాయని చెప్పుకోవాలి. అంటే ఏ అర్థాపత్తిచేత (జ్ఞాతతాన్యథాను పపత్తి ప్రసూత–అర్థాపత్తి) ప్రామాణ్యాన్ని గ్రహిస్తామో అదే అర్థాపత్తిచేత అప్రామాణ్యము కూడా గ్రహించబడాలి. అపుడు ప్రామాణ్యము, అప్రామాణ్యము, రెండింటి సాధనమొకటే కాబట్టి రెండూ స్వతః అని తేలుతుంది–కానీ మీమాంసకులు ప్రామాణ్యము స్వతః అని, అప్రామాణ్యము పరతః అని చెబుతారు.

ఈ దోషాలవల్ల ప్రామాణ్య, అప్రామాణ్యాలు రెండూ స్వతః అని గానీ పరతః అని గానీ చెప్పుకోవాలి. నైయ్యాయికులు చూపిన యుక్తుల ప్రకారం పరతః ప్రామాణ్యము సమంజసమని సిద్ధాంతము. ప్రామాణ్యవాదం విస్తృత వివేచన 'ప్రామాణ్యవాద' మొ॥న గ్రంథాలలో చూడవచ్చు.

తర్కభాష పూర్వభాగము సమాప్తము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తర్కభాషా

ఉత్తరభాగః - ప్రమేయాణి

మూలము :- ప్రమాణాన్యుక్తాని । అథ ప్రమేయాణ్యుచ్యన్తే । 'ఆత్మశరీరేన్ద్రియార్థ బుద్ధిమనఃప్రవృత్తిదోషప్రేత్యభావ-ఫలదుఃఖాపవర్గాస్తు ప్రమేయమ్'-ఇతి సూత్రమ్ ।

తాత్పర్యము :- ఇంతవరకు ప్రమాణాలు చెప్పబడ్డాయి. ఇపుడిక ప్రమేయాలు వివరించబడతాయి. ఆత్మ-శరీరము-ఇంద్రియాలు-అర్థాలు-బుద్ధి-మనస్సు-ప్రవృత్తి-దోషాలు-ప్రేత్యభావము-ఫలము-దుఃఖము-అపవర్గము' అనేవి ప్రమేయాలు అని న్యాయసూత్రము-(1-1-9).

వివరణ :- ఈ ప్రమేయాలు ఒకటొకటిగా తర్వాత సూత్రములలో వివరించబడతాయి. అయితే ప్రమేయాలు ఇవే క్రమంలో ఎందుకు చెప్పబడ్డాయన్నది చెన్నుభట్టు వ్యాఖ్యానంలో ఇవ్వబడింది.

సుఖదుఃఖాదుల అనుభవాన్ని పొందేది కాబట్టి మొదటి **ఆత్మ**.

ఆ అనుభవాలను పొందడానికి ఆత్మకు ఒక విధమైన సాధనం కనుక తరువాత **శరీరం**.

భోగానుభవానికి సాక్షాత్తు సాధనాలు, శరీరభాగాలు కనుక తరువాత **ఇంద్రియాలు**.

వీనిచే అనుభవింపబడేవి, బాహ్యములు కనుక తరువాత **అర్థాలు (విషయాలు)**

వీనిని నిశ్చయింపజేసే అంతఃకరణవృత్తి కనుక తరువాత **బుద్ధి**.

ఈ అనుభవాన్ని నిశ్చయసహితంగా ఆత్మకు అందజేసేది కనుక తరువాత **మనస్సు**.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సుఖదుఃఖాదుల అనుభవాలనే ప్రేరితమైన ఆత్మకు గల అనుకూల ప్రతికూల స్పందన **ప్రవృత్తి.**

ఈ స్పందనద్వారా ధర్మాధర్మాలకు దారితీసేవి **దోషాలు.**

వీనివలన తప్పకుండా కలిగేది కనుక తరువాత ప్రేత్యభావము అంటే **జన్మ.**

ఆ జన్మలో పూర్వకర్మలకనుగుణంగా అనుభవించాల్సినది **ఫలము.**

శరీరము నుండి ఇంతవరకూ ఉన్నది బాధ లక్షణంగా గలది కనుక **దుఃఖము.**

ఈ దుఃఖము పూర్తిగా తొలగిపోతే కలిగే శాశ్వతస్థితి కనుక **అపవర్గము.**

చివరగా చెప్పబడినది ఇది ప్రమేయాల క్రమంలోని వివరణ.

ఆత్మ

మూలము :- తత్ర ఆత్మత్వసామాన్యవానాత్మా । స చ దేహేంద్రియాది వ్యతిరిక్తః। ప్రతిశరీరం భిన్నో నిత్యో విభుశ్చ। స చ మానసప్రత్యక్షః । విప్రతిపత్తౌ బుద్ధ్యాదిగుణలింగకః । తథా హి బుద్ధ్యదయుః-తావత్-గుణాః, అనిత్యత్వే నతి-ఏకేంద్రియమాత్రగ్రాహ్యత్వాత్ । రూపవత్ । గుణశ్చ గుణ్యాశ్రిత ఏవ । తత్ర బుద్ధ్యాదయో న గుణా భూతానామ్ । మానస-ప్రత్యక్షత్వాత్ । యే హి భూతానాం గుణాస్తే న మనసా గృహ్యన్తే యథా రూపాదయః । నాపి దిక్కాలమనసాం గుణాః విశేష-గుణత్వాత్-యే హి దిక్కాలాదిగుణాః సంఖ్యాదయో నతే విశేషగుణాః ।

గుణత్వే సతి-ఏకేంద్రియగ్రాహ్యత్వాత్, రూపవత్ । అతో న

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దిగాదిగుణాః । తస్మాత్ – ఏభ్యః–అష్టభ్యో వ్యతిరిక్తః బుద్ధ్యాదీనామాశ్రయః వక్తవ్యః । స ఏవ–ఆత్మా.

తాత్పర్యము :– ఈ పన్నెండు ప్రమేయాలలో 'ఆత్మత్వము' అనే జాతి గలది ఆత్మ–దేహము, ఇంద్రియములు మొదలైన వాటి కంటే భిన్నము. అలాగే ప్రతి శరీరానికి భిన్నము, నిత్యము, సర్వవ్యాపి. (ఆత్మ అనేది ఉన్నదని తెలుసుకోవడానికి న్యాయ ప్రయోగాన్ని చూపిస్తున్నారు. బుద్ధి మొదలైన విశేష గుణాలద్వారా ఆత్మ ఉన్నదని తెలుసుకోవచ్చు) ఆత్మ మనస్సుద్వారా ప్రత్యక్షంగా తెలిసేది. ఈ విషయంలో విప్రతిపత్తి (విపరీతా ప్రతిపత్తిః= విరోధము) ఉంటే బుద్ధి మొదలైన విశేష గుణాలను హేతువుగా చేసుకొని తెలుసుకోవచ్చు. అంటే, వాటిద్వారా తెలుసుకోవచ్చు. అదెలాగంటే.

బుద్ధి మొదలైనవి గుణాలు. అనిత్యములై రూపములాగా ఒక ఇంద్రియముచేతనే గ్రహింపబడేవి కాబట్టి. గుణము విడిగా ఉండదు గుణిని ఆశ్రయించుకొని ఉంటుంది. (1) బుద్ధి మొ॥నవి పంచభూతాల గుణాలు కావు. ఎందుకంటే ఈ గుణాలు మనస్సుద్వారా తెలుస్తున్నాయి కదా ! పంచభూతాల గుణాలైన రూపము మొ॥నవి మనస్సు ద్వారానే తెలియవు (ఇంద్రియాల ద్వారా తెలుస్తాయి) (2) అదే విధంగా బుద్ధి మొదలైనవి దిక్కు, కాలము, ఆకాశము మొ॥ వాని గుణాలు కావు. ఎందుకంటే ఇవి విశేష గుణాలు. దిక్కాలాదుల గుణాలు విశేషగుణాలు సంఖ్య మొ॥నవి. అవి విశేష గుణాలు కావు. ఎందుకంటే అవి గుణత్వము కలిగి రూపములాగా ఒకే ఇంద్రియము చేత గ్రహింపబడునవి. కాబట్టి బుద్ధి మొ॥నవి దిగాదుల గుణాలు కావు. ఈ విధంగా–పృథివి మొ॥న పంచభూతాలకంటే, దిక్, కాలము, మనస్సు అనే ద్రవ్యాలకంటే భిన్నమైనది బుద్ధ్యాదులకు ఆశ్రయంగా చెప్పాలి. అదే ఆత్మ.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ :- ఆత్మను మిగిలిన ఎనిమిది ద్రవ్యాలకంటే భిన్న ద్రవ్యములకంటే వేరుగా చూపడానికి న్యాయప్రయోగము ఇట్లా ఉంటుంది.

బుద్ధి మొ॥నవి పృథివి మొదలైన ఎనిమిది ద్రవ్యములకంటే వేరైన ద్రవ్యము నాశ్రయించుకొని ఉన్నాయి. పృథివి మొదలైన వాని నాశ్రయించకుండా, గుణములై ఉన్నందువలన, పృథివి మొదలైన ఎనిమిది ద్రవ్యాల కంటే వేరైన ద్రవ్యము నాశ్రయించనిది, పృథివి మొదలైన ఎనిమిది ద్రవ్యముల నాశ్రయించకుండా గుణము కాజాలదు. రూపాదులలాగా. ఇది కేవలవ్యతిరేకి హేతువు-అన్వయవ్యతిరేకి ద్వారా కూడా చెప్పవచ్చు. అదెలాగంటే-

బుద్ధి మొదలైనవి పృథివి మొదలైన ఎనిమిది ద్రవ్యముల కంటే వేరైన ద్రవ్యము నాశ్రయించుకొని ఉన్నాయి. పృథివి మొదలైన ఎనిమిదింటిని ఆశ్రయించకుండా గుణములై ఉన్నందువలన-ఏ గుణము దేని నాశ్రయించదో అది దాని కంటే భిన్నమైన దాని నాశ్రయించును. పృథివ్యాదుల నాశ్రయించని శబ్దము వాటికంటే వేరైన ఆకాశము నాశ్రయించునట్లు-

ఈ విధంగా పృథివీ మొదలైన ఎనిమిది ద్రవ్యములకంటే వేరుగా ఆత్మ అనే ద్రవ్యము సిద్ధించినది.

మూలము:-స చ సర్వత్ర కార్యోపలంభాత్, విభుః । పరమమహత్పరిమాణవాన్ -ఇత్యర్థః । విభుత్వాత్-నిత్యః అసౌ వ్యోమవత్ । సుఖాదీనాం వైచిత్ర్యాత్ ప్రతి శరీరం భిన్నశ్చ ।

తాత్పర్యము:-ఈ ఆత్మ కార్యము అంతటా లభిస్తుంది కనుక ఇది విభుద్రవ్యము. అంటే చాలా అధికపరిమాణము గలది. అందువలన ఆత్మ ఆకాశములాగా నిత్యము. సుఖము మొదలైనవి ప్రతిశరీరానికి భిన్నము కాబట్టి వాటిని అనుభవించే ఆత్మ కూడా ప్రతిశరీరానికి భిన్నము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ :- ఆత్మ ఉన్నదని గ్రహించడానికి గౌతమమహర్షి కొన్ని హేతువులను తన న్యాయసూత్రమనే గ్రంథంలో వివరించారు. 'ఇచ్ఛా-ద్వేష-ప్రయత్న-సుఖ-దుఃఖ-జ్ఞానాని-ఆత్మనో లింగమ్' (1-1-10) అనే సూత్రంలో ఆత్మ ఉన్నదని తెలుసుకోవడానికి హేతువులు 'ఇచ్ఛ (కోరిక) ద్వేషము, ప్రయత్నము, సుఖము, దుఃఖము, జ్ఞానము' అని వివరించారు. కేశవమిశ్రులు దాని నాధారం చేసుకొని న్యాయప్రయోగాన్ని ఇక్కడ చూపించారు. బుద్ధ్యాదులు అంటే ఇచ్ఛ మొదలైనవి భావము.

ఆత్మ అణుపరిమాణం కలదని రామానుజుల విశిష్టాద్వైత సిద్ధాంతము, అలాగే ఆత్మ అనేది లేదని చార్వాకులు, బౌద్ధులు భావిస్తారు. కాబట్టి అనుమాన ప్రక్రియద్వారా ఆత్మ ఉన్నదని, ఆత్మ అణువు కాదు విభుద్రవ్యమని కూడా ప్రతిపాదించడం జరిగింది.

శరీరమ్

మూలము :- తస్య భోగాయతనం శరీరమ్ ।
సుఖదుఃఖాన్యతరానుభవో భోగః।

స చ యదవచ్ఛిన్నః-ఆత్మని జాయతే తత్ భోగాయతనమ్। తదేవ శరీరమ్। చేష్టాశ్రయో వా శరీరమ్ । చేష్టా చ హితాహితప్రాప్తి-పరిహారార్థా క్రియా । న తు స్పందనమాత్రమ్ ।

తాత్పర్యము :- ఆత్మయొక్క భోగానికి ఆశ్రయము శరీరము. భోగమంటే సుఖమును లేదా దుఃఖమును అనుభవించుట. దేనితో నియమితమైన ఆ భోగము ఆత్మలో కలుగుతుందో అది భోగాయతనము-అదే శరీరము. లేదా చేష్టలకు ఆశ్రయమైనది శరీరమని లక్షణము చెప్పవచ్చు. చేష్ట అంటే హితాన్ని పొందడానికి లేదా అహితాన్ని తొలగించుకోవడానికి చేసే క్రియ, అంతే కానీ కేవలం కదలిక కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇంద్రియమ్

మూలము :- శరీరసంయుక్తం జ్ఞానకరణం-అతీంద్రియమ్ (ఇంద్రియమ్)। అతీంద్రియమ్-ఇత్యుచ్యమానే కాలాదేః-అపి-ఇంద్రియత్వప్రసంగః । అతః ఉక్తం-జ్ఞానకరణమ్-ఇతి । తథాపి-ఇంద్రియార్థ సన్నికర్షే-అతి ప్రసంగః । అత ఉక్తం శరీరసంయుక్తమ్-ఇతి । శరీరసంయుక్తం జ్ఞానకరణమ్-ఇంద్రియం -ఇత్యుచ్యమానే ఆలోకాదేః-ఇంద్రియత్వప్రసంగః అతః ఉక్తం- అతీంద్రియమితి ।

తాత్పర్యము :- శరీరముతో కలిసి ఉండి జ్ఞానాన్ని కలిగించేది, తాను ఇంద్రియాలద్వారా తెలియబడనిది ఇంద్రియము. (ఈ విధంగా లక్షణం చెప్పి) లక్షణంలోని ప్రతిపదం యొక్క ప్రయోజనాన్ని వివరిస్తున్నారు). ఇంద్రియాలద్వారా తెలియబడనిది ఇంద్రియమని మాత్రమే చెబితే కాలము మొదలైనవి కూడా అతీంద్రియాలే కాబట్టి వాటిని కూడా ఇంద్రియమనాల్సి వస్తుంది. కాబట్టి 'జ్ఞానాన్ని కలిగించేది' అన్న విశేషణం లక్షణంలో ఇచ్చారు. జ్ఞానమును కలిగించేది ఇంద్రియమంటే ఇంద్రియాలకు పదార్థాలకు మధ్యనున్న సంబంధము జ్ఞానాన్ని కలిగిస్తుంది. కాబట్టి ఆ సంబంధం కూడా ఇంద్రియమవాల్సి వస్తుంది. కాబట్టి శరీరముతో కలిసి ఉన్నది అని మరొక విశేషణం లక్షణంలో ఇవ్వాల్సి వచ్చింది. శరీరముతో కలిసి ఉండి జ్ఞానాన్ని కలిగించేది అని మాత్రమే లక్షణం చెబితే వెలుతురు మొ।।నవి ఇంద్రియమనబడాల్సి వస్తుంది. కాబట్టి అతీంద్రియమని లక్షణం మరొక విశేషణము.

మూలము :- (అ) తాని చేంద్రియాణి షట్-ఘ్రాణ, రసన, చక్షుః, త్వక్, శ్రోత్ర, మనాంసీతి । తత్ర గంధోపలబ్ధిసాధనమింద్రియం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఘ్రాణం-నాసాగ్ర వర్తి-తచ్చ పార్థివం గంధవత్త్వాత్ ఘటవత్ । గంధవత్త్వం చ గంధగ్రాహకత్వాత్। యదింద్రియం రూపాదిషు పంచసు మధ్యే యం గుణం గృహ్ణాతి తదింద్రియం తద్గుణసంయుక్తం, యథా చక్షూ రూపగ్రాహకం రూపవత్ ।

తాత్పర్యము :- ఆ ఇంద్రియమనేది-ఘ్రాణ, రసన, చక్షు, త్వక్, శ్రోత్ర, మనస్సు అని ఆరువిధాలు. వాసన పొందడానికి సహకరించే ఇంద్రియం ఘ్రాణము-ఇది ముక్కుచివర ఉంటుంది. ఈ ఇంద్రియము గంధముగలది గనుక ఘటమువలె పృథివికి చెందినది. గంధమును గ్రహించేది కనుక గంధముగలది అనవచ్చు. రూపము మొ॥న ఐదింటిలో ఏ ఇంద్రియం ఏ గుణాన్ని గ్రహిస్తుందో ఆ ఇంద్రియం ఆ గుణంతో కూడినదన్నమాట. రూపమును గ్రహించే చక్షురింద్రియం రూపముగలది అన్నట్లు.

మూలము :- (ఆ) రసనోపలబ్ధిసాధనమింద్రియం రసనం జిహ్వాగ్రవర్తి । తచ్చ-ఆప్యం రసవత్త్వాత్ । రసవత్త్వం చ రూపాదిషు మధ్యే రసస్య-ఏవ- అభివ్యంజకత్వాత్ లాలావత్ ।

తాత్పర్యము :- రసాన్ని పొందుటకు సాధనమైన ఇంద్రియం 'రసనం' నాలుకపైన ఉండునది. అది రసముగలది కనుక జలసంబంధమైనది. రూపముమొదలైన వాటిలో రసమునుమాత్రమే వ్యక్తము చేయునది లాలాజలము వలె, కనుక రసము గలది.

మూలము :- (ఇ) రూపోపలబ్ధిసాధనమింద్రియం చక్షుః । కృష్ణతారాగ్రవర్తి। తచ్చ తైజసం రూపవత్త్వాత్ । రూపాదిషు పంచసు మధ్యే రూపస్యైవాభివ్యంజకత్వాత్ ప్రదీపవత్ ।

తాత్పర్యము:-రూపాన్ని పొందుటకు సాధనమైన ఇంద్రియము 'చక్షురింద్రియం'

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కంటిలో నల్లగుడ్డుచివర ఉంటుంది. రూపముగలది కనుక తేజస్సుతో సంబంధముగలది ఇది. రూపము మొదలైన అయిదింటిలో దీపమువలె రూపమునే తెలుపును కనుక రూపము గలది.

మూలము :- (ఈ) స్పర్శోపలబ్ధిసాధనమింద్రియం త్వక్ । సర్వశరీరవ్యాపి। తత్తు వాయవీయం స్పర్శవచ్చ । రూపాదిషు పంచసు మధ్యే స్పర్శస్యైవాభివ్యంజకత్వాత్ । అంగసంగిసలిల-శైత్యాభివ్యంజకవ్యజనపవనవత్ ।

తాత్పర్యము :- స్పర్శను పొందుటకు సాధనమైనది 'త్వక్' ఇంద్రియము. శరీరాన్నంతటినీ వ్యాపించి ఉన్నది. వాయువుకు చెందినది, స్పర్శగలది త్వగింద్రియము. రూపము మొ।।న ఐదింటిలో త్వగింద్రియము స్పర్శనే తెలుపును కాబట్టి స్పర్శ గలది-శరీరమునకు తగిలిన నీటి యొక్క చల్లదనాన్ని తెలిపే విసనకర్ర యొక్క గాలి వలె-

మూలము:-(ఉ) శబ్దోపలబ్ధిసాధనమింద్రియం శ్రోత్రమ్ । తచ్చ కర్ణశుష్కల్యవచ్ఛిన్నమాకాశమేవ । న ద్రవ్యాన్తరం శబ్దగుణకత్వాత్ । తదపి శబ్దగ్రాహకత్వాత్। యత్-ఇంద్రియం రూపాదిషు పంచసు మధ్యే యద్గుణగ్రాహకం తత్తద్గుణయుక్తం, యథా చక్షురాదిరూపాది-గ్రాహకం రూపాదియుక్తమ్ । శబ్దగ్రాహకం చ శ్రోత్రమ్ । అతః శబ్దగుణకమ్ ।

తాత్పర్యము :- శబ్దమును తెలియు సాధనము శ్రోత్రేంద్రియము. ఇది చెవిలోని పొరకు చెందిన ఆకాశమే. శబ్దమనే గుణమును కలిగినందున వేరొక ద్రవ్యము కాదు. శబ్దమును గ్రహించునది అను దానిచేత ఆకాశమనే ద్రవ్యానికి చెందినదని తెలుస్తుంది. రూపము మొ।।న ఐదింటిలో ఏ ఇంద్రియము ఏ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గుణాన్ని గ్రహించునో అది ఆ గుణాన్ని కలిగియున్నది. కన్ను మొదలైనవి రూపము మొదలగు వానిని గ్రహించునది, రూపము మొదలైనవి గలది. శబ్దాన్ని గ్రహించేది శ్రోత్రం కనుక శబ్దము గుణముగా గలది.

మూలము :- (ఊ) సుఖాద్యుపలబ్ధిసాధనమింద్రియం మనః । తచ్చ-అణు పరిమాణం హృదయాన్తర్వర్తి ।

తాత్పర్యము :- సుఖము మొదలగువానిని పొందుటకు సాధనమైన ఇంద్రియము మనస్సు-ఇది అణువంత పరిమాణము గలిగి హృదయము లోపల ఉంటుంది.

మూలము:- (ఋ) నను చక్షురాదీంద్రియసద్భావే కిం ప్రమాణమ్? ఉచ్యతే, అనుమానమేవ । తథాహి-రూపాద్యుపలబ్ధయః కరణసాధ్యాః క్రియాత్వాత్, ఛిదిక్రియావత్ ।

తాత్పర్యము:-ఈ చక్షువు మొదలైన ఇంద్రియములు ఉన్నాయనడంలో ప్రమాణమేది? (సమాధానము) చెప్పబడును. అనుమాన ప్రమాణమే. రూపము మొ।।వానిని గ్రహించుట అనేవి క్రియలు, గనుక కరణముచేతనే సాధింప బడవలసినవి. ఛేదన క్రియవలె.

అంటే ఛేదనము అనేది క్రియ కనుక గొడ్డలిలాంటి కరణము (సాధనము) చేత సాధింపబడుతున్నది. రూపము మొ।।వానిని గ్రహించడం కూడా క్రియయే కాబట్టి ఏదో ఒక సాధనాన్ని ఆశ్రయిస్తుంది. ఆ సాధనమే ఇంద్రియము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అర్థః

మూలము :- అర్థాః షట్-పదార్థాః । తే చ ద్రవ్య-గుణ-కర్మ-సామాన్య-విశేష సమవాయాః ।

తాత్పర్యము :- అర్థములనేవి ఆరు పదార్థాలు. అవి ద్రవ్యము, గుణము, కర్మ, సామాన్యము, విశేషము, సమవాయము అనేవి.

మూలము :- ప్రమాణదయః యద్యప్యత్రైవ-అంతర్భవన్తి తథాపి ప్రయోజనవశాత్ భేదేన కీర్తనమ్ ।

తాత్పర్యము :- ప్రమాణము మొ॥నవి అర్థాలలోనే అంతర్భవించునప్పటికీ ప్రయోజనాన్ని బట్టి విడివిడిగా చెప్పడం జరిగింది.

వివరణ :- వాత్స్యాయనభాష్యంలో ఇలా చెప్పబడింది. 'ఆన్వీక్షికీ, త్రయీ, వార్తా, దండనీతి అనే నాలుగు విద్యాభేదాలు వేరు వేరు మార్గాలు గలవి, అందరి అనుగ్రహము కోసం చెప్పబడ్డాయి. వీటిలో న్యాయవిద్యయే ఆన్వీక్షికి. దానికంటే విడి మార్గాలు గలవి సంశయాదులు, అవి చెప్పబడకపోతే న్యాయ విద్య కూడా ఆధ్యాత్మ విద్య మాత్రమే అవుతుంది. కాబట్టి సంశయము మొ॥న పదార్థాలు విడిగా ఈ శాస్త్రంలో చెప్పబడ్డాయి." ఇక్కడ కూడా, ప్రయోజనాన్ని బట్టి ప్రమాణాదులు విడిగా చెప్పబడ్డాయి అని కేశవమిశ్రులు వివరించడం భాష్యాన్ని అనుసరించి చెప్పడమే.

మూలము :- ద్రవ్యమ్-తత్ర సమవాయి కారణం ద్రవ్యమ్-గుణాశ్రయో వా। తాని చ ద్రవ్యాణి పృథివ్యప్తేజోవాయ్వాకా-శకాలదిగాత్మమనాంసి నవైవ ॥

తాత్పర్యము:-ద్రవ్యము-సమవాయి కారణమైనది లేదా గుణాలకు ఆశ్రయమైనది ద్రవ్యము. పృథివీ, ఆపః, తేజః, వాయుః, ఆకాశః, కాలః, దిక్, ఆత్మా, మనః-అని ద్రవ్యము తొమ్మిది విధాలుగా మాత్రమే ఉంటుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :-(1) పృథివీ-తత్ర పృథివీత్వసామాన్యవతీ పృథివీ। కాఠిన్య కోమలత్వాద్యవయవసంయోగవిశేషేణ యుక్తా। ఘ్రాణ, శరీర, మృత్పిండ, పాషాణవృక్షాదిరూపా। రూప, రస, గంధ, స్పర్శ, సంఖ్యా, సంయోగ, విభాగ, పరత్వ, అపరత్వ, ద్రవత్వ సంస్కారవతీ। సా చ ద్వివిధా నిత్యా-అనిత్యా చ। నిత్యా పరమాణురూపా। అనిత్యా కార్యరూపా। ద్వివిధాయా అపి రూపరసగంధస్పర్శా అనిత్యాః పాకజాశ్చ। పాకస్తేజస్సంయోగః। తేన పృథివ్యాః పూర్వరూపాదయో నశ్యన్తి। అన్యే జన్యన్త ఇతి పాకజాః।

తాత్పర్యము :- పృథివి=ఈ నవద్రవ్యాలలో పృథివీత్వమనే జాతిగలది పృథివి. కాఠిన్యము, కోమలత్వము మొ।।న అవయవముల సంయోగవిశేషముతో కూడినది పృథివి. ఘ్రాణము, శరీరము, మృత్పిండము, పాషాణము, వృక్షము మొదలైన రూపములోనుంటుంది. రూపము, రసము, గంధము, స్పర్శ, సంఖ్య, సంయోగము, విభాగము, పరత్వము, అపరత్వము, ద్రవత్వము, సంస్కారము గలది. ఈ పృథివి రెండు విధాలు. నిత్యము, అనిత్యము అని. నిత్యపృథివి పరమాణువుల రూపములో ఉంటుంది. రెండురకాల పృథివికి చెందిన రూపము, రసము, గంధము, స్పర్శ అనే గుణాలు అనిత్యాలు, పాకమనుదానివలన కలిగేవి. పాకము అంటే తేజస్సుతో సంయోగము. అగ్నితో కలవడం వలన పృథివికి ముందున్న రూపము మొదలైనవి నశిస్తాయి. వేరే గుణాలు ఏర్పడతాయి కనుక ఇలా పుట్టేవి పాకజాలు.

మూలము :-(2) ఆపః-అప్త్వసామాన్య యుక్తా ఆపః-రసనేంద్రియశరీర సరిత్సముద్రహిమకరకాదిరూపాః। గంధవర్జస్నేహయుక్తపూర్వోక్త గుణవత్యః। నిత్యా అనిత్యాశ్చ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నిత్యానాం రూపాదయో నిత్యాః అనిత్యానాం-అనిత్యా ఏవ।

తాత్పర్యము :- జలము-అప్పువు అనే జాతి గలది ఆపః అనే ద్రవ్యము-రసనేంద్రియము, శరీరము, సరిత్ (నది) సముద్రము, మంచు, కరకము మొ।। రూపాలు గలది. గంధము (వాసన) లేనిది, స్నేహము (నూనె=జిడ్డు) గలది, పృథివి చెప్పిన గుణాలు కలది. నీరు రెండు రకాలు నిత్యము, అనిత్యము అని. నిత్య జలము రూపము మొ।।వి నిత్యాలు, అనిత్యజలము యొక్క రూపము మొ।।వి అనిత్యములే.

మూలము :- (3) తేజః-తేజస్త్వసామాన్యవత్తేజః । చక్షుః-శరీర సవితృ-సువర్ణ- వహ్ని-విద్యుదాది ప్రభేదమ్ । రూప-స్పర్శ-సంఖ్యా- పరిమాణ-పృథక్త్వ- సంయోగ-విభాగ-పరత్వ-అపరత్వ-ద్రవత్వ-సంస్కారవత్ । నిత్యమనిత్యం చ పూర్వపత్ । తత్-చతుర్విధం-ఉద్భూతరూపస్పర్శం, అనుద్భూతరూపస్పర్శం, అనుద్భూతరూపోద్భూతస్పర్శం। ఉద్భూత రూపానుద్భూతస్పర్శం చేతి । ఉద్భూతాభిభూతరూపస్పర్శం యథా, సౌరాది తేజః పిండీభూతం వహ్న్యాదికం చ। సువర్ణంతు-ఉద్భూతాభిభూతరూప-స్పర్శం నానుద్భూతరూపస్పర్శమ్। అనుద్భూతరూపత్వే-అచాక్షుషం స్యాత్ । అనుద్భూతస్పర్శత్వే త్వచా న గృహ్యేత। అభిభవస్తు బలవత్సజాతీయేన పార్థివరూపేణ స్పర్శేన చ కృతః। అనుద్భూత రూపస్పర్శం తేజో యథా చక్షురింద్రియమ్ । అనుద్భూత-రూపోద్భూతస్పర్శం యథా తప్తవారిస్థం తేజః । ఉద్భూత-రూపానుద్భూతస్పర్శం యథా ప్రదీపప్రభా మండలమ్ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- తేజస్సు-తేజస్త్వమనే జాతి గలది తేజస్సు-చక్షు, శరీర, సూర్య, సువర్ణ, అగ్ని-విద్యుత్ (మెరుపు) అనే భేదాలు గలది. రూపము, స్పర్శ, సంఖ్యా, పరిమాణ, పృథక్త్వ, సంయోగ, విభాగ, పరత్వ, అపరత్వ, ద్రవత్వ, సంస్కారములను గుణములను గలది. ముందులాగానే తేజస్సు నిత్యము, అనిత్యము అని రెండు రకాలు. అంతేగాక-రూపము, స్పర్శ వ్యక్తమైన తేజస్సు-రూపము, స్పర్శ వ్యక్తము కాని తేజస్సు-రూపము అవ్యక్తము, స్పర్శ వ్యక్తముగా గల తేజస్సు-రూపము వ్యక్తమై స్పర్శ అవ్యక్తమైన తేజస్సు అని ఇది నాలుగు రకాలు.

(1) రూపము, స్పర్శ వ్యక్తమైన తేజస్సు, సూర్యుని తేజస్సులో, వహ్ని మొ॥వాని సమూహంలో చూడవచ్చు. బంగారమైతే రూపస్పర్శలు వ్యక్తమైన అభిభూతమై (తక్కువ చేయబడి) ఉన్న తేజస్సు. అంతేకాని రూపస్పర్శలు అవ్యక్తమైన తేజస్సు కాదు. రూపము అవ్యక్తమైతే కంటికి కనబడకూడదు. బంగారము కనబడేది కనుక అనుద్భూతరూపము కాదు. అలాగే స్పర్శ అవ్యక్తమైతే అది తాకితే తెలియకుండేది. తాకి తెలుసుకోవచ్చు కాబట్టి బంగారము ఉద్భూతస్పర్శ గల ద్రవ్యము. అభిభవము అంటే బలము కలిగిన సజాతీయపృథివీపరమాణువుల రూప, స్పర్శలచే అణచివేయబడడం.

(2) అనుద్భూతరూపస్పర్శం తేజః యథా చక్షురింద్రియమనగా రూపము, స్పర్శ వ్యక్తము కాని తేజస్సు చక్షురింద్రియము

(3) రూపము వ్యక్తము కాక స్పర్శ మాత్రమే వ్యక్తమవునది వేడి నీటిలో నున్న తేజస్సు

(4) రూపము వ్యక్తమై, స్పర్శ వ్యక్తము కానిది బాగా వెలుగుతున్న దీపము చుట్టూ ఉన్న ప్రకాశపుంజము.

మూలము :-(4) వాయుః-వాయుత్వాభిసంబంధవాన్ వాయుః। త్వగింద్రియ -శరీరవాత-ప్రాణాదిభేదభిన్నః । స్పర్శ-సంఖ్యా-

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పరిమాణ-పృథక్త్వ- సంయోగ విభాగ-పర్వత్వ-అపరత్వ వేగవాన్, స చ స్పర్శానువేయః । తథాహి-యోఽయం వాయౌ వాత్యనుష్ణాశీతస్పర్శం ఉపలభ్యతే స గుణత్వాత్ గుణినమన్తరేణ -అనుపద్యమానో గుణిమనుమాపయతి । గుణీచ వాయురేవ । పృథివ్యాద్యనుపలబ్ధేః । పృథివీ వాయువ్యతిరేకేణ అనుష్ణాశీత-స్పర్శాభావాత్ । స చ ద్వివిధో నిత్యా-నిత్యభేదాత్ । నిత్యః పరమాణురూపః । అనిత్యః కార్యరూపః ।

తాత్పర్యము :- వాయువు-వాయుత్వజాతి గలది వాయువు. త్వగింద్రియ (చర్మము) శరీర, వాయు, ప్రాణ, మొదలగు భేదాలు గలది. స్పర్శ, సంఖ్య, పరిమాణ, పృథిక్త్వ, సంయోగ విభాగ, పరత్వ, అపరత్వ, వేగమను గుణాలు గలది. స్పర్శచేత అనుమానింపబడునది. వాయువు వీచుచుండగా వేడిగాగానీ, చల్లగాగానీ ఉండని స్పర్శ లభిస్తుందో అది గుణము కనుక (గుణి లేకుండా ఉండనందుచే) గుణిని తెలియజేస్తుంది. ఇక్కడ ఆ స్పర్శ అను గుణము గలది వాయువే. పృథివ్యాదులు ఆశ్రయంగా లభించనందున అవి గుణి కావు. పృథివీ, వాయు-అనే రెంటిలో తప్ప ఈ స్పర్శ ఎక్కడా లభించదు. వాయువు నిత్యమని, అనిత్యమని రెండు రకాలు. నిత్యము పరమాణువుల రూపంలో ఉంటుంది. అనిత్యము కార్యరూపంలో ఉంటుంది.

వివరణ :- ఈ నాలుగు భూతాలకు లక్షణంగా ఆయా భూతజాతిని కలుగడమేనని చెప్పారు కేశవమిశ్రులు. కానీ గుణము చేత అనుమానింపబడే ఉనికి గలవి కనుక అన్నంభట్టులు తర్కసంగ్రహంలో ఇంకా స్పష్టమైన లక్షణం చెప్పారు.

1. పృథివీ - గంధవతీ పృథివీ (వాసన గలది పృథివి)
2. ఆపః - శీతస్పర్శవత్యః ఆపః (చల్లని స్పర్శ గలవి నీరు)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

3. తేజః – ఉష్ణస్పర్శవత్ తేజః (వెచ్చని స్పర్శ గలది తేజస్సు)

4. వాయుః – రూపరహితస్పర్శవాన్ వాయుః (రూపము లేకుండా స్పర్శ గలది వాయువు)

ఈ భూతాలలో వేటిలోనైనా వేరే గుణాలు కనిపించినచో అవి ఇతర భూతాల సంయోగముచే కలిగినవిగా గ్రహించాలి. వేడినీటిలో తేజః పరమాణుసంయోగముందని, వాయువులో వాసన ఉంటే పృథివీ పరమాణువుల సంయోగముందనీ తెలుసుకోవాలి.

మూలము:- కార్యస్య-ఉత్పత్తిక్రమః-

తత్ర పృథివ్యాదీనాం చతుర్ణాం-ఉత్పత్తివినాశక్రమః కథ్యతే। ద్వయోః పరమాణ్వోః క్రియయా సంయోగే సతి ద్వ్యణుకముత్పద్యతే। తస్య పరమాణుః సమవాయికారణమ్। తత్సంయోగో- సమవాయి కారణమ్। శేషం పూర్వవత్। ఏవం త్ర్యణుకైశ్చతురణుకమ్। చతురణుకైశ్చాపరం స్థూలతరమ్। తైరపరం స్థూలతరమ్। ఏవం క్రమేణ మహతీ పృథివీ। మహత్యః ఆపః, మహతేజః, మహాన్ వాయుశ్చోత్పద్యతే। కార్యగతరూపాదయః, స్వాశ్రయకారణగతేభ్యో రూపాధిభ్యో జాయన్తే। కారణగుణా హి కార్యగుణానారభన్త ఇతి న్యాయాత్।

తాత్పర్యము :- కార్యము యొక్క ఉత్పత్తిక్రమము-వీటిలో పృథివి మొ॥న నాలుగుద్రవ్యాలే ఉత్పత్తి గలవి గనుక వాటిని ఉత్పత్తి। వినాశములలోని క్రమము వివరించబడుతున్నది. రెండు పరమాణువుల క్రియచే సంయోగ మేర్పడితే ద్వ్యణుకము ఏర్పడుతుంది. ద్వ్యణుకానికి ఆ రెండు పరమాణువులు సమవాయికారణము, ఆ పరమాణువుల సంయోగము అసమవాయికారణము,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అదృష్టము మొ॥వి నిమిత్త కారణము, ఇలాంటి మూడు ద్వ్యణుకాలు క్రియతో సంయోగమును పొందితే త్ర్యణుకమనేది ఏర్పడుతుంది. దీనిని ద్వ్యణుకాలు సమవాయికారణము, వాటి సంయోగము అసమవాయికారణము, అదృష్టము మొ॥వి నిమిత్తకారణము ముందు లాగానే-ఈ విధంగా త్ర్యణుకాల ద్వారా చతురణుకం ఏర్పడుతుంది. చతురణుకాలనుండి వేరొకటి స్థూలమైన ద్రవ్యము, దాని నుండి అంతకంటే స్థూలమైన ద్రవ్యము ఏర్పడును. ఈ విధంగా క్రమంగా మహాపృథివి, గొప్ప పరిమాణముగల నీరు, అగ్ని, వాయువు అనేవి ఏర్పడతాయి. కార్యములోని గుణాలు తమకు ఆశ్రయమైన కారణముల లోని రూపము మొ॥న గుణాల నుండి పుడతాయి. కారణములోని గుణాలు కార్యములోని గుణాలను ప్రారంభిస్తాయని న్యాయము కదా !

మూలము :- ఉత్పన్నస్య వినాశః-

ఏవముత్పన్నస్య రూపాదిమతః కార్యద్రవ్యస్య ఘటాదేరవయవేషు కపాలాదిషు నోదనాత్- అభిఘాతాద్వా క్రియా జాయతే। తయా విభాగః । తేన- అవయవ్యారంభకస్య -అసమవాయి కారణభూతస్య సంయోగస్య నాశః క్రియతే। తతః కార్యద్రవ్యస్య-అవయవినో ఘటాదేః నాశః। ఏతేన- అసమవాయికారణనాశే ద్రవ్యనాశో దర్శితః ।

క్వచిత్ । సమవాయి కారణనాశే ద్రవ్యనాశో యిథా పూర్వోక్తస్యైవ పృథివ్యాదేః సంహారే సంజిహీర్షోః- మహేశ్వరస్య సంజిహీర్షా జాయతే । తతో ద్వ్యణుకారంభకేషు పరమాణుషు క్రియా। తయా విభాగః। తతస్తయోః సంయోగనాశే సతి ద్వ్యణుకేషు నష్టేషు స్వాశ్రయనాశాత్ త్ర్యణుకాదినాశః । ఏవం క్రమేణ

In Public domain. Digitization Muthulakshmi Research Academy
పృథివ్యాదినాశః। యథా వా తన్తూనాం నాశేన పటనాశః । తద్గతరూపాదీనాం స్వాశ్రయనాశేనైవ నాశః । అన్యత్ర తు సతి-ఏవ-ఆశ్రయే విరోధిగుణాప్రాదుర్భావేన వినాశః । యథా పాకేన ఘటాదే రూపనాశ ఇతి ।

తాత్పర్యము :- ఉత్పన్నమైన దాని నాశనక్రమము-

ఈ విధంగా ఉత్పన్నమైన, రూపాదులు గల కార్యద్రవ్యమైన ఘటము మొ।।వానిలో కపాలము (పెంకు) మొ।।వానిలో కుదుపు వల్లనో దెబ్బవల్లనో క్రియ పుడుతుంది. ఈ క్రియచేత పెంకులు విడిపోతాయి-దీనిచేత (ఈ విభాగము చేత) అవయవియైన ఘటాన్ని మొదలుబెట్టే అసమవాయికారణమైన సంయోగము నశింపజేయబడును- దీనిచేత కార్యద్రవ్యమైన, అవయవియైన ఘటాదుల నాశనమేర్పడును- ఈ క్రమముచేత-అసమవాయికారణము నశిస్తే ద్రవ్యము నశించువిధము చూపబడింది. ఒక్కోసారి - సమవాయికారణము నశిస్తే ద్రవ్యము నశిస్తుంది. అదెలాగంటే-ముందుజెప్పబడిన పృథివి మొ।।వాని నాశములో నశింపజేయు కోరికగల మహేశ్వరునికి ఆ కోరిక ఏర్పడగా ద్వ్యణుకాలను కలిగించే పరమాణువులలో క్రియ కలుగుతుంది. ఆ క్రియవల్ల విభాగము (విడిపోవడం) ఏర్పడుతుంది. దానివలన ద్వ్యణుకము నశించుటచేత త్ర్యణుకములు నశించగా తన ఆశ్రయమైన ద్వ్యణుకముల సంయోగము నశించి ద్వ్యణుకములు నశించగా తన ఆశ్రయమైన ద్వ్యణుకము నశించుట చేత త్ర్యణుకము మొ।।వి నశిస్తాయి. ఇలా క్రమంగా పృథివి మొ।।వి నశిస్తాయి. దారములు నశించడం చేత వస్త్రము నశించడంలాగా, వస్త్రరూపము మొ।।న గుణాలు, తమ ఆశ్రయము నశించినపుడు నశించిపోతాయి. ఇతర స్థలాల్లో మాత్రము ఆశ్రయము ఉండగానే, దానికి వ్యతిరేకమైన గుణాలు ఏర్పడడం వల్ల గుణాల నాశనమేర్పడుతుంది. ఘటము మొ।।న వాటి రూపము పాకము (అగ్ని సంయోగము) వలన నశించుటవలె.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పరమాణువు

మూలము :- కింపునః పరమాణుసద్భావే ప్రమాణమ్? ఉచ్యతే- యదిదం జాలసూర్యమరీచిస్థం సర్వతః సూక్ష్మతమం రజ ఉపలభ్యతే, తత్ స్వల్పపరిమాణద్రవ్యారబ్ధం, కార్యద్రవ్యత్వాత్ ఘటవత్ । తచ్చ ద్రవ్యం కార్యమేవ, మహాద్రవ్యారంభకస్య కార్యత్వనియమాత్ । తదేవం ద్వ్యణుకాఖ్యం ద్రవ్యం సిద్ధమ్ । తదపి స్వల్పపరిమాణసమవాయికారణారబ్ధమ్ । కార్యద్రవ్యత్వాత్ ఘటవత్ । యస్తు ద్వ్యణుకారంభకః స ఏవ పరమాణుః । స చ - అనారబ్ధ ఏవేతి । నను కార్యద్రవ్యారంభస్య కార్యద్రవ్యత్వా- వ్యభిచారాత్ తస్య కథమనారబ్ధత్వమ్? ఉచ్యతే- అనన్తకార్యపరంపరాదోషప్రసంగాత్ । తథాచ సతి అనన్త- ద్రవ్యారబ్ధత్వావిశేషేణ మేరుసర్షపయోరపి తుల్యపరిమాణత్వ ప్రసంగః । తస్మాదనారబ్ధ ఏవ పరమాణుః ।

పరమాణువు

తాత్పర్యము :- పరమాణువు ఉన్నదనడంలో ప్రమాణమేమిటి ?

సమాధానము చెప్పబడుతుంది-జల్లెడ నుండి పడే సూర్యకిరణాలలో అన్నింటి కంటే అతి సూక్ష్మమైన ధూళికణమేది కనిపించునో, అది స్వల్పమైన పరిమాణముగల ద్రవ్యముచే ఏర్పడినది ఎందుకంటే అది ఘటములాగా కార్యద్రవ్యము కనుక. స్వల్పమైన పరిమాణముగలది ద్రవ్యమే కావాలి. ఆ ద్రవ్యము తప్పక కార్యము అవుతుంది. గొప్ప పరిమాణముగల ద్రవ్యాన్ని కలిగిస్తుంది కనుక. అలా కలిగించేది తాను కూడా వేరొకదానికి

In Public domain. Digitization Muthulakshmi Research Academy
కార్యమవుతుందని సాధారణనియమము–ఈ విధంగా 'ద్వ్యణుక' మనే ద్రవ్యము సిద్ధిస్తుంది. ఆ ద్రవ్యముకూడా స్వల్పమైన పరిమాణముగల సమవాయికారణముచేత ఏర్పడినదే. ఎందుకంటే అది ఘటములాగా కార్యద్రవ్యము కనుక. ద్వ్యణుకాలను ఏర్పరిచేదే పరమాణువు. దానిని పుట్టించేది (కలిగించేది) మాత్రము లేదు. అంటే పరమాణువులలో ఇక అవయవ విభాగము ఉండదన్నమాట.

(ఆశంక) కార్యద్రవ్యాన్ని కలిగించేది తాను కూడా కార్యద్రవ్యమై తప్పక ఉండాలని (వ్యభిచారము లేనిదై) ఉన్నందువలన పరమాణువు కార్యద్రవ్యము కాదని (దేని నుండీ కలగదని) ఎలా అంటారు?

(సమాధానము) పరమాణువు కూడా వేరొక దాని నుండి ఏర్పడేదని అంగీకరిస్తే అనంతమైన కార్య, కారణ పరంపరనంగీకరించాల్సిన దోషము ఏర్పడుతుంది. అంతేకాక, మేరుపర్వతము, ఆవగింజ అనంతమైన ద్రవ్యాలచే ఏర్పడినవనే అబేధముచేత సమానపరిమాణము గలవని అనాల్సివస్తుంది. కనుక పరమాణువు కార్యద్రవ్యము కాదు. దేని నుండీ ఏర్పడనిది మాత్రమే.

మూలము:– త్ర్యణుకస్య మహత్త్వమ్–ద్వ్యణుకన్తు ద్వాభ్యామేవ పరమాణుభ్యాం–ఆరభ్యతే–ఏకస్య–అనారంభకత్వాత్ । త్ర్యాదికల్పనాయాం ప్రమాణాభావాత్। త్ర్యణుకన్తు త్రిభిరేవ ద్వ్యణుకాభ్యాం–ఆరభ్యతే । ఏకస్య–అనారంభకత్వాత్ । ద్వాభ్యామారంభే కార్యగుణమహత్త్వానుపపత్తిప్రసంగాత్ । కార్యే హి మహత్త్వం కారణబహుత్వాద్వా। తత్ర ప్రథమస్య–అసంభవాత్–చరమం–ఏషితవ్యమ్ । న చ చతురాదికల్పనాయాం ప్రమాణమస్తి। త్రిభిరేవ మహత్వారంభోపపత్తేరితి ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- త్ర్యణుకముయొక్క మహత్పరిమాణము-రెండు పరమాణువుల సంయోగమునుండి ద్వ్యణుకమేర్పడుతుంది. ఒకటిమాత్రమే సృజించలేదు కనుక. మూడు పరమాణువుల సంయోగమని చెప్పడానికి ప్రమాణము లేదు కనుక. ఇలాగే మూడు ద్వ్యణుకాలనుండి త్ర్యణుకమేర్పడుతుంది. ఇక్కడ కూడా 'ఒకద్వ్యణుకము సృజించలేదు కనుక' అన్నది హేతువు-రెండు ద్వ్యణుకాలు త్ర్యణుకాన్నేర్పరుస్తాయంటే కార్యములోని గుణమైన మహత్త్వము ఏర్పడవలసి వస్తుంది. కార్యములోని 'మహత్త్వ' మనే గుణము కలిగేందుకు కారణాలు రెండు-

1) కారణములలోని మహత్త్వమనే గుణము లేదా
2) కారణములనేకముగా ఉండడము.

ద్వ్యణుకాలలో మహత్త్వముండుట అనే మొదటి కారణము కుదరదు-వాటిలో అణుత్వమే ఉంటుంది. కాబట్టి రెండవకారణాన్ని గ్రహించాలి. అంటే ఎక్కువ ద్వ్యణుకాలనే గ్రహించాలన్న మాట. మూడే ఎందుకు? నాలుగు అంతకంటే ఎక్కువ ద్వ్యణుకాలు త్ర్యణుకాన్నేర్పరుస్తాయనవచ్చు కదా అంటే నాలుగు అంతకంటే ఎక్కువ కారణాలను కల్పించడంలో ప్రమాణం లేదు. మూడు ద్వ్యణుకాలచేతనే మహత్త్వపరిమాణమును కలిగించడం అంగీకృతము.

మూలము :- (5) ఆకాశమ్ । శబ్దగుణమాకాశమ్ । శబ్ద-సంఖ్యా-పరిమాణ- పృథక్త్వ-సంయోగ విభాగవత్ । ఏకం, విభు, నిత్యం శబ్దలింగకం చ । శబ్దలింగకత్వమస్య కథమ్? పరిశేషాత్ । తథా హి-శబ్దస్తావత్-విశేషగుణః సామాన్యవత్వే సతి అస్మదాది బాహ్యైకేంద్రియగ్రాహ్యత్వాత్, రూపాదివత్ । గుణాశ్చ, గుణ్యాశ్రిత ఏవ । న చాస్య పృథివ్యాదిచతుష్టయం-ఆత్మా-వా గుణీ భవితుమర్హతి-శ్రోత్రగ్రాహ్యత్వాత్. శబ్దస్య । యే హి

In Public domain. Digitization Muthulakshmi Research Academy
పృథివ్యాదీనాం గుణా న తే శ్రోత్రేంద్రియేణ గృహ్యన్తే్య । యథా రూపాదయః । శబ్దస్తు శ్రోత్రేణ గృహ్యతే । నాపి దిక్కాలమనసాం గుణః । విశేషగుణత్వాత్-అతః-ఏభ్యః అష్టభ్యః- అతిరిక్తః శబ్దస్య గుణీ ఏషితవ్యః । స ఏవ-ఆకాశ ఇతి-సచైకః । భేదే ప్రమాణా భావాత్ । ఏకత్వేనైవోపపత్తేః । ఏకత్వాత్-ఆకాశత్వం నామ సామాన్యం-ఆకాశే న విద్యతే సామాన్యస్య అనేకవృత్తిత్వాత్ । విభు చాకాశమ్ । పరమమహత్పరిమాణవత్ ఇత్యర్థః । సర్వత్ర తత్కార్యోపలబ్ధేః । అత ఏవ విభుత్వాత్- నిత్యమితి ।

తాత్పర్యము :- ఆకాశము-శబ్దమనే గుణముగలది ఆకాశము. సంఖ్య, పరిమాణ, పృథక్త్వము, సంయోగము, విభాగములను గలది శబ్దము. ఆకాశము ఒకటి, నిత్యము, సర్వవ్యాపి, శబ్దమే తన హేతువుగా గలది (శబ్దముచే తెలియబడేది)

శబ్దముచే తెలియబడడమంటే ఎలా? పరిశేషానుమానముచేత, (**ప్రసక్త ప్రతిషేధే-అన్యత్రాప్రసంగాత్ పరిశిష్యమాణే సంప్రత్యయః పరిశేషః** అని లక్షణము. అంటే ఒక ప్రసక్తమైన సమూహములోని సగభాగంలో ఒకానొకటి లేదు అని గ్రహించినపుడు మిగతాసగంలో ఉందని తెలుసుకోవడం పరిశేషమనే అనుమానము)

అదెలా అంటే-శబ్దమనేది విశేషగుణము-సామాన్యమనేది కలిగి ఉండి రూపములాగా మన ఒక బాహ్యేంద్రియముచేత గ్రహింపబడినది కనుక. గుణము గుణిని ఆశ్రయించుకొని ఉంటుంది. శబ్దమనే విశేషగుణము పృథివి, ఆపః, తేజః, వాయుః అనే నాల్గింటిలో కానీ, ఆత్మలో కాని ఉండ జాలదు.(ఇవేవీ శబ్దానికి గుణి కాజాలవు) ఎందుకంటే శబ్దము శ్రోత్రేంద్రియముచే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గ్రహింపబడేది-పృథివి మొదలైనవాని గుణాలు శ్రోత్రముచే గ్రహింపబడవు. ఉదా॥రూపము మొదలైనవి-శబ్దము శ్రోత్రముచే గ్రహింపబడుతుంది. కాబట్టి ఇది పృథివ్యాదుల గుణము కాదు. ఆకాశము యొక్క గుణము-

ఇదే విధంగా దిక్కు, కాలము, మనస్సు అనే వాటి గుణమూ కాదు-విశేషగుణము కాబట్టి.

కనుక ఈ ఎనిమిది ద్రవ్యములకంటే వేరైనది శబ్దము అనే గుణము కలదిగా (గుణిగా)అంగీకరించాలి. అదే ఆకాశమని నిశ్చయము. ఈ ఆకాశము ఒకటి. భేదమున్నదనడంలో ప్రమాణము లేదు-ఆకాశమొకటే కాబట్టి అకాశత్వమనే జాతి ఆకాశములో ఉండదని తెలుస్తుంది. సామాన్యమనేది (జాతి) అనేకద్రవ్యాలలో ఉండాల్సినది. ఆకాశత్వజాతి అనేకచోట్ల ఉండేది కాదు, కాబట్టి అలాంటి జాతి లేదు-ప్రతిచోటా ఆకాశముయొక్క కార్యము లభిస్తుంది కాబట్టి ఆకాశము పరమమహత్పరిమాణము గలది అందుచేతనే విభుద్రవ్యము-కాబట్టి నిత్యమని ప్రతిపాదించబడింది.

మూలము :-(6) కాలోఽపి దిగ్విపరీతపరత్వాపరాత్వానుమేయః। సంఖ్యా పరిమాణ పృథక్త్వ-సంయోగ-విభాగవాన్ । ఏకో నిత్యో విభుశ్చ ?

తాత్పర్యము :- కాలముకూడా దిక్కులచే కల్పించబడిన దానికంటే వేరైన పరత్వము, అపరత్వము అనే వానిచేత అనుమానింపబడే ద్రవ్యము. సంఖ్య, పరిమాణ, పృథక్త్వ, సంయోగ, విభాగమనే గుణాలు కలది. కాలము ఒకటి, నిత్యము, సర్వవ్యాపి.

మూలము:-(ఆశంక)కథమస్య దిగ్విపరీతపరత్వాపరత్వ-అనుమేయత్వమ్?

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- దిక్కుచే కల్పింపబడే వానికంటే భిన్నమైన పరత్వ-అపరత్వముల చేత కాలము ఎట్లు అనుమానింపబడును?

మూలము :- (సమాధానము) ఉచ్యతే, సన్నిహితే వృద్ధే సన్నిధానాత్- అపరత్వాప్తే తద్విపరీతమ్ పరత్వం ప్రతీయతే । వ్యవహితే యూని వ్యవధానాత్ పరత్వాప్తే తద్విపరీతమపరత్వమ్। తదిదం తత్తద్విపరీతం పరత్వమపరత్వంచ కార్యం తత్కారణస్య దిగాదేరసంభవాత్ ।

మూలము :- కాలమేవ కారణమనుమాపయతి । స చైకోఽపి వర్తమానాతీత భవిష్యత్ క్రియోపాధివశాత్ వర్తమానాదివ్యపదేశం భజతే । పురుష ఇవ పచ్యాది క్రియోపాధివశాత్ పాచకపాఠకాది వ్యపదేశమ్ । నిత్యత్వవిభుత్వే చాస్య పూర్వవత్ ।

తాత్పర్యము :- (సమాధానము) చెప్పబడుతుంది. (ఒక వృద్ధుడు దగ్గరగా ఉన్నప్పుడు అతను దగ్గరగానున్న జ్ఞానం కలగాలి కాని దూరముగా నున్న జ్ఞానమేర్పడుతుంది. యువకుడు దూరముగా నున్నప్పటికీ దూరముగానున్న జ్ఞానం కంటే దగ్గరగానున్న జ్ఞానమేర్పడుతుంది. ఈ పరత్వ-అపరత్వ (దూరము-దగ్గిర) అన్న భావనలు విపరీతంగా కలుగుట అనే కార్యము దిక్కు మొదలైన కారణాలు సంభవించనందున) కాలమునే కారణముగా అనుమానింపజేయును-ఈ కాలము ఒకటే అయినప్పటికీ వర్తమానము, భూతము, భవిష్యత్తుకు చెందిన క్రియలనే ఉపాధి వలన ఆయాపేర్లను పొందును. పురుషుడు కూడా వండువాడు (వంటవాడు), చదివేవాడు (పాఠకుడు) అను పేర్లను పొందినట్లన్నమాట-ఈ కాలము నిత్యము, విభు అన్నది ముందువలెనే.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివరణ :- వయస్సులో పెద్దవాడు కాలంతో ఎక్కువ సంబంధము గలవాడు కనుక కాలిక దృష్టితో 'పర' అనబడతాడు. అలాగే-

సాపేక్షంగా ఎక్కువ దూరంలో ఉన్నవాడు 'పర' అని

సాపేక్షంగా తక్కువ దూరంలో ఉన్నవాడు 'అపర' అని పిలువబడతాడు

కాలిక దృష్టిలో 'పర' అనబడదగిన వృద్ధుడు యువకుని కంటే దగ్గరగా ఉంటే దైశికదృష్టితో 'అపర' అనే అనబడతాడు. కాబట్టి-దిగ్విపరీత పరత్వా పరత్వాలతో కాలము యొక్క అనుమానము, కాలవిపరీత పరత్వాపరత్వాలతో దేశము యొక్క అనుమానము జరుగుతాయి.

మూలము :- దిక్ : కాలవిపరీతపరత్వాపరత్వానుమేయా దిక్ । ఏకా, నిత్యా, విభ్వీ చ । సంఖ్యా, పరిమాణ, పృథక్త్వ సంయోగ, విభాగ, గుణవతీ । పూర్వాదిప్రత్యయైరనుమేయా, తేషామన్యనిమిత్తా సంభవాత్ । పూర్వస్మిన్ పశ్చిమే వా దేశే స్థితస్య వస్తునస్తాదవస్థ్యాత్। సా చైకాపి సవితుస్తత్తద్దేశ సంయోగోపాధివశాత్ ప్రాచ్యాదిసంజ్ఞాం లభతే ।

తాత్పర్యము:- **దిక్కు**-కాలమునకు విపరీతంగా దూరము, దగ్గర అనే భావనలచే తెలియదగినది దిక్కు. ఇది ఒకటి, నిత్యము, సర్వవ్యాపిని. సంఖ్య, పరిమాణము, పృథక్త్వము, సంయోగము, విభాగము అను గుణాలు గలది. పూర్వము మొ॥న జ్ఞానాలచే తెలియదగినది. ఎందుకంటే వాటికి వేరే కారణము కుదరదు కనుక. ముందు లేదా తరువాతి ప్రదేశంలో నున్న వస్తువు అలాగే ఉండును కాబట్టి. ఈ దిక్కువ ఒక్కటే అయినప్పటికీ సూర్యుడు ఆయా దిక్కుతో కలిసి ఉండడమనే ఉపాధివలన తూర్పు మొ॥న పేర్లను పొందుతుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- ఆత్మా-

ఆత్మత్వసామాన్యవానాత్మా। సుఖదుఃఖాది వైచిత్ర్యాత్ ప్రతిశరీరం భిన్నః। స చోక్త ఏవ। తస్య సామాన్యగుణాః పంచ, బుద్ధ్యాదయో నవ విశేషణగుణాః। నిత్యత్వవిభుత్వే పూర్వవత్।

తాత్పర్యము :- ఆత్మ-

ఆత్మత్వమనే సామాన్యము గలది ఆత్మ. సుఖము, దుఃఖము మొదలైనవి అనేక రీతులుగా ఉండును గనుక ప్రతిశరీరమునకు ఆత్మ భిన్నము. ఈ ఆత్మ ఇంతకుముందే వివరింపబడింది. ఆత్మయొక్క సామాన్యగుణాలు స్పర్శ, సంఖ్యా, పరిమాణ, పృథక్త్వ, సంయోగములనే ఐదు. విశేషగుణాలు బుద్ధి, సుఖ, దుఃఖ, ఇచ్ఛా, ద్వేష, ప్రయత్న, ధర్మ, అధర్మ, సంస్కారములనే తొమ్మిది. ఆత్మ నిత్యము, విభు అనేది ముందు చెప్పినట్లే తెలుసుకోవాలి.

మూలము :- మనః-

మనస్త్వాభిసంబంధవత్-మనః । అణు, ఆత్మ సంయోగి, అన్తరింద్రియం, సుఖాద్యుపలబ్ధికారణం, నిత్యం చ । సుఖాద్యష్టగుణవత్। తత్సంయోగేన బాహ్యేంద్రియమర్థగ్రాహకమ్। అత ఏవ సర్వోపలబ్ధిసాధనమ్ । తచ్చ న ప్రత్యక్షమ్ । అపి తు-అనుమానగమ్యమ్ । తథాహి-సుఖాద్యుపలబ్ధయః, చక్షురాద్యతిరిక్తకరణసాధ్యాః । చక్షురాదిషు జాయమానత్వాత్. యథా కుఠారం వినా-ఉత్పద్యమానా పచనక్రియా తదతిరిక్త-వహ్న్యధికరణసాధ్యా । యచ్చ కరణం తన్మనః । తచ్చ-అణుపరిమాణకం । ఇతి ద్రవ్యాణ్యుక్తాని ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- మనస్సు-

మనస్త్వమనే జాతి గలది మనస్సు। మనస్సు అణు పరిమాణము గలది, ఆత్మతో సంయోగమును గలది, అంతరింద్రియము, సుఖము, దుఃఖము మొ॥వానిని పొందడంలో కారణము, నిత్యము, సుఖము, దుఃఖము, ఇచ్ఛా, ద్వేషము, ప్రయత్నము, ధర్మము, అధర్మము, సంస్కారములనే ఎనిమిది గుణములు గలది. మనస్సుతో కలిసినపుడే బాహ్యేంద్రియము పదార్థమును తెలియజేయును. కనుక అన్నింటిని గ్రహింపజేయు సాధనము మనస్సు. ఇది ప్రత్యక్షముగా తెలియనిది కాని అనుమానముచే తెలియదగినది- అదెలాగంటే-

సుఖము మొ॥ జ్ఞానాలు చక్షువు మొ॥ వానికంటే వేరైన సాధనముతో తెలియబడవలసినవి.

గొడ్డలి లేకుండా కలిగే పచనము (వండుట) అనే క్రియా గొడ్డలి కంటే వేరైన వహ్ని మొ॥ సాధనముతో తెలుస్తుంది.

చక్షువు మొ॥ వానికంటే వేరైన కరణము-మనస్సు. ఆ మనస్సు అణుపరిమాణము గలది.

ఈ విధంగా ద్రవ్యాలు చెప్పబడ్డాయి.

గుణః

మూలము :- సామాన్యవాన్-అసమవాయి కారణం-అస్పందాత్మా గుణాః। స చ ద్రవ్యాశ్రితః। రూప-రస-గంధ- స్పర్శ-సంఖ్యా - పరిమాణ-పృథక్త్వ- సంయోగ-విభాగ-పరత్వ-అపరత్వ-గురుత్వ-ద్రవత్వ-స్నేహ-శబ్ద-బుద్ధి-సుఖ- దుఃఖ-ఇచ్ఛా-ద్వేష-ప్రయత్న-ధర్మ-అధర్మ-సంస్కార భేదాత్-చతుర్వింశతిరేవ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- జాతి గలది, అసమవాయి కారణము, స్పందన లేనిది గుణము. ఇది ద్రవ్యము నాశ్రయించి ఉంటుంది. రూపము, రసము, గంధము, స్పర్శ, సంఖ్య, పరిమాణ, పృథిక్త్వము, సంయోగము, విభాగము, పరత్వము, అపరత్వము, గురుత్వము, ద్రవత్వము, స్నేహము, శబ్దము, బుద్ధి, సుఖము, దుఃఖము, ఇచ్ఛ, ద్వేషము, ప్రయత్నము, ధర్మము, అధర్మము, సంస్కారమనే బేదాలతో గుణములు ఇరువైనాలుగే.

మూలము :- రూపమ్-తత్రరూపం చక్షుర్మాత్రగ్రాహ్యో విశేషగుణః। పృథివ్యాదిత్రయవృత్తి । తచ్చ శుక్లాద్యనేకప్రకారకం, పాకజం-అనిత్యం చ పృథివ్యామ్। ఆప్యం తైజసం చ పరమాణ్వోః నిత్యం, కార్యేషు-అనిత్యమ్ । శుక్లభాస్వరం-అపాకజం తేజసి । తదేవ-అభాస్వరం-అప్సు ।

తాత్పర్యము :- **రూపము**-ఈ ఇరవై నాలుగు గుణాలతో కంటితో మాత్రమే గ్రహింపబడే విశేషగుణము రూపము. పృథివి, ఆపః, తేజస్సు (భూమి, అగ్ని, నీరు) అనే మూడు భూతములలో ఉంటుంది. తెలుపు, ఎరుపు అనే అనేక రకాలుగా ఉంటుంది. ఈ రంగు అగ్నిసంయోగం వలన ఏర్పడేదిగా, అనిత్యంగా పృథివిలో ఉంటుంది. జలపరమాణువులలో, అగ్ని పరమాణువులలో రూపం నిత్యం. వాటి కార్యాలలో మాత్రం అనిత్యం. అగ్నిలోని రూపము తెల్లని తెలుపు, పాకము (అగ్ని సంయోగం) వలన ఏర్పడినది కాదు. నీటిలోని తెలుపుకాని రూపము కూడా పాకము వలన ఏర్పడినది కాదు.

మూలము :- రసః-రసో రసనేంద్రియగ్రాహ్యో విశేషగుణః । పృథివీజలవృత్తిః । తత్ర పృథివ్యాం మధురాది షట్ప్రకారః । మధురామ్లలవణకటుకషాయతిక్తభేదాత్ । పాకజశ్చ । అప్సు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మధురః । అపాకజో నిత్యోఽనిత్యశ్చ। నిత్యః పరమాణుభూతాసు అప్సు । కార్యభూతాసు-అనిత్యః ।

తాత్పర్యము :- రసము-రసనేంద్రియముచే తెలియబడే విశేషగుణము రసము. ఇది నీటిలో, భూమిలో ఉంటుంది. పృథివిలో రసము మధుర (తీపి) ఆమ్ల (పులుపు) లవణ (ఉప్పు) కటు (కారము) కషాయ (వగరు) తిక్త (చేదు) అను భేదాలతో ఆరురకాలుగా ఉంటుంది. ఈ రసము అగ్ని సంయోగముతో ఏర్పడేది. నీటిలో రసము మధురము, అగ్నిసంయోగముతో ఏర్పడేది కాదు. ఇది నిత్యము, అనిత్యము కూడా. నిత్యము పరమాణురూపాలలో నున్న నీటిలో, అనిత్యము కార్యభూతమైన నీటిలో ఉంటుంది.

మూలము :- గంధః-గంధో ఘ్రాణగ్రాహ్యో విశేషగుణః । పృథివీమాత్రవృత్తిః అనిత్య ఏవ । స ద్వివిధః సురభిరసురభిశ్చ । జలాదౌ గంధప్రతిభానం సంయుక్తసమవాయేన ద్రష్టవ్యమ్ ।

తాత్పర్యము :- గంధము-ఘ్రాణేంద్రియముచే తెలియదగు విశేషగుణము గంధము. ఇది పృథివిలో మాత్రమే ఉండేది, అనిత్యము. ఈ గంధము సురభి-అసురభి అని రెండు విధాలు. జలము (నీటిలో) గంధముండినట్లు తెలియడం సంయుక్తసమవాయముచే తెలియాలి. అంటే పృథివీ పరమాణువులతో జలపరమాణువులు సంయోగమునొందగా, పృథివీ పరమాణువులలో సమవాయసంబంధముగల గంధము నీటిలో ఉన్నట్లు అనిపించును.

మూలము :- స్పర్శః-స్పర్శః-త్వగింద్రియమాత్రగ్రాహ్యో విశేషగుణః । పృథివ్యాదిచతుష్టయవృత్తిః । స త్రివిధః శీత-ఉష్ణ-అనుష్ణాశీత-స్పర్శ భేదాత్ । శీతః పయసి, ఉష్ణస్తేజసి, అనుష్ణాశీతః పృథివీవాయ్వోః । పృథివ్యాం పాకజః। స ఏవ-

In Public domain. Digitization Muthulakshmi Research Academy
అపాకజో వాయో। పృథివీమాత్రే హ్యనిత్యాః ఆప్యతైజసవాయవీయ పరమాణుషు నిత్యాః కార్యేషు అనిత్యాః। ఏతే రూపాదయశ్చత్వారో మహత్త్వైకార్థసమవేతత్వే సతి-ఉద్భూతా ఏవ ప్రత్యక్షాః।

తాత్పర్యము :- స్పర్శ-త్వగింద్రియముచే మాత్రమే తెలియదగు విశేషగుణము స్పర్శ. ఇది పృథివి, ఆపః, తేజస్సు, వాయు అనే నాల్గింటిలో ఉంటుంది. స్పర్శ చల్లనిది-వెచ్చనిది-రెండూ కానిది' అని మూడురకాలు. చల్లని స్పర్శ నీటిలో ఉంటుంది. వెచ్చని స్పర్శ తేజస్సులో ఉంటుంది. రెండురకాలుగా ఉండని స్పర్శ భూమిలో, వాయువులో ఉంటుంది. భూమిలో అగ్నిసంయోగము వలన కలిగే స్పర్శ ఉండగా వాయువులో అగ్నిసంయోగము వలన కలగని స్పర్శ ఉంటుంది. పృథివిలో మాత్రము ఈ స్పర్శ అనిత్యము. జల, అగ్ని, వాయు పరమాణువులలో స్పర్శ నిత్యము వాటి కార్యాలలో అనిత్యము.

రూప, రస, గంధ, స్పర్శ అనే నాలుగు గుణాలు మహత్త్వమును గలిగి ఒక ద్రవ్యముతో సమవాయసంబంధమును గలిగినప్పుడే, వ్యక్తమైనప్పుడే ప్రత్యక్షములవుతాయి అంటే గ్రహింపబడతాయి.

మూలము :- సంఖ్యా-సంఖ్యా ఏకత్వాది వ్యవహారహేతుః సామాన్యగుణః ఏకత్వాది పరార్ధపర్యన్తా। తత్ర-ఏకత్వం ద్వివిధం నిత్యానిత్య భేదాత్ । నిత్యగతం నిత్యం, కార్యగతం-అనిత్యం, స్వాశ్రయసమవాయికారణైకత్వజన్యం చ। ద్వీత్వాది-అనిత్యమేవ। తచ్చ ద్వయోః పిండయోః-ఇదమేకం-ఇదమేకం-ఇతి అపేక్షాబుద్ధ్యా జన్యతే । తత్ర పిండౌ సమవాయికారణే । పిండయోః-ఏకత్వే అసమవాయికారణే । అపేక్షాబుద్ధినాశాదేవ ద్వీత్వనాశః । ఏవం త్రీత్వాద్యుత్పత్తిః ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- సంఖ్య-ఒకటి, రెండు మొ।। వ్యవహారానికి హేతువైన సామాన్యగుణము సంఖ్య. ఇది ఒకటి మొదలుకొని పరార్ధము (బిలియన్=10^{17}) వరకు గలది. ఏకత్వమనేది నిత్యము, అనిత్యమని రెండు విధాలు. నిత్యపదార్థాలలో ఉండేది నిత్యం, అనిత్యమైన కార్యములలో ఉండేది అనిత్యం. కార్యములలోని ఏకత్వము తనకు ఆశ్రయమైన సమవాయి కారణము యొక్క ఏకత్వము నుండి కలిగేది. ద్విత్వము మొ।।వి అనిత్యాలే -ద్విత్వమనేది రెండు వస్తువులలో ఇది ఒకటి. ఇది ఒకటి అనఅపేక్షాబుద్ధి వల్ల కలుగుతుంది. ఇక్కడ ఆ రెండు వస్తువులు సమవాయికారణములు, ఇది ఒకటి-ఇది ఒకటి అన్న బుద్ధులు, అసమవాయికారణములు. అపేక్షాబుద్ధి నశించడంతో ద్విత్వబుద్ధి నశిస్తుంది. ఈ విధంగానే త్రిత్వము మొదలైన వానిని తెలియాలి. (అపేక్షాబుద్ధి అంటే పరస్పరాపేక్షతో ఇది ఒకటి ఇది ఒకటి+కనుక రెండు అని తెలియడం)

వివరణ :- సర్వదర్శన సంగ్రహమనే గ్రంథంలో మాధవాచార్యులు ద్విత్వమనే భావమెలా ఉత్పన్నమవుతుందో ఒక శ్లోకంలో వివరించారు.

ఆదావింద్రియసన్నికర్షఘటనాదేకత్వసామాన్యధీ
రేకత్వోభయగోచరా మతిరతో ద్విత్వం తతో జాయతే ।
ద్విత్వత్వప్రమితిస్తతో ను పరతో ద్విత్వప్రమాఽనన్తరం
ద్వే ద్రవ్యే ఇతి ధీరియం నిగదితా ద్విత్వోదయప్రక్రియా ॥

మొదట ఇంద్రియము ఆయా అర్థముతో సన్నికర్షను పొందుట, తరువాత 'ఇది ఒకటి' అనే ఏకత్వమనే సామాన్యము యొక్క జ్ఞానమేర్పడుట, తరువాత 'ఇది ఒకటి' అని పదార్థములో ఏకత్వబుద్ధి, అపేక్షాబుద్ధి గలుగుట, తరువాత 'ద్విత్వ' మనే గుణము తరువాత 'ద్విత్వత్వజ్ఞానము' కలుగును. దీని తరువాత వస్తువులు రెండు అనే జ్ఞానం కలుగును. ఇది ద్విత్వబుద్ధి కలిగే ప్రక్రియ అని నైయ్యాయికులు వివరిస్తారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy
మూలము: -పరిమాణమ్-పరిమాణం మానవ్యవహారకారణమ్ । తచ్చతుర్విధమ్, అణు, మహత్, హ్రస్వం, దీర్ఘం చేతి । తత్ర కార్యగతం పరిమాణం సంఖ్యా పరిమాణప్రచయయోని। తద్యథా -ద్వ్యణుకపరిమాణం-ఈశ్వరాపేక్షా బుద్ధిజన్యపరమాణు-ద్విత్వజనితత్వాత్ సంఖ్యాయోని । సంఖ్యా కారణమిత్యర్థః । త్ర్యణుకపరిమాణమపి స్వాశ్రయసమవాయి- కారణగతబహుత్వ-సంఖ్యాయోని । చతురణుకాదీనాస్తు స్వాశ్రయసమవాయికారణ-పరిమాణజన్యమ్। తూలపిండి- పరిమాణం తు స్వాశ్రయసమవాయి-కారణావయవానాం హ్రశిథిలసంయోగజన్యమ్। పరమాణుపరిమాణం పరమహత్పరిమాణం -ఆకాశాదిగతం చ నిత్యమేవ ।

తాత్పర్యము :- పరిమాణము-కొలతల వ్యవహారానికి కారణము పరిమాణము. చిన్న, పెద్ద, పొట్టి, పొడుగు అని పరిమాణం నాలుగు విధాలు. కార్యద్రవ్యముల పరిమాణమునకు కారణాలు మూడు (1) సంఖ్య (2) కొలత (3) అవయవ సంస్థానమనేవి అదెలాగంటే-

ద్వ్యణుకముల పరిమాణానికి సంఖ్య కారణము. ఎందుకంటే ఈశ్వరుని ఆపేక్షాబుద్ధివలన కలిగే పరమాణువుల రెంటిచే కలిగేది కనుక. అలాగే త్ర్యణుకమునకు దానిలోని సమవాయికారణముల 'బహుత్వ'మనే సంఖ్య కారణము. చతురణుకము మొ॥వానికి తమకాశ్రయమైన సమవాయి కారణముల పరిమాణమే కారణము. దూదికుప్పయొక్క పరిమాణం తమ కాశ్రయమైన సమవాయికారణముల అవయవాల శిథిలసంయోగము కారణము. పరమాణువులోని అణుపరిమాణము, ఆకాశము మొ॥వానిలోని మహత్పరిమాణమూ నిత్యములే.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- పృథక్త్వం-పృథగ్వ్యవహారహేతుః । తత్-ద్వివిధం ఏకపృథక్త్వం ద్విపృథక్త్వాదికం చ । తత్ర-ఆద్యం నిత్యాశ్రితం-అనిత్యమ్ । ద్విపృథక్త్వాదికం- అనిత్యమేవ ।

తాత్పర్యము :- **పృథక్త్వము** (వేరుగా నుండుట)-ఒక వస్తువు వేరొక దాని నుండి 'వేరు' (పథక్) అనే వ్యవహారానికి హేతువు. ఇది ఒకే వస్తువు నుండి వేరు, రెండింటి నుండి వేరు మొ।। రీతిలో ఉంటుంది. మొదటి భేదము నిత్యాలలో ఉన్నప్పుడు నిత్యము అనిత్యాలలో అనిత్యము. రెండవది మాత్రము అనిత్యము.

మూలము :- సంయోగః-సంయోగః సంయుక్తవ్యవహారహేతుః। ద్వ్యాశ్రయః -అవ్యాప్యవృత్తిశ్చ । స త్రివిధః-అన్యతరకర్మజః, ఉభయకర్మజః, సంయోగజశ్చ। తత్ర-అన్యతరకర్మజః-యథా క్రియావతా శ్యేనేన నిష్క్రియస్య స్థాణోః సంయోగః। విభూనాం మూర్తైస్సంయోగో వా । ఉభయకర్మజో యథా సక్రియయోః మల్లయోః సంయోగః-సంయోగజో యథా కారణాకారణ సంయోగాత్ కార్యాకార్యసంయోగః। యథా హస్తతరుసంయోగేన కాయతరుసంయోగః ।

తాత్పర్యము :- సంయోగము-రెండు వస్తువులు కలిసినవను వ్యవహారానికి హేతువు సంయోగము. ఇది రెండింటిని ఆశ్రయించుకొని రెండింటినీ పూర్తిగా వ్యాపించకుడా ఉంటున్నది. సంయోగము (1) అన్యతర కర్మజము (2) ఉభయ కర్మజము (3) సంయోగజమని మూడు విధాలు.

(1) అన్యతరకర్మజము-రెండు వస్తువులలో ఏదో ఒకదానిచేత కలిగే సంయోగము. ఉదా।। వాలుట అనే క్రియగల గద్దకు, క్రియలేని రాయికి

In Public domain. Digitization Muthulakshmi Research Academy
క్రొమ్మకు) గల సంయోగము. విభుద్రవ్యములు మూర్తద్రవ్యములతో కలియుట కూడా అలాంటిదే.

(2) ఉభయకర్మజము–రెండు వస్తువుల కర్మవలన జనించిన సంయోగము. ఉదా॥ క్రియగలిగిన ఇద్దరు మల్లుల (కుస్తీయోధుల) మధ్య సంయోగము.

(3) సంయోగజము–కారణము, అకారణము కలియుటచే వాని కార్యము అకార్యము కలియుట. ఒక సంయోగముచే కలుగు వేరొక సంయోగము. చెయ్యి చెట్టును తాకినపుడు శరీరము కూడా చెట్టును తాకినట్లు.

మూలము :– విభాగః–విభాగో విభక్తప్రత్యయహేతుః । సంయోగపూర్వకో ద్వ్యాశ్రయశ్చ । స త్రివిధః అన్యతరకర్మజః, ఉభయకర్మజః, విభాగజశ్చ । తత్ర ప్రథమో యథా శ్యేనక్రియయా శ్యేనశైలయోర్విభాగః । ద్వితీయో యథా మల్లయోర్విభాగః । తృతీయో యథా హస్తతరువిభాగాత్ కాయతరువిభాగః ।

తాత్పర్యము :– విభాగము–రెండు వస్తువులు విడివడి ఉన్నాయన్న జ్ఞానానికి కారణమీగుణము. సంయోగము తరువాత ఏర్పడుతుంది. రెండు వస్తువుల నాశ్రయించుకుంటుంది. అన్యతరకర్మజము, ఉభయకర్మజము, విభాగజము అని విభాగము మూడు రకాలు.

(1) అన్యతరకర్మజము :– రెండింటిలో ఏదో ఒకటి విడిపోవడంతో రెండూ విడిపోవడం. ఉదా॥ గ్రద్ధ ఎగిరినపుడు దానికి, అది వాలివున్న రాయికి మధ్య విభాగమేర్పడుట.

(2) ఉభయకర్మజము :– రెండు వస్తువులలోని కర్మవలన రెండూ విడిపోవుట. ఉదా॥ పోరాడే కుస్తీయోధులు ఇద్దరూ విడిపోవుట.

(3) విభాగజము :– కారణ, అకారణ విభాగము వల్ల కార్యాకార్య విభాగ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మేర్పడుట. ఉదా ॥ చేతికి చెట్టుకు విభాగమేర్పడినపుడు శరీరము చెట్టు నుండి విడివడుట.

మూలము :- పరత్వాఽపరత్వే-పరత్వాఽపర్వత్వే పరాపర-వ్యవహారకారణే । తే ద్వివిధే దిక్కృతే చ । తత్ర దిక్కృతయోః ఉత్పత్తిః కథ్యతే । ఏకస్యాం దిశి-అవస్థితయోః పిండయోః ఇదం-అస్మాత్ సన్నికృష్టం-ఇతి బుద్ధ్యా-అనుగృహీతేన దిక్పిండసంయోగేన-అపరత్వం సన్నికృష్టే జన్యతే । విప్రకృష్టబుద్ధ్యా తు పరత్వం విప్రకృష్టే జన్యతే । సన్నికర్షస్తు పిండస్య ద్రష్టుః శరీరాపేక్షయా సంయుక్త సంయోగాల్పీయస్త్వమ్ । తద్భూయస్త్వం విప్రకర్షః ।

తాత్పర్యము :- పరత్వము-అపరత్వము-పర-అపర అనే వ్యవహారానికి క్రమంగా కారణములు-ఇవి రెండు రకాలు. దిక్కుచే కలిగేవి, కాలముచే కలిగేవి అని. ముందు దిక్కుచే కలిగే పర్వత-అపరత్వాలు చెప్పబడుతున్నాయి. ఒక దిక్కులో ఉన్న రెండు వస్తువులలో 'ఇది వేరొకదానికంటే దగ్గర' అనే బుద్ధిచే కూడిన దిక్కు-వస్తు సంయోగము చేత దగ్గరగానున్న వస్తువులో అపరత్వం (దగ్గర) కలుగుతుంది. 'ఇది వేరొకదానికంటే దూరము' అనే బుద్ధివలన దూరముగా నున్న వస్తువులో 'పరత్వం' (దూరము) అనే జ్ఞానం కలుగుతుంది. ఇక్కడ సన్నికర్ష అంటే వస్తువునకు చూచే వ్యక్తి శరీరానికి మధ్య సంయుక్తసంయోగము తక్కువ ఉండడం. అవి ఎక్కువగా ఉంటే విప్రకర్షమనబడుతుంది.

మూలము :- కాలకృతయోస్తు పరత్వాపరత్వయోరుత్పత్తిః కథ్యతే। అనియతదిగవస్థితయోః 'అయమస్మాత్ । అల్పతర కాలసంబద్ధ'

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతి-అపేక్షాబుద్ధ్యనుగృహీతేన కాలపిండసంయోగే యూని-అపరత్వమ్। 'అయమస్మాత్ ప్రచురకాలేన సంబద్ధ' ఇతి ధియా స్థవిరే పరత్వమ్।

తాత్పర్యము :- కాలముచే కలిగే పరత్వ-అపరత్వములు ఎలా కలుగుతాయో చెప్పబడుతుంది. ఏదో ఒక ప్రదేశంలో ఉన్న యువకుని, వృద్ధుని చూచి 'ఇతను వేరొకనికంటే తక్కువ కాలముతో సంబంధము గలిగినాడని' ఆపేక్షా బుద్ధితో కలిసి కాలము-వస్తువు మధ్య సంయోగమును బట్టి యువకునితో అపరత్వమనే జ్ఞానము కలుగుతుంది-అలాగే ఇతను అతని కంటే ఎక్కువగా కాలంతో సంబంధమును గలవాడని వృద్ధునిలో పర్వతబుద్ధి కలుగుతుంది.

మూలము :- గురుత్వమ్-గురుత్వం-ఆద్యపతనాసమవాయి కారణమ్। పృథివీ జలవృత్తి యథోక్తం సంయోగవేగ ప్రయత్నాభావే సతి గురుత్వం ఇతి।

తాత్పర్యము :- **గురుత్వం** అంటే పడుట అనే క్రియ యొక్క మొదటి దశకు అసమవాయి కారణము. నీటిలో, భూమిలో ఉంటుంది. 'వేరొక వస్తువుతో సంయోగము, వేగము, ప్రయత్నము లేకున్నప్పటికీ (వస్తువు పడిపోవునపుడు కారణము) గురుత్వము (బరువు).

మూలము :- ద్రవత్వమ్-ద్రవత్వం- ఆద్యస్యందనాసమవాయి-కారణమ్। భూతేజోజలవృత్తి। భూతేజసోః ఘృతాది సువర్ణయోః-అగ్ని సంయోగాత్ ద్రవత్వం నైమిత్తికమ్। జలే నైసర్గికమ్।

తాత్పర్యము :- **ద్రవత్వము**-ప్రవహించుట అనే క్రియయొక్క మొదటిదశకు అసమవాయికారణము. భూమిలో, అగ్నిలో, నీటిలో ఉంటుంది. ఇది నైమిత్తికం (కృత్రిమం) నైసర్గికం (సహజము) అని రెండు విధాలు. భూమిలో, అగ్నిలో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ద్రవత్వమునకు ఉదాహరణము, అగ్నిచే సంయోగమును పొంది నేయి, బంగారము ప్రవహించుట. ఇతి కృత్రిమము. నీటిలోనున్న ద్రవత్వమనే గుణము సహజము.

మూలము :- స్నేహః-స్నేహః-చివకణతా । జలమాత్రవృత్తిః । కారణగుణపూర్వకో గురుత్వాదివత్ - యావద్రవ్యభావీ ।

తాత్పర్యము:-స్నేహము అంటే జిడ్డుగా ఉండడం-నీటిలో మాత్రమే ఉంటుంది. కారణములోని గుణమువల్ల కలిగేది. గురుత్వం వల్ల కలిగేది. గురుత్వం లాగే ద్రవ్యము ఉండునంతవరకూ ఉండేది.

మూలము :- శబ్దః-శబ్దః శ్రోత్రగ్రాహ్యో గుణః । ఆకాశస్య విశేషగుణః । నను కథమస్య శ్రోత్రేణ గ్రహణమ్? యతో-భేర్యాది దేశే శబ్దో జాయతే శ్రోత్రస్తు పురుషదేశేఽస్తి ।

తాత్పర్యము :- **శబ్దము**-శ్రోతము (చెవి)చే గ్రహింపబడే గుణము శబ్దము. ఇది ఆకాశముయొక్క విశేషగుణము.

(ఆశంక) కానీ, శబ్దము శ్రోత్రముచే ఎలా గ్రహింపబడుతుంది? భేర్యాదులు ఉన్నచోటున శబ్దము ఏర్పడుతుంది. శ్రోత్రమేమో పురుషుడున్న చోటున ఉంటుంది. అలాంటి శ్రోత్రముతో శబ్దమెలా గ్రహింపబడుతుంది?

మూలము:- సత్యమ్ । భేర్యాదిదేశే జాతః శబ్దో వీచీతరంగన్యాయేన, కదంబ ముకుళన్యాయేన వా సన్నిహితం శబ్దాన్తరమారభతే । స చ శబ్దః శబ్దాన్తరం. ఇతి క్రమేణ శ్రోత్రదేశే జాతః-అన్త్యః శబ్దః శ్రోత్రేణ గృహ్యతే - నాద్యో నాపి మధ్యమః । ఏవం వంశే పాఠ్యమానే దలద్వయవిభాగాదేశే జాతః శబ్దాన్తరారంభక్రమేణ

In Public domain. Digitization Muthulakshmi Research Academy
శ్రోత్రదేశే-అన్త్యం శబ్దం జనయతి । యః-అన్త్యః శబ్దః శ్రోత్రేణ గృహ్యతే, న-ఆద్యః న మధ్యమః-భేరీ శబ్దో మయా శ్రుత ఇతి ధీస్తు భ్రాన్త్యేవ।

తాత్పర్యము :- నిజమే-భేరీ మొదలైన వానిదగ్గర కలిగే శబ్దము, వీచీ తరంగన్యాయముచే (నీటి ఆలల వలె) లేదా కదంబముకుల (కదంబమనే పువ్వురేకులవలె) దగ్గరగానున్న వేరొక శబ్దాన్ని కలుగజేస్తుంది. ఆ శబ్దము వేరొక శబ్దాన్ని కలుగజేస్తుంది. ఇలా క్రమంగా చెవి దగ్గర ఏర్పడే చివరి శబ్దము చెవి ద్వారా వినబడుతుంది. అంతే కానీ, మొదటి శబ్దమో, మధ్య శబ్దమో వినబడదు. అలాగే, పిల్లనగ్రోవి మ్రోగించినపుడు ఆ చీలికల వద్ద కలిగే శబ్దము వేరొక శబ్దాన్ని కలిగిస్తుంది. చివరిశబ్దమే శ్రోత్రముచే గ్రహింప-బడుతుంది. మొదటి శబ్దము, మధ్య శబ్దము గ్రహింపబడవు. భేరీ శబ్దము వినబడినదనే జ్ఞానము భ్రాంతిచేత కలిగేది మాత్రమే.

మూలము :- భేరీశబ్దోత్పత్తౌ భేర్యాకాశసంయోగః- అసమవాయి-కారణమ్ । భేరీదండసంయోగః నిమిత్తకారణమ్ । ఏవం వంశపాటనాత్-చటచటాశబ్దోత్పత్తౌ వంశదళాకాశవిభాగః-అసమవాయికారణమ్ । దళద్వయవిభాగో నిమిత్తకారణమ్ । ఇత్థం-ఆద్యశబ్దః సంయోగజో విభాగజో వా। అన్త్యమధ్యమ శబ్దాస్తు శబ్దాసమవాయికారణకా అనుకూలవాతనిమిత్తకాః । యథోక్తం-'సంయోగాత్, విభాగాత్, శబ్దాచ్చ శబ్దనిష్పత్తిః' ఇతి (వైశేషిక సూత్రం:2-2-31) ఆద్యాదీనాం సర్వశబ్దానాం-ఆకాశమేవ సమవాయికారణమ్ । కర్మబుద్ధివత్- అస్య-త్రిక్షణావస్థాయిత్వం చ। తత్ర-ఆద్యమధ్యశబ్దాః కార్యశబ్దనాశ్యాః। అన్త్యస్తు-ఉపాన్త్యేన,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉపాన్త్యస్తు-అన్త్యేన సున్దోపసున్దన్యాయేన నశ్యేతే । ఇదం చ-అయుక్తం ఉపాన్త్యేన త్రిక్షణావస్థాయినా-అన్త్యస్య ద్వితీయక్షణ-మాత్రానుగామినా తృతీయక్షణే చ-అసతౌ- అన్త్యనాశజనన-సంభవాత్ । తస్మాత్, ఉపాన్త్యనాశాదేవ-అన్త్యనాశ ఇతి ।

తాత్పర్యము :- భేరి నుండి శబ్దమేర్పడునపుడు భేరీ-ఆకాశముల సంయోగము అసమవాయికారణము. భేరీ-దండముల సంయోగము నిమిత్తకారణము. ఇలాగే వెదురు కర్రను వంచినపుడు చటచట అని శబ్దము వచ్చునపుడు వెదురుకర్ర, ఆకాశముల సంయోగము విడిపోవుట (విభాగము) అసమవాయి కారణము. రెండు కర్రలుగా విడిపోవుట నిమిత్తకారణము. ఈ విధముగా, మొదటిగా కలిగే శబ్దము సంయోగమువలన గానీ, విభాగమువలన గానీ కలుగుతుంది. చివరిశబ్దము, మధ్య శబ్దములు శబ్దాన్ని అసమవాయి కారణముగా గలవి, అనుకూలమైన గాలిచే కలిగేవి. వైశేషికసూత్రం (2-2-31) లో ఇదే చెప్పబడింది -'సంయోగమువలన గానీ, విభాగమువలన గానీ, శబ్దంవలన గానీ శబ్దమేర్పడును' అని మొదటి శబ్దము మొ॥ శబ్దాలన్నింటికీ ఆకాశమే సమవాయికారణము. కర్మవలె, బుద్ధి వలె ఈ శబ్దము కూడా మూడుక్షణాలే ఉండును. వీనిలో మొదటి శబ్దము, మధ్య శబ్దములు వాని వలన కలిగే శబ్దాలచే నశిస్తాయి. చివరి శబ్దము తనకంటే ముందున్న శబ్దంచే ఆ శబ్దము తనకంటే ముందున్న శబ్దంచే సుందుడు-ఉపసుందుడనే రాక్షసులు పరస్పరం చంపుకున్నట్లు నశిస్తాయని కొందరంటుంటారు- కాని ఇది సరికాదు-అన్త్యశబ్దము రెండు క్షణాలు మాత్రమే ఉండేది మూడవక్షణంలో ఉండనిది-దానికంటే ముందుండే (ఉపాన్త్య) శబ్దము మూడు క్షణాలు ఉండేది. కనుక ఉపాన్త్యశబ్దముచేత చివరి (అన్త్య) శబ్దము నశించుట సంభవించదు. కాబట్టి ఉపాన్త్యశబ్దము నశించుట చేత అన్త్యశబ్దము నశించుననుట యుక్తము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- వినాశత్వం చ శబ్దస్య-అనుమానాత్। తథాహి-శబ్దః అనిత్యః సామాన్యవత్వే సతి-అస్మదాది బాహ్యేంద్రియగ్రాహత్వాత్ ఘటవత్-ఇతి.

శబ్దస్య-అనిత్యత్వం సాధ్యమ్। అనిత్యత్వంచ వినాశావచ్ఛిన్న స్వరూపవత్వమ్ । నతు వినాశావచ్ఛిన్న సత్తాయోగిత్వమ్ । ప్రాగభావే సత్తాహీనే- అనిత్యత్వాభావప్రసంగాత్। సామాన్యవత్వే నతి అస్మదాదిబాహ్యేంద్రియ గ్రాహత్వం హేతుః । ఇంద్రియాగ్రాహ్యత్వాత్-ఇతి-ఉచ్యమానే ఆత్మని వ్యభిచారః స్యాత్। అతః ఉక్తం బాహ్యేతి । ఏవమపి యోగిబాహ్యేంద్రియేణ గ్రాహ్యే పరమాణ్వాదౌ వ్యభిచారః స్యాత్ । అతో యోగినిరాసార్థముక్తం-అస్మదాదీతి। కిం పునః । యోగిసద్భావే ఘటవదితి । తథాపి సామాన్యాదినా వ్యభిచారః । అత ఉక్తం సామాన్యవత్వే సతీతి । సామాన్యాదిత్రయస్య నిస్సామాన్యత్వాత్ ।

తాత్పర్యము :- శబ్దము నశించే స్వభావము గలదనుట అనుమానము ద్వారా తెలుసుకోవచ్చు-అదెలాగంటే-

శబ్దము అనిత్యము, శబ్దత్వమనే జాతిని గలిగి ఘటము వలె మన బాహ్యేంద్రియము చేత గ్రహింపబడేది కాబట్టి.

ఈ అనుమానప్రయోగంలో శబ్దము అనిత్యమని సాధించాల్సి ఉంది. అనిత్యముగా ఉండడమంటే వినాశము గల స్వరూపాన్ని కలిగి ఉండడమే తప్ప వినాశము గల ఉనికిని కలిగి ఉండడము కాదు. ఎందుకంటే ఉనికేలేని ప్రాగభావములో (ఒక వస్తువు ఉత్పన్నమయ్యేంతవరకు ఉన్న ఆ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వస్తువు యొక్క అభావము-ఉత్పత్తికి ముందు ఉండేది-ప్రాగభావము) అనిత్యమే లేకుండా పోవలసివస్తుంది.

శబ్దత్వమనే జాతిగలిగి మన బాహ్యేంద్రియము చేత గ్రహింపబడేది కనుక 'అనేది హేతువు-కేవలము' ఇంద్రియముచే గ్రహింపబడేది కనుక శబ్దమని నిత్యము అని హేతువును చెప్పి ఉంటే అంతరింద్రియముచే గ్రహింపబడే ఆత్మకు కూడా ఇది వర్తించి హేతువు సవ్యభిచారమై ఉండేది-కనుక 'బాహ్యేంద్రియముచేత గ్రహింపబడేది కనుక శబ్దము అనిత్యమని హేతువును చెప్పడం జరిగింది. ఇలా చెప్పినప్పటికీ యోగిబాహ్యేంద్రియముచే గ్రహింపబడే పరమాణువు మొ॥వానిలో వ్యభిచారము కలుగవచ్చు. అంటే పరమాణువులు కూడా అనిత్యమనే హేతువును గ్రహించినట్లు అవుతుంది. కాబట్టి యోగుల బాహ్యేంద్రియముచే గ్రహింపబడడాన్ని నివారించడానికి హేతువులో 'అస్మదాది' అన్న విశేషణము ఉంది. 'మనవంటి (సాధారణ) వ్యక్తుల బాహ్యేంద్రియముచేత గ్రహింపబడుతుంది కాబట్టి శబ్దము అనిత్యము' అనే హేతువును గ్రహించడం జరిగింది.

(ఆశంక) యోగుల ఉనికిలో ప్రమాణమేమిటి?

(సమాధానము) పరమాణువులు కొందరికి ప్రత్యక్షములు

ప్రమేయాలు (యథార్థంగా తెలియదగినవి) కాబట్టి-ప్రమేయత్వాత్ ఘటము వలె)

'ప్రమేయత్వాత్' అను హేతువుద్వారా పరమాణువులు ప్రత్యక్షాలే అని సాధింపబడింది. ఈ విధంగా 'మన వంటి వారి బాహ్యేంద్రియముచే గ్రహింపబడేది కనుక' అని హేతువును చెప్పినప్పటికీ 'జాతి' మొ॥వానిలో వ్యభిచారము రావచ్చును. కాబట్టి, దానిని నివారించడానికి శబ్దత్వమనే జాతి గలిగి' అని హేతువును విశేషణ సహితంగా చెప్పడం జరిగింది. సామాన్య, సమవాయ, అభావ అనే మూడు ద్రవ్యాలలో జాతి ఉండదు-అంటే

In Public domain. Digitization Muthulakshmi Research Academy
సామాన్యతత్వము, సమవాయత్వము, అభావత్వము అనేవి ఉండవని భావము-కాబట్టి జాతి మొ॥వానిలో వ్యభిచారము అనే దోషము రాదు-

వివరణ :- ప్రాగభావమనేది ఒక వస్తువు ఉత్పన్నమయ్యేంత వరకే ఉండేది. అంటే అనిత్యమన్నమాట. 'వినాశము గల ఉనికిని గలది' అనిత్యమని గ్రహిస్తే వినాశము కలిగి ఉనికే లేని ప్రాగభావము అనిత్యము కాకుండా పోతుంది-కానీ, ప్రాగభావము అనిత్యమే-కాబట్టి, 'వినాశము గల స్వరూపమును' గలది అనిత్యమని గ్రహించాలి-అని భావము.

మూలము :- బుద్ధిసుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్నాః । బుద్ధిః-అర్థప్రకాశో బుద్ధిః

తాత్పర్యము :- ఇప్పుడు బుద్ధి-సుఖము-దుఃఖము-ఇచ్ఛ-ద్వేషము-ప్రయత్నము అనే గుణాలు వివరింపబడుతున్నాయి.

వీనిలో బుద్ధి అనేది పదార్థాన్ని తెలియజేసే గుణము.

(అ) ప్రీతిః సుఖం-సర్వాత్మనాం-అనుకూలవేదనీయమ్ ।

సుఖమంటే ప్రీతి, అందరికీ అనుకూలంగా తెలియదగినది (ఇష్టమైనది)

(ఇ) పీడా-దుఃఖం-సర్వత్మానాం ప్రతికూలవేదనీయమ్ ।

దుఃఖమంటే బాధ, అందరికీ ప్రతికూలంగా తెలియదగినది(అనిష్టము)

(ఈ) రాగః ఇచ్ఛా-రాగము అంటే కోరిక

(ఉ) క్రోధో ద్వేషః । ద్వేషము అంటే క్రోధము

(ఊ) ఉత్సాహః ప్రయత్నః - ప్రయత్నము అంటే ఉత్సాహము

బుద్ధ్యాదయః షట్-మానసప్రత్యక్షాః ।

బుద్ధి మొదలగు ఆరు గుణాలు మనస్సుచే తెలిసేవి (మానస ప్రత్యక్షాలు)

మూలము :- ధర్మాధర్మౌ-సుఖదుఃఖయోరసాధారణకారణే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ధర్మాధర్మౌ। తౌ చ-అప్రత్యక్షౌ-అపి-ఆగమగమ్యౌ। అనుమానగమ్యౌచ - దేవదత్తస్య శరీరాదికం దేవదత్తవిశేషగుణజన్యం, కార్యత్వే సతి దేవదత్తభోగహేతుత్వాత్ దేవదత్తప్రయత్నజన్యవస్తువత్ । యస్తు శరీరాదిజనకః-ఆత్మవిశేషగుణః స ఏవ ధర్మః-ఆధర్మశ్చ । ప్రయత్నాదీనాం శరీరాద్యజనకత్వాత్ ।

తాత్పర్యము :- ధర్మము-అధర్మము-సుఖము, దుఃఖము అనే రెంటికి అసాధారణ కారణములు క్రమంగా ధర్మము, అధర్మము-ఇవి ప్రత్యక్షముగా తెలిసేవి కానప్పటికీ వేదముల ద్వారా తెలియాల్సినవి-అనుమానముచే కూడా తెలిసేవి-

దేవదత్తుని శరీరము మొ।। అతని విశేషగుణాలవల్ల కలిగేది (ప్రతిజ్ఞ)

ఎందుకంటే అది కార్యము, దేవదత్తుని భోగానికి సాధనము (హేతువు)

దేవదత్తుని ప్రయత్నముతో కలిగే వస్తువువలె (ఉదాహరణము)

శరీరాన్ని కలిగించేది ఆత్మవిశేషగుణము. అదే ధర్మము లేదా అధర్మము. ప్రయత్నము మొదలైనవి శరీరాదులను కలిగించలేవు. కాబట్టి ధర్మాధర్మాలనే కారణంగా చెప్పాలి అని భావము.

వివరణ :- ఈ విధమైన న్యాయప్రయోగము ద్వారా ధర్మాధర్మాలే శరీరాన్ని కలిగించేవి అంటే పునర్జన్మకు కారణమని నిరూపించడం జరిగింది.

మూలము :- సంస్కారః-సంస్కారః త్రివిధః । వేగో, భావనా, స్థితిస్థాపకశ్చేతి। తత్ర వేగః పృథివ్యాది చతుష్టయవృత్తిః క్రియాహేతుశ్చ । భావనాఖ్యసంస్కారః ఆత్మమాత్రవృత్తిః-అనుభవజన్యః స్మృతిహేతుః । స చ ఉద్బుద్ధః । ఏవ స్మృతిం జనయితి। ఉద్బోధశ్చ సహకారిలాభాత్। సహకారిణశ్చ సంస్కారస్య

In Public domain. Digitization Muthulakshmi Research Academy
సదృశదర్శనాదయః । యథోక్తం-'సదృశాదృష్టచిన్తాద్యా స్మృతిబీజస్య బోధకా' ఇతి। స్థితిస్థాపకస్తు స్పర్శవద్విశేషవృత్తిః । అన్యథాభూతస్య-స్వాశ్రయస్య ధనురాదేః పునస్తథైవ స్థాపకః ।

తాత్పర్యము :- సంస్కారము-సంస్కారము మూడు విధాలు వేగము, భావన, స్థితిస్థాపకము అని,

1) వేగము-పృథివీ, జలము, తేజస్సు, వాయువు అనే నాల్గింటిలో ఉంటుంది. క్రియ చేత పుడుతుంది.

2) భావన-ఆత్మలో మాత్రమే ఉంటుంది. అనుభవము ద్వారా కలిగే ఈ సంస్కారము స్మృతిని కలిగిస్తుంది. భావన అనే సంస్కారము ఉద్బుద్ధమైనపుడే స్మృతిని కలిగిస్తుంది. ఉద్బోధము సహకారి లాభము వలన కలుగును. సహకారులు అంటే 'ముందు చూచిన దాని వలె నున్న వాటిని చూడడం మొదలైనవి-అంటే దేని స్మృతి కలుగుతుందో దానివలె నున్న వాటిని చూడడం మొ॥వి. అందుకే 'ఒకేరకంగా ఉండడం, అదృష్టము, ఆలోచన మొదలైనవి స్మృతియొక్క బీజాన్ని పెంచునని' అని చెప్పారు.

3) స్థితిస్థాపకము-ఈ సంస్కారము స్పర్శగల విశేష ద్రవ్యములలో ఉంటుంది-తనకు ఆశ్రయమైన విల్లు మొ॥నవి ఒక స్థితి నుండి వేరే స్థితిని పొందినపుడు పూర్వస్థితిని పొందించునది ఈ సంస్కారము.

మూలము :- ఏతే బుద్ధ్యాదయః - అధర్మాన్తా భావనా చ - ఆత్మవిశేషగుణాః

తాత్పర్యము :- బుద్ధి, సుఖం, దుఃఖం, కోరిక, ద్వేషము, ప్రయత్నము, ధర్మము, అధర్మము, భావన అనే సంస్కారము-ఇవన్నీ ఆత్మ యొక్క విశేషగుణాలు.

గుణాః ఉక్తాః

గుణములు చెప్పబడ్డాయి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- కర్మన్-ఇదానీం కర్మ-ఉచ్యతే । చలనాత్మకం కర్మ। గుణః- ఇవ ద్రవ్యమాత్రవృత్తి-అవిభుపరిమాణేన మూర్తత్వాపర-నామ్నా సహేకార్థసమవేతమ్ । పూర్వసంయోగనాశే సతి-ఉత్తర సంయోగహేతుశ్చ । తచ్చ ఉక్షేపణ-అపక్షేపణ- ఆకుంచన-ప్రసారణగమన భేదాత్ పంచధా । భ్రమణాదయస్తు గమనేనైవ గృహ్యన్తే ।

తాత్పర్యము :- కర్మ-ఇపుడు కర్మ చెప్పబడుతుంది-కదలిక స్వరూపంగా గలది కర్మ. గుణము ద్రవ్యములో మాత్రమే ఉన్నట్లు కర్మ కూడా ద్రవ్యములో ఉండును-విభు (సర్వవ్యాపి) ద్రవ్యాలలో ఉండని మూర్తత్వమనే పేరు గల పరిమాణముతో కలిసి సమవాయసంబంధముతో ఉంటుంది-ముందు వస్తువుతో సంయోగము నశించగా తరువాతి వస్తువుతో సంయోగము కలుగుటకు కర్మ కారణము. ఇది ఉత్క్షేపణ (పైకివెళ్ళుట) అపక్షేపణ (క్రిందికి వెళ్ళుట) ఆకుంచన (ముడుచుకొనుట) ప్రసారణ (విస్తరించుట) గమన (వెళ్ళుట) అనే బేధాలతో ఐదు విధాలు-చుట్టూ తిరుగుట (భ్రమణము) మొ।।నవి గమనమువలన తెలియవలెను.

మూలము :- సామాన్యమ్-అనువృత్తిప్రత్యయహేతుః సామాన్యమ్। ద్రవ్యాదిత్రయవృత్తి, నిత్యం-ఏకం-అనేకానుగతం చ । తత్-ద్వివిధం పరం-అపరంచ। పరం సత్తా బహువిషయత్వాత్ । సా చ-అనువృత్తిమాత్రహేతుత్వాత్ సామాన్యమాత్రమ్ । అపరం ద్రవ్యత్వాది-అల్పవిషయత్వాత్ । తచ్చ-వ్యావృత్తేరపి హేతుత్వాత్ సామాన్యవిశేషః ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- సామాన్యము-అనువృత్తి (ఒకే ఆకారానికి చెందిన వానిని వెంటవెంట గ్రహించుట) అను జ్ఞానానికి హేతువు-(ద్రవ్య, గుణ, కర్మ అనే మూడింటిలో ఉంటుంది. సామాన్యమనేది ఒకటి కాని అనేక పదార్థాలలో గాని (ఒకటి కంటే ఎక్కువైనా పదార్థాలలో) నిత్యంగా ఉంటుంది. అంటే ఒక దాంట్లోనే ఉండదు. సామాన్యం పరము-అపరమని రెండు విధాలు-పర సామాన్యమంటే సత్తా (ఉనికి) యే. అనేకములలో ఉంటుంది కాబట్టి. అనువృత్తిని మాత్రమే కలిగిస్తుంది కాబట్టి ఇది సామాన్యమాత్రము. అపర సామాన్యము-ద్రవ్యత్వము, గుణత్వము మొ॥ తక్కువ వాటిలో ఉంటుంది కాబట్టి అపరసామాన్యము.

అపరసామాన్యము అనువృత్తినే గాక వ్యావృత్తిని (మిగతావాటి నుండి వేరు చేయుటను) కూడా కలిగిస్తుంది కాబట్టి సామాన్యము యొక్క విశేషము.

మూలము :- అత్ర కశ్చిదాహ-వ్యక్తివ్యతిరిక్తం సామాన్యం నాస్తి। అత్ర బ్రూమః। కిమాలంబనా తర్హి భిన్నేషు విలక్షణేషు గోపిణ్డేషు। ఏకాకారా బుద్ధిః వినా సర్వానుగతం-ఏకం కించిత్ । అస్తి చేత్ తదేవ సామాన్యమ్-ఇతి । నను తస్య వ్యావృత్తి- కృత్తైకాకారా బుద్ధిరస్తి-తథాహి-సర్వేష్వపి గోపిండేషు-అగోపిండేభ్యో వ్యావృత్తి రస్తి। తేన-అగోవ్యావృత్తి విషయ ఏవ-అయం ఏకాకారప్రత్యయః- అనేకేషు గోపిండేషు-నతు విధిరూపగోత్వసామాన్యవిషయః । నైవమ్-విధిముఖేనైవ ఏకాకార ప్రత్యయస్ఫురణాత్ ।

తాత్పర్యము :- (సామాన్యాన్ని అంగీకరించని బౌద్ధులు) ఈ విషయంలో వ్యక్తి కంటే విడిగా సామాన్యం లేదు అని అంటారు. సమాధానంగా మేమంటాము-సామాన్యాన్ని అంగీకరించకపోతే విలక్షణంగా ఉన్న అనేక

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గోవులలో ఒకే రూపం గల జ్ఞానానికి అన్నింటిలో ఉండే ఏదో ఒకటి లేకుండా ఆలంబనమేది? ఆ ఆలంబనమే సామాన్యమని మా సమాధానము.

(ఆకాంక్ష) ఆ జ్ఞానము వ్యావృత్తి (భేదము) వలన గలిగిన ఒకే రూపము గలది. అదెలాగంటే-అన్ని గోవులకు గోవులు కాని వాటి నుండి వ్యావృత్తి ఉంది. దానిచే అనేక గోవులలో 'గోవు' అనే ఒకే రూపం గల జ్ఞానము గోవులు కాని వాటిని వేరు చేసే జ్ఞానం వలన కలిగింది-అంతేకాని విధి రూపంలోని గోత్వమనే సామాన్యానికి చెందినది కాదు.

(సమాధానము) సామాన్యము నిషేధముఖంగా ఉంటుందన్నది సరికాదు-విధిముఖంగానే అన్నీ ఒకే ఆకారము గలవన్న జ్ఞానము స్ఫురించును.

మూలము :- విశేషః-విశేషో నిత్యద్రవ్యవృత్తిః । వ్యావృత్తి-బుద్ధిమాత్రహేతుః। నిత్యద్రవ్యాణి-ఆకాశదీని పంచ, పృథివ్యాదయః-చత్వారః పరమాణురూపాశ్చ ।

తాత్పర్యము :- విశేషము నిత్యద్రవ్యములలో ఉంటుంది. ఒకటి వేరొక దాని కంటే వేరు అన్న జ్ఞానాన్ని ఇది కలిగించును. నిత్యద్రవ్యాలంటే ఆకాశ, కాల, దిక్, ఆత్మ, మనస్సనే అయిదు. అలాగే పరమాణురూపాలు గల నాలుగు భూతములు.

మూలము :- సమవాయః-అయుత సిద్ధయోః సంబంధః సమవాయః। స చోక్తః। నను-అవయవావయవినౌ అయుతసిద్ధౌ। తయోః సంబంధః- సమవాయః । న చైతద్యుక్తమ్ । అవయవాతిరిక్తస్య-అవయవినః-అభావాత్। పరమాణవోహి యథాతథా సన్నికృష్టా బహవః-ఘటోఽయం, ఘటోఽయం-ఇతి గృహ్యన్తే ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అత్రోచ్యతే-అస్తి-ఏకః స్థూలో ఘటః ఇతి ప్రత్యక్షా బుద్ధిః। న చ సా పరమాణుషు-అనేకేషు-అస్థూలేషు-అతీన్ద్రియేషు భవితుమర్హతి । భ్రాన్తేయం బుద్ధిరితి చేత్-న । బాధకాభావాత్ ।

తాత్పర్యము :- సమవాయము-విడివడని పదార్థాల మధ్యనున్న సంబంధము సమవాయము. ఇది ముందే చెప్పబడింది.

(ఆకాంక్ష) అవయవము, అవయవి రెండూ అయుతసిద్ధాలని కదా చెప్పారు. కానీ ఇది అయుక్తము. అవయవాలకంటే విడిగా అవయవి అనేది లేదు. కనుక అనేక పరమాణువులు ఏదో ఒక రీతిలో కలిసి ఇది ఘటము, ఇది ఘటము అనే జ్ఞానంలో గ్రహింపబడతాయి.

(సమాధానము) చెప్పబడుతుంది. స్థూలంగా ఉన్న ఘటమనే వస్తువొకటి ఉన్నదన్నది ప్రత్యక్షజ్ఞానము-స్థూలము కాని, అతీంద్రియములైన పరమాణువులనేకములు కలిసినపుడు ఘటమనే జ్ఞానము ప్రత్యక్షంగా కలుగజాలదు. ఈ బుద్ధి భ్రమ వలన కలిగేది అని కూడా అనరాదు. స్థూలంగా ఘటమనే బుద్ధిని బాధించే (ఖండించే) దేదీ లేనందువలన-

మూలము :- తదేవం షట్ పదార్థాః ద్రవ్యాదయో వర్ణితాః । ఏతే చ విధిముఖప్రత్యయవేద్యత్వాత్ భావరూపా ఏవ ।

తాత్పర్యము :- ఈ విధంగా ద్రవ్యము మొదలైన ఆరు పదార్థాలు వర్ణింపబడ్డాయి. విధిముఖంగానున్న జ్ఞానముచే తెలియదగినవి కాబట్టి భావరూపాలే ఈ ఆరు పదార్థాలు.

మూలము :- అభావః-ఇదానీం నిషేధముఖప్రమాణగమ్యః అభావరూపః సప్తమః పదార్థః ప్రతిపాద్యతే । స చ - అభావః సంక్షేపతో ద్వివిధః । సంసర్గాభావః అన్యోన్యాభావశ్చ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంసర్గాభావస్త్రివిధః–ప్రాగభావః, ప్రధ్వంసాభావః అత్యన్తాభావశ్చ।

తాత్పర్యము :– ఇపుడు నిషేధముఖంగా ప్రమాణముచే తెలియబడే అభావమనే ఏడవ పదార్థము ప్రతిపాదించబడుతుంది. ఈ అభావము సంక్షేపంగా రెండు విధాలు– (1) సంసర్గాభావము (2) అన్యోన్యాభావము.

సంసర్గాభావము మూడు విధాలు (1) ప్రాగభావము (2) ప్రధ్వంసాభావము (3) అత్యన్తాభావము

మూలము :– ఉత్పత్తేః ప్రాక్ కారణే కార్యస్య–అభావః–ప్రాగభావః। యథా తన్తుషు పటాభావః । స చ అనాదిః ఉత్పత్తేరభావాత్ । వినాశీ చ, కార్యస్య తద్వినాశరూపత్వాత్ ।

తాత్పర్యము :– ప్రాగభావమంటే ఉత్పత్తికి ముందు కార్యము కారణములో లేకపోవడం. ఉదా। అభావానికి ముందు దారాలలో వస్త్రమనే కార్యము ఉండకపోవడం–అ అభావానికి ఉత్పత్తి లేదు కనుక ఇది అనాది–కార్యము యొక్క ఉత్పత్తి ఈ అభావానికి వినాశము కనుక, ఈ అభావము నాశనము గలది–

(అ) ఉత్పన్నమైనది తన కారణముతో లేకపోవుట ప్రధ్వంసాభావము.

వినాశమన్నమాట. ఉదాహరణానికి, ఘటము పగిలిపోయినపుడు ఆ పగిలిన పెంకులలో ఘటమన్నది లేకపోవుట. ఇది గదతో కొట్టడం మొదలైన వాటి వలన కలుగుతుంది. ప్రధ్వంసాభావానికి ఉత్పత్తి ఉంది కానీ వినాశము లేదు. నష్టమైనది మరల ఉత్పన్నమవుతుంది కదా ! కాబట్టి వినాశము లేదు.

మూలము :– త్రైకాలికః అభావః అత్యన్తాభావః । యథా వాయౌ రూపాభావః ।

తాత్పర్యము :– భూత, భవిష్యత్, వర్తమానకాలాలలో ఒక పదార్థము

In Public domain. Digitization Muthulakshmi Research Academy
లేకపోవడం అత్యన్తాభావం. ఉదా॥ వాయువులో రూపము లేకపోవడం. ఏ కాలంలోనూ ఉండనిదని అర్థం.

మూలము :- అన్యోన్యాభావస్తు తాదాత్మ్యప్రతియోగికః । ఘటఃపటో న భవతి-ఇతి ।

తాత్పర్యము :- పరస్పరము అభావము గలిగినది అన్యోన్యాభావము. ఘటము పటము కాదు అను వాక్యములో పరస్పరము అభావము ఉండుట అన్యోన్యాభావము.

మూలము :- తదేవం-అర్థాః-వ్యాఖ్యాతాః ।

తాత్పర్యము :- ఈ విధంగా పదార్థాలు వాఖ్యానించబడ్డాయి.

మూలము:- నను జ్ఞానాత్ బ్రహ్మణో వా వ్యతిరిక్తా అర్థాః న సన్తి!

తాత్పర్యము :- (ఆశంక) జ్ఞానము కంటే, బ్రహ్మకంటే విడిగా పదార్థాలే లేవు కదా !

మూలము :- మైవమ్ । అర్థానామపి ప్రత్యక్ష సిద్ధత్వేన-అశక్యాపలాపత్వాత్ ।

తాత్పర్యము :- అది సరికాదు-అర్థాలు కూడా ప్రత్యక్షంగా సిద్ధిస్తున్నాయి. కాబట్టి వాటిని కాదని తోసిపుచ్చడం శక్యం కాదు. కనుక జ్ఞానం కంటే, బ్రహ్మకంటే విడిగా పదార్థాలున్నాయని గ్రహించాలి.

బుద్ధి

మూలము :- బుద్ధిరుపలబ్ధిః-జ్ఞానం, ప్రత్యయ ఇత్యాదిభిఃపర్యాయశబ్దైః-యత్ -అభిధీయతే సా బుద్ధిః । అర్థప్రకాశో వాబుద్ధిః । సా చ సంక్షేపతో ద్వివిధా అనుభవః, స్మరణం చ ।అనుభవో ద్వివిధః యథార్థః - అయథార్థశ్చ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- ఉపలబ్ధి, జ్ఞానము, ప్రత్యయము మొ॥ పర్యాయ శబ్దాలచే తెలియబడేది బుద్ధి, లేదా పదార్థాలు తెలియడమే బుద్ధి. ఇది సంక్షేపంగా రెండు విధాలు. అనుభవము, స్మరణమని, అనుభవము యథార్థము, అయథార్థమని మళ్ళీ రెండు రకాలు.

మూలము :- తత్ర యథార్థః-అవిసంవాదీ-స చ ప్రత్యక్షాదిభిః ప్రమాణైః జన్యతే। యథా చక్షురాదిభిః-అదృష్టైః-ఘటాదిజ్ఞానమ్. ధూమాది లింగజ్ఞానాత్ వహ్న్యాది జ్ఞానమ్। గోసాదృశ్యదర్శనాత్। గవయపదవాచ్యతా జ్ఞానమ్।

అగ్నిష్టోమేన స్వర్గకామో యజేత ఇత్యాదివాక్యాత్-అగ్నిష్టోమస్య స్వర్గసాధనతా జ్ఞానమ్।

తాత్పర్యము :- ఈ రెండురకాల అనుభవాలలో యథార్థానుభవమంటే, గ్రహింపబడే పదార్థంతో అన్ని రీతులా కుదిరిపోవు జ్ఞానము. ఏ లోపమూ లేని కన్ను మొ॥ ఇంద్రియాలచే గ్రహింపబడు ఘటము మొ॥వాని జ్ఞానము యథార్థానుభవము. అలాగే ధూమము మొ॥ హేతువుల జ్ఞానం వలన కలిగే అగ్ని మొ॥వాని జ్ఞానము యథార్థానుభవమే-గోవుతో సాదృశ్యముండుట చూచి గవయవమనే పదముచే చెప్పబడుదానిని తెలుసుకోవడమూ యథార్థానుభవమే. అలాగే స్వర్గమును కోరువాడు అగ్నిష్టోమముతో యజించాలి' అన్న వేద వాక్యముచే అగ్నిష్టోమము స్వర్గమును సాధించుచున్న జ్ఞానము కూడా యథార్థానుభవమే.

మూలము :- అయథార్థస్తు-అర్థవ్యభిచారీ, అప్రమాణజన్యః। స త్రివిధః- సంశయః, తర్కః విపర్యయశ్చ। సంశయతర్కౌ వక్ష్యతే। విపర్యయస్తు-అతస్మింస్తద్గ్రహః। భ్రమ ఇతి యావత్। యథా

In Public domain. Digitization Muthulakshmi Research Academy
పురోవర్తిని – అరజత శుక్త్వాదౌ రజతారోపః 'ఇదం రజతం ఇతి'

తాత్పర్యము :– పదార్థమును తప్పి వర్తించే జ్ఞానము, ప్రమాణములచే పుట్టినది యగు జ్ఞానము అయథార్థము–ఇది సంశయము, తర్కము, విపర్యయము అని మూడు విధాలు. సంశయము, తర్కము తరువాత చెప్పబడతాయి. అది కాని పదార్థంలో అది అనే జ్ఞానము విపర్యయము. భ్రమ అన్నమాట. ఉదా॥ ఎదుట ఉన్న రజతము కాని ముత్యపు చిప్ప మొ॥ వాటిలో వెండిని ఆరోపించడం, ఇది వెండి అని జ్ఞానాన్ని పొందడం విపర్యయము.

మూలము :– స్మరణమపి ద్వివిధం–యథార్థం–అయథార్థమితి। తదుభయం జాగరే స్వప్నే సర్వమేవ జ్ఞానం స్మరణం–అయథార్థం చ। దోషవశేన తదితి స్థానే ఇదమిత్యుదయాత్।

తాత్పర్యము :– స్మరణం కూడా యథార్థము, అయథార్థము అని రెండు విధాలు. ఈ రెండు విధాల స్మరణము జాగృదావస్థలో సంభవిస్తుంది. స్వప్నములో పొందే జ్ఞానమంతా స్మరణము, అయథార్థము, దోషవశముచేత వేరొకదాని స్థానంలో ఒక జ్ఞానము ఉదయించడం వలన స్వప్నజ్ఞానము అయథార్థమే.

మూలము :– సర్వం జ్ఞానం నిరాకారమేవ। న తు జ్ఞానే–అర్థేన స్వస్య–ఆకారో జన్యతే సాకారజ్ఞానవాదనిరాకరణాత్। అత ఏవ–అర్థానుమానమపి నిరస్తమ్। ప్రత్యక్షసిద్ధత్వాత్। ఘటాదేః। సర్వం జ్ఞానమర్థనిరూప్యం, అర్థప్రతిబద్ధస్యైవ తస్య మనసా నిరూపణాత్। 'ఘటజ్ఞానవాన్–అహం' ఇత్యేవ న తు 'జ్ఞానవానహం' ఇత్యేతావన్మాత్రం జ్ఞాయతే।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- జ్ఞానమంతా నిరాకారమే. పదార్థము చేత తన ఆకారము జ్ఞానములో కలిగింపబడదు ఎందుకంటే ఆకారము గలది జ్ఞానమను వాదము నిరాకరింపబడినది. కాబట్టి ఆకారముచేత పదార్థాలను అనుమానించవచ్చున్నది కూడా నిరాకరింపబడినది. ఘటము మొ॥నవి ప్రత్యక్షంగా సిద్ధమైనప్పుడు వాటి ఆకారముచేత వాటిని అనుమానించవచ్చు అనడం అయుక్తము. (ఇది బాధితమనే హేత్వాభాసము). అన్ని జ్ఞానాలు పదార్థాల చేతనే నిరూపింపబడేవి. ఎందుకంటే పదార్థాలతో సంబంధము గలిగే ఆయా జ్ఞానాలు మనసుచే నిరూపించబడతాయి. 'ఘటానికి చెందిన జ్ఞానమును గలవాడని నేను' అని జ్ఞానం గ్రహింపబడుతుంది. అంతేతప్ప 'జ్ఞానమును గలవాడిని నేను' అని కేవల జ్ఞానం గ్రహింపబడదు.

మనస్

మూలము :- అంతరింద్రియం మనః-తచ్ఛోక్తమేవ

తాత్పర్యము :- మనస్సు అంతరింద్రియము. ముందే చెప్పబడినది.

ప్రవృత్తిః

మూలము :- ప్రవృత్తిః-ధర్మాధర్మమయీ యాగాదిక్రియా। తస్యా జగద్వ్యవహారసాధకత్వాత్ ।

తాత్పర్యము :- ప్రవృత్తి అంటే ధర్మ-అధర్మమయంగా ఉండే యాగాదిక్రియ అదే జగత్తులోని వ్యవహారాలను సాధించేది గదా !

దోషః

మూలము :- దోషా రాగద్వేషమోహాః-రాగ ఇచ్ఛా, ద్వేషో మన్యుః క్రోధ ఇతి యావత్। మోహో మిథ్యాజ్ఞానం, విపర్యయ ఇతి యావత్।

In Public domain. Digitization Muthulakshmi Research Academy
తాత్పర్యము :- దోషాలంటే రాగము, ద్వేషము, మోహము, రాగమంటే కోరిక, ద్వేషమంటే మన్యు లేదా క్రోధము. మోహమంటే భ్రాంతి లేదా విపర్యయము.

ప్రేత్యభావః

మూలము :- పునరుత్పత్తిః ప్రేత్యభావః । స చ-ఆత్మనః పూర్వదేహనివృత్తౌ అపూర్వదేహసంఘాతలాభః ।

తాత్పర్యము :- మరల ఉత్పన్నమవడమే ప్రేత్యభావము. పూర్వదేహము తొలగిపోగా ఆత్మ వేరొక దేహసమూహాన్ని పొందడం అని అర్థము.

ఫలమ్

మూలము :- ఫలం భోగః సుఖదుఃఖానుభవః

తాత్పర్యము :- ఫలమంటే భోగము. సుఖదుఃఖాల అనుభవమని అర్థము.

దుఃఖమ్

మూలము :- పీడా దుఃఖమ్-తచ్చోక్తమేవ ।

తాత్పర్యము :- దుఃఖమంటే పీడ. అది ముందే చెప్పబడింది.

అపవర్గః

మూలము :- మోక్షోఽపవర్గః । స చ-ఏకవింశతిప్రభేదభిన్నస్య దుఃఖస్య- ఆత్యన్తికీ నివృత్తిః । ఏకవింశతి ప్రభేదాస్తు శరీరం, షడింద్రియాణి, షడ్విషయాః, షడ్బుద్ధయః, సుఖం, దుఃఖం చేతి గౌణముఖ్యభేదాత్ । సుఖంతు దుఃఖమేవ దుఃఖానుషంగాత్ । అనుషంగః=అవినాభావః । సచాయం ఉపచారః-మధుని విషసంయుక్తే మధునోఽపి విషపక్షనిక్షేపవత్ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అపవర్గము

తాత్పర్యము :- అపవర్గమంటే మోక్షము. ఇరవై ఒక్క భేదాలు గల దుఃఖము పూర్తిగా తొలగడమే మోక్షము. శరీరము, ఆరు ఇంద్రియాలు, ఆరు విషయాలు, ఆరు బుద్ధులు, సుఖము, దుఃఖము అని గౌణ (అప్రధానము) ముఖ్య (ప్రధానము) అనే భేదంతో దుఃఖము ఇరవై ఒక్క రకాలు. సుఖము కూడా దుఃఖముతో కలిసి ఉన్నందువలన దుఃఖమే. అనుషంగమంటే విడిచి ఉండకపోవడం. ఇలా దుఃఖముతో కలిసి ఉన్న సుఖాన్ని దుఃఖంగా భావించడమంటే విషంతో కూడి ఉన్న తేనెను విషపక్షంలో పడవేయడమన్న మాట. (తేనెను కూడా విషంగానే భావించడం)

మూలము :- స పునరపవర్గః కథమ్ ?

తాత్పర్యము :- ఆ మోక్షము కలుగు క్రమమేమిటి ?

మూలము :- ఉచ్యతే-శాస్త్రోద్విదితపదార్థ సమస్త్వతత్త్వస్య విషయదోషదర్శనేన విరక్తస్య ముముక్షోః ధ్యాయినో ధ్యానపరిపాకవశాత్ సాక్షాత్కృతాత్మనః క్లేశహీనస్య నిష్కామకర్మ అనుష్టానాత్-అనాగతధర్మాధర్మౌ-అనర్జయతః, పూర్వోపాత్త-ధర్మాధర్మప్రచయం యోగప్రభావాత్ విదిత్వా సమాహృత్య భుంజానస్య, పూర్వకర్మనివృత్తౌ వర్తమానశరీరాదివిగమే-అపూర్వశరీరాభావాత్-ఏకవింశతి దుఃఖసంబంధో న భవతి కారణాభావాత్ । యః-అయం- ఏకవింశతి దుఃఖహానిః సః-అపవర్గః ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- మోక్షము కలిగే క్రమము చెప్పబడుచున్నది-

శాస్త్రము ద్వారా పదార్థముల తత్త్వమంతటినీ తెలిసినవాడు, విషయముల దోషమును తెలిసి వైరాగ్యము పొంది మోక్షమును కోరువాడు, ధ్యానము చేయువాడు, ధ్యానము యొక్క పరిపాకము వలన ఆత్మ సాక్షాత్కారమును పొందినవాడు, క్లేశముల తొలగినవాడు. నిష్కామకర్మ నాచరించడంతో ధర్మాధర్మములను పొందనివాడు, ముందే పొందిన ధర్మా ధర్మములను యోగప్రభావముతో తెలిసి వానిని సంయమముతో అనుభవించువాడు అగు వ్యక్తికి పూర్వకర్మ తొలగిపోగా ఇప్పుడున్న శరీరము మొ।।నవి తొలగగా, వేరొక శరీరము అను కారణముకూడా, తొలగిపోగా ఇరవైఒక్క రకాల దుఃఖముతో సంబంధమేర్పడదు.

ఇలా ఇరవైఒక్క రకాల దుఃఖము నశించుటే అపవర్గము.

సంశయః

మూలము :- ఇదానీం సంశయమాహ-ఏకస్మిన్ ధర్మిణి విరుద్ధనానార్థావమర్శః సంశయః స త్రివిధః।

(అ) తత్రాద్యో విశేషాదర్శనే సతి సమానధర్మదర్శనజః యథా స్థాణుర్వా పురుషో వేతి। ఏకస్మిన్నేవ హి పురోవర్తిని ద్రవ్యే స్థాణుత్వనిశ్చాయకం వక్రకోటరాదికం, పురుషత్వనిశ్చాయకం శిరఃపాణ్యాదికం వా విశేషమపశ్యతః స్థాణుపురుషయోః సమానధర్మమూర్ధ్వతాదికం చ పశ్యతః పురుషస్య భవతి సంశయః కిమయం స్థాణుర్వా పురుషో వేతి।

తాత్పర్యము :- అ-ఇపుడు సంశయము చెప్పబడుతుంది-ఒక వస్తువు నందు (ధర్మిలో) విరుద్ధమైన అనేక అర్థాలను గ్రహించుట సంశయము. ఇది మూడు విధాలు -

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(అ) విశేషమును చూడనపుడు సమానధర్మములను చూచుటచే కలుగు సంశయము మొదటిది –

ఎదుట ఉన్న ఒకే ద్రవ్యంలో–స్థాణువని నిశ్చయించే వక్రత, చెట్టుతొర్రి లాంటివాటిని లేదా పురుషుడని నిశ్చయించే తల, చేతులు మొ॥వానిని విశేషాలను గ్రహించక స్థాణు, పురుషులకు సమానధర్మమైన ఎత్తు మొ॥వానిని గ్రహించిన పురుషునికి ఇది స్థాణువా పురుషుడా అని సంశయము కలుగుతుంది ఇది మొదటిది.

మూలము :– (ఆ) ద్వితీయస్తు సంశయో, విశేషాధర్శనే సతి విప్రత్తిపత్తిజః యథా శబ్దో నిత్య ఉత–అనిత్య ఇతి । తథాహి–ఏకో బ్రూతే నిత్య ఇతి । అపర అనిత్య ఇతి । తయోర్విప్రతిపత్త్యా మధ్యస్థస్య పుంసః విశేషం–అపశ్యతః భవతి సంశయః కిమయం నిత్య–ఉత అనిత్య ఇతి ।

తాత్పర్యము :– (ఆ) ఇక రెండవ సంశయము. ఒకే ద్రవ్యములోని విశేషాన్ని గ్రహించినపుడు విరుద్ధప్రతిపత్తుల (విరుద్ధాభిప్రాయాల) వలన కలిగేది. ఉదాహరణానికి–శబ్దము నిత్యమా అనిత్యమా అని సంశయము. ఒకడంటాడు శబ్దము నిత్యమని. వేరొకడు అనిత్యమంటాడు–వీరి విరుద్ధాభిప్రాయము వలన మధ్యస్థుడైన పురుషునికి విశేషమును గమనించనందుచే శబ్దము నిత్యమా అనిత్యమా అన్న సంశయ మేర్పడుతుంది.

మూలము :– (ఇ) తృతీయో విశేషదర్శనే సతి–అసాధారణ ధర్మదర్శనజః । స యథా నిత్యాత్–అనిత్యాచ్చ వ్యావృత్తేన భూమాత్రసాధారణేన గంధవత్త్వేన విశేషం–అపశ్యతః భువి నిత్యత్వానిత్యసంశయః । తథాహి–సకలనిత్యవ్యావృత్తేన గంధవత్త్వేన

In Public domain. Digitization Muthulakshmi Research Academy
చ యోగాత్ భూః కిం-అనిత్యా? ఉత, సకలానిత్యవ్యావృత్తేన తేనైవ యోగాత్-నిత్యా? ఇతి సంశయః ।

తాత్పర్యము :- ఇక మూడవ భేదము-విశేషాన్ని చూడనపుడు అసాధారణ ధర్మాన్ని చూడగా గలిగే సంశయము. ఉదాహరణానికి-నిత్యము, అనిత్యముల నుండి వేరుగా ఉండి భూమిలో మాత్రమే ఉన్న గంధవత్త్వమనే గుణమును చూచి విశేషమును చూడని వానికి నిత్యమా? అనిత్యమా అని సంశయం ఏర్పడుతుంది. అదెలాగంటే-

అన్ని నిత్యపదార్థాలనుండి వేరైన గంధవత్త్వమనే అసాధారణ ధర్మమును గల భూమి అనిత్యమా ? లేదా

అన్ని అనిత్యపదార్థాలనుండి వేరైన గంధవత్త్వమనే అసాధారణ ధర్మమును గలిగినందున భూమి నిత్యమా? అని సంశయం కలుగుతుంది.

ప్రయోజనమ్

మూలము :- యేన ప్రయుక్తః ప్రవర్తతే తత్ ప్రయోజనమ్ । తత్తు సుఖదుఃఖాప్తి హానీ । తదర్థాహి ప్రవృత్తిస్సర్వస్య స్వస్థస్య ।

తాత్పర్యము :- దేనిచేత ప్రేరితుడై (కర్మ యందు మనిషి) ప్రవర్తిస్తాడో అది ప్రయోజనము. అది సుఖమును పొందుట, దుఃఖమును విడుచుట. స్వస్థుడైన (ఆరోగ్యంగా ఉన్న) ప్రతివాడూ దానికోసమే ప్రవర్తిస్తాడు.

దృష్టాన్తః

మూలము :- వాది ప్రతివాదినోస్సమ్ప్రతిపత్తివిషయోఽర్థో దృష్టాన్తః। స ద్వివిధః । ఏకస్సాధర్మ్యదృష్టాన్తః । యథా ధూమవత్త్వస్య హేతోర్మహానసమ్ । ద్వితీయస్తు వైధర్మ్యదృష్టాన్తః యథా తస్యైవ మహాహ్రదః ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :– వాదంలో పాల్గొంటున్న ఇద్దరికి (వాది–ప్రతవాది) సమానమైన (విరుద్ధము గాని) ప్రతిపత్తి (జ్ఞానము) గల అర్థము దృష్టాన్తము. అంటే దేని విషయంలో వాది ప్రతివాదులిద్దరూ విరోధమును చూపక సమ్మతిస్తారో అది. ఈ దృష్టాన్తము రెండు విధాలు.

1) సాధర్మ్యదృష్టాన్తము – సమానధర్మముగల దృష్టాన్తము – పర్వతము అగ్ని గలది, ధూమము కలది కాబట్టి అని ప్రయోగించినపుడు 'ధూమవత్త్వము' అనే హేతువుకు మహానసము (వంటిల్లు) సాధర్మ్యముచే దృష్టాన్తము– పర్వతముపైనున్నటువంటి ధూమమే మహానసంలోనూ ఉంది కాబట్టి–

2) వైధర్మ్యదృష్టాన్తము – విరుద్ధ ధర్మముగల దృష్టాన్తము. ముందు చూపిన ఉదాహరణంలో మహాహ్రాదాన్ని ఉదాహరణంగా (దృష్టాన్తంగా) చూపిస్తే అది వైధర్మదృష్టాన్తము – ఎందుకంటే మహాహ్రదంలో అగ్ని లేదన్న నిశ్చయం వుంది కదా ! కాబట్టి అది విరుద్ధధర్మము గలది –

సిద్ధాన్తః

మూలము:– ప్రామాణికత్వేన–అభ్యుపగతోఽర్థః సిద్ధాన్తః । స చతుర్ధా–సర్వతన్త్ర, ప్రతితన్త్ర, అధికరణ, అభ్యుపగమసిద్ధాన్తభేదాత్। తత్ర–సర్వతన్త్రసిద్ధాన్తో యథా ధర్మిమాత్రసద్భావః। ద్వితీయో యథా నైయాయికస్య మతే మనస ఇంద్రియత్వమ్ । తద్ధి సమానతన్త్రే వైశేషికే సిద్ధమ్ । తృతీయో యథా కర్తుస్సర్వజ్ఞత్వమ్ । చతుర్థో యథా జైమినీయస్య నిత్యానిత్యవిచారో భవతు, అస్తు తావత్–శబ్దో గుణ ఇతి ।

తాత్పర్యము :– ప్రామాణికంగా అంగీకరింపబడిన అర్థమే సిద్ధాంతము. ఇది సర్వతన్త్రము, ప్రతితన్త్రము, అధికరణము, అభ్యుపగమము అని నాలుగు విధాలు. అవి –

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(అ) సర్వతన్త్రసిద్ధాన్తము – అని శాస్త్రాలలోనూ అంగీకరింపబడిన సిద్ధాన్తము. ఉదా॥ ధర్మిమాత్రము ఉన్నదనుట – ధర్మి ఉన్నది అనడం అన్ని దర్శనాలలోనూ అంగీకరింపబడినదే కాబట్టి సర్వతన్త్ర సిద్ధాన్తము –

(ఆ) ప్రతితన్త్రసిద్ధాన్తము – ప్రతితన్త్రము (సమానమైన శాస్త్రము) లో అంగీకరింపబడిన సిద్ధాన్తము ప్రతితన్త్ర సిద్ధాన్తము – ఉదా॥ నైయాయికుల మతంలో మనస్సు ఇంద్రియమగుట ప్రతితన్త్ర సిద్ధాన్తము. ఎందుకంటే ఇది సమానశాస్త్రమైన వైశేషికంలో సిద్ధించినది.

(ఇ) అధికరణసిద్ధాన్తము – ఒక సిద్ధాంతము అంగీకరింపబడినపుడే అంగీకరింపబడే సిద్ధాంతము. ఉదా॥ ఈశ్వరుడు (కర్త) సర్వజ్ఞుడు అనే న్యాయప్రయోగములో క్షితి మొ॥వాని కర్తగా ఈశ్వరుని అంగీకరించిన తరువాతనే అతడు సర్వజ్ఞుడా లేదా అనేది సిద్ధిస్తుంది. కనుక అధికరణ సిద్ధాన్తము.

(ఈ) అభ్యుపగమసిద్ధాన్తము– పరీక్షింపబడని అర్థజాతమేదైనా అంగీకరింప బడితే అది అభ్యుపగమ సిద్ధాన్తము–ఉదాహరణకు, మీమాంసకులు శబ్ద నిత్యానిత్య విచారానికై (తాత్కాలికంగా) శబ్దము గుణమని అంగీకరిస్తే అది అభ్యుపగమము.

వి– (వాస్తవానికి మీమాంసకులు శబ్దాన్ని ద్రవ్యము, నిత్యము అని భావిస్తారు. నైయాయికులు శబ్దము గుణము, అనిత్యమని భావిస్తారు. ఇంతకూ శబ్దము నిత్యమా, అనిత్యమా అన్న చర్చ వచ్చినపుడు తాత్కాలికంగా శబ్దము గుణమని గ్రహించడం అభ్యుపగమ సిద్ధాంతము).

అవయవాః

మూలము :– అనుమానవాక్యైకదేశా అవయవాః–తే చ ప్రతిజ్ఞాదయః పంచ' తథాచ న్యాయసూత్రమ్– 'ప్రతిజ్ఞా–

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హేతూదాహరణోపనయనిగమనాన్యవయవాః (1-1-32) ఇతి। తత్ర-సాధ్యధర్మవిశిష్టపక్షప్రతిపాదనం ప్రతిజ్ఞా। యథా పర్వతో వహ్నిమాన్। పంచమ్యన్తం తృతీయాన్తం వా లింగప్రతిపాదకం వచనం హేతుః యథా ధూమవత్త్వాత్, ధూమవత్త్వేన వా।

సవ్యాప్తికం దృష్టాన్తవచనం-ఉదాహరణం। యథా యో యో ధూమవాన్ స సః-అగ్నిమాన్ యథా మహాసనమ్।

పక్షే లింగోపసంహారః ఉపనయః। యథా ధూమవాంశ్చ-అయం, తథా చాయమితి వా। పక్షే సాధ్యోపసంహారః నిగమనం-యథా తస్మాదగ్నిమాన్, తస్మాత్ తథా ఇతి వా।

ఏతే చ ప్రతిజ్ఞాదయ-అనుమానవాక్యస్య-అవయవాః ఇవ-అవయవాః న తు నవవాయికారణం, శబ్దస్య-ఆకాశసమవేతత్వాత్।

అవయవములు

తాత్పర్యము :- అనుమానవాక్యమునకు చెందినవి అవయవాలు. అవి ప్రతిజ్ఞా మొ।। ఐదు. 'ప్రతిజ్ఞ, హేతు, ఉదాహరణ, ఉపనయ, నిగమనములు అవయవములు (1-1-32) అని న్యాయసూత్రము. వీటిలో-

1) ప్రతిజ్ఞ-సాధ్యము యొక్క ధర్మముతో కూడి పక్షాన్ని ప్రతిపాదించడం. ఉదా।। పర్వతము అగ్ని గలది. (ప్రతిజ్ఞ)

2) హేతు-పంచమ్యన్తము కానీ తృతీయాన్తము కానీ వాక్యము, లింగమును ప్రతిపాదించేది హేతువు-ఉదా।।ధూమము గలది కనుక (హేతువు)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

3) ఉదాహరణము-వ్యాప్తి గల దృష్టాన్తమును చెప్పడం.
ఉదా॥ ఎక్కడ ధూమము ఉండునో అక్కడ అగ్ని ఉండును.
ఏది ధూమము గలదో అది అగ్ని గలది-వంటిల్లు వలె (ఉదాహరణము)

4) ఉపనయము-పక్షములో హేతువును ఉపసంహరించుట.
ఉదా॥ ధూమము గలది ఈ పర్వతము (అలాంటిదే ఇది)
అనడం (ఉపనయం)

5) నిగమనము-పక్షములో సాధ్యమును ఉపసంహరించుట
ఉదా॥ కనుక పర్వతము అగ్ని గలది (అలాంటిది) అనడం (నిగమనం)

ప్రతిజ్ఞ మొ॥నవి అనుమానవాక్యానికి అవయవాల వంటివి కాబట్టి అవయవాలు అనబడతాయి. కాని అనుమానానికి సమవాయికారణం కాదు. ఎందుకంటే శబ్దము ఆకాశములో సమవాయసంబంధముతో ఉంది. ఈ ప్రతిజ్ఞ మొదలైనవి శబ్దాలే కదా ! కాబట్టి అనుమానానికి సమవాయికారణం కాదు.

తర్కః

మూలము :- తర్కః అనిష్టప్రసంగః । స చ సిద్ధవ్యాప్తికయోః ధర్మయోః వ్యాప్యాంగీకారే వ్యాపకప్రసంజనరూపః। యథా యద్యత్ర ఘటోఽభవిష్యత్ తర్హిభూతలమివాద్రక్ష్యత్ ఇతి। స చాయం తర్కః ప్రమాణానామనుగ్రాహకః । తథాహి-పర్వతోఽయం సాగ్నిః-ఉత-నిరగ్నిరితి సందేహానన్తరం యది కశ్చిత్-మన్యేత-అనగ్నిరితి తదా తం ప్రతి యది-అయం- అనగ్నిః-అభవిష్యత్-తదా-అధూమః అపి-అభవిష్యత్। ఇతి-అధూమత్వ ప్రసంజనం క్రియతే। స ఏష ప్రసంగః-తర్కః ఇత్యుచ్యతే । అయం చ- అనుమానస్య

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విషయశోధకః । ప్రవర్తమానస్య ధూమవత్త్వలింగకానుమానస్య విషయం-అగ్నిం-అనుజానాతి అనగ్నిమత్వస్య ప్రతిక్షేపాత్ । అతః-అనుమానస్య భవతి-అనుగ్రాహకః । అత్ర కశ్చిదాహ-'తర్కః'-సంశయే-ఏవ-అంతర్భవతి' ఇతి । తన్న-ఏకకోటి-నిశ్చితవిషయత్వాత్-తర్కస్య' ఇతి ॥

తర్కము

తాత్పర్యము :- అనిష్టము ప్రసక్తమవడమే తర్కము. రెండు ధర్మాల మధ్య వ్యాప్తి సిద్ధించగా వ్యాప్యమును అంగీకరించినపుడు వ్యాపకము ప్రసక్తము కావడము. అదెలాగంటే-'ఇక్కడ ఘటము ఉండి ఉంటే భూతలము వలె కనబడేది' అని ప్రసక్తము చేయడం-ఈ తర్కము ప్రమాణములకు ఉపకరించేది.

ఈ పర్వతము అగ్ని గలదా అగ్ని లేనిదా అని సందేహము కలిగిన తరువాత ఒకడు పర్వతము అగ్నిలేనిదని భావించగా వేరొకడు వాని నుద్దేశించి' అది అగ్ని లేనిదయితే, ఇక్కడ ధూమము కూడా ఉండకపోయేది' అని అనిష్టమును (అప్రస్తుతమును) ప్రసంగించుట (చెప్పుట)ను చేయును. (అప్రస్తుతార్థఖ్యాపనం తర్కః) ఈ ప్రసంగమే తర్కమనబడుతుంది. ఈ తర్కము అనుమానానికి విషయమైన దానిని శోధిస్తుంది అంటే ప్రస్తుతమైన ధూమవత్వము అనే హేతువుగల అనుమానానికి విషయమైన అగ్నిని తెలుపుతుంది. 'అగ్ని లేకపోతే ధూమము ఉండడం (కుదరదని) ప్రతిక్షేపిస్తుంది కనుక అనుమానానికి ఉపకారకము తర్కము.

తర్కము సంశయములోనే అంతర్భవిస్తుందని ఒకరన్నారు. అది అయుక్తము. ఎందుకంటే తర్కము నిశ్చయింపబడిన ఒకదానిని విషయంగా గలది (సంశయంలో ఒకే విషయానికి సంబంధించిన విరుద్ధాభిప్రాయాలు ఉంటాయి).

In Public domain. Digitization Muthulakshmi Research Academy

'అవిజ్ఞాతతత్త్వే_ర్థే కారణోపపత్తితః-తత్త్వజ్ఞానార్థం-ఊహః-తర్కః' అని గౌతమసూత్రము. (1-1-40) ఒకదాని తత్త్వజ్ఞానము గలుగనపుడు కారణాలబలముచే తత్త్వజ్ఞానమును పొందడానికి చేసే ఊహ తర్కమని దీని భావము.

నిర్ణయః

మూలము :- నిర్ణయః-అవధారణజ్ఞానమ్ । తచ్చ ప్రమాణానాం ఫలమ్ ।

తాత్పర్యము :- నిశ్చయించుట అను జ్ఞానము నిర్ణయము. ఇది ప్రమాణముల ఫలము. ప్రమాణాల వలన కలిగేది నిశ్చయాత్మక జ్ఞానమైన నిర్ణయమన్నమాట.

వాదః

మూలము : - తత్త్వబుభుత్సోః కథా వాదః । స చ-అష్టనిగ్రహాణాం-అధికరణమ్ । తే చ న్యూన-అధిక- అపసిద్ధాన్త - హేత్వాభాసపంచకం-ఇతి-అష్టౌ ।

తాత్పర్యము :- తత్త్వమును తెలియగోరిన ఇద్దరి భాషణము వాదము. ఎనిమిది నిగ్రహణములకు ఆధారమిది. ఆ ఎనిమిది (ప్రతివాది ఓడిపోయే స్థానాలు నిగ్రహ స్థానాలు ఇవి)

(1) న్యూన (బలము లేని హేతువుచేత) (2) అధిక (అప్రస్తుతాంశాన్ని చెప్పడం చేత) (3) అపసిద్ధాన్త (సిద్ధాన్తానికి విరుద్ధమైన వానిని చెప్పడం) ఈ మూడు, ఐదు హేత్వాభాసాలు కలిసి ఎనిమిది.

వివరణ :- ప్రతివాదిని జయించడానికి ఈ ఎనిమిది గ్రహింపబడతాయి. నిగృహ్యతే ఏభిః ఇతి నిగ్రహాః=వీని చేత ప్రతివాది నిగ్రహింపబడతాడు కాబట్టి ఈ ఎనిమిది నిగ్రహాలు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జల్పః

మూలము :- ఉభయసాధనవతీ విజిగీషుకథా జల్పః స చ యథాసంభవం పరపక్షే దూషితే స్వపక్షస్థాపనపర్యవసానశ్చ।

తాత్పర్యము :- రెండు పక్షములను సాధించునది, జయించుగోరువాని భాషణము జల్పము. సాధారణంగా, పరపక్షము దూషింపబడగా (ఖండింపబడగా) తన పక్షమును స్థాపించుటలో జల్పము ముగుస్తుంది.

వితణ్డా

మూలము :- స్వపక్షస్థాపనాహీనా పరపక్షదూషణావసానా వితండా। నాస్య వైతండికస్య స్థాప్యః పక్షోస్తి । కథా తు నానావక్తృక-పూర్వోత్తరపక్షప్రతిపాదకవాక్యసందర్భః ।

తాత్పర్యము :- తన పక్షమును స్థాపించబడమనేది లేకుండా పరపక్షమును దూషించుటయే అంతముగా గల కథ వితండము. వితండమును ఆశ్రయించు వానికి స్థాపించదగిన పక్షమే లేదు. కథ అంటే అనేకముగా వక్తలు సమావేశమై పూర్వపక్షమును, సిద్ధాంతపక్షమును ప్రతిపాదించగోరుచూ చేయు భాషణము. (వాక్యాలకూర్పు) జల్పములో స్వపక్షాన్ని స్థాపించడం ఉంటుంది. అదే వితండములో పరపక్షాన్ని ఖండించడమే తప్ప స్వపక్షమంటూ ఉండనే ఉండదు.

హేత్వాభాసాః

మూలము :- ఉక్తానాం పక్షధర్మతాదీనాం మధ్యే యేన కేనాపి హీనాః అహేతవః। తేఽపి కతిపయహేతురూపయోగాత్ హేతువదాభాసమానా హేత్వాభాసాః । తేచ-అసిద్ధ-విరుద్ధ-అనైకాన్తిక-ప్రకరణసమ-కాలాత్యయాపదిష్టభేదాత్ పంచైవ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- పక్షధర్మతా మొదలైన ధర్మాలలో ఏ ఒక్కటి లేకున్నప్పటికీ ఆ హేతువు హేతువుకాదు. ఏదో ఒక హేతు రూపమును కలిగినందున అవి హేతువులుగా భాసిస్తుంటాయి కాబట్టి హేత్వాభాసాలు-అవి అసిద్ధము-విరుద్ధము-అనైకాన్తికము-ప్రకరణసమము-కాలాత్యయాపదిష్టము అని ఐదు విధాలు మాత్రమే.

మూలము :- అత్ర-ఉదయనేన-'వ్యాప్తస్య హేతోః పక్షధర్మతయా ప్రతీతిః సిద్ధిః-తదభావః-అసిద్ధిః' ఇతి-అసిద్ధిలక్షణముక్తమ్। తచ్చ యద్యపి విరుద్ధా దిష్వపి సంభవతీతి సాంకర్యం ప్రతీయతే తథాపి యథా న సాంకర్యం తథోచ్యతే। యో హి సాధనే పురః పరిస్ఫురతి, సమర్థశ్చ దుష్టజ్ఞప్తౌ, స ఏవ దుష్టజ్ఞప్తి కారణం, దూషణమితి యావత్, నాన్య ఇతి। తేనైవ పురఃస్ఫూర్తికేన దుష్టజ్ఞప్తౌ జ్ఞాపితాయాం కథాపర్యవసానే జాతే తదుపజీవినః-అన్యస్య-అనుపయోగాత్। తథా చ సతి యత్ర విరోధః సాధ్యవిపర్యయవ్యాప్త్యాభ్యో దుష్టజ్ఞప్తికారకః స ఏవ-విరుద్ధో హేత్వాభాసః। ఏవం యత్ర వ్యభిచారాదయః-తథా భూతాః-తే -అనైకాన్తికాదయః। యే పునః-వ్యాప్తిపక్షధర్మతా-విశిష్ట హేతుస్వరూపజ్ఞప్త్యభావేన పూర్వోక్తా అసిద్ధాదయో దుష్టజ్ఞప్తికారకాః దూషణానీతి యావత్।

తాత్పర్యము :- వీనిలో 'అసిద్ధి' అనే హేత్వాభాసాన్ని వివరిస్తూ ఉదయనాచార్యులు 'సిద్ధి అంటే వ్యాప్తి గల హేతువు పక్షములో నున్నదని తెలియుట. ఈ జ్ఞానము లేకపోతే అసిద్ధి' అని చెప్పారు. విరుద్ధము మొదలైన హేత్వాభాసాలలో ఈ లక్షణము కుదురుతుంది కనుక సాంకర్యము కలుగునట్లు అనిపించవచ్చు అయినప్పటికీ అట్టి సాంకర్యమెట్లు కలుగదో వివరించెదము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హేతువులో మొదట స్ఫురించేది, అది దుష్టమని తెలియజేయుటలో సమర్థమైనది ఏదో అదే దూషణము అంటే దుష్టమైనది ఈ హేతువు అని తెలియజేయగలది హేతుదోషము. వేరొకటి కాదు ఈ విధంగా ముందు స్ఫురించిన, దానిచే దుష్టమైనది ఈ హేతువు అని తెలుపబడగా కథా (సంభాషణ/వాదము) ముగియగా, దాని నాశ్రయించిన వేరొకటి ఉపయోగ పడదు. (ఒక హేత్వాభావమును చూపించి కథ (వాదాన్ని) ముగించగా వేరొక హేత్వాభాసాన్ని చూపాల్సిన పనిలేదని అర్థము).

అదే విధంగా, సాధ్యము కంటే వేరైన దానితో వ్యాప్తి గలదనే విరోధము హేతువు యొక్క దోషాన్ని తెలిపితే అది విరుద్ధహేత్వాభాసము. ఇదే విధంగా వ్యభిచారము మొదలైనవి. హేతువు దుష్టము అని తెలిపినచో అవి అనైకాన్తికము మొదలైన హేత్వాభాసములగును. వ్యాప్తి, పక్ష ధర్మత (సాధ్యముతో ఎల్లప్పుడూ కలిసి ఉండుట వ్యాప్తి, అలా ఉంటూ పక్షములో ఉండుట పక్షధర్మత) అనుధర్మములను గల హేతువు యొక్క స్వరూపమును తెలపనివి ముందు చెప్పబడిన 'అసిద్ధి' మొ॥ హేత్వాభాసములు హేతువు దుష్టమని తెలియ జేయునవి, దోషాలని భావము.

మూలము :- అసిద్ధః :-తథాభూతః-అసిద్ధః-త్రివిధః । ఆశ్రయ-స్వరూప- వ్యాప్యత్వాసిద్ధభేదాత్ । తత్ర యస్య హేతోః-ఆశ్రయః-న-అవగమ్యతే స- ఆశ్రయాసిద్ధః । యథా గగనారవిన్దం సురభి, అరవిందత్వాత్ । సరోజారవిన్దవత్ । అత్ర గగనారవిన్దమాశ్రయః స చ నాస్త్యేవ ।

తాత్పర్యము :- ఈ విధంగా నిరూపింపబడిన అసిద్ధము ఆశ్రయాసిద్ధ, స్వరూపసిద్ధ, వ్యాప్యత్వా సిద్ధమనే భేదాలతో మూడు విధాలు. ఏ హేతువునకు ఆశ్రయమే తెలియదో (నిరూపింపబడదో) అది ఆశ్రయాసిద్ధము. ఉదా॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy
ఆకాశములోని అరవిన్దము సుగంధము గలది.

అరవిందము కాబట్టి

సరస్సులో పుట్టిన అరవిందమువలె

అనే న్యాయప్రయోగంలో 'గగనారవిన్దం' ఆశ్రయము. కానీ ఆకాశంలో పుష్పము అనేది లేనే లేదు. కనుక ఆశ్రయము అసిద్ధము. అంటే దేని సుగంధాన్ని సాధించదలిచామో అదే లేదు అన్న భావము.

మూలము :- అయమపి-ఆశ్రయాసిద్ధః, ఘటః-అనిత్యః, కార్యత్వాత్, పటవత్ నను-అత్ర-ఆశ్రయస్య ఘటస్య సత్వాత్-న-ఆశ్రయాసిద్ధిః। సిద్ధసాధనస్తు స్వాత్, సిద్ధస్య ఘటానిత్యత్వస్య సాధనాత్ ।

తాత్పర్యము :- 'ఘటము అనిత్యము, పటమువలె కార్యము కాబట్టి' అనే ప్రయోగంలో కూడా హేతువు ఆశ్రయాసిద్ధము.

(ఆశంక) కానీ వాక్యంలో ఆశ్రయమైన ఘటము ఉనికి గలది కాబట్టి ఆశ్రయాసిద్ధమనరాదు. సిద్ధించినదానినే సాధించే హేతువు కావచ్చు. ఎందుకంటే ముందే సిద్ధించిన ఘటముయొక్క అనిత్యతను ఈ హేతువు సాధిస్తుంది కాబట్టి.

మూలము :- మైవమ్ । నహి స్వరూపేణ కశ్చిదాశ్రయో భవతి-అనుమానస్య- కిన్తు సందిగ్ధత్వేన। యథోక్తం-'నానుపలబ్ధే న నిర్ణీతే అపితు సందిగ్ధే న్యాయః ప్రవర్తతే' । న చ ఘటే-అనిత్యత్వసందేహః-అస్తి। అనిత్యత్వస్య నిశ్చితత్వాత్। తేన యద్యపి స్వరూపేణ ఘటో విద్యతే తథాపి-అనిత్యత్వసందేహాభావాత్-న-ఆశ్రయః। ఇతి-ఆశ్రయాసిద్ధ ఏవ హేతుః ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- అనుమానానికి ఏదో ఒకటి తన స్వరూపము చేతనే ఆశ్రయము కాదు. సందేహింపబడినపుడే అనుమానానికి ఆశ్రయమవుతుంది. వాత్స్యాయనుని భాష్యం కూడా పూర్తిగా లభించని లేదా నిర్ణయింపబడిన దానిలో న్యాయము ప్రవర్తించదు. కేవలం సందేహింపబడిన దానిలో న్యాయము ప్రవర్తించును' అని చెప్పినది. ఘటములో అనిత్యత్వమనే విషయంలో సందేహము లేదు. అంటే ఘటము అనిత్యమా అన్న సందేహము లేదు. అనిత్యమని నిశ్చయింపబడినది. తన రూపముచే ఘటము ఉన్నప్పటికీ అనిత్యత్వ విషయంలో సందేహం లేదు కనుక అది ఆశ్రయము కాజాలదు. కనుక హేతువు ఆశ్రయాసిద్ధమే.

మూలము :- స్వరూపాసిద్ధస్తు స ఉచ్యతే యః-హేతురాశ్రయే నావగమ్యతే । యథా సామాన్యం-అనిత్యం, కృతకత్వాత్-ఇతి । కృతకత్వం హేతుః-ఆశ్రయే సామాన్యే నైవాస్తి । భాగాసిద్ధోఽపి స్వరూపాసిద్ధ ఏవ । యథా పృథివ్యాదయః చత్వారః పరమాణవః-అనిత్యాః గంధవత్త్వాత్ । గంధవత్త్వం హేతుః పక్షీకృతేషు సర్వేషు నాస్తి, పృథివీమాత్ర వృత్తిత్వాత్ । అత ఏవ భాగే స్వరూపాసిద్ధః ।

తాత్పర్యము :- ఏ హేతువు తన ఆశ్రయంలో తెలియదో అది 'స్వరూపా సిద్ధము'. ఉదా ॥ సామాన్యము (జాతి) అనిత్యము.

కృత్రిమము కాబట్టి అన్న న్యాయప్రయోగంలో కృత్రిమము కాబట్టి అన్న హేతువు తనకు ఆశ్రయమైన సామాన్యంలో లేనిది. కాబట్టి ఆ స్వరూపా సిద్ధము. ఒక భాగములో అసిద్ధమైననూ స్వరూపాసిద్ధమే. ఉదా ॥

"పృథివీ మొ॥నవి నాలుగు పరమాణువులు అనిత్యాలు గంధము గలవి కనుక" అనే ప్రయోగంలో గంధము గలవి కనుక అని హేతువునకు చెప్పడం

In Public domain. Digitization Muthulakshmi Research Academy
పక్షముగా చెయ్యబడిన అన్నింటిలో లేదు కేవలం పృథివిలోనే ఉంది. కాబట్టి ఒక భాగములో ఆసిద్ధమైన హేతువు స్వరూపాసిద్ధమని గ్రహించాలి.

మూలము:- తథా విశేషణాసిద్ధ, విశేష్యాసిద్ధ, అసమర్థవిశేషణాసిద్ధ, అసమర్థవిశేష్యాసిద్ధాదయః స్వరూపాసిద్ధభేదాః। తత్ర। విశేషణాసిద్ధో యథా శబ్దో నిత్యః ద్రవ్యత్వే సతి-అస్పర్శత్వాత్ । అత్ర ద్రవ్యత్వవిశిష్టాస్పర్శత్వం హేతుః। న-ఆస్పర్శత్వమాత్రమ్ । శబ్దే ద్రవ్యత్వం నాస్తి। తస్య గుణత్వాత్। అతో విశేషణాసిద్ధః। న చ - అనతివిశేషణే ద్రవ్యత్వే తద్విశిష్టస్పర్శత్వమస్తి । విశేషణ స్యాభావే విశిష్టస్యాపి-అభావాత్ । యథా దండమాత్రాభావే పురుషాభావే వా దండవిశిష్ట పురుషస్య-అభావః । తేన హేతోః స్వరూపాసిద్ధత్వమ్ ।

తాత్పర్యము :- అలాగే, విశేషణాసిద్ధము, విశేష్యాసిద్ధము, అసమర్థవిశేషణా సిద్ధము, అసమర్థవిశేష్యాసిద్ధము మొదలైనవి స్వరూపాసిద్ధము యొక్క భేదాలు.

1) విశేషణాసిద్ధము. శబ్దము నిత్యము ద్రవ్యమై స్పర్శ లేనిది కనుక- అనే న్యాయప్రయోగంలో ద్రవ్యత్వముతో విశిష్టమైన (ద్రవ్యత్వమనే విశేషణం) గల స్పర్శత్వం (స్పర్శ లేకపోవడం) హేతువు. అంతేకానీ, కేవలము స్పర్శ లేకపోవడం కాదు. శబ్దములో ద్రవ్యత్వమనేదే లేదు. ఎందుకంటే అది గుణము కదా। గుణత్వమే ఉంటుంది. కాబట్టి ఈ హేతువు విశేషణాసిద్ధమే.

విశేషణము లేని ద్రవ్యత్వములో అది విశేషణంగా గల ద్రవ్యత్వమెలా కుదురుతుంది? విశేషణము లేనప్పుడు తద్విశిష్టమూ ఉండదు-దండము లేనపుడు, లేదా పురుషుడు లేనపుడు దండము గల పురుషుడు కూడా ఉండడు. ఈ కారణముచే స్వరూపాసిద్ధము గలదని చెప్పబడుతుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- విశేష్యాసిద్ధో యథా-శబ్దో నిత్యః, అస్పర్శత్వే, సతి ద్రవ్యత్వాత్- ఇతి। అత్ర విశేష్యాభావే విశిష్టహేతుర్నాస్తి పూర్వవత్।

తాత్పర్యము :- విశేష్యాసిద్ధము :

శబ్దము నిత్యము

స్పర్శ లేనప్పటికీ ద్రవ్యము కనుక.

ఈ ఉదాహరణంలో విశేష్యము లేనపుడు ముందులాగానే తద్విశిష్ట హేతువు లేదు. విశేష్యము లేనందున ఈ హేతువు విశేష్యాసిద్ధము.

మూలము :- అసమర్థవిశేషణాసిద్ధో యథా-శబ్దో నిత్యః। గుణత్వే సతి- అకారణత్వాత్ అత్ర గుణత్వస్య విశేషణస్య న కించిత్-సామర్థ్యమస్తి । విశేష్యస్య అకారణత్వస్యైవ నిత్యత్వ సాధనసామర్థ్యాత్ హేతోః-అసమర్థవిశేషణత్వమ్। నను గుణత్వం విశేషణం శబ్దే-అస్త్యేవ । తత్కథం విశేషణాభావః । సత్యమ్ । అస్త్యేవ గుణత్వం, కిన్తు న తద్విశేషణం। తదేవ హేతోః విశేషణం యత్- అన్యవ్యవచ్ఛేదేన ప్రయోజనవత్ । గుణత్వం తు నిష్ప్రయోజనం-అతః-ఉక్తం - అసమర్థమితి ।

తాత్పర్యము :- అసమర్థ విశేషణాసిద్ధము :- శబ్దము నిత్యము

గుణమై ఉండి కారణము కానందువలన.

ఈ ప్రయోగంలో గుణత్వమనే విశేషణంలో సామర్థ్యమేదీ లేదు. విశేష్యమైన అకారణత్వము నిత్యత్వమును సాధించే సామర్థ్యము గలదగుటచే హేతువు యొక్క అసమర్థ విశేషణత్వము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy
(ఆశంక) గుణత్వమనే విశేషణము శబ్దములో ఉన్నది కాదా ! మరి విశేషణము లేదని ఎలా అంటారు?

(సమాధానము) నిజమే. గుణత్వమనే గుణమున్నది కానీ అది విశేషణం కాదు. ఏది ఇతరములను విడదీసే (వేరుచేసే) ప్రయోజనము గలదగునో అదే హేతువు యొక్క విశేషణము. గుణత్వమనేది ప్రయోజనము లేనిది కాబట్టి అసమర్థమనబడినది.

మూలము :- అసమర్థవిశేష్యాసిద్ధో యథా తత్రైవ తద్వ్యత్యయేన ప్రయోగః । శబ్దో నిత్యః-అకారణత్వే సతి గుణత్వాత్ ఇతి । అత్ర విశేషణమాత్రస్య నిత్యత్వసాధనే సామర్థ్యాత్ విశేష్యం-అసమర్థమ్। శేషం పూర్వవత్ ।

తాత్పర్యము:-అసమర్థవిశేష్యాసిద్ధము-ఇంతకు ముందు చెప్పిన ఉదాహరణంలో వ్యత్యయముచే ప్రయోగము చేసినపుడు అసమర్థవిశేష్యాసిద్ధము.

శబ్దము నిత్యము - కారణము కానప్పటికీ గుణము కాబట్టి

విశేషణమే నిత్యత్వాన్ని సాధించగలిగినపుడు విశేష్యము సమర్థత లేనిది. గుణత్వమనేది ప్రయోజనము లేనిది కాబట్టి అసమర్థమనబడును.

మూలము :- వ్యాప్యత్వాసిద్ధః-వ్యాప్యత్వాసిద్ధస్తు స ఉచ్యతే యత్ర హేతోః- వ్యాప్తిః-న-అవగమ్యతే । స ద్వివిధః-ఏకః సాధ్యేన-అసహచరితః । అపరః- సోపాధికసాధ్యసంబద్ధః । తత్ర ప్రథమో యథా-'యత్ సత్ తత్ క్షణికం యథా జలధరః । సంశ్చ వివిధాస్పదీభూతః శబ్దాదిః' ఇతి । అత్ర శబ్దాదిః పక్షః క్షణికత్వం సాధ్యం, సత్త్వం హేతుః । నాస్య హేతోః క్షణికత్వేన సహ వ్యాప్తౌ ప్రమాణమస్తి ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- వ్యాప్యత్వా సిద్ధము-హేతువు యొక్క వ్యాప్తి తెలియనపుడు ఆ హేతువు వ్యాప్యత్వాసిద్ధము. అది రెండు విధాలు-ఒకటి సాధ్యముతో నియతముగా కూడా ఉండనిది, రెండవది ఉపాధి కలిగిన సాధ్యముతో కూడి ఉన్నది.

1) ఏది ఉనికి గలదో అది క్షణికం-ఉదా॥ మేఘము, వివాదమునకాశ్రయమైన శబ్దము మొ॥ ఉనికి గలవి. ఈ ప్రయోగంలో శబ్దము మొ॥ పక్షము, క్షణికత్వము సాధ్యము, ఉనికి గలిగి ఉండడం హేతువు. ఉనికి గలిగి ఉండడమనే హేతువు క్షణికత్వమనే సాధ్యముతో కలిసి నియతంగా ఉంటుందనడంలో ప్రమాణమేదీ లేదు.

మూలము :- ఇదానీం ఉపాధిసహితో వ్యాప్యత్వాసిద్ధః ప్రదర్శ్యతే। తద్యథా- 'శ్యామోఽయం మైత్రీతనయః మైత్రీతనయత్వాత్। అత్ర మైత్రీతనయత్వేన శ్యామత్వం సాధ్యతే । స చ మైత్రీతనయత్వం శ్యామత్వే ప్రయోజకమ్। కిన్తు శాకాద్యాహార ఏవ। ప్రయోజకశ్చ- ఉపాధిరుచ్యతే । అతో మైత్రీతనయతస్య శామత్వేన సంబంధే శాకాద్యాహారపరిణామ ఉపాధిః। యథా-అగ్నేః ధూమ సంబంధ ఆర్ద్రేన్ధనసంయోగః అత ఉపాధిసంబంధాత్ వ్యాప్తిర్నాస్తీతి వ్యాప్యత్వా సిద్ధోఽయం మైత్రీతనయత్వం హేతుః ।

తాత్పర్యము :- ఇప్పుడు ఉపాధితో కూడిన వ్యాప్యత్వాసిద్ధము చూపబడుతుంది అదెలాగంటే - 'మైత్రీతనయుడు నల్లనివాడు, మైత్రీతనయుడు కాబట్టి' అనే ప్రయోగంలో మైత్రీతనయుడు కాబట్టి నల్లనివాడు అని చెబుతూ 'మైత్రీ తనయుడు కాబట్టి' అనే హేతువు ద్వారా నల్లనివాడుగా ఉండడమనే దానిని సాధిస్తున్నారు. మైత్రీతనయుడవడం నల్లగా ఉండడంలో ప్రయోజకము కాదు. కానీ, శాకము మొ॥న ఆహార పరిణామము ప్రయోజకము. ప్రయోజక

In Public domain. Digitization Muthulakshmi Research Academy
మంటే ఉపాధియే. కాబట్టి, మైత్రీతనయునికి, నల్లనివానికి సంబంధములో శాకము మొ॥ ఆహార పరిణామము ఉపాధి. అలాగే అగ్ని ఉన్నచోట ధూమముండును' అన్నప్పుడు అగ్నికి ధూమముతో గల సంబంధములో ఆర్ద్రేన్ధన సంయోగము (తడి కర్రలతో సంయోగము) ఉపాధి. కాబట్టి ఉపాధి సంబంధము వలన వ్యాప్తి లేదు కనుక మైత్రీతనయత్వమనే హేతువు వ్యాప్యత్వా సిద్ధమనే హేతువు.

మూలము :- తథా అపరో-పి వ్యాప్యత్వాసిద్ధః యథా 'క్రత్వన్తర్వర్తినీ హింసా అధర్మసాధనం, హింసాత్వాత్, క్రతుబాహ్యహింసావత్' ఇతి। అత్ర హింసాత్వం నాధర్మప్రయోజకమ్। కిన్తు నిషిద్ధత్వమ్। ఉపాధిరితి పూర్వమేవ-ఉపపాదితత్వాత్ వ్యాప్యత్వాసిదోఽయం హేతుః । నను సాధనావ్యాపకత్వే సతి సాధ్యవ్యాపకో యస్స ఉపాధిరిత్యుపాధిలక్షణం । తచ్చ నిషిద్ధత్వే సాస్తి । తత్కథం నిషిద్ధత్వం-ఉపాధిరితిచేత్-న। నిషిద్ధత్వేఽపి లక్షణసత్వాత్। యత్ర యత్ర-అధర్మత్వం తత్ర తత్ర నిషిద్ధత్వం-ఇతి సాధ్యస్య వ్యాపకం నిషిద్ధత్వమ్। స చ యత్ర యత్ర హింసాత్వం తత్ర తత్ర నిషిద్ధత్వం, క్రత్వంగహింసాయావ్యభిచారాత్-ఇతి సాధనావ్యాపకం చ। ఏవం త్రివిధోఽసిద్ధః ప్రదర్శితః ।

తాత్పర్యము :- అలాగే వేరొక వ్యాపత్వాసిద్ధభేదమున్నది. ఉదా ॥

క్రతువులో చేయబడే హింస అధర్మమును కలిగించును.

హింస కాబట్టి - క్రతువు బయట చేయబడే హింసవలె అని ।

ఇక్కడ హింస మాత్రము అధర్మాన్ని కలిగించేది కాదు. నిషేధింపబడడమే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అధర్మాన్ని కలిగిస్తుంది. అదే ఉపాధి అని ముందే నిరూపించినందువల్ల ఇది వ్యాప్యత్వా సిద్ధమనే హేతువు.

(ఆశంక) మరి హేతువుతో వ్యాప్తి లేకుండా సాధ్యముతో వ్యాప్తి గలది ఉపాధి అని కదా దాని లక్షణము ! అది నిషిద్ధత్వంలో లేదు. అపుడు నిషిద్ధత్వం ఉపాధి ఎలా అవుతుంది ?

(సమాధానము) ఇది సరికాదు. నిషిద్ధత్వములో కూడా లక్షణము ఉంది.

ఎక్కడ అధర్మము ఉందో అక్కడ నిషేధింపబడడమూ ఉంది. అని సాధ్యముతో వ్యాప్తి గలది నిషిద్ధత్వం. అలాగే–

ఎక్కడ హింస ఉందో అక్కడ నిషేధింపబడడము ఉండదు. క్రతువులో భాగమైన హింసలో ఇది కుదరక వ్యభిచారదోషము వస్తుంది కాబట్టి అని సాధనమైన హేతువులో వ్యాప్తిలేనిది నిషిద్ధత్వం–

ఈ విధంగా మూడురకాల అసిద్ధము చూపబడింది–

మూలము :– విరుద్ధः–విరుద్ధస్తు సాధ్యవిపర్యయవ్యాప్తో హేతుः। యథా నిత్యత్వే సాధ్యే కృతకత్వం హేతుः। కృతకత్వం హి సాధ్య విపర్యయేణ– అనిత్యత్వేన వ్యాప్తమ్ । యత్ కృతకం తత్ ఖలు–అనిత్యం–ఇతి। అతः కృతకత్వం హేతుः–విరుద్ధः।

తాత్పర్యము :– సాధింపబడాల్సిన దానికంటే విపరీతమైన దానితో వ్యాప్తి గల హేతువు విరుద్ధము. నిత్యత్వమును సాధించేటప్పుడు కృత్రిమత్వమును హేతువుగా చెబితే విరుద్ధ హేత్వాభాసము. 'శబ్దము నిత్యము కృత్రిమము కాబట్టి' అని ప్రయోగించినపుడు కృతకత్వమనే హేతువు తాను సాధించాల్సిన నిత్యత్వాన్ని గాక, దానికి వ్యతిరేకమైన అనిత్యత్వాన్ని సాధిస్తుంది దానితోనే వ్యాప్తి గలది కాబట్టి– 'ఏది కృత్రిమమో అది అనిత్యము' అని, కాబట్టి కృతకత్వమనే హేతువు విరుద్ధము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy
మూలము :- అనైకాన్తికః-సాధ్యసంశయహేతుః-అనైకాన్తికః । సవ్యభిచార ఇతి వా । స ద్వివిధః సాధారణ-అసాధారణ భేదాత్। తత్ర పథమః పక్ష-సపక్ష- విపక్షవృత్తిః యథా శబ్దో నిత్యః ప్రమేయత్వాదితి । అత్ర హేతుః పక్షే శబ్దే సపక్షే నిత్యే వ్యోమాదౌ, విపక్షే చ-అనిత్యే ఘటాదౌ వర్తతే, సర్వస్యైవ ప్రమేయత్వాత్ । తస్మాత్ ప్రమేయత్వం సాధారణానైకాన్తికః ।

తాత్పర్యము :- అనైకాన్తికము-సాధ్యమును గూర్చిన సంశయాన్ని కలిగించే హేతువు అనైకాన్తికము లేదా సవ్యభిచారము. ఇది రెండు విధాలు, సాధారణము, అసాధారణము అని-

1) సాధారణానైకాన్తికము-పక్ష, సపక్ష, విపక్షములలో ఉంటుంది.

ఉదా॥ శబ్దము నిత్యము ప్రమేయము కాబట్టి

అనే ఉదాహరణంలో హేతువైన ప్రమేయత్వం పక్షమైన శబ్దంలో, సపక్షమైన నిత్యపదార్థలగు ఆకాశము మొ॥వానిలో, విపక్షమైన అనిత్యములను ఘటాదులలో ఉంటుంది. అంతా ప్రమేయమే కాబట్టి. కనుక ప్రమేయత్వమనే ఈ హేతువు సాధారణానైకాన్తికము.

మూలము :- అసాధారణస్తు సపక్షవిపక్షవ్యావృత్తః పక్షమాత్రే వర్తమానః యథా భూర్నిత్యా గంధవత్త్వాత్ । అత్ర హేతుః సపక్షాత్ నిత్యాత్-వ్యోమాదేః । విపక్షాత్- అనిత్యాత్-జలాదేశ్చ వ్యావృత్తః । గంధవత్త్వస్య పృథివీమాత్రవృత్తిత్వాత్ ।

తాత్పర్యము :- సపక్షములో, విపక్షములో ఉండక కేవలం పక్షములో ఉండే హేతువు అసాధారణ-అనైకాన్తికము. ఉదా ॥ భూమి నిత్యము గంధము గలది కనుక - అన్న ప్రయోగంలో 'గంధము గలది భూమి ఒకటే వేరేదీ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

లేదు కాబట్టి 'గంధము గలది కనుక' అన్న హేతువు పక్షములో మాత్రమే ఉండేది. వేరొక ఉదాహరణంలో ఉండనిది. అలాంటి హేతువే అసాధారణ-అనైకాన్తికము. ఈ ప్రయోగంలో హేతువు సపక్షమైన నిత్యద్రవ్యాలను అకాశము మొ॥వాని నుండి, అనిత్యాలైన జలము మొ॥న విపక్షాల నుండి వ్యావృత్తమే, కేవలం పక్షంలో అంటే భూమిలో ఉంటుంది. 'గంధము గలది కనుక' అన్న హేతువు పృథివిలో ఉంటుంది.

మూలము :- వ్యభిచారస్తు నియమాసంభవాత్। సపక్షవిపక్షవతో హేతోః సపక్షవృత్తిత్వే సతి విపక్షాత్-వ్యావృత్తిరేవ నియమః గమకత్వాత్। తస్య చ సాధ్యవిపరీతవ్యాప్తస్య తన్నియమాభావో వ్యభిచారః। స చ ద్వేధా భవతి- సపక్షవిపక్షయోః వృత్తౌ, తాభ్యాం వ్యావృత్తౌ చ।

తాత్పర్యము :- ఈ హేతువులు నియమమును అనుసరించనపుడు వ్యభిచారము అనబడును. సపక్షము, విపక్షము గల హేతువు సపక్షములో ఉండి విపక్షములో ఉండకపోవడమే నియమము. అలా నియమముగల హేతువే వ్యాప్తిని గ్రహింపజేస్తుంది. ఆ నియమము లేకపోవడమే వ్యభిచారము. సాధ్యముతో గాక సాధ్యముకంటే విపరీతమైన దానితో వ్యాప్తిగల హేతువు నియమము ననుసరించకపోతే వ్యభిచారము. ఇది రెండు విధాలు. (1) సపక్షములో, విపక్షములో ఉండుట (2) సపక్షమునుండి విపక్షమునుండి వేరుగానుండుట. మొదటిది సాధారణానైకాన్తికము, రెండవది అసాధారణ-అనైకాన్తికము.

మూలము :- ప్రకరణసమః-యస్య ప్రతిపక్షభూతం హేత్వన్తరమస్తి స ప్రకరణసమః సత్ప్రతిపక్షమితి యావత్। తద్యథా- శబ్దోనిత్యః - అనిత్యధర్మానుపలబ్ధేః-అత్రహి విపరీతార్థసాధకం సమానబలం-

In Public domain. Digitization Muthulakshmi Research Academy
అనుమానాన్తరం – శబ్దः అనిత్యः – నిత్యధర్మానుపలబ్ధేः– ఇతి విద్యతే ।యः ప్రతిపక్ష ఇత్యుచ్యతే। యः పునరతుల్యబలः సः న ప్రతిపక్షः । తథాహి – విపరీతార్థసాధక మనుమానం త్రివిధం భవతి–

(1) ఉపజీవ్యం (2) ఉపజీవకం (3) అనుభయం చేతి । తత్ర ఆద్యం

(1) బాధకం బలవత్త్వాత్–యథా పరమాణుः అనిత్యः స్పర్శవత్త్వాత్, ఘటవత్ ఇత్యస్య పరమాణుసాధకానుమానం నిత్యత్వం సాధయదపి న ప్రతిపక్షः । కిన్తు బాధకమేవ–ఉపజీవ్యత్వాత్ । తచ్చ ధర్మిగ్రాహకత్వాత్। నహి ప్రమాణేన– అగృహ్యమాణే ధర్మిణి పరమాణౌ –అనిత్యత్వసాధకమనుమానమిదం సంభవతి ఆశ్రయాసిద్ధేः । అతः అనుమానేన అనేన పరమాణుగ్రాహకస్య ప్రామాణ్యమపి–అనుజ్ఞాతమ్ । అన్యథా–అస్య ఉదయాసంభవాత్। తస్మాదుపజీవ్యం బాధకమేవ ।

(2) ఉపజీవకం దుర్బలత్వాత్ బాధ్యమ్ – యథా–
ఇదమేవానిత్యత్వానుమానమ్।

(3) తృతీయస్తు సత్ప్రతిపక్షः సమబలత్వాత్ ।

తాత్పర్యము :– ప్రతిపక్షమైన వేరొక హేతువును గల హేతువు ప్రకరణసమము అంటే సత్ప్రతి పక్షమన్నమాట– ఉదా ॥ శబ్దము నిత్యము, అనిత్యమనే లభించనందున అనే ప్రయోగంలో విపరీతార్థమును (అనిత్యమనే దానిని) సాధించేది, సమానబలము గల వేరొక హేతువు ఉన్నది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శబ్దము అనిత్యము, నిత్యమనే ధర్మము లభించనందున అని ప్రతిపక్షమైన హేతువు ఉన్నందున ఈ హేతువు 'సత్ప్రతిపక్ష'మనబడును. సమానమైన బలములేని హేతువు ప్రతిపక్షము కాజాలదు. అదెలాగంటే విపరీతమైన అర్థాన్ని సాధించే అనుమానం ఉపజీవ్యం-ఉపజీవకం-అనుభయమని మూడు రకాలుగా ఉంటుంది. వీటిలో మొదటిది.

(1) ఉపజీవ్యం :- బాధకము బలముగలదైనందున అనుమానము ఉపజీవ్యమగును. ఉదా॥ పరమాణువు అనిత్యము ఘటమువలె స్పర్శగలది కనుక - అన్న ప్రయోగంలో పరమాణువును సాధించే అనుమానం నిత్యత్వాన్ని సాధించే దైనప్పటికీ ప్రతిపక్షము కాదు బాధకమే. ఎందుకంటే పరమాణువు సాధింపబడిన తరువాతే దాని నిత్యత్వము సాధించబడుతుంది. ప్రమాణముచేత ధర్మియైన పరమాణువు గ్రహింపబడినప్పుడు-పరమాణువు అనిత్యమని సాధించే అనుమానము ఆశ్రయాసిద్ధి (తనకాశ్రయమైన పరమాణువు లేనందున) వలన కుదరదు-కాబట్టి ఈపైన ఇవ్వబడిన అనుమానముచే పరమాణువును గ్రహింపజేసే దాని ప్రామాణ్యము కూడా అంగీకరించబడినది-లేకపోతే ఈ అనుమానమే కలుగదు-కాబట్టి తన సిద్ధికై వేరే దానిపై ఆధారపడే అనుమానము (ఉపజీవ్యము) బాధకమే-(వేరొక దానిచే విరోధము గలిగి ఖండింపబడునది)

(2)ఉపజీవకము:-బలము లేనందువలన ఈ అనుమానము ఖండింపబడునది అగును. పరమాణువు అనిత్యమని సాధించే ఈ అనుమానమే ఉపజీవకము కూడా అవుతుంది.

(3) అనుభయము:- మూడవది ప్రతిపక్షము గలది. ఎందుకంటే సమాన బలము ఉన్నందువలన, బాధకమవుతుంది-ఇది ఉపజీవ్య, ఉపజీవకము ఏదీ కానిది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మూలము :- కాలాత్యయాపదిష్టః-బాధః-యస్య ప్రత్యక్షాది ప్రమాణేన పక్షే సాధ్యాభావః పరిచ్ఛిన్నః సః-కాలాత్యయాపదిష్టః। స ఏవ బాధితవిషయ ఇత్యుచ్యతే । యథా-అగ్నిః అనుష్ణః-కృతకత్వాత్-జలవత్ ।

అత్ర-ఉష్ణత్వం సాధ్యాభావః ప్రత్యక్షేణైవ పరిచ్ఛిన్నః । యథా వా క్షణికత్వే సాధ్యే ప్రాగుక్తం సత్త్వం హేతుః । తస్యాపి సాధ్యాభావః-అక్షణికత్వం ప్రత్యభిజ్ఞా లక్షణప్రత్యక్షేణ పరిచ్ఛిన్నమ్। స ఏవాయం ఘటో యో మయా పూర్వముపలబ్ధ ఇతి ప్రత్యభిజ్ఞయా పూర్వానుభవజనితసంస్కారసహకృతేంద్రియప్రభవయా పూర్వాపరకాలావలంబయా పూర్వఘటస్య స్థాయిత్వపరిచ్ఛేదాత్।

తాత్పర్యము :- కాలాత్యయాపదిష్టము (ఇదే బాధ అనబడును)-ఏ హేతువు యొక్క సాధ్యము లేదన్నది (అభావము) పక్షములో ప్రత్యక్షాది ప్రమాణాలచే నిశ్చయింపబడునో ఆ హేతువు కాలాత్యయాపదిష్టము-ఇదే బాధిత విషయ మనబడును-ఉదా i। అగ్ని వేడిలేనిది జలము వలె కృత్రిమము కాబట్టి-

అనే ప్రయోగంలో అగ్ని వేడి లేనిదన్నది అనుమానంచేత సాధించబడాలి. కాని ప్రత్యక్షంగా సాధ్యము యొక్క అభావమే (అగ్ని వేడి గలది అనేది) నిశ్చయింపబడుచున్నది. లేదా-క్షణికత్వాన్ని సాధించడానికి ముందు చెప్పిన సత్త్వమనే హేతువు కూడా బాధిత విషయమే-సత్త్వమనే హేతువుచేత సాధింపబడే క్షణికత్వం యొక్క అభావము అంటే నిత్యత్వము ప్రత్యభిజ్ఞా రూపమైన ప్రత్యక్షముచే నిశ్చయింపబడుతుంది. 'నేను పూర్వము గ్రహించిన ఘటమే ఇది' అని పూర్వానుభవముచే కలిగిన సంస్కారముతో కూడిన ఇంద్రియముల ద్వారా కలిగే పూర్వ-అపరకాలములనాశ్రయించు ప్రతిభిజ్ఞ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చేత పూర్వము గ్రహింపబడిన ఘటము స్థాయి (క్షణము కంటే నిలిచి ఉండేది) అని నిశ్చయింపబడుతుంది.

మూలము :- ఏతే చాసిద్ధాదయః పంచ హేత్వాభాసాః కథంచిత్ పక్షధర్మతాద్యన్యతమహీనత్వాత్-అహేతవః స్వసాధ్యం న సాధయన్తి-ఇతి ।

తాత్పర్యము :- అసిద్ధము మొ॥న ఈ ఐదు హేత్వాభాసాలు, ఏ రకంగానూ పక్షధర్మతా మొ॥ ఐదు ధర్మాలలో ఏ ఒక్కటీ లేనందువలన హేతువులు కాకుండా పోతాయి. అంటే తాము సాధించవలసిన వానిని సాధించలేవు.

మూలము :- లక్షణదోషాః-యేఽపి లక్షణస్య కేవలవ్యతిరేకి హేతోః త్రయో- దోషాః అవ్యాప్తి-అతివ్యాప్తి-అసంభవాః తేఽపి-అత్రైవ -అన్తర్భవన్తి। న తు తే పంచభ్యః-అధికాః। తథాహి-అతివ్యాప్తిః-వ్యాప్యత్వాసిద్ధిః। విపక్షమాత్రాత్- అవ్యావృత్తత్వాత్ సోపాధికత్వాత్-చ । యథా గోలక్షణస్య పశుత్వస్య । గోత్వే సాస్నాదిమత్వం ప్రయోజకమ్, న తు పశుత్వమ్ । తథా.

అవ్యాప్తిః భాగాసిద్ధత్వమ్ । యథా గోలక్షణస్య శబలేయత్వస్య

అసంభవః స్వరూపాసిద్ధత్వమ్। యథా గోలక్షణస్య- ఏకశఫత్వస్య-ఇతి

తాత్పర్యము :- లక్షణము యొక్క దోషాలు-కేవలవ్యతిరేకి అగు హేతువు యొక్క మూడు దోషాలు.'అతివ్యాప్తి-అవ్యాప్తి-అసంభవము' అనేవి హేత్వా భాసములలోనే అంతర్భవిస్తాయి. అంతే కానీ ఐదు కంటే ఎక్కువ హేతుదోషాలు లేవు - మూడు లక్షణదోషాలు హేత్వాభాసాలలో అంతర్భవించే క్రమము-

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(1) అతివ్యాప్తి :- ఇది వ్యాప్తత్వాసిద్ధి అనే హేతు దోషము-విపక్షములో లేకపోవడం, ఉపాధి గలిగి ఉండడము అనే కారణాలచే ఇది వ్యాప్యత్వాసిద్ధి దోషమే - ఉదా॥పశుత్వం గలది గోవు అన్నప్పుడు 'సాస్నా (గంగడోలు) మొదలైనవి గలవి. పశుత్వం కూడా గలది గోవు' అని లక్షణాన్ని సరిచేసుకోవాలి కాబట్టి సాస్నా మొ॥ గలిగి ఉండడమనేది ప్రయోజకము అంటే ఉపాధి అంతేకాని పశుత్వం కాదు. ఉపాధి గలది కాబట్టి ఈ హేతుదోషమైన అతివ్యాప్తి వ్యాప్యత్వాసిద్ధి మాత్రమే-(అలక్ష్యే లక్షణ వృత్తిత్వ)

(2) అవ్యాప్తి :- ఇది భాగాసిద్ధమనబడే హేత్వాభాసమే-అంటే స్వరూపాసిద్ధమే. ఉదా॥ 'అనేకరంగులు గలది గోవు' అని లక్షణం చెబితే ఇది కొన్నింటికే వర్తిస్తుంది. ఇతరరంగులలో కూడా గోవులు ఉంటాయి కదా ! వాటికి లక్షణం వర్తించదు కాబట్టి అవ్యాప్తి అనే దోషము. (లక్ష్యైకదేశే లక్షణావృత్తిత్వం)

(3) అసంభవము :- ఇది స్వరూపాసిద్ధమనబడే హేత్వాభాసము. ఉదా॥ 'చీలని గిట్టగలది గోవు' అని లక్షణం చెబితే అసలు చీలని గిట్టతో గోవు ఉండడమే అసంభవము కనుక ఇది ఆ స్వరూపముతో సంభవించని స్వరూపా సిద్ధము.

ఛలమ్

మూలము :- అభిప్రాయాన్తరేణ ప్రయుక్తస్య శబ్దస్య - అర్థాన్తరం పరికల్ప్య దూషణాభిధానం ఛలమ్ । యథా నవకంబలః -అయం-(మాణవకః) ఇతి వాక్యే నూతనాభిప్రాయేణ ప్రయుక్తే, అర్థాన్తరం-ఆశంక్య కశ్చిత్ దూషయతి-నాస్య నవ కంబలాః దరిద్రత్వాత్ । నాస్య ద్వావపి సంభావ్యేతే, కుతో నవ-ఇతి। స వాదీ ఛలవాదితయా జ్ఞాయతే ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తాత్పర్యము :- ఛలము (కపటము)-వేరొక అభిప్రాయంతో ప్రయోగింపబడిన శబ్దానికి వేరొక అర్థాన్ని కల్పించి దూషించడం ఛలము. ఉదా॥ ఈ వ్యక్తి నవ కంబలుడు.-ఈ వాక్యాన్ని రెండు రకాలుగా అర్థం చేసుకోవచ్చు-(నవః కంబలః యస్య సః=కొత్త కంబళి గలవాడు, నవ కంబలాః యస్య సః= తొమ్మిది కంబళ్ళు గలవాడు) కొత్త కంబళి గలవాడు అనే అర్థంలో ఒకడు ప్రయోగిస్తే దానికి వేరొక అర్థాన్ని ఆశంకించి వేరొకడు-దరిద్రుడు కాబట్టి వీడికి తొమ్మిది కంబళ్ళు లేవు. రెండు కంబళ్ళే సంభవము కాని వీనికి తొమ్మిది కంబళ్ళు ఎక్కడ నుండి? అని దూషిస్తాడు. అలా వాదించేవాడు 'ఛలవాది' అని తెలుసుకోవాలి.

జాతి

మూలము :- అసదుత్తరం జాతిః । సా చ-ఉత్కర్షాపకర్షసమాధి భేదేన బహువిధా । విస్తరభియా నేహ కృత్స్నముచ్యతే । తత్ర వ్యాప్తేన దృష్టాన్తగతధర్మేణ పక్షే-అవ్యాపకధర్మస్య-ఆపాదనం-ఉత్కర్షసమా । యథా శబ్దః- అనిత్యః కృతకత్వాత్ ఘటవత్-ఇత్యుక్తే కశ్చిదేవమాహ-యది కృతకత్వేన శబ్దః-అనిత్యః స్యాత్ తర్హి తేనైవ హేతునా తద్వదేవ శబ్దః-సావయవోఽపి స్యాత్ । అపకర్షసమా తు దృష్టాన్తగతధర్మేణ-అవ్యాప్తేన-అవ్యాపకస్య ధర్మాభావస్య-ఆపాదనమ్ । యథా-పూర్వస్మిన్ ప్రయోగే కశ్చిత్-ఏవమాహ । యది కృతకత్వేన హేతునా ఘటవచ్ఛబ్దోఽనిత్యః, తేనైవ హేతునా తద్వదేవ శబ్దః శ్రావణోఽపి న స్యాత్। న హి ఘటః శ్రావణః ఇతి ।

అ జాతి :- అయుక్తమైన సమాధానము లేదా సమాధానము లేకపోవడం జాతి ఇది. ఉత్కర్షసమ, అపకర్షపమ మొదలైన భేదాలతో అనేక విధాలుగా ఉంటుంది. విస్తరభయముతో జాతి పూర్తిగా ఇక్కడ చెప్పబడడం లేదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉత్కర్షసమ :- దృష్టాన్తములో నున్న వ్యాప్తిగల ధర్మముతో పక్షములో అవ్యాపక ధర్మమును ఆపాదించుట. ఉదా॥ శబ్దము అనిత్యము. కృత్రిమము కనుక- ఘటము వలె అని ఒకడు ప్రయోగించగా వేరొకడు- 'కృత్రిమము కాబట్టి' అనే హేతువుచే శబ్దము అనిత్యమైతే అదే హేతువుచే శబ్దము అవయవాలు గలది కావచ్చును అని అంటే అది ఉత్కర్ష సమ- ఘటము అనే దృష్టాన్తములో 'అవయవాలు గలిగి ఉండడమనే ధర్మము ఉన్నది. దీనితో పక్షమైన శబ్దములో పూర్తిగా వ్యాపించని 'అవయవములు ఉండుట' అనే ధర్మాన్ని ఆపాదించడం జాతి ।

అపకర్ష సమము :- దృష్టాన్తములో పూర్తిగా వ్యాప్తిలేని ధర్మముతో వ్యాప్తిలేని ధర్మాభావమును ఆపాదించుట అపకర్షసమము- ఉదా॥

శబ్దము అనిత్యము - కృత్రిమము కాబట్టి, ఘటము వలె

అను పూర్వప్రయోగములో వేరొకడు ఇలా అంటాడు-కృత్రిమము కాబట్టి అనే హేతువుచేత శబ్దము ఘటము వలె అనిత్యమయితే అదే హేతువుచేత శబ్దము శ్రవణేంద్రియముచే గ్రహింపబడేది కాకుండదు. ఎందుకంటే ఘటము కూడా శ్రవణేంద్రియముచే గ్రహింపబడేది కాదు కదా !

ఇక్కడ, దృష్టాన్తమైన ఘటముతో వ్యాప్తిలేని ధర్మము కృత్రిమత్వమనే దానిచే శ్రవణత్వాభావము అనే ధర్మము యొక్క భావాన్ని అంటే శ్రవణత్వాన్ని ఆపాదించడం జరిగింది. ఇది అపకర్షసమమనే జాతి ।

నిగ్రహస్థానమ్

మూలము :- పరాజయహేతుః-నిగ్రహస్థానమ్ । తచ్చ-న్యూన-అధిక- అపసిద్ధాన్త-అర్థాన్తర-అప్రతిభా- మతానుజ్ఞా-విరోధాదిభేదాత్ బహువిధమపి విస్తరభియా నేహ కృత్స్నముచ్యతే।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యత్ వివక్షితార్థాత్ కించిత్-న్యూనం తత్ న్యూనమ్। వివక్షితార్థాత్ కించిత్ అధికం-అధికమ్। సిద్ధాన్తాత్-అపధ్వంసః -అపసిద్ధాన్తః। ప్రకృతేన-అనభిసంబద్ధార్థవచనం-అర్థాన్తరమ్ । ఉత్తర-అపరిస్ఫూర్తిః అప్రతిభా । పరాభిమతస్య-అర్థస్య స్వప్రతికూలస్య స్వయమేవ- అభ్యనుజ్ఞానం స్వీకారో మతానుజ్ఞా । ఇష్టార్థభంగో విరోధః ।

తాత్పర్యము :- నిగ్రహస్థానము :- పరాజయానికి కారణము నిగ్రహస్థానము. అది న్యూనము-అధికము-అపసిద్ధాన్తము-అర్థాన్తరము-అప్రతిభ-మతానుజ్ఞ-విరోధము అనే భేదాలతో అనేక రకాలుగా ఉన్నప్పటికీ విస్తరభయముతో పూర్తిగా చెప్పడం లేదు. (కొన్ని ప్రముఖ భేదాలు చెప్పబడుతున్నాయి).

1) న్యూనం - చెప్పదలచిన దానికంటే తక్కువ, న్యూనమనే నిగ్రహస్థానము.
2) అధికం - చెప్పదలచిన దానికంటే కొంచెము ఎక్కువ, అధికమనే నిగ్రహ స్థానము.
3) అపసిద్ధాన్తము - సిద్ధాన్తము నుండి తొలగినది అపసిద్ధాన్తము.
4) అర్థాన్తరము - ప్రకృతముతో సంబంధములేని దానిని చెప్పడం అర్థాన్తరము.
5) అప్రతిభ - సమాధానము స్ఫురించపోవడం అప్రతిభ.
6) మతానుజ్ఞ - తనకు ప్రతికూలమైన దానిని ఇతరుడు అభిప్రాయపడగా దానిని స్వీకరించడం.
7) విరోధము - తన సిద్ధాంతము (తాను కోరిన అర్థము) భంగమగుట విరోధము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉపసంహారః

మూలము :- ఇహ-అత్యన్తముపయుక్తానాం స్వరూపభేదేన భూయో భూయః ప్రతిపాదనం అనతిప్రయోజనానాం-అప్రతిపాదనం చ న దోషాయ । ఏతావతైవ బాలవ్యుత్పత్తిసిద్ధేః ।

ఉపసంహారము

అ :- ఈ గ్రంథంలో (బాలురకు) ఎక్కువగా ఉపయోగపడే వానిని స్వరూప భేదముతో మరల మరల ప్రతిపాదించడం, ఎక్కువ ప్రయోజనము లేని వానిని ప్రతిపాదించకపోవడం అనేది దోషాన్ని కలిగించదు. ఎందుకంటే ఇంతమాత్రాన బాలురకు (తర్కశాస్త్రమున) వ్యుత్పత్తి సిద్ధించగలదు.

ఇతి శ్రీ కేశవమిశ్రప్రణీతా తర్కభాషా సమాప్తా ।

శ్రీ కేశవమిశ్రులు రచించిన తర్కభాష

పెన్నా మధుసూదన్ ఆంధ్రానువాదవివరణములతో

సమాప్తము

యస్యాః కృపాపూర్ణకటాక్షపాతాత్

సంపూర్ణతాం కార్యమగాన్మమాద్య ।

తస్యాః పదద్వంద్వమచింత్యశక్తి

సమాశ్రయేఽహం మమ దివ్యమాతుః ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Name	:	Dr. Penna Madhusudan
Parents	:	Narasimha Sharma/ Bharati Sharma
Educational Qualifications	:	M.A. MPhil, PHD (Sanskrit) DLitt (Hon), Diploma in German
Present Designation	:	Professor& Dean, Faculty of Indian Philosophy and Culture, Director, Research Programs and Publications, Kalidasa Sanskrit University, Ramtek, Nagpur Dist Maharashtra, India.
Mail	:	mspenna67@gmail.com
Languages known	:	Sanskrit, Telugu, Marathi, Hindi English and German
Academic Distinctions	:	Gold Medal in B.A. M.A & PHD Gold Medal for standing first in Entire Arts Faculty in M A
International Experience	:	1. Netherlands Vedic University (VIodrop) 1992 2. Member of Indian Delegation in World Sanskrit Conference, Canada-2018

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Awards/Titles/Felicitations:

1. Sahity Academy Award
2. Shastraratnakara,
3. Madhubharati
4. Pt. Ogeti Pariskshit Sharma Award
5. Somnath Best Skt Scholar Award
6. Maringanti Rangacharya Puraskar
7. Pt. Latkar Shastry Memorial Award
8. Pt. Satwalekar Memorial Award
9. Pt. Ghatate Memorial Award,
10. Sri Vangipuram Ramanujacharya Sanman
11. Yuvavipashchit RSVP Tirupati
12. Sanskrit Pandit (title)
13. Sanskrit Bharati, Vidarbha
14. Best Research Paper Award Bruhan Maharashtra Oriental Conference Nagpur

Mahakavyas Composed :

1. Kavyakanthacharitam
2. Prajnachakshusham

Laghukavyas Composed :

1. Yogasutrasara
2. Mudgalacharitam
3. Vasudhaiva Kutumbakam
4. Naramedham
5. Kavyakantho Vijayate
6. Kaakadutam
7. Tattvasushama

In Public domain. Digitization Muthulakshmi Research Academy

8. Devaratavaibhavam
9. Madhuraadvaitasiddhi
10. Yogasara

Edited Texts :

1. Shandilyabhaktisutrabhashyam
2. Advaitasamrajyam
3. Dravyasarasangraha
4. Sanskrit Vagvilasa
5. Yoga Dictionary
6. Essentials of Yoga (Co-Editor)
7. Sanskrita Vagvilasa Mudra II
8. Sanskrita Vagvilasa Mudra III
9. Shivakavyam
10. Balasahitya (23 books)

Translations

Sanskrit to Telugu :

1. Skandapuranam
2. Tarkabhasha
3. Adhyatmaramayanam
4. Nirnayasindhu
5. Vemabhupalacharitam
6. Bhagavatadarshanam
7. Avyaktopanishad
8. Brahmasutra

Sanskrit in to English :

1. Yogasiddhantachandrika
2. Manishapanchakam
3. Brahmatattvaprakashika
   (Commentary on Brahmasutra)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

		4. Susamhatabharatam
		5. Bhushanasara
		6. Indian Philosophy
Marathi to Sanskrit	:	1. Sanskrit Idioms (Laukiknyayakosh)
Research Guidance	:	MPhil -30 + 05(Working)
		PhD - 05 + 08 (Working)
Conferences/Seminars	:	National – 44
		International – 14
Articles Published	:	33
Modern Gadgets prepared		:1. DVD on Yoga (Seven Parts)
		2. Bhagavadgita CD (With Sankarabhashya)
		3. DVD on Yogasutra (Ten Parts)
		4. Lakshmi Suprabhatam CD

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

డా. పెన్నా మధుసూదన్ ప్రసిద్ధులైన న్యాయశాస్త్ర విద్వాంసులవద్ద న్యాయశాస్త్రాన్ని చక్కగా అధ్యయనం చేసినవాడు. ఆ శాస్త్రంలో నిరంతర సంబంధం కొనసాగిస్తున్న శ్రద్ధాళువు. ఇతడు తర్కభాష అనే ఈ ప్రకరణ గ్రంథానికి తెలుగులో రచించిన వ్యాఖ్యానం కేవలానువాదమే కాక వివరణాత్మకమై విషయజిజ్ఞాసువులకు ఎంతో ఉపకరంగా ఉంది, దీనిని అధ్యయనం చేసి ఎందరో విద్వాంతులు న్యాయశాస్త్రంలో చక్కని పరిచయం పొందగలరని ఆశిస్తున్నాను.

మహామహోపాధ్యాయ
ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు

సామాన్యులకు కూడ శాస్త్రజ్ఞానమందిననాడే శాస్త్రప్రయోజనం సిద్ధిస్తుందని నమ్మినవారిలో మధుసూదన్ ముఖ్యుడు. సౌలభ్యపరాకాష్ఠ వరకు వెళ్ళి ఎంత తేలిక పదాలనుపయోగించవచ్చునో చివరి మెట్టువరకు తాను వెళ్ళి సంప్రదాయమునకు శాస్త్రమర్యాదకు భంగము రాకుండా తర్కశాస్త్రమున ప్రామాణికులవాక్యములను అవసరమున్నచోట ఆధారముగా చూపినాడు. తర్కము గూర్చి తెలియదలచినవారికి దర్పణముగా, తెలిసిన వారికి సూచికగా ఈ వ్యాఖ్యానం ఉపయోగించునని నా నమ్మకము

వేదవిభూషణ, ఆగమవారినిధి
డా. కందాడై రామానుజాచార్యులు

వివరణము అవసరమైనంత విపులముగా ఉన్నది. పలుచోట్ల ఆధునిక తర్కముతో భారతీయతర్కమునకు గలపోలికలను మనం తెలిసికొనవచ్చును. అవయవావయములను హేత్వాభాసములను చాలా వివరముగా నిరూపించాడు. అవసరమైనచోట న్యాయసూత్రాది ప్రమాణవాక్యములను ఉదాహరించుట వలన ఈ వివరణమునకు ప్రామాణికత సమకూరినది. చదివిన శాస్త్రము మఱచిపోకుండ ఇతర జిజ్ఞాసువులకు న్యాయశాస్త్రసారమును అందించుటకు మధుసూదన్ చేసిన ప్రయత్నం సర్వథా అభినందనీయము.

రాష్ట్రపతి సమ్మానితః
ఆచార్య బి. నరసింహాచార్యులు